విజ్ఞప్తి

సాహితీసమితీ సభాపతులును, సరస్వతీగ్రంథమాలా సంపాదకులును మత్పరమ మిత్రులును నగు శ్రీయుత తల్లావఝ్ఝుల శివశంకరశాస్త్రిగారీ నవలకు మాతృకను దెప్పించి, దాని నాంధ్రీకరింపుమని నా కొసఁగిరి. అనుల్లంఘనీయమగు మిత్రాజ్ఞానుసారముగా, నాశక్తికొలఁది దీని నాంధ్రీకరించితిని.

ఏ యన్యభాషలోని గ్రంథమునైన భాషాంతరీకరింప వలయునన్నఁ దద్దేశాచార వ్యవహారము లెఱిఁగి యుండవలెను. ఈనవల యందలి (భవానీపూజావిధానము), ఆంధ్రపాఠకులకు నూతనముగ నుండఁగలదు. అట్టి యాచార మీదేశమునసైత మున్నను విధానము సదృయైనను వాద్యవిశేషముల పేరులు వేఱు. ఇక్కడ శక్తిపూజకు, గ్రామదేవతాపూజలకు, పంబములు మొదలగు విశేషవాద్యము లుపయోగింతురు. అక్కడివారు 'నమేత్, కాక, సంబళీ' అను వాద్యము నుపయోగింతురు. తత్ప్రకార మంతయు గ్రంథమునఁ దెలియనగును.

నేను చిరకాలము నుండియు నస్వస్థశరీరుఁడనై యుండి యీనవల నాంధ్రీకరించుటకు శక్తి కలదో లేదో యని యనుమానించితిని; గాని, మిత్రాజ్ఞా బలమే దీని నచిరకాలముననే పూర్తిఁగావించినది.

ఈ నవలయందలి నవమప్రకరణములోని గేయ భాగమును దమకితర కార్యము లున్నను నావిన్నపము మన్నించి, వ్రాసియిచ్చిన మామిత్రవరేణ్యులు, బహు భాషాకోవిదులు నగు శ్రీ శివశంకరశాస్త్రిగారికిని, శ్రీ నోరి నరసింహశాస్త్రి, బి. ఏ, గారికిని వందనశతంబు లర్పించుచున్నాను.

ఈ గ్రంథమును దమ సరస్వతీ గ్రంథమాలలోఁ బ్రకటించుట కంగీకరించి, యాంధ్రభాషాయోషామణికి నూతనాలంకారములను సమకూర్ప బద్ధకంకణులై యున్న శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయఁడు గారికిఁ గృతజ్ఞుఁడను.

వా సు దే వ రా వు

గుంటూరు
౨౩.౨.౨౫

సింహగడము

౧

ఆరావలీపర్వతప్రాంతములందలియొక భాగ... వృక్షరాజములతో నిండి యుండి నిబిడ... రణ్యము. అచట ప్రకృతిదేవత రౌద్రా... ముగ నుండెను. మాధ్యాహ్నప్రచండ... గ్భాగమునఁ బ్రవేశింప లే... న నుండు. భిల్లులును దక్క న... గొందఱుసిద్ధపురుషులు కూర... నగరవాసు లెవ్వరు నెప్పుడు సంభా... [illegible] ... ల [illegible] ఆహారార్థమై భ... నలు సల్పుచు స్వైరసంచారము సేయు చుండువేళ, న... మెంతభయానకముగ నుండవచ్చునో వర్ణింప నశక్యము.

అట్లుండ శా. శకము ౧౫౯౨ వ సంవత్సరము కార్తీకశుద్ధనవమినాటియరుణోదయసమయమున నాయరణ్యప్రదేశమందొకవృషభశకటము త్రోవను నడచు చుండెను. దానివెంట రక్తవర్ణపరిధానులగునలువురురసపుత్రసిపాయీలును, గాలకూటమును ధిక్కరించు కృష్ణవర్ణకాయులును, గరాళముఖులును నగుభిల్లులు నలువురును నడచుచుండిరి. ముందరిభాగమున, నరుణవర్ణలంబకంచుకధారి యగురసపుత్రవృద్ధయోధుఁడు మహోన్నతాశ్వాధిరూఢుఁడై మందముగఁ జనుచుండెను. అతనినడుమునఁ గత్తియొఱ వ్రేలాడుచుండెను. అతని

రూపము భవ్యమై తేజఃపూర్ణమై యుండెను, గాని వయోభారవ
హుఁ డగుటచే మొగము ముడతలు పడి యుండెను. అతఁడు
మిగులఁ జింతాక్రాంతుఁడై యున్నట్లు ముఖాకారము సూచిం
చు చుండెను. దుస్సహదుఃఖ మేదియో యతని హృదయమును
దగ్ధమొనర్చుచున్నట్లు స్పష్టముగ గోచరించు చుండెను. బండి
యెద్దులకుఁ గట్టిన మువ్వలసవ్వడియును, గుఱ్ఱపుడెక్కల ధ్వని
[illegible] దయమగుటచే నప్పుడే మేల్కాంచి తమతమ
కులాయములలో [illegible] నుండి యాహారశోధనార్థము బయలువెడల నున్న
పక్షులకూజితములు [illegible] దక్క నెట్టిధ్వనియు నాసమయమున నచట
వినవచ్చుట లేదు. బండిలో నడచు చున్నవా రెవ్వరు నా[illegible]

[illegible]

[illegible], చున్నది. పైభాగము దేవాలయశిఖరమువలె నున్నది.
నాలుగుమూలలఁ సుందరకలశము[illegible] గల[illegible]యి చతుష్కోణ[illegible]
ములు దాను [illegible] లుండెను. కాని, లోపల నున్నవారు బయట
[illegible] యునుగునట్లు లోతెరలకు జాలములు [illegible]డి యనియు వ[illegible]
లతోఁ గట్టబడియుండెను. కావున నారథమున నున్నవా రెవ్వరో
స్త్రీలై యుండ వచ్చునను ననుమానము తోఁచును. పాత్రి[illegible]
మగుటవలన, నెద్దులు వడిగను దమమెడలలోనిమువ్వలు చిరుగం
టలు గణగణించు చప్పుడుల తాళము ననుసరించుచు, నడచు చుండెను.
ఆసమయమున నాయెద్దులమొగములందక్క నింక నంకలి యెవరి
మొగములను నుత్సాహకాంతి కనఁబడుట లేదు. వారందఱు
చింతాక్రాంతులును దుఃఖపీడితులును నై యున్నట్లు కనఁబడు
చుండిరి. కావుననే యాసమయమున నాప్రదేశ మంతయు బోసి[illegible]

ణేయము, పల్లానబాయకము, మనోహరము, నయ్యును హారిహృదయములను నాకర్షింపజాలకుండెను. వాగొనర్చుచుండిన దానయునొక్కటె. అడుగులు ముందున కిడు చుండుటె.

ఇంచుమించుగ సగజాముపొద్దెక్కెను. వృద్ధరాజపుత్రుడు గుఱ్ఱమును వెనుకకుఁ ద్రిప్పి యొక భటు నుద్దేశించి యిట్లు పలికెను. "ప్రతాపా, ఇం కెంతదవ్వుగ నున్నయది? నీవు చెప్పినది ప్రకార మిప్పటి కచ్చటికి మనము చేరి యుండవలసినదే కదా? కాని ఇం తవఱకు నీవు చెప్పినగుఱుతు లెక్కడను గాన్పించకున్న వేల? నా రింతదూరము వెడలిపోయినప్పుడు వీరిహింసకులు వారిని నెన్నఁడంటు కుఁ గారణ మేమి? అయినను, విధివిధానము. ... తెలియుదురు? వా... సాన్న... పేను? కాని నీ? ... పూర్వ... నని బాహువుల... దరినంత వారిని నిర్మూలమొనర్చ... నెన్నంటియుండును; కాని, యింతదూరము రాకున్న చో."

"సంగ్రామసింహా, అప్పటున పెసింహుని పరాక్రమ మత్యంత విలక్షణమై యుండెను. ఒకానొకమృగయందు దీర్ఘకాలము మోసముల కై వేచియుండియు నేమియు దొరకలే దనువిచారమున నుండ, నాకస్మికముగ నేనుగుగున్న యంత వరాహము కన్పడ వాఁడే ... దానివెంటఁ బోయినో యశ్వి వీరసింహుఁడు నా మొగలులవెంటఁ బడెను. ఇక్కడికి వచ్చి యింతకాలము వేచి యుండ, నొక్క మొగలు సైనికుఁడైన నాతనికిఁ గనఁబడలేదు. ఆశాభంగమగున ట్లుండెను. అప్పటికిని బట్టువట్టి వేచి యుండెను. మహోగ్రా ... తని సిక్కుడను. ... బంపినదాది యతని కొక్క టే యోజన. నియోగించినందునకుఁ

సార్థకముగ, నిచటఁ గొంకఅనైనఁ జంపి, యొకటిరెండు మొగలి సే
నాదళములఁ బట్టి, బంధించి, మహారాజున కప్పగింపవలయు నని
పలుతెఱఁగుల నువ్విళులూరు చుండెను. కాని, యెవరు గనఁబడరై
రి. ఎందైన డాగి యుందు రేమో చూచి రండని మమ్ములఁ
గొందఱ దూరదూరముగఁ బంపివేసెను. మే మందఱము వెదకి
వెదకి వేసరితిమి. ఏమిలాభము! కాని మొన్న, వారీవైపునకు వ
చ్చు చున్నారను వార్త మాత్రము మాకుఁ దెలిసినది. వీరసింహు
నకు బాహువు లప్పొంగ సాగెను. అంత నాతఁడు శస్త్రపాణియై,
తనసైనికులనందఱ బయలుదేఱ నాజ్ఞాపించుటకు బాకా నూఁదెను.
అందఱముఁ గలసితిమి స్వల్పకాలముననే షేర్ఖానునిసైనికదళ [illegible]
[illegible] వచ్చుచుండ [illegible]

[illegible]

[illegible] వెనుకకుఁ దిరిగి
[illegible] దైన నిశ్చయమైనఁ బొందిచి యుండి,
[illegible] గని పైఁబడి నధించెనో చెప్పఁజాలము. కా
[illegible] యము వారినిఁ గలిసికొనునప్పటికప్పుడే యతనియొడలిమీఁదఁ
బదేను బదాఱుగాయములు తగిలి యుండెను. అతఁడు నిశ్చేష్టుఁడై
నేలఁ బడి యుండెను. అతనిగాయములనుండి కాఱుచున్న రక్తము
నాపుటకు, నాతనికి స్మృతిఁ గలిగించుటకు నొనర్పవలసిన యుపచా
రము లన్నిటి నొనర్చితిమి. కాని లాభము లేక పోయెను. తుద కా
తని కళేబరమున కగ్నిసంస్కారముఁ గావించి మీసన్నిధి కరుదెంచి
తిమి. ఆశవమునే మీకడకుఁ దీసికొని రా వలయు నని యోజించి
తిమి. కాని, యేఁడెనిమిదిదినములప్రయాణము—శవము దుర్గంధ
యుత మగును. పోనిండు. మి మ్మచటికిఁ దీసికొని వచ్చువఱకు నీ

శవము నిందే యుంచుట మన్న నదియు మాకు సమంజస మని తోఁచలేదు. కావున మేమే యగ్నిసంస్కారముఁ గావించి యూరు ర్వార్త మీకుఁ దెలుపవచ్చితిమి. మే నాతనితో నిక ముం దరు గ వల దని యెన్నివిధములఁజెప్పినను వినఁ డయ్యెను. అతనిశౌర్య ము ప్రబలము, సాహసము ప్రబలము, దురాగ్రహముఁ బ్రబలమై నదే."

వృద్ధసంగ్రామసింహుఁ డీభాషణ మంతయుఁ దదేకధ్యానముతో నాకర్ణించు చుండెను. మధ్యమధ్యమున నాతనికన్నులనుండి యశ్రు కణము లొలుకు చుండెను. అట్టులే యతఁడు మూర్ఛకగుణ మొన ర్చు చుండెను. పద్మనాభుఁడు వీరసింహునిమరణవార్తను జెప్పుట కిది ప్రథమపర్యాయము కాదు; నాలవమారో, అయిదవమారో, కాని యె [illegible]

గలుగుచు [illegible]

సామాన్య [illegible]

తె మెచ్చి [illegible]

పుత్రునిగుణగణములుచ్చరించుచు [illegible] చెప్పు చుం డుటయందుఁ గాని యితరు లెవ్వ రైన వర్ణించు చుండ [illegible] చుండుటకున నెవ్వరికిఁ దనివితీరును? వినుచుఁ జెందుటకుమాత్ర నొకవిధముగ మనస్సమాధానమే యగుచుండును. ఆ వృద్ధసంగ్రామ సి హునిస్థితియు నట్టిదే.

శకటమును, జనులు, మఱికొంత దూరము మార్గము నాక్రమించి పోయిరి. అచట నొక్కెడ దట్టముగ తరుచ్ఛాయను భస్మరాసివారికిఁ గనఁబడియెను. అంత భిల్లుఁడొకఁడు తటాలున ముందున కరుదెంచి నలువంకలఁ బరికించి "యిదేయచ్చో" టనియెను. అంత నాశకట మచ్చటనే యాగెను. ఆబండిలోనుండి యెవరో తెఱలను తొలఁ

గిరిప నొకయువతి యటునుండి జారి క్రిందకు దిగెను. ఈమెవయ స్సించుమించుగ నిరువదిరెండుసంవత్సరములుండును. ఈమె దుఃఖాయత్తచిత్తయై యుండెను. ఈమె దిగి మరల నొక్కమారు కోటను దూరముచేయ నామెచేయి నూతగాఁగొని యింకొకతరుణి బండిలోనుండి దిగెను.

ఈద్వితీయయువతి ధూసరకరుణారస దేవతయో. ఆమె శుభ్రవస్త్రము ధరించి యుండెను. కంఠమున ముక్తాహారము, కరముల నొక్కొక్క కంకణ ముండెను. అప్పుడామె కన్నుల నశ్రువు లొలుకు చుండ లేదు; కాని, యొకప్పు డశ్రుధార లొక్కుమ్మడిఁ బ్రవహించి యుండి [illegible] గారపో [illegible] యించి [illegible] తసహ్య [illegible] చయించి నట్లు పొడకట్టెను. ఆయువుఁ జయూరాత యొసఁగి [illegible] పుకొనిన యూను యామెకరమును బట్టికొని భస్మరాసి యున్నకడకుఁ జని ముక్కంఠముతో నాక్రందనము చేయసాగెను. వృద్ధసందారుఁడు [illegible] ప్రక్క జేరి నిశ్శబ్దముగ నిలిచెను. వారివెంట వచ్చినభిల్లు లందఱును గొంతదవ్వున నిలిచిరి. రసపుత్రభటు లావృద్ధునిసమీపమున నమ్రులై యుండిరి. అందఱును దుఃఖనిమగ్నులై యుండిరి; కాని, యాప్రథమతరుణినోటనుండక్క మహాన్వరముఖములను శోకవాక్యములు వెలువడ వయ్యెను. ఆమెమాత్రము “వీరసింహజీ, వీరసింహజీ, మమ్మందఱ నీకీ మీరొక్కరే యెట్లు వెడలిపోతిరి మహారాజ సేవచేయుట కే మీరు జన్మించి యుంటుట నిజమే—కాని, మీ సహధర్మచారిణిని మీజననీజనకులను మమ్ములను, విడిచిపోవ

మీకు మన స్నేహము లోపించెనో మాయెడల మీకు విసుగు జనించెనా? ...అని దుఃఖగద్గదస్వరమున విలపించుచుండెను.

ద్వితీయమరణమునకు కిరువదేండ్లుండునో లేదో. ఆమె యొక్క మాటలు నేలవంక దృష్టి మరలించి, యాభస్మరాసికి నమస్కరించి, యొక్క చిటికెండుబూదిని దీసి నొసట నిడుకొనెను. అంత నామెలోచనములనుండి యశ్రుపూరితములు టపటపమని నేలఁబడసాగెను. కంఠము శోకని స్తబ్ధమయ్యెను. దుఃఖము పొంగి నోట వెడలు నట్లుండెను. కాని, యామె మహాకష్టముతో నాదుఃఖము వెలువడనీక యణఁచివేసెను. వెంటనే కన్నులు దుడిచికొని ధైర్యమునవహించి యాక్రిందన మొనర్చుచున్న యామెచెంత కరిగి, చేతులఁ బట్టి లేవఁ బరియత్నించుచు నిట్లు ... "దేవా! దేవి, ... యక నా ... హా మిచ్చి ... యిట్లు రో ... నములు సే ... దజీ. యిటు రండు. మీరు మాకులపురోహితులు, మీరు మంత్రములను జపించి, నన్నంపుడలచేయుదు రని కదా ... మిమ్ము పిలిపించుట. ఇప్పు డెవ్వరు నేడ్వవలదు. నేను నాప్రాణేశ్వరు సందర్శనమునకుఁ గడునుత్సుకనై యధీరనై యున్నదానను. మీరందఱు నాలస్యమొనర్చినకొలఁది నాహృదయము మిగుల వ్యాకులమందుచున్నది. నన్నేల నిట్టివ్యాకులమునకుఁ బాల్చేసెదరు? లెండు రండు రండు. దేవలా, యిట్లేల కాలసించెదవు?"

ధైర్యపూరితము లగునీవాక్యములు విని యచ్చటివా రందఱు నాశ్చర్యనిమగ్నులైరి. పలయన, సంగ్రామసింహజీ కులపురోహి నింట నుండి యిచటికి దెచ్చినప్పుడు శోకింపకు నామె నిశ్చయము

మాఱునేమో యని తలఁచి యుండెను. ఆమె తనమనసున సహగ మనమునకు నిశ్చయించియుండెను. ఇచటికి వచ్చినపిదపనైన నామె మనసు మాఱునేమోయని యతఁడు తలఁచి యుండెను. కాని యిప్పటికి నామెనిశ్చయము నిశ్చలముగ నుండుటవలన నతఁడు [illegible] నాశ్చర్య మయ్యె. అతఁడు హఠాత్తుగా ధైర్యము నశింప నబలవలె రోధింపఁ దొడఁగెను.

కమలకుమారి సరదారు సంగ్రామసింహున కాత్మజ. ఆమెను మేవాడురాణా రాజసింహునివంశస్థుఁ డగువీరసింహున కిచ్చి వివాహము చేసియుండెను. ఈవీరసింహుఁడు రాణారాజసింహున కిష్టుఁడు మొగలులకు బరమశత్రువు. వీరసింహునకు రాణాయెడ నత్యంత భక్తి నిష్ఠలుండెను. రాణాయొక్క [illegible] రించి [illegible] తత్క [illegible] పవ్రి [illegible] చుట [illegible] శ్చర్యమేమియు [illegible] మొనర్చుభాగ్యము తన కెప్పు డబ్బునాయని యనవరతము నాతఁడు తత్కాలము [illegible] చుండెను. అంత సమయ మొదవ సమారక్షకత్వమును బడసెను. రాజపుత్రస్థానమున రాణారాజసింహునకుఁ గలగౌరవ మును, నాదరము విని యౌరంగజేబోర్వలేక పోయెను. అతఁడు మత్సరగ్రస్తుఁడై యెట్టులైన నాతని మేవాడురాజ్యమునఁ బ్రవేశిం ప నాజ్ఞ యిచ్చి తనసైనికుల నారాజ్యము పైఁ బంపి యుండెను. వారు నాప్రాంతములకుఁ జని చాలకాలము వఱకు లోనికిఁ బ్రవే శింప నలవుగాక, యందందు దాఁగుచు దిరుగుచుండిరి. రాజసిం హుఁడు నీయుదంత మెఱిఁగి వారు తమరాజ్యమున నడుగిడుటకు శక్యము గాకుండునట్లు వీరాధివీరులఁగొందఱ నచ్చటచ్చట బొలి

మేరలను రక్షించుటకై నియమించి యుండెను. ఇట్లుండ నారావళీ పర్వతమున కొకమార్గము రక్షించుటకు రాణా వీరసింహుని నియమించెను అప్పటి మొగలుల కఠిన మైనత్రోవ. ఆత్రోవను మొగలులు నష్టపెట్టుట దుర్ఘటము అట్టిచోట వీరసింహుడు మన్న తరువాతి వృత్తాంత మంతయుఁ బద్మనాభునికిఁ దెలిసినదే. వీరసింహుఁడు తననియమిత స్థలమునకు వచ్చినప్పుడు భార్యను దోడ్కొని రాలేదు. కావుననే యిట్టి వృత్తాంత మామెకు నామెమాతాపితలకు నెనిమిది దినములకుఁ దెలియవచ్చెను. అప్పుడే యామె పతితో సహగమన మొనర్చి సతీత్వముఁ గాపాడుకొనఁ గృతనిశ్చయ యయ్యెను. సహగమన మొనర్చుటకుఁ బతిశవ మవసరము. కాని యాశవమున కగ్నిసంస్కారము జరిగిపోయినది. కావునఁ బతిదహన స్థానమున కరిగి యాస్థలముననే చితిఁ బేర్చి పతి ప్రతిగ్రహము నిర్మించి యందు దానినుంచి తానుసతి యగుటకు నిశ్చయించెను. అటులేకున్న పతిపాదుకలనైన జతనుంచి తాను సహగమన మొనర్ప నిశ్చయించెను.

అక్బరుచక్రవర్తి సహగమన విధానము నణఁప నెంతయో ప్రయత్నించి యుండెను. [illegible] కండు [illegible] యినను రాదయ్యెను. క్షత్రియకాంత సతియగుట కత్యంతము కుతూహల పడుచుండును. పతినిధనానంతరము దా మీపాపలోకమున నుండి యతని యాత్మను నైతము స్వర్గమునకుఁ బోనీయ కడ్డుపెట్టుటయె యని యాసాధ్వీమణుల నమ్మకము. కావున వీరందఱు దమపతులతోఁ జిత్యారోహణమునకుఁ దత్పరులై యుందురు. కమలకుమారియు నట్టి కృతనిశ్చయము నట్టి పతిగతప్రాణయు నై యుండెను. భర్తృమరణవార్త వినినవెంటనే యామె సహగమన మొనర్చుటకు నిశ్చయించి పతి కగ్నిసంస్కార మొనరఁగఁబడిన స్థలమునకు బోవఁ

దండ్రియనుమతి నడిగెను. కాని, యేతల్లిదండ్రులు తమకన్న కూతురు సహగమన మొనర్ప ననుమతింతురు? అందునను కమలకుమారి మాతాపితల కేకపుత్రిక! కావున వీ రనుమతింప లేక యామెను దప్పక మరల్చుటకై యనేకవిధముల బతిమాలిరి. ఇతరబంధువులు తోడిచెలులు, మొదలగువారందఱు నెన్ని విధములనో బోధించి ప్రార్థించిరి. పురాణములలోనుండి యుదాహరణములు వినిపించిరి. కుంతి మొదలగువారిని నిదర్శనముగఁ గైకొనుమనిరి. కాని, యన్నియు నీమె మనోనిశ్చయమునెదుర నిష్ఫలమయ్యెను. "నన్నుకట్టడకుఁ గొంపోవకున్న నన్నుఁ బతి ననుసరింపనీయకున్న, నేనన్నపానములను విసర్జించి యాత్మవధ గావించికొందు" నని యామెదృఢముగఁ దెలిపెను. అంతినన్నే [illegible] సెను. తలిదండ్రు [illegible] నాయరణ్య ప్రాం [illegible] ముల కాలినడక. [illegible] మో; అచ్చటకు [illegible] యూఱు నేమో యని నగ్రామసింహుఁడు తలంచెను. అప్పుడు కమలకుమారి తనతో నెందఱో రాజనదనియు, [illegible] పెను. ఆమెయిష్టము మేరకు సకలము జరుపఁబడెను. వారు తమ [illegible] కుమారి కాంత రంగికసఖియగు దేవలదేవిని, నచటజరుపవలసిన విధులజరిపింప మధునాథుఁడను బుఱోహితుని (ఇతఁడను [illegible]) వీరసింహుని మరణకాలమున నతనిసమీపమున నుండినపద్మనాభజీయను రసపుత్రభటుని [illegible] మీ వెంటనిడికొని బయలుదేఱిరి. వీరుగాక, మఱి యిరువురు భటులును, త్రోవసూపుటకు నలువురు భిల్లులును వారివెంటఁబోయిరి. ఆదహనస్థలమునకు వచ్చినవెంటనే జరిగినదంతయుఁ బైని చదువబడినది.

"ఎంత యెన్నిరీతుల బోధించినను నేను పట్టు విడచుకున్నదికదా! ఇప్పుడింకొక్కమాటు నాశక్తికొలఁది బోధించి చూచెద"నని తలఁచి దేవలదేవి యామె నుద్దేశించి యిట్లనెను:—

"కమలా, నీకు పిచ్చి యింకను వదల లేదే! ఇట్టిప్రాయమున సహగమన మేల? నీపట్టు వీడుము. భగవానుఁ డగు ఏకలింగజీని సేవించుచు, జీవిత శేషమును గడిపినను బుణ్యము కలుగదా! పితాజీని, మాతాజీని, నీవృద్ధాప్యమున, దుఃఖసముద్రమున ముంచిపోవ నీకు న్యాయమా? నీవొకతెవే కదా వారికి సకలము! నీవే యాతీరున ప్రాణము విడువ తెగించిన, వారేమిచేయవలయును! పిచ్చిదానా, వారు దుఃఖితు లగుదురు గదా? యుని ర్యైన వారికడఁ జూడ రాదా! మానుమా నీయుద్యమము!"

కమలకుమారి నవ్వెను. "దేవలా, నీమాటలు నా కాశ్చర్యముఁ గొల్పుచున్నవి. ఏమంటివి! నేను సహగమన మొనర్చిన పితాజీ మాతాజీ దుఃఖింతురా? మఱి, మరణపర్యంతము వైధవ్యకలంకమును నానొసట నిడుకొని, వారికనులయెదుట నుండ వీరు సంతసింతురా? అంతియేనా! అదేనా నీ వనునది? దేవలా, లెమ్మిఁక—నీయీ మాటలవలన నేను వెఱ్ఱినో నీవు వెఱ్ఱిదానవో తెలియవచ్చినది. లెమ్మిఁక ఇట్టిపిచ్చిమాటల నాడకుము. పితాజీ కెట్టియాయాసము వలదు. ఆయిరువురుసిపాయీలును బద్రినాథజీయుఁ జితి పేర్చెదరు. మథురానాథజీపరీక్ష చేయుదురా, లేక నాతోఁ గొనివచ్చినపాదుకలఁ దీయుదునా? మీరు కోరుచెప్పిన నటులె చేయుదును. అయ్యో; ఇదేమి! మీరును శోకింపఁ దొడఁగితిరా? ఈదేవలదేవియె మిమ్మాందఱ నేడ్పించినది. ఈమె నే నేలఁ దెచ్చితినో! నే నొక్కతెనె వచ్చి యుండిన బాగుండెడిది కదా!"

మధురానాథుఁడు శోకవిహ్వలస్వరమున "సాధ్వీ, కమలకుమారీ, నీయెదుట మేమెంతవారము! నీమనస్థైర్యముఁ గని మేము చకితుల మైతిమి. నీమనోనిశ్చయమే నీకు మంత్రిము. ఇఁక మావంటి మంత్రులవలన నధికఫలప్రాప్తియేమి కలుగఁ గలదు?—సంగ్రామసింహజీ, మీకడుపునఁ బుట్టినయీకమలకుమారి మానవాంగన కాదు. ఎవ్వరో మహాదేవియే పృథ్వీలీలలఁ గనఁ గమలకుమారియై జన్మించినది. ఇఁక మీదుఃఖము నణఁచి, మనస్సమాధానము గావించుకొని యామెయభీష్టము మేఱకు సకలము నాయత్తపఱుపుఁడు భిల్లులారా, పోయి ఇంధనములు సేకరించుపుణ్యము మీరు కట్టు కొనుఁడు [illegible] సాధ్యము. కమలకుమారి సా [illegible] ము! నీవంటివార [illegible] మానవతు లీమే [illegible] పు లేమేవాడనై బాల సాహసింపఁ గలవు! [illegible] ముందు కార్యమునకుఁ దొడఁగుదము. ఆహా, మాయదృష్టము! మాపుణ్యము బలవంత మగుటచేతనే యిప్పు డిక్కడ నుండఁ గలిగితిమి." అని వచించి బండిచెంతకరిఁగి, యందుఁ దా నింటనుండి తెచ్చియుంచినపరికరములను బయటికిఁ దీసెను. దేవలదేవి యింకను నట్లే శోకించుచుఁ గూర్చుండి యుండెను. మధురానాథుఁ డామె నూఱడింపు మని చెప్పి చేయిఁబట్టి లేపెను. ఆమెయు నప్పుడు స్మృతిఁ దెచ్చుకొనెను. ఎంతఁజెప్పినను గమలకుమారిపట్టు మాన దని యెఱిఁగి యామె దుఃఖమును మ్రింగి కమలకుమారికి సాయ మొనర్ప ముందునకుఁ జనెను. ఆసమయమునకు చిత్యారోహణ మొనర్చుటకు వలయునవి యన్నియుఁ గమలకమారి తెచ్చి యుండెను. ఇట్టితరుణముల కివియన్నియు ముఖ్యము లని యామె కెవరు చెప్పిరో మధురానాథుఁ డూ

హింప లేక విస్మితుఁ డయ్యెను. కాని, సహగమన మొనర్ప నిశ్చయించినయీమె కేమి తెలియు ఘనాదు? అని తలంచి దేవలదేవి కొకరక్తవర్ణాంబర మొసఁగి కమలకుమారికిఁ గట్టనిమ్మనెను. అనంతర మానతికిఁ గుంకుమబొట్టు వివాహకాలమున వధువు కిడుబొట్టుచందమునఁ బెట్టి, పాపటసందునఁ గుంకుమ ముంచి కేశబంధమునఁ బువ్వులిడి యామె నలంకరించిరి. చితి యొకవిధముగఁ బేర్ప వలసి యుండెను. భిల్లులా పర్వతప్రాంతమునఁ దిరిగి యెండుగంధపుఁజెక్కల నేరి తెచ్చిరి. ఈచెక్కలతో సహగమనమున కర్హ మగు రీతిగ జితిఁబేర్చి మధురానాధుఁడు కమలను గని "తల్లి, యొక్కమాటు నీతండ్రిని, దేవలదేవినిఁ గౌఁగిలించి నీతల్లిని స్మరించి నీభర్త పాదుకలఁ దీసికొను" మనియెను.

అతఁడు చెప్పిన ప్రకారమామె [illegible] కార్యము జేయుచుండెను. సంగ్రామసింహుఁడు [illegible] బిగిచేసి యొకచో గూర్చుండి యుండెను. అతఁడు శోకవిహ్వలుఁడై యుండెను. [illegible] సంసిద్ధ మగుకొలఁది నాతని హృదయము ద్రవించుచుండెను. తాను కన్నకూఁతురు తనకన్నులయెదుట నగ్నిపాలై యుట్టిదుఃఖ మొందవలసెగా! ఇంతకన్న విచారకరమైన దేముండును! అను విచారమాత్రనిలోఁ బ్రజ్వరిల్లుచుండ శూన్యదృష్టి నాతఁడు నలువంకల బరికించుచుండెను. ఇంతలో నాసీరపత్నియు, వీరకుమారియు, నగు తన యనుంగుబిడ్డ తన్ననమీపించి, నమస్కరించి, స్థిరచిత్తముతో నిట్లనెను. పితాజీ, వివాహకాలమున నన్ను మీ రెవ్వరి కప్పగించితిరో, వారితో నే నిహపరలోకములయందును, గలసి యుండవలయునని యిచ్చగించి యుండి కదా నన్ను వారి కప్పగించితిరి! మఱి యిప్పు డీశోక మేటికి? లెండు! నన్నొక్కమాఱు కౌఁగలించుఁడు. నేను మీయాజ్ఞఁ గొనవచ్చి యున్నాను. వివాహమునాడు నా

చుబుకముబట్టి బుజ్జగించుచు తల్లీ కమలా; పోయిరమ్మని శ్వశురగృహమున కరిగి సుఖింపు మని యాశీర్వదించితి కే అట్టులే యిప్పుడు నాశీర్వదించి నాకిఁక సెలవిమ్ము, ఇంచుకైనను దుఃఖింపవలదు. మీ యల్లుని పాదుకలఁ గొని నే మహదానందముతో సతి నైతి ననియు, నొకదుఃఖనిశ్వాస మైన విడువలే దనియు, మాతాజీకిఁ దెలుపుడు నాయందలి ప్రేమమంతయు దేవలదేవిపై నుంచి యామె యే నే నని భావింపుము. పుట్టినింట నాకు జరుగఁదగిన మర్యాదలన్నియు నామె కొనర్పుము. అని మాతాజీని నేఁ బ్రార్థించితి నని వచింపుఁడు. పితాజీ, యింతఁ జెప్పెదు రా? అయ్యో, యిట్టు లేలఁ గన్నీరు తేలవైచెదరు? సోదరి దేవలదేవి, నామాతాపితరుల కిఁక నీవే నేను. వారిని శ్రద్ధతోఁ [illegible] లొనర్పుము. ఇంత [illegible] ? మధురానాథజీ, [illegible] నమస్కరించెదను.

అని వచించి యందఱకును నమస్కరించి, కమలకుమారి మంత్రముల నుచ్చరింపఁ బౌరోహితునకు సూచించి చితికడ నిలిచెను. పౌరోహితు డెంతప్రయత్నించినను దుఃఖము నణంచలేక పోయెను. మంత్రములు పఠింపఁబోవ నొక్కమాటయు వెలువడ దయ్యెను. వెలువడిన యొకటి రెండుమాటలును దుర్భర దుఃఖసంయుక్తము లై యుండెను. అప్పుడు కమలకుమారి యితనిఁ గని మందహాసవదనముతో "మధురానాథజీ, యిట్లేమిచేయు చున్నారు? మీరె యాతురమున దుఃఖించుచుండఁ బితామాతల నోదార్చువా రెవ్వరు? మీరును స్పష్టముగ మంత్రోచ్చారణము చేయకున్న నే సహగమనము చేయుట శాస్త్రోక్తముగ జరుగ దని నాకసం

తృప్తి కలుగదా? వచింపుము నేనిప్పు డేమి చేయవలయు?" నని యతనికి ధైర్యము పురికొల్పెను.

"బిడ్డా, నీవు మహాపతివ్రతాతిలకమవు. మామంత్రములు నీకేల" నిన్ను మే మాశీర్వదించుటకు మారుగ మే మే నీయాశీర్వచనముల నాశించెదము. నీవు మమ్ము నమస్కరించుట యటుండ నిన్ను మేము నమస్కరింప వలయును. కాని, నీవు కోరుచుంటివి గాన, నిటు రమ్ము. మంత్రపఠనానంతరము—— ఆఁ —— ఇదేమి! ఇద్దఱాశ్వికు లిటు వచ్చుచున్నా రెవ్వరు? సమీపించిరే!

కమలకుమారి యీవంకకు దృష్టి మరలించి చూచెను. అదే, నిజముగనే, యించుమించుగ నేఁబదిమంది గుఱ్ఱపువారు లాచితి సమీపమునకు వచ్చి గుఱ్ఱముల నాపిరి. అంతట ముసల్మానులభా లో "నిదేమి! ఇదేమి!" అనసాగిరి.

ఇట్టిసమయమున నీయాశ్వికు లాకస్మికముగా సాకు సమీపించుటచేత గమలకుమారి మిగుల భయగలవర మందెను. పసిచూలకొని పడిన నిట్టివేళలలో నశుభ మని భావింపఁబడుచున్నదో యట్టివారే సాదను సమీపించుట యన నేమి? ఇంక నెట్టివిఘ్నములు ముందు పస్థిత మగునో యెవరి కెఱుక? కమలకుమారిహృదయము చీలునట్లు లుండెను. అట్లుండియు నామె యించుక ధైర్య మవలంబించి చితి న మీపించి, మధుకానాథునిఁ గేకవేసెను. అంతలో నాగంతుకాశ్వి కులలో నొక్కఁడు ముందునకు గుఱ్ఱమును బోనిచ్చి, యామెం గని గుఱుతించి "ఎవరు! కమలకుమారీ? నీవు చితారోహణ మొనర్చు చుంటివా! ఇాగున కామోదించిన దెవరు? నీతండ్రియేనా సంగ్రామసింహుఁ డేనా! భళిభళీ" అనెను.

తమ్మెరుఁగ గుఱుతించి పేరునఁబిలుచు నీవ్యక్తి యెవ్వఁ డని యి మ్మవురు నాశ్చర్యముతో నాతని నీక్షించిరి. కాని గుఱుతింపలేకపోయిరి..

అయినను గమల వాని యెదుటి కరిగి "బాబా, నీ వెవ్వఁడవైన నేమి నాదృఢనిశ్చయమున కడ్డురాకుము. ఎంతెంతో ప్రయాసముతో నంద ఆ వేది యనుమతిఁ గైకొని, యెవరికినిష్టము లేకున్నను, నేను సతీ ధర్మానుసారముగాఁ బ్రవర్తింప సమకట్టితిని. నే నిప్పుడు స్వర్గద్వారమున నడుగుపెట్టినట్లే సంతోషించు చుంటిని. ఇప్పటికిని నీ వడ్డురాకుము. నీవు రాజపుత్రుఁడవే యైన నన్ను నీధర్మసహోదరినిగా భావించి సుక్షత్రియసతీలలాముల కుచిత మగునీసహగమన కార్యమునకుఁ బూననిమ్ము. నీవు రజపుత్రుఁడవు కాకపోయినను నిన్ను బ్రార్థించెదను—నన్నాటంకపెట్టకుము!" అని దిటముగాఁ బలికెను.

... నను నస్థైర్యముఁ గని యానూతనపురుషుఁ డమితాశ్చర్యాన్వి ... నిలిచెను. సుక్షత్రి ... టంకపెట్టు టనుచిత ... రాలోచించినను నది ... కుండి పిదప నా ... కాలము! ... మెను గని యిట్లు లనెను!:— "కమలకుమారీ, నే నెవ్వఁడ నగుటయుఁ దెలుపుట కిది వేళ కాదు. కాని, నీ కింతమాత్రమే చెప్పుచున్నాను. నీ విన్నిచితారోహణ మొనర్పనీయక, నావెంట నెత్తికొని పోవుటమాత్రము నిక్కము మీ రందఱు బుద్ధిమంతు లైనచో నేఁ జెప్పినట్లు వినుఁడు. కావున్న—"

ఇంతలో వృద్ధమంత్రిసింహుఁ డాతని కట్టెదుటఁ దటాలున నిలిచి "ఏమి? నీ వెవ్వరిసముఖమున నిలిచి పేలుచుంటివో తెలియునా! గరుడపక్షికులాయమునఁ జొచ్చి దానిపిల్లల నెత్తికొని పోవఁ దలఁచినచో గరుత్మంతునితోఁ బోరవలసి వచ్చునుగదా! నీచుఁడా, సతీధర్మమునకు విఘ్న మాపాదించునీ వధమాధముఁడవు! నీకు దేహాంతశిక్షయే!" అని గద్దించెను.

వృద్ధుని దేహ మంతయు రోషావేశపరవశమై గడగడ కంపించు చుండెను. కన్నుల నగ్నిస్ఫులింగము లురులుచుండెను. కుడిచేతఁ గరవాలము నూడఁదీసికొని వారిపైఁ దాఁకెను. అంత నిరుపక్షములవారును బోరసాగిరి.

ఒక్కరసపుత్రుఁడు మహమ్మదీయధర్మావలంబి యయ్యెనా, యౌరంగజేబుపాదుషహా తన పితరులకు స్వర్గసుఖము గలిగినట్లో, లేక తన కొడుకుపుత్రుఁ డుదయించినట్లో, మహానందమొందుచుండును. అందునను ముఖ్యముగా నేరసపుత్రవంశముపై నాతని వక్రదృష్టి మరలి యుండునో, యావంశమునకలి వా రెవ్వరైన—ఎట్టిహీనులైనను—దనమతమునఁ గలిసిరా, అలంగీరుపాదుషహా తనరాజ్యమం దంత [illegible] యున కుదయభానుఁ డుత్త [illegible] రాజవంశమందలి యొకా [illegible] జన్మించినవాఁడు. అయి [illegible] త్తుఁడ ననియు, రాణా [illegible] ననియు గర్వముతోఁ జెప్పుకొనుచుండును. నిజజన్మకథను మఱుఁగుపఱచుచుండును. ఏమనుజునిప్రవర్తన మైనను దనస్థితి కనుకూలముగ నుండవలయును. అటుగాక స్థితిని మించి ప్రవర్తించిన నాపదలపాలు గాక మానఁడు. ఉదయభానుఁడు తన జన్మోదంతము మఱుఁగుపెట్టి రాజవంశస్థుఁడ నని సకలవిషయములందును ముందునకు వచ్చుచుండెను. అది గని యాతనియెదుట ని కొందఱు వానిని దిరస్కరించుచుండిరి.

ఉదయభానుఁడు నైజశూరుఁడై సాహసి, లావణ్యశాలి, కుశాగ్రబుద్ధి, మహత్వకాంక్షి. కాని, మహాగర్వి. ఆగర్వమునకు మూలము వనే యున్నతపదవి నొందవలయు ననుమహాకాంక్షఁ దీర్చుకొనఁ నుదయపురమున నాతని కవకాశము లేకపోయెను. తనజన్మవిషయకకళం

నము దుడిచివేసి రాచదర్బారున నున్నతపదవి నంద వలయు నని వాఁడు బహువిధప్రయత్నము లొనర్చెను, కాని కోర్కె తీరినది కాదు. దర్బారున నున్నతోద్యోగము వడయవలయు నని ప్రయత్నించుటే గాక గొప్ప రాజవంశమునఁ బుట్టిన రాకుమారిని, రూపగుణలావణ్యరాశిని బెండ్లియాడ వలయు ననియు నతఁడు పలుదెఱఁగుల బ్రయత్నించెను. కాని, దాసీపుత్రుఁ డను కళంకము వాని కుండుటచే యశము లభింప లేదు.

ఉదయభానుఁ డే రాకుమారితను వివాహమాడఁ దలంచెనో యామెయే కమలకుమారి. కమలకుమారి సంగ్రామసింహుఁ డను గొప్పసరదారు నేకపుత్రిక. అతఁడు తన వృద్ధతము సంగ్రామసింహున కెఱుకపఱచెను అప్పుడు సంగ్రామసింహుఁడు హంసి రాజహంసునఁ దగుఁ గాని కాక మెంత సున్నదున ... ఱెక్కలకు వెల్లవేసికొనిన హంసయగునా! ... గోరఁజాలునా!" యని పరిహసించి తృణీకరించి యతనిని బంపివేసెను.

అప్పటినుండియు నుదయభానుని హృదయమున సంతాపాగ్ని ప్రజ్వలింపసాగెను. కాని, కమలకుమారిని హస్తగత మొనర్చుకొనుటకు బ్రయత్నములు మానఁడయ్యెను. అటులైనఁ గమలకుమారి వీరసింహుని వరించి పెండ్లాడుట నెఱిఁగినప్పుడాతని సంతాపాగ్ని జ్వాలలు మేరమీఱెను. వీరసింహుఁ డుత్తమరసపుత్రవంశుఁడు రాజకులోత్పన్నుఁడు. ఉదయభానున కితఁడు పితృవ్యపుత్రుఁ డనఁ దగును. వీరసింహుని జనకుఁడు నుదయభానుని జనకుఁడు నేకోదరజన్ములు. కాని యుదయభానుఁడు తనతండ్రికి దాసీపుత్రుఁ డగుటచే నెవ్వరు వీరద్దఱ నన్నదమ్ములనుచుండ లేదు. ఇరువురు నించుమించుగ నేకవయస్కులు. ఇరువురు నొక్కచోటనే విద్యల నభ్యసించిరి. కాని పిమ్మట యుక్తవయస్కులైనప్పుడు రాజసభలో వీరసింహున

కధిక సన్మానము లభించు చుండెను. ఉద్యోగపదవియుఁ గ్రమక్రమ
ముగ నధికాధికము కాఁగా నతఁడు రాణా రాజసింహునకత్యంతకృపా
పాత్రుఁడయ్యెను. ఇవియన్నియుఁ జూడ దాసీపుత్రునకుఁ గనుఁగుట్టెను
వాఁడు మత్సరగ్రస్తుఁడయ్యెను వీరసింహునెడఁ గ్రోధద్వేషము లొదవె
మెను.

ఇట్లు తా నెన్నివిధములఁ వీరసింహునకు సమానుఁడ ననిపించు
కొన వలయు నని ప్రయత్నించినను లాభము లేకపోయెను. అటు
పైఁబో మనసారఁ గోరినకాంతామణియు వీరసింహునకే లభించెను.
ఇక నిచ్చట నున్నతస్థితికి వచ్చునవకాశములు లేవు. సకలసన్మానము
లును వీరసింహునకే లభించు చుండెను. తన్నుఁ బురస్కరించువారై
న తేగ [illegible] ద్వేషము, వె
[illegible] రాజసింహు
[illegible] చిరకాలను
[illegible] పాదాక్రాంత
మొనర్చుకొన వలయు నని తలఁచు చుండెను. కాని రాజసింహుఁ
డు సామాన్యుఁడా? ఔరంగజేబునాటక లీతనిముందు సాగినవి కావు.
రాజసింహుఁడు, తనజాతీయులతో నేకమై యెట్టులైన నీతని లోం
గించుకొనవలయు ననియు, హిందూదేశమున మొగలులరాజ్య మే
లేకుండఁ జేయవలయు ననియు భావించు చుండెను.

ఔరంగజేబువర్తనము లెప్పుడును సరళరీతి నుండవు. తనయాశా
తృప్తికై సర్వదా ప్రయత్నము లొనర్చుచునే యుండును. అట్లే
యిప్పుడును రాణా రాజసింహునిరాజ్యమున నెవ్వరైనఁ దన కంకితుఁ
డగునేమో తనస్మాలమున నచటివృత్తాంతము తెలియఁగ వచ్చునే
మో యని యరయుటకై యెందెందు సైన్యములఁ బంపి యుండె
ను. ఉదయభానుని యదృష్టచక్రము తిరిగిపోయెను. అతఁ డవ్వారి

తోఁ గలిసి కుట్రలు పన్నుట కారంభించెను. వీఁడు పాదుషహాక త్యంతప్రియుఁ డయ్యెను. వీఁ డేమి చేసినను బాదుషా మన్నించు చుండెను. ఇట్టిస్థితిలో నుదయభానుని గర్వమును నహంకారము మి న్నంట సాగెను. కొలఁదికాలమునకే రాజసింహునకు వీనియెడ న నుమాన మంకురించెను. అంత వీనిని రాజ్యమునుండి వెడలఁగొట్టిం చెను. నిజముగా వీని కష్టములకు మరణశిక్షయే తగినది. కాని వీనియ దృష్టబలమువలన దేశభ్రష్టతయే లభించెను!

ఇఁక నేమిభయము! ఉదయభానుఁడు నిర్భయముగా, బహిరంగ ముగా డిల్లీశ్వరు నాశ్రయించెను. ఇతఁడు సుందరాకారుఁడు, చతు రభాషణుఁడు, కుటిలనీతివిశారదుఁడు, శూరుఁడు! తా నుదయపుర రాజవంశస్థుఁడ ననియు, రాణాబంధువుఁడ ననియుఁ జెప్పుకొనుటయె కాక డిల్లీశ్వరునకు ప్రీతికొరకై మహమ్మదీయమతధర్మమును స్వీక రించెను! ఇఁక నౌరంగజేబునకుఁ గావలసిన దేమున్నది? క్రమక్ర మముగా నితఁడధికాధికారపదవుల నందఁ జొచ్చెను. అనతికాలమున నె యౌరంగజేబుచక్రవర్తి కత్యంతవిశ్వసనీయులును, నాంతరంగిక మిత్రులును, సహసరదారులలో నొకఁడయ్యెను.

ఔరంగజేబుచక్రవర్తి కుటిలనీతియందే మిగులనంతసించు చుం డెను. రాజపుత్రస్థానమందలి రసపుత్రులను సమూలవిచ్ఛేద మొన ర్చవలయు ననుప్రబలేచ్ఛ యొకప్రక్క, దక్షిణాపథమందలి శివాజీ మహారాజును, దత్స్థాపితమహారాష్ట్రరాజ్యమును నడుగంటఁ బెఱికి వేయవలయు ననుమహాత్కాంక్ష మఱొకప్రక్క నీతని బాధించు చుండెను. అందునను శివాజీమహారాజు డిల్లీనుండి గుప్తముగాఁ బాఱిపోయినప్పు డౌరంగజేబు మిగుల దుఃఖించెను. అప్పు డతఁడు తనగడ్డమును నెవ్వరైన బలిమిని నూడబీకి యున్నను నంతగ దుఃఖిం చియుండఁడు. కుటిలనీతిలోఁ దానింతప్రవీణుఁడై యుండి యెంతొ

తో కష్టములకు లోనై యతనిఁ బట్టి కారాగృహమున నుంచ, నతఁడు తన కనుమొఱంగి తప్పించుకొని పోవుటకన్న నవమానమింకేమున్నది? కాని, మోసముచే జాతిపోవు వ్యయమునకు పరితపించుచుఁ గూర్చుండుటలో నర్థమేమని తలఁచి మరల నతనిఁ బట్టుట కనేక ప్రయత్నము లొనర్ప బూనఁడయ్యెను. వెంటనే తన కపటమార్గము ననుసరింప సాగెను. తొలుదొల్తఁ దనకు శివాజీపైఁ గోపము లేదని చూపుట కారంభించెను. కొన్ని యొడంబడికలు చేసికొనెను. కొన్ని దుర్గములు, కొన్ని పరగణాలు, కొన్ని యూళ్లు, శివాజీ వని యంగీకరించెను. అంతియే గాక స్వయముగఁ గొంతప్రాంత మాతని కిచ్చి, కొంత సర్వాధికారము నిచ్చెను. ఇట్లన్నియుఁ జేయుట యతనిఁ దనకు లొంగఁ జేసికొనవలయు ననియే. జసవంతసింహునకు షాహ [illegible] హాస్యముగా "ఎన్ని [illegible] ంచకుఁ గావ సిన [illegible] పన్ని వాగ్దానము [illegible] బయ్యెను! మీరు నాకు శత్రువు లనియు వచించి, సమయము మొనసిన నాకేమిఁ దిరుగుటకును సంశయింప మరియు నాతని కెఱిఁగింపుఁడు. కాని, యెటుచేసినను సరే, వానిని నిర్బంధించి నాకడకుఁ గొని రావలయును!" అని పలుకుచూ ఆజ్ఞాపించుచుండెను.

కాని, యీవర్తన మంతయుఁ గపటపూరితమని ధూర్తుఁడగు శివాజీ యెఱుంగకుండ లేదు. ఈవ్యూహ మంతయు నౌరంగజేబుని కుటిలనీతి ననుసరించినదియే యని తెలిసి యతఁడు తత్ప్రతీకారప్రయత్నములు మానఁడయ్యెను. చక్రవర్తి చేసినయొడంబడికల వెనుకఁ దాఁగి తనముందుకార్య మేదియో నెఱవేర్చుటకే శివాజీప్రయత్నములు సేయుచుండుటకుఁ గృతనిశ్చయుఁ డయ్యెను.

డము (దుర్గము) మాత్రము వారి కీయ నైతిని. కావునఁ దద్రక్ష ణార్థము నీ వరిగి దుర్గమున నుండుము. అంతియేగాక, జస్వంతసిం హునిప్రవర్తనమునెడ దృష్టి యుంచుము. అతఁ డేకవేళ స్వామి ద్రోహియై శివాజీనిఁ గలిసెనేమో తెలిసికొనుము. అదే నిజ మైనచో నిదర్శనపూర్వకముగా నా కెఱుకపఱచితివేని వాని యధి కారపదకీయే గాక వాని రాజ్యమంతయు నీదే—జోధపురమునకు నీ వధిపతి వగుదువు రాజపుత్రులందఱు నీకుఁ బాదాక్రాంతు లగు దురు. కడుజాగరూకతతో మెలఁగుము." అని యాజ్ఞాపించెను.

అయాచితముగ నత్యల్పకాలముననే తనకొదవ నున్న మహానన్న ... సంభరితుఁ డయ్యెను. ... యై చక్రవర్తియెడల ... ప్రవర్తన మంతయు ... పఁ ... నను. ... యుల గాంచిచో మాత్ర మేమి! నాయలౌకికబుద్ధిబలము లేదా? కావలసినన్ని నేరములు సృష్టించి వాని పై మోపఁ లేనా? వలసిన న్నిదర్శనములు చూపఁ జాలక పోదునా! ఎన్ని మోసము లైనఁ జేయ లేనా! నాఁడు నిజముగనే మీయెడ ద్రోహ మొనర్చెన పాదుషాహకు నమ్మికఁ గలుగఁ బలికి, నిదర్శనములఁ జూపి, వాగ్దత్తము చేసికొని జోధపురరాజ్యముఁ గొనెదను. దక్షిణాపథమునకు సుబేదారిత్వముఁ గైకొనెదను." అని తనలో నానాప్రకారముల నాలోచించుచు సంతోషసాగరమున నోలలాడ సాగెను. ఇన్నిటికి నవసరము లగు కపటవ్యూహముల నప్పుడే రచించుటకు నిశ్చయించెను. మొగలుసైన్యమున వేయిభటులకు రెండు వేలరణవాద్యములవారుం డుదురు. ఆపద్ధతి ననుసరించియే యుదయభానుని సైన్యము నుండెను. తనకు సహాయార్థము రజపుత్రయోధుల నేవేయిమందని దీసికొనెను.

ద్రోహి యగు శివాజీ నెట్టులైనఁ బట్టిరం డని యౌరంగజేబుచక్రవర్తి మోఅజీయు జస్వంతసింహుల కెన్నియైన రహస్యాజ్ఞాపత్రములఁ బంపు చుండెను. వారికడనుండి సమాధానము లేదు. వా రేమి చేయుచుండిరదియుఁ దెలియ లేదు. చక్రవర్తి నానావిధాలోచనాందోళితుఁ డయ్యెను జస్వంతసింహుఁడు తన యాజ్ఞ ధిక్కరించి యుండునా? శివాజీ పిరి నోడఁబఱిచికొని యుండునా? జస్వంతసింహుఁడు విశ్వాసఘాతుకుఁడై యతనికి లోఁబడి యుండునా? చక్రవర్తికి జస్వంతసింహునెడల ననుమాన మంకురించెను! అనుమాన మంకురించినంతనె తనవ్యూహము లన్నియుఁ దనకాంక్ష లన్నియు నశింపఁబోఁగదా యని యతఁడు పరితపింప సాగెను. అంతట జస్వంతసింహ నడవడిపైఁ గన్ను వేసి యుంచుటకు నిశ్చయించెను. అతని ప్రవముఁ జక్కఁగఁ బరీక్షించుటకుఁ దగినవా రెవరు? ఎవరి నిష్ఠా దార్ఢ్యమున నమ్మఁదగును? అని విచారించుచుండ నుదయభానుఁ డనిహ్పృచ్చత్రువులకు గోచరుఁ డయ్యెను. అక్షణమే వానిని దనసముఖమునకుఁ బిలిపించెను. "ఉదయభానుజీ, నీకు సహాయార్థము వేవురు రాజపుత్రసిపాయీలఁ గొని దక్షిణాపథమునకుఁ దత్క్షణమే బయలుదేఱుము. జస్వంతసింహమోఅజీములకొఱకు మఱి మూఁడు వేలు సిపాయీల నీవెంటఁ దీసికొని పొమ్ము. మఱియు, నే నొసఁగు సంచి (జాబు రహస్యముగా నందుంచిన సంచి) జస్వంతసింహున కిమ్ము. నా యాజ్ఞ శివాజీకిఁ దెలియఁగలదు. ఆమాయావి కొండాణగడమునకు రాఁగలఁడు. ఇట్టిసమయమున నిన్నుఁ బోలినశూరుఁ డగుసర్దారుఁడే యక్కడ నవసరము. ఆపరిసరప్రాంత మంతయు శివాజీ కిచ్చివేసినను గాని కొండాణదుర్గము మనయధీనమం దున్నది. ప్రాంత మంతయు నతనికి లోఁబడి యున్నను దుర్గముమాత్రము మన కున్న నెట్లో చేయవచ్చును. ప్రాంత మంతయు మనచేత నున్నట్లే. కావున, నాగ

వారివెంట వాద్యములవాం డ్రింకను. జస్వంతసింహునకు సహాయార్థము మూడువేలమిశ్రభటు లుండిరి. సైన్య మంతయు నాలుగువే లయ్యెను. కాని వాద్యములు వాయించువా రంతకు రెండింత లుండిరి. ఇంతటిమహాసైన్యమును దీసికొని, యుదయభానుడు తాజోధపురపుమహారాణా యైనట్లే సంతసించుచు, మిక్కిలిసంబరముతో ఢిల్లీపట్టణము వీడి దక్కనుప్రాంతములకు, కొండాణగడమునకు బయలుదేరెను.

ఎంతస్వల్పముగ నున్నతపదవి లభించినను గన్నుమిన్నుగానక గర్వించుట నీచమానవులకు సహజము. అట్టియెడ నుదయభానునిం గూర్చి వేఱుగఁ జెప్పనేల? ఉదయపురమున నీచాతినీచుఁ డని కులహీనుఁ డని రాజద్రోహి యని, తిరస్కరింపఁబడి పరిహసింపఁబడి రాజ్యమునుండి వెడలనడుపఁబడినయీ యుదయభానుఁడు నేఁ డెంతయౌన్నత్యము నందెను! ఢిల్లీశ్వరుఁ డౌరంగజేబుచక్రవర్తికత్యంతవిశ్వాసపాత్రుఁ డగుసరదారుఁ డయ్యెను. జోధపురసింహాసన మిచ్చెద ననియు, దక్కనుప్రాంతములకుఁ బ్రాతినిధ్య మొసఁగెద ననియు ఢిల్లీశ్వరుఁడు వాగ్దత్త మిచ్చి యుండెను. కుటిలనీతివిశారదుఁ డగునౌరంగజేబునకు సైతము కను మొఱంగి పాఱిపోయిన మాయావిని శివాజీని అడఁచుటకై బయలుదేఱి యున్నాఁడు. వెంటనపారసేనాసాగరము! ఇంతటిపరివారసహితుఁడై మేవాడ రాజ్యమునకుఁ బోయి యచటివారినందఱఁ జకితులఁ జేయవలయు నని యితనికి గోర్కె జనించెను. అక్కడివా రితని బరిహసించినవారే, తిరస్కరించినవారే! అట్టివారియెదుటఁ దన యౌన్నత్యముఁ బ్రదర్శింపవలె నని కోర్కె జనించుట యాశ్చర్యమా! అంతియే కాక వా రందఱు చేతను మన్ననల వడయుదు నని యతనికి నమ్మిక కావున ఢిల్లీనుండి దక్కనప్రాంతముకు సరళ మగుబాట యుండినను నటు పోవుట

మాని మేవాడరాజ్యమునుండి పోవలయు నని యీనైపులకుఁ బోవ సాగెను. ఇప్పు డాసేనాసమూహమునకు దాన నాయకుఁ డగుటచే నెవ్వరు నీతనియాజ్ఞ మీఱరు. కావున వా రిప్పు డారవలీపర్వతపం దలియొకమార్గమున నడువ సాగిరి. సేనాధిపతియు సైనికులును నిటు లందందు విడియుచు విశ్రాంతిఁ గొనుచు, హాయిగఁ బోవు చుండిరి. అది మాడ, వా రేయుద్ధమునకుఁ బోవున ట్లుండక, యేదోవివాహ మునకుఁ బోవున ట్లుండెను!

ఔరంగజేబుపరిపాలనమున సైనికు లంద ఱసాధారణముగా విష యలోలు రై పానాదిదుర్వ్యసనాధీను లై యుండిరి. వారికి జిహ్వా చాపల్యము ప్రబలము; దోఁపుడునం దధికదృష్టి; ఆదోఁపుడులయందు ముఖ్యముగాఁ గాంతాకనకములయెడ నత్యంత్య మగుప్రీతి; కావున

...లను నాశము చేయు

...చియే యుదయభా

... గాతి స్పష్టభాషణ ప్రియుఁడు, కావున నతని నౌరంగజేబు మిగుల ద్వేషించు చుండెను. కావున నేవేళ కేమివచ్చునో యని సర్వదా తనరాజ్య సంరక్షణము నందుఁ దత్పరు డైయతఁడు బహుజాగరూకతతో మెలంగు చుండెను. ఏయేమార్గములలో మొగలుసైన్యము ప్రవేశము గా వచ్చు నని యతని కనుమానము కలుగుచుండెనో యాయా ప్రదేశములను, మార్గములను, రక్షించుట కై తనకత్యంత విశ్వాసులును, స్వరాజ్య రక్షణముకొఱకు స్వధర్మసంరక్షణార్థము ప్రాణము లైన సమర్పింపఁ దత్పరు లగువీరనాయకుల నేర్పఱచి యుంచెను. కమలకుమారి భర్త వీరసింహుఁడు. రాజసింహున కధికప్రేమ పాత్రుఁడు. పవిత్రి రసపుత్రకిశోరము మొగలులకు బరమశత్రువు మహాపరాక్రమోపే

తుఁడు కావున నీ రాజసింహుఁ డతని నారవలీపర్వత మార్గసంరక్షణ మునకు నియమించెను.

ఇత్తీరున నన్నివైపులను శత్రువులకు, జొరరాక కట్టుదిట్టము లొనర్చుటలో రాణాయుద్దేశ మేమన, నేవేళకైన నౌరంగజేబుసైన్య మేవైపున వచ్చినను, నచటివారు తమ కావార్త పంపి తా నింకను దత్సహాయార్థము సైన్యముఁ బంపువఱకు శత్రువులను రాజ్యములో నికి రాకుండ నడ్డగించుటయే కావున నిప్పు డుదయభానుఁడు తన సైన్యముతో నీదేశములకు రావలసినయవసరమే యుండలేదు. కాని యతఁడు తనయున్నతపదవి తనయాడంబరపటాటోపములు, నీదేశ మండలి వీరులకుఁ జూపి, తనయెడ నీర్ష్యవహింపఁ జేయవలయు నని యు, వదనోదవిన, నేదేనొకచోటఁ దనపరాక్రమము, బ్రకటించి కొండఱు వీరుల [illegible] బంధించి యౌరంగ [illegible] కడకుఁ గొనిపోయి పాదుషాహ [illegible] కీర్తిని సంపాదింపవలయు యు నిట్టు లనేక విధముల నాలోచించి మేవాడ [illegible] దక్కను ప్రాంతములకుఁ బోవుట [illegible] సైన్యస [illegible] కావున, మార్గమునందందు విడియుచు, సావకాశముగా మహో ల్లాసముతో వచ్చుచుండెను. తన కిప్పు డదృష్టచక్రము తిరిగిపోవు టచే నేదేనొకపరాక్రమకార్యము తనవలన ఘటిల్లినఁ దనకు మఱింత లాభ మొదవఁ గల దని, నానందసాగరమున నోలలాడుచు, నుద యభానుఁ డనతికాలమునకు మేవాడదేశమండలి యొకకాననముఁ బ్రవేశించెను. అచట నొకబయలు చూచి, యందు సైనికుల విడి యఁ జెప్పి, తాను మృగయాక్రీడకై యాయరణ్యాంతర్భాగమునఁ జాలదూరము పోయెను. అప్పుడు తనతో నించుమించుగ నేఁబదిసిపా యీ లుండిరి. అతఁ డాయరణ్యమున నడవిపందుల వేఁటాడుచు, వాని వెంటఁ బోవుచు నాకస్మికముగాఁ గమలకుమారి చితారోహణ

మొనర్పుస్థలమునకు వచ్చిచేరెను. వెనుకటిప్రకరణమున సూచింపఁబడి నరీతి నామెచితారోహణమునకు విఘ్నముఁ గల్పించెను.

కమలకుమారి హృదయమునఁ బతిధ్యాన మొనరించి యాతని పాదుకల హస్తమం దిడికొని పాదసాచ్చుటకు ముందరి కరిగెను. అంతలో నీసైనికు లాసాధ్విని సమీపించి యామెను జుట్టిముట్టిరి.

ఈయాగంతుకు లెవ్వరో సంగ్రామసింహాదులకుఁ దొలుదొల్త తెలియ లేదు. హైందవస్త్రీ, రాజపుత్రకాంత, క్షత్రియవనిత తన పతితో సహగమన మొనర్పనుండ, నామె పవిత్రకార్యమున కిట్టి విఘ్న మొదవించుట కేహైందవుఁడు సాహసింపఁ గలఁడు. వీఁ డెవఁడో కలుషుఁడుఁ అకడై యుండఁ బోలు నని వా రూహించిరి. కాని, స్వల్పకాలమున [illegible] ించెను. ఆసేనానాయ [illegible] జ్ఞల నిచ్చు చున్నను, [illegible] తీరు బట్టియుఁ బటా [illegible] కాఁడని స్పష్టము [illegible] సీనము యొక్క వారి కెంత తెహరో, వా రెవ్వరగుట యుఁ దెలిసికొనుటకుఁ దగియుండ లేదు పవిత్ర మగుసహగమన మున కడ్డువచ్చు వారి దటికిమైనను నాపవిత్రకృత్యములు సాంగము గా నెఱవేర్ప వలయు నని సంగ్రామసింహుఁ డనుకొనెను. కావున, వెంటనె యతఁడు తనకరవాలముఁ దీసికొని, వారి పై దూఁకెను. ఉదయభానుఁడు నీసూతనశత్రువు నెదుర్కొన సైనికుల కాజ్ఞాపించెను. కమలకుమారిఁ బోలినపతివ్రతాతిలకము సహగమనము చేయనుండ దాని నాటంకపెట్టుట క్షత్రియునకు గోపకారణము గాక మ తే మున్నది! వైరిసైన్యసంఖ్య యెంతటి దైనను గమనింపక సంగ్రామసింహుఁడు వారి పైఁ గలఁ బడెను. కాని, వైరులు శమలో నొక్కని కొఱుగురున్నారు! కనులదేవులు స్త్రీలుత్వరలోనే యుద్ధ

ము ముగిసెను. సంగ్రామసింహుఁడు గాయము తగిలి నేలఁ బడెను. తక్కినవారు మరణించిరి.

ఉదయభానున కిప్పు డొదవినయానందము వర్ణనాతీతము. నిజముగనే తనకదృష్టచక్రము తిరిగిపోయినది! ఇప్పుడు మన్నుఁజేపట్టినను నది బంగారము కాఁగలదు. స్వర్గమునకుఁ దనకు నింక నొక్క-వ్రేలెడే దూరము కలదు. ఆహా! దైవలీల! ఢిల్లీనుండి దక్షిణాపథమున కట్టులే పోక యీమార్గమునఁ బోవలయు నని తనకుఁ దోఁప జేసినదైవము నెంతకొనియాడ వలయును! ఢిల్లీనుండి బయలుదేరునప్పుడు కమలకుమారి యిట్లు లనాయాసముగాఁ దనకు లభింపఁగలదని కలనైన నాతఁ డెంచి యుండ లేదు. అంతియేగాక, యిప్పుడే కాలజ్ఞుఁడైన నిట్లు జరుగఁగల దని నుడివి యున్నను నతఁడు పిరి జ్యోతిషమునకు నవ్వియే యుండును. కాని, యిప్పుడా కస్మికము నిట్లు జరుగుటవలనఁ దనకు స్వర్గాధిపత్యము లభించినంతగ సంతోషించి వరిణ బాధితుఁడై పడియున్న సంగ్రామసింహుని [illegible] యుదయభానుఁ డిట్లు పలుకఁ దొడఁగెను:—

“ఏమి, మామా, హంసి హంసను జెందవలయునే గాని, కాకమును జెందదుకదా? ఇప్పు డేమనెదరు? మీహంసినిఁ జేపట్టినరాజహంస మానససరోవరమునకు వెడలి పోయెను. మీహంసి—హాని హంసి—యిప్పుడు కాకము చేతఁ జిక్కినది. ఆహంసి యాహంసవెనువెంటనే యెగిరిపోవ నెంచి యుండెను; గాని యీకాకముతోనే జీవయాత్రఁ గడుపు మని నుదుట లిఖింపఁబడియున్నది. కావున నిప్పు డేమందురు? ఈకాకముబారిఁ బడక తప్పించుకొనుట కేదైన మార్గ మున్నదా? ఏమి, మామా, యిప్పుడు మీ రీకాకికి మామగారైతిరి—ఇంకఁ బలుక రేం!”

సంగ్రామసింహునకు భయంకరముగాఁ గాయములు తగిలియుండెను. కమలకుమారియు దేవలదేవియు నాతని సమీపమునఁ గూర్చుండి తమచేలాంచలముఁ జింపి యాగాయములకుఁ గట్లుకట్టుచుండిరి. ఉదయభానుని యీ ప్రేలాపనలు విని వారు మిక్కిలిఁ జింతించిరి. కాని, యేమిప్రయోజనము? దుష్టులతో సంభాషించుట తమ్మింకను సవమానపఱుచు వారిఁ బ్రోత్సహించునట్లగునని తలఁచి కమలకుమారి మౌనవ్రతధారిణియై తనతండ్రి కుపచరించుచు గూర్చుండి యుండెను. సంగ్రామసింహుఁడు గాయములనుండి రక్తస్రావమగుటచే నశక్తుఁడై కనులుమూసికొని పడియుండెను. ఇంతలో దేవలదేవి యేదియో మాటాడ నుద్యమింపఁ గమలకుమారి యామెను వారించెను.

[illegible] ...క్యములతో నోనా ... [illegible] ...త్తు రనియు, నందు ... [illegible] ...లనాడ వచ్చు నని ... [illegible] ...ప్రత్యుత్తర మొసఁగకున్న నధికముగ మండిపడును. ఉదయభానుని ప్రస్తుతస్థితి యట్టిదే. సంగ్రామసింహుఁడు గాని కమలకుమారి గాని, దేవలదేవి గాని, వారి పోటుమాటలకు బదులాడకుండుటచే వాఁడధిక కావేశపరవశుఁ డయ్యెను.

"సంగ్రామసింహా మీ రిప్పుడు మౌనధారణ మొనరించినంత జరుగనున్న దానిని దప్పించుకొందురా? రాజసింహునకభిమానపాత్రుఁడవు నీవు; అట్టివానిని నిన్నిప్పుడుపట్టి పాదుషాహాకడకు గొంపోయి యతని సంతృప్తి పఱచెదను. అనంతరము నిన్న గారాగృహమున నుంచిన యీహంసిని నాయధీనము గావించుకొందును. ఈయుదయభానుని గాక మఱి భావించినను నీహంసకాంత యీ కాకినే వరించును. ఈకాకి కంఠముననే పూలదండ వేయ గలదు

ఇఁక వేఱుగతి లేదు. నీ పెద్దానిని నాకిచ్చుటకు నిరాకరించితివో యదియే పరమేశ్వరకృపన, అల్లాకృపన, నాకు జెందవలసియుండెను కాని నఁడుమ నీవడ్డువచ్చి కొంత కాలయాపన మొనర్చితివి. అంతే లె ఇఁక, మిమ్ములడుఁ జక్రవర్తిసముఖమునకు గొంపోయి, యావ ద్వృత్తాంతము నాతనికి విన్నవించి, యతనికడనుండియే యీమెను నేబట్టిగొని కొందును" అనెను. సంగ్రామసింహుఁడికఁ గోపమునడ పలేక పోయెను. వ్రణములనుండి రక్తస్రావమగు చున్నను, నాదుష్టు సిద్ధవ్యాఘ్రునకు రోషము వహించి, తటాలున లేచినిలువబడి "ఉదయ భానూ, నీవు క్షత్రియుఁడవు. రసపుత్రుఁడవు, వీరుఁడవు. అట్టినీవు సహగమనము వంటిపవిత్రధర్మము నాటంకపఱచెదవే! ఏయమ తనభర్తతోఁ జితారోహణ మొనర్చి కైలాసమున నేకలింగజీ సము ఖమున కరుగ సంసిద్ధయై యుండెనో యామె కడ్డమువచ్చి యీ నాదుష్టుని సముఖమున కీడ్చికొని పోయెదవా? [illegible] యత్వము! ఇదియేనా నీరసపుత్రత్వము! ఇదియేనా క్షైత్రవధ మాదుఁ గలనీయభిమానము! అంతకన్నను నీవు—" అని రోష యుత్తేజితుఁడై యింక నేమో పలుకనుండ నుదయభానుఁడు పరి హాసముగా నవ్వెను.

"సంగ్రామసింహా, నేను నీవు నిజ మగుక్షత్రియునిగను నిజ మగు రసపుత్రునిగను నేఁడు కనఁబడు చున్నానుగా! నే నెవ్వఁడనో నీకు మఱపు కలిగెనా? అట్లయిన స్మృతికిఁ దెచ్చెదను, వినుము. ఱెక్క లను సున్నమునఁ బొఱలించి వెల్లవేసికొనినకాకిని. నేను క్షత్రియుఁ డఁ గాను. ఈకమలకుమారిని నాకిచ్చి వివాహము సేయు మని నాఁడు నిన్ను నే నడుగ నే మని యుత్తర మిచ్చితివో మఱచితివా? నాతల్లి దాసియే కాసిమ్ము- అది నాదోష మగునా? కాని యాదో షముమూలమున నేనేఁ గాకము నైతిని- ఇప్పుడు ఱెక్కలు మాఱిన

వి. కావునఁ బూర్వ మీమాంసిని నా కీయ నని నీవు స్పష్టముగ నిరాకరించితివో యామెయే నీతోఁగూడ నా బాఱికిఁ జిక్కి యున్నకారణమున నిప్పుడు నేను క్షత్రియుఁడను రసపుత్రుఁడ నైతిఁ గాఁబోలు! మామా, చెప్పెద వినుము. నే నిప్పుడు రసపుత్రుఁడను గాను. ముసలమానుధర్మము స్వీకరించి యున్నాను. మఱియు బాదుషాహ సమక్షమున యీకమలకుమారిని "నకా" కట్టెదను. అనంతరమే దక్షిణమునఁ గొండాణదుర్గమున కామెను గొంపో యెదను. తెలిసెనా?

ఇట్లు పలికి వాఁడు మఱొక్కపఱి మర్మాఘాతముగా వికటహాసము చేసెను.

3

ఉదయభానునిసంతోషమునకుఁ బారమే లేకపోయెను. ఎవ్వరుదయపురమునఁ దన్నతినీచుఁడని నిందించిరో వారే తనచేతి కిప్పుడు చిక్కి యున్నారు. ఏరూపవతి యగు కుమారిని దా వలచి, తత్ప్రాప్తికొఱకనేకప్రయత్నము లొనర్చియు విఫలమనోరథుఁడై యుండెనో యామెయే యనాయాసముగా తలపని తలంపుగా హస్తగతయై యున్నది. ఇటి వేళను వ్యర్థ మొనర్పఁదగునా? ఆవెంటనే వాఁడు సంగ్రామసింహునిఁ గమలకుమారిని నిర్దేశించి మాటల నిట్లనియెను. "సంగ్రామసింహజీ మాటల మీరు విన్నవించుచున్నాను. [illegible] ఇప్పు డూరక చింతింపవలదు. [illegible] మీ రిప్పుడు మీకూఁతురితో నాతోఁ గూడి రండు. నేను [illegible] కాని, యిప్పటికి దీర్ఘకాలమునుండియు [illegible] తెల్లనివిగాఁ జేసికొని యున్నాను. పైచూపునకైనను హంసనై యున్నాను. ఇప్పుడీహంసిని నాకొసఁగుట కాటంక మేమియును లేదు. కావున నెట్టులైన నీమెను అలంగీకుపాదుషాకడకు గొనిరండు. ఈతకఁ గలవారు ధారాతీర్థమందియే యున్నారు. కావున మీరు మీపుత్రికయు నీద్వితీయస్త్రీ మీరు మూవురును నాతో బయలుదేఱుఁడు ఈద్వితీయస్త్రీ- యెవరైననేమి- కోరినయెడ నింటికిఁ బంపివేయుఁడు. ఈమెను సురక్షితముగా నిలుఁ జేర్చుటకు నాపరివారమునఁ గొందఱవలయు నన్ను బంపెదను.

దేవలదేవి యెంత చెప్పినను నింటికిఁ బోవ నీయకొనదు. కమలకుమారి నిట విడిచి నే నొక్కరిత నింటికిఁ బోవనని యామె యుదయభాను నెదుటనే శపథము వహించెను. ఆమె యధికసంతప్తయై

"ఉదయభానూ, నీవు నీచుఁడ వనియు దుష్టుఁడ వనియుఁ దలఁచు చుంటిమే గాని, నీనైచ్య మింతటి పరమావధికి నధిష్ఠింపఁ గల దని మేమెన్నఁడుఁ దలఁప మైతిమి! ఏమి! ఇట్టిసమయమున నీవుమందు సకరు దెంచి, యిందఱ ప్రాణములఁ గొని, సతీసహగమన ఘనకార్యమున కాటంకపఱచి యాసతియెడల బాపవాసనావహుఁడ వైతివి గా! ఈపాపమున కేమని బదులు చెప్పఁ గలవు!" అని పలికెను.

ఉదయభానుఁడు వికటహాసముచేసి "దేవలదేవీ, ఈకమలకుమారికి వీరసింహుని చితిపై నారోహించుట కెట్టిస్వాతంత్ర్యము లేదు. ఆమె యతనికిధర్మపత్ని కాదు. నే నంతకుఁ బూర్వ మెంతకాలము నుండియో మనఃపూర్వకముగా నామెను గోరివరించి యున్నాను. నే నీసహగమనమున కడ్డువచ్చుటచే నామె నధర్మకృత్యపరావృతను [illegible] హావెంట వచ్చు [illegible] నాయది యే కాఁ [illegible] ప్రింప శంకింపకుం [illegible] లభింపనుండ నిందుఁ బరమేశ్వరు నిచ్ఛ యేమై యుండునో తెలియవచ్చు చుండ లేదా! ఇంతకన్న నధికముగా మీతో ముచ్చటించుచుఁ గూర్చుం డను. ఇంతటి స్వల్పవిషయము కూడ మీకుఁ దెలియరాని యెడ నది నాతప్పు కాదు. నామాట వినుము. నీవిప్పుడు నీగృహమున కరుగుము. నిన్నిలుసేర్చుటకు నీసిపాయీలలో నొక యిద్దఱ నీతోఁ బంపెదను. వారు నీభర్తకడ నిను వదలి వత్తురు." అనివచించి యతఁడు తనపరివారము వంక కరిగి యేదియో యాలోచించు చుండెను.

కమలకుమారి యించుక సేపాలోచించెను. పిదప "దేవలా, సోదరీ ఇటు వినుము. ఈదురాత్ముఁడు మనమ్మువిడుచు నట్లుండ లేదు. మాతోఁ గూడి నీ వేలబాధ పడెదవు? మాకర్మ మె

ట్లున్న నట్లు యగుగాక? నీ వేమిచేయుదువు? వీఁడు నిన్నిలు చేర్చెద ననుచున్నాఁడు. ఈతరుణము పోఁ గొట్టుకొన నేల! నీవు మాకడనుండి చేయున దేమియును లేదు. కాని యిప్పుడు వెడలిపోయిన మాత్రముచ మా కెంతో యుపకరింపఁగలవు. మాకు విముక్తి కలుగుటకు వలయు సాధనములఁ బరికింపఁ గలవు. ఉదయపురమున మాయీ కష్టస్థితిఁ దెలుపఁగలవు. అక్కడివారిని సాధ్యమైన నీవు కొంత్మని మీఁది కంపగలవు. కావున నిప్పుడు నామాట బాటింపుము. ఇంటికరుగుము. మామాలమున నీవేల వృధాబాధ లొందెదవు "పితాజీ నటు జూచుము వారీ మూర్ఛలోనుండి లేతురో లేవరో కదా? దేవలా అరుగుము. నీవింటికరుగుము. అందుండి మావిముక్తికి సాధనముల నరయుము." అని ధీనముగా ప్రార్థించెను.

"కమలా, నీ వేమన్నను ఎంత చెప్పినను నా దేహమునఁ బ్రాణములుండువఱకు నిన్నువిడిచి నే నొక్కతె నే పోవను. నన్ను నెవరైన నపుడే మాట వేరు. గాని, నాబొందిన బ్రాణములున్నంతవఱకు నిన్నొక్క నిమిష మైన బాసి నే నుండను అట్లే బాధలొందవెనా మన కిద్దఱకు నొక్కమాత్రె యొదవును. ముక్తియె కలిగెనా యిద్దఱ కొక్కమాత్రె కలుగును. కాని నే నిప్పుడు నిను వీడిపోవను. అని దేవలదేవి బదులుపలికెను.

ఇంతలో నుదయభానుఁడు మరల తిరిగి వచ్చెను. సంగ్రామసింహునిస్థితి యెట్లున్నదో యని పరీక్షించి చూచెను. అతఁడు జీవించునో లేదో యని యనుమాన మొదవెను. సంగ్రామసింహుఁడు చేతనాశూన్యుఁడై పడియుండెను. తనచుట్టు నేమి జరుగుచున్న దియు నాతనికి దెలియుటలేదు. ఇతఁడు మరణించునేమో యని యుదయ భానునకు సంశయము మొదవెను. భీతివొడమెను ఇతఁడు మరణించిన మాత్రమున నుదయభానునకు భీతియేటికి? తనయాశలకీతని

మరణమడ్డువచ్చునా ? తన యూశయములు తీఱకపోవునా? అదియేనా భీతి? కాదు. కాదు. "మేవాడ మండలి మహాపరాక్రమశాలి సంగ్రామ సింహుఁడు నగు సంగ్రామసింహుని ప్రాణములతో నాశక్తిసామర్థ్యములను వినియోగించి ప్రాణములకు తెగించి పట్టి దేవరసన్నిధానమునకుఁ దెచ్చితి" నని వాఁడారంగ జేబుకడ వచించి యతని మెప్పు నందవలయుననియుఁ, దోడివారల నోటబహుపరాక్రమశాలిననిపించుకొనవలయు ననియు నాతనికోరిక కాని, యతఁడు మరణించినన దెట్లగును! కావున, నుదయభానుఁ డతనిఁ బాదుషా సమక్షమునకుఁ గొంపోవు వఱకు నైనఁ జావకుండిన బాగుండు నని తలఁచు చుండెను. కావున నిన్నిప్రయత్నములు! మఱియు, నిచ్చోటు వాసిపోనువఱకు ని [illegible] మాట యుండినాఁడఁ [illegible] యోజించునట్లు

[illegible] సంగ్రామసింహుని

కొక్కటె గుఱ్ఱములకునూరి కొక్కటె దేవలదేవికొక్కటి కాని, దేవల దేవి యందున కంగీకరింప దయ్యెను. తామింట నుండి యెక్కివచ్చి నరథముననె వత్తు మనియు, దాము మూవురు నందే యెక్కవలయు ననియు, సంగ్రామసింహుని నిప్పుడు వేరుచేయ మనియు, నామె పట్టు పట్టెను. ఉదయభానుఁ డందున కెట్లెట్లో యంగీకరించెను. సైనికు లొండొరుల పైఁ దలపడినప్పుడు బెదరి యెందెందుఁ జెదరి పోయిన యెద్దులఁబట్టి తెండని యుదయభానుఁ డాజ్ఞాపింప నలువురే వురు పోయి వానిఁ బట్టి తెచ్చి రథమునకుఁ గూర్చిరి. అంత సంగ్రామసింహు నందుఁ బరుండబెట్టి కమలాదేవల లోనసి కిరుప్రక్కల నెట్లెట్లో క్రిక్కిరిసి కూర్చుండిరి.

అనంతర మీబందీలనందఱను దీసికొని, సైనికులు ముందునెనుకలనుండి నడువ సాగిరి. ఉదయభానుఁడు తాను విడిసినస్థలమునకు వచ్చి తనక్రిందినాయకున కేమియో చెప్పి తఁ వెళ్ళెను. పలువదేఁబదిమంది యాశ్వికులను మూఁడుజోలెలు, నెద్దుబండి వెంట నిడుకొని ఢిల్లీమార్గము ననుసరించెను. ఇప్పుడు సైన్య మంతయు వెంట నిడుకొని ఢిల్లీ కరుగుట మూర్ఖకృత్యము. తానొక్కఁడే, యంగరక్షకులతో మాత్రమె ఢిల్లీ కరిగి, పాదుషాకుఁ దాఁ బట్టి తెచ్చినవారి నప్పఁజెప్పి యచట జరిగిన దంతయు దెలిపి యట్లే దక్షిణాపథమునకు బోనవెనుక దిరుగ వలయు నని యతఁడు తలఁచి యుండెను. కావున, నాతఁడు తనసహాయసేనానాయకున కిట్లు లాజ్ఞాపించెను. "ఇఁక నుదయపురప్రాంతములో నుండి పోవుయత్నము మానవలయును. ఇప్పట జరిగిన దంతయు నొక్కవేఁగు యుదయపురమునఁ దెలిసిన, వారు మమ్మచట నేమిచేయుదురో యిప్పుడు చెప్పలేను. ఉదయపురమువారికిఁక మేము కనఁబడఁ గూడదు. కావున, మీరు శీఘ్రముగ కొంతదవ్వు వెనుక కరిగి, ఢిల్లీ కేఁగునమార్గముకడ విడిసి యుండుఁడు. నేను నింతలో వచ్చి మిమ్మచ్చటఁ గలిసికొనెదను." అని యాజ్ఞాపించి తా ఢిల్లీతోవఁ బట్టి పోయెను. తోవలో సంగ్రామసింహున కెట్టిబాధయుఁ గలుగకుండ వలయు నని తనసైన్యములోని యొకవైద్యుని గూడఁ దీసికొనెను. ఆవైద్యుఁడు తనకౌశల మంతయు వినియోగించి సంగ్రామసింహునివ్రణములలో నుండి స్రవించు చుండినరక్తమును బంధించి మాన్చెను. అప్పుడతని కొంత హాయి తోఁచెను. అందందు విడియుచు, సేదదీర్చికొనుచు, వారు ఢిల్లీనగరముఁ జేరిరి. ఆవెంటనే యుదయభానుఁడు తాను ఢిల్లీకి వచ్చినకారణము పాదుషాహాకుఁ దెలియఁబంపెను.

ఇచట ఢిల్లీలో చిత్రము జరిగినది. ఉదయభానుఁడు కొండాణము
గ్రసంరక్షణమునకు నియోగింపఁబడి, పాదుషాచే ననుజ్ఞాతుఁడై ఢిల్లీ
నుండి వెడలి పోయిన యల్పావకాశముననె పాదుషా కీతనియం దను
మానముదయించినదో యింక నేమైనఁ జెప్పవలసి యుండెనో వెం
టనే వానిని దెమ్మని యాశ్వికునిఁ బంపి యుండెను. ఆయాశ్వికుఁ
డు దక్షిణాపథమార్గము ననుసరించి చాలదూర మేగెను. మూఁడు
నాల్గు విడియుస్థలముల నరసెను. కాని, యుదయభానునిపరివారము
కానరాదయ్యెను. తుదకు వాఁడు వెనుకకు మరలి ఢిల్లీకి వచ్చు చుం
డఁ ద్రోవలో నుదయభానుఁడు ససైన్యముగా కొండాణదుర్గమున క
రుగలేదనియుఁ నారవలీపర్వతమార్గమునఁ బోయెననియుఁ దెలియ
వచ్చెను. అంత నా [illegible] ంతముఁ దెలిపె
[illegible] ంగ్యెను. "అంత
[illegible] సంశయా
[illegible] తములు కరిగెఁ
[illegible] యు నేమో, వెనుకకుఁ దిరిగి రప్పింప
వలయును. నాయాజ్ఞను దిరస్కరించినందునకు వీనిని [illegible]నముగ శి
క్షింప వలయు" నని యౌరంగజేబు తలఁచి యుండెను. అంతలో
నుదయభానుఁడు మగిడి వచ్చినవార్త పాదుషాకుఁ దెలిసెను. తొలు
త నౌరంగజేబు తనకోపముఁ బ్రకర్షించుటకై యేడుదినములవర
కు నుదయభానునకు దర్శన మొసఁగలేదు. ఏయాజ్ఞయు నీయలేదు.
కడ కెనిమిదవదిన మాతనికి దర్శన మీయ నెంచి వానిఁ బిలిపించి
పూర్ణాగ్రహావేశవశుఁడై తనయాజ్ఞ నుల్లఘించినందుకు వానిఁ బ
లుతెఱంగుల దూషించెను. ఉదయభానుఁడు నిశ్చయవృత్తాంతముఁ
దెలిపిన నీతనికోపము శాంతింపఁ గల దని తలఁచి, యరణ్యమున ని
జముగ జరిగినవిషయముల నతిశయోక్తులతోఁ బూర్తిచేసి సార్వభౌ

మునకు విన్నవించెను. అంత నౌరంగజేబు సంగ్రామసింహునిఁ గమలకుమారిఁ దనసమక్షమునకుఁ దెమ్మని కుపితుఁడై పలికెను.

ఇప్పు డుదయభానుఁడు చిక్కునఁ దగులుకొనెను. ఇప్పు డేమి చేయ వలయును? చక్రవర్తి సంగ్రామసింహునిఁ దనసమక్షమునకుఁ దెమ్మనెను. తోడితెచ్చుటా? మానుటా? తెచ్చిన నొకవేళఁ గమలకుమారీసౌందర్యలావణ్యములకు లుబ్ధుఁడై యితఁ డామెను దనయంతఃపురమునకుఁ బంపివేయు నేమో! అప్పుడు తనప్రయాస మంతయు వ్యర్థము గాదా! తేకుండిన రాజాజ్ఞా తిరస్కృత మగును! ఉదయభానుఁ డాలోచించెను. ఏదెట్టు లున్నను ప్రభువాజ్ఞఁ దిరస్కరింప వీలులేదు. కావున, వారి నందఱఁ బ్రభుసన్నిధానమునకుఁ గొంపోవ నిశ్చయించి కమలకుమారికా వృత్తాంతముఁ దెలిపెను. కమలకుమారి తనలో నాలోచించుకొనెను. "పితాజీ మరణాసన్నులై యున్నాఁడు. మాటలాడుటకైన శక్తి లేదు. ఇప్పట్టున నే సాహసము వహించి యౌరంగజేబుతో మాటలాడ వలయును గదా; [illegible]మ్మ; నాస్థితిగతు లన్నియు నాతనికి స్పష్టము[illegible] దెలిపెదను. ఆ క్రూరాత్ముని నింద్యకృత్యములు పాదుషాకుఁ జెప్పెదను. నన్ను విడువుమని యతని వేడుకొందును. పాదుషా దుష్టుఁడే, హైందవధర్మద్వేషియే, నావిన్నపముల నాతఁడు చెవియొగ్గి వినునా వినఁడా? విని నన్నుఁ గనికరించునా? కనికరించి నన్ను విడుచునా? ఇది యసంభవమని యెఱుఁగుదును. అయినను విన్నవించి ప్రయత్నించి చూచెదను" అని యామె నిశ్చయించుకొనెను. జలప్రవాహమునఁ గొట్టుకొని పోవువేళఁ దృణము దొరికినను దదాధారమునఁ బ్రాణము రక్షించుకొనఁ దగును. కమలకుమారి మనస్థితి యిట్టిదే. ఆమె మనస్సు దృఢపఱచుకొనెను. అంతట వార లౌరంగజేబు సముఖమునకుఁ గొంపోఁబడిరి. వెంటనే కమలకుమారి ధైర్యముఁ దెచ్చికొని, దృఢస్వరమున

నిట్లనెను. "పాదుషా, నీకులధర్మ మెట్టిదై యున్నను నీధర్మ మెట్టిదై యున్నను, నన్యధర్మములను నీవెంత ద్వేషించుచున్నను, బతివ్రతాధర్మము సకలమతధర్మములయందును నొక్కటియేకదా! ఈ విషయమున పతివ్రతా ధర్మవిషయమున మీధర్మ మొకవిధమునను, మాధర్మ మింకొకవిధమునను నుండ లేదుకదా? అట్టియెడ, నామతధర్మానుసారముగా నాపతివ్రతాధర్మోచితముగా నేను పతిగృహమున నాచరించుచుండ, నీకిరాతుఁడు నన్నీడ్చుకొని వచ్చినాడు. ఇట్టిసమయమున నీవు నన్ను స్వేచ్ఛగా విడిచి పుచ్చుటయు, నీతని శిక్షించుటయు న్యాయము. ఇదియే ధర్మము. మీధర్మ గ్రంథములలోఁ గూడ స్త్రీలకుఁ బతివ్రతాధర్మమే శ్రేష్ఠ మని నుడు ... గా భావింపుము. నాకు ... ముట మానుము. కాని, ... బంపివేయుము."

... లు విని యౌరంగజేబాశ్చర్యనిమగ్నమానసుఁ డయ్యె. కాని, యతఁడు దుష్టుఁడు. ఇట్టి మాటలాతని కేల మతి కెక్కును? అంతియేగాక ఉదయభానునంతటిసరదారు కుపకారము సేసి యతనికృతజ్ఞతను సంపాదించుటకుఁ దగినతరుణ మిది. ఈతరుణము నాతఁడు వ్యర్థపుచ్చునా? కౌతుక మెంతసేపు! ఒక్కక్షణకాలము; ఆక్షణము గడిచినవెంటనే యౌరంగజేబున కాయమాయికయువతీనిస్సంకోచవాక్యములయెడ నగవు వొడమెను. "బాలికా, నీవనునది నీదృష్టికి సమంజసముగనే యున్నది కాని, నీయట్టివా రీవెఱ్ఱిధర్మములపేరఁ దమసుందరశరీరము నగ్నికి సమర్పణము సేయుటఁ బరమేశ్వరున కిష్టము లేదు. తెలిసినదా! ఈయుదయభానుఁడు సామాన్యుఁడు కాఁడు. శూరుఁడు అతిచతురుఁడు. మిగుల నున్నతాశయుఁడు. కావున, నిన్నితఁడు వరించి

'నికా' కట్టుటలోఁ బాప మేమియును లేదు. అందు ధర్మవిరుద్ధ మే మియును లేదు. కాని, నీపతి మరణించి చాలకాలము గడవ లేదు. కావున, నిప్పుడే పునర్వివాహిత వగుటకు నీమన సంగీకరింపకుండుట సహజమే. అది కా దనను. కాని, నీకు మూఁడుమాసములు గడు విచ్చెదను. ఈమూఁడుమాసములు గడచువఱకు నీతఁడు ని న్నెట్టి బాధయు వెట్టకుండునట్లు జూచెదను. ఇతనికిని, నాయాజ్ఞ నుల్లఘించినందున శిక్ష యవసరము నీ వీతనిచెంత నుండ వలయును. కాని, యితఁడుమాత్రి మీమూ డుమ్మాసములు గడచువఱకును నీతోఁ బలుకనైనఁ గూడదు. ఇదియె యితనికి శిక్ష. ఉదయభానూ, వినుచున్నావా? నాయాజ్ఞ నతిక్రమించినకారణమున నీకు మరణశిక్ష విధించుటయె న్యాయము. కాని, నీయెడల న గలవిశ్వాసబలమునను, నీయందు నాకుఁగల ప్రేమ పెంపునను శిక్ష విధింప మానితిని. ఈనాఁడుమొదలు రెండుమాసములవరి లోఁ గోండాణగడమునకు బయలుదేఱుదు ననియు, నచటికిఁ బ నపిదప నొకమాసమువఱకు—అనఁగా, నేఁటినుండి నిండుగ మూఁడు మాసములవఱకు నీమెతో నేమాటయు నాడ నని నాతలముట్టి బా సచేయుము. ఈగడువు తీఱినమఱుక్షణమే మధ్యాహ్నము మీఱిన మఱుక్షణమే కావలయు నన్నఁ గాజీనిఁ బిలిపించి 'నికా' కట్టుకొనుము. అంతకుఁ బూర్వ మేవిధముగనైన నాత్రపడితివా జాగ్రత్త! అటుఁగాకపోయినఁ బ్రాణముండగనే కుక్కలకు నక్కలకు "నిన్ను వేయించెదను"

అని కట్టపఱచి పాదుషా వానిచేఁ బ్రమాణముఁ గైకొనెను. అనంతరము చిఱునగవుతో నాతఁ డిట్లనియెను. "ఈమూఁడుమాసములు గడు వొసంగుటలోను బ్రమాణముఁ గొనుటలోను నాయుద్దేశ మేదియో గ్రహించితివా? ఈపరిమితి కాలపర్యంత మైన నీవు స్వా

మికార్యమం దప్రమత్తుఁడ వై యుందు వనియు, నేఁ జెప్పినకార్యము లన్నియు జాగరూకుఁడ వై నెఱవేర్తు వనియు నాయుద్దేశము. మాత మిప్పు డేమి చేసెదవో! నీ వేమి చేయునదియు వెంటవెంటనే నాకుఁ దెలియు చుండును గదా!”

అని యనంతర మాతఁడు కమలను నిర్దేశించి “బిడ్డా, నీదేహము నాక్రూరభయంకరజ్వాలలకు సమర్పింప లభింప లే దనియు, నందుకుఁ బాదుషా యంగీకరింప లే దనియు నన్ను శపింపకుము—అతని యభీష్టచింతనము సేయు చుందుము. ఈమూఁడుమాసములలోనే, ప్రస్తుతము జరిగినదె మంచి దైన దని నీకుఁ దోఁచఁగలదు. మూఁడు మాసము లేనాఁటితో నంత మొందునో చెప్ప వలయునా? కాని, [illegible] తెలియఁ గలవు? కొంచె [illegible] శకమాసతిథులఁ బ [illegible] ములాడి, వెంటనె [illegible] లడిగెను.

బ్రాహ్మణుఁడు నేఁడు కార్తికబహుళనవమి యని తెల్పెను. అంతఁ బాదుషా పరిహాసముతోఁ గను లెగఁజవేయుచు, మూఁడుమాసములు లెక్కించి మాఘబహుళనవమినాటికి మూఁడు మాసములు పూర్తి యగును. తెలిసెనా? ఆనాఁటితో ప్రథమభర్తయందలి నీపాతివ్రత్యము ముగియవలయును.” అని యామెకుఁ జెప్పి, యుదయభానునితో “వింటివా, మాఘబహుళనవమిపర్యంతము నీ వామెను బలుకరించినచో శపథముభంగ మగును. కావున, మది నుంపుము. ఇప్పు డీమెనుగొని చనుము. ఈసంగ్రామసింహు నిందే నా యధీనమున నుంపుము. ఇతనికి, దగినచికిత్స చేయించెదను. అనంతర మేమి చేయవలెనో యాలోచింతము. నీ విఁకఁ బొమ్ము. ఎల్లుండి నీవీఢిల్లినగరములో నుండఁ జనదు.“ అని వచించెను.

"ఈమెను గొని చనుము. సంగ్రామసింహునిందే నాయధీనము న నుంపుము" అని పాదుషా పలికినపలుకులు కమలకుమారిపై వజ్రఘాతమువలె నయ్యెను. ఆమె కరుణార్ద్రస్వరమున—దీనవదనయై "వలదు వలదు! నాతండ్రిని—ఇంతటి రుగ్ణావస్థలో నున్ననాతండ్రిని—నన్ను వేరుపఱుప వలదు." అని యాక్రోశించుచు విన్నవించెను.

ఆరోదన మరణ్యారోదనము గాక మ రే మగును!

"నీ వేమాత్రమును జింతింప వలదు. నీపితాజీని ద్వర లో బాగు చేసి నీవివాహసమయమునకు గొండానగడమునకు బంపివేయుదును. అని బాదుషా వక్రస్వరమున బలికెను.

సేవకుని బిలిచి యౌరంగజేబుచక్రవర్తి "సంగ్రామసింహుని విశాలమై సువ్యవస్థిత మైనగదిలో బరుండ బెట్టు" మని యాజ్ఞాపించెను. ఇక బాపము! కమలకుమారి యేమి చేయ గల సకలవిధములను హతాశయైనయువతి య తేమి చేయ గల కన్నుల నశ్రువు లొలుకు చుండ నతిదీనానన యై యుదయభా... వెనువెంట జనెను.

ఈవిధ మంతయు గమలకుమారి చిత్తారోహణ మొనర్చు నాటికి బదునేనుదినములకు జరిగినది అంతపఱకు నుదయభానుడు తా తెచ్చినవారినందఱ దనగృహమున నే నిర్బంధమున నుంచెను.

అరణ్యమున సంగ్రామసింహాదులు బంధింపబడి ఢిల్లీనగరమునకు గొంపోబడి రనుసంగతి యుదయపురమున నందఱకు దెలిసెను. అచట కేసియోపని యుండి జరిగిన యావద్వృత్తాంతమును దూరము నుండి చూచు చుండినభిల్లు డొకడు పురమున దెలియ జేసెను.

దుర్వార్త వాయువేగముకన్న నధికతరవేగముగ వ్యాపించు నను మాట యసత్యము కాదు. అట్లే యీదుర్వార్త యూ రంతయు

వ్యాపించెను. రాణా రాజసింహునకుఁ గూడఁ దెలిసెను. వెంటనె యతఁడు కొంతసైన్యమును వారి వెనుకఁ బంపెను. కాని యిప్పటికె యుదయభానుఁడు సంగ్రామసింహాదుల బాధించి ఢిల్లీకిఁ గొం [illegible]పెను. ఢిల్లీనగరమునకుఁ గూడఁ జేరి యుందు రని యాసైనికులకుఁ దెలిసి మగిడి వచ్చి రాణాకుఁ విన్నవించిరి. రాణా మహోగ్రుఁడై వెంటనే యౌరంగజేబునకుఁ గమ్మ వ్రాసి పంపెను. అందు "రసపుత్రస్త్రీ సహగమన మొనర్చుతరుణమున నట్టిపవిత్రకార్యమునకు విఘ్న మాపాదింపఁ జేసి, వారినిఁ బట్టుకొని పోవుటకన్న నధమాధమకృత్య మిఁక నెట్టిది? అట్టు లీడ్చికొని పోయినవానిని మీయట్టిచక్రవర్తియే శిక్షింపక మన్నింపఁ దగునా?" అని వ్రాసెను.
ఆజాబు పాదుషా కమలకుమారి నుదయభానుని యధీనమునఁ [illegible] కని. కందెను. అదిఁ [illegible] పాలవైచి నిట్లనుకొ [illegible] య మయినంతమా [illegible] మ్ము. నాకీ శే నిజముగ నలంగరైనచో నీయీమేవాడరాజవంశము గూఁకటివేళ్లతోఁ ద్రుంపక మానను!"

రాజసింహునిజాబు ఢిల్లీ చేరినముందటినాఁడొకరసపుత్రుఁడు ఢిల్లీకి వచ్చి యుండెను. అతఁడు నిర్బంధితుల నెందెచో వెదకెను. ఒక్కొక్కప్పుడు కొన్నిపనులు చిత్రముగ జరుగుచుండును. ఆరసపుత్రుఁడు ఢిల్లీకి వచ్చినదినమునాఁడె యౌరంగజేబు సంగ్రామసింహాదులఁ దనసముఖమునకుఁ గొని రమ్మని యుదయభానునకాజ్ఞాపించి యుండెను. ఉదయభానుఁడు వారికడకుఁ బోయి పాదుషా యాజ్ఞ దెలిసి, వారినిఁ బాదుషా కడకుఁ బోవ బయలువెడలి యుండెను. అందఱుఁ బ్రయాణమునకు సన్నద్ధులగుచుండిరి. ఇంటి

కడ డోలీ లుండెను. అట్టిసమయమున నీరసపుత్రుఁడు వారియింటి కడ మార్గమునఁ బోవుచుంటఁ దటస్థించెను. అదేసమయమున దేవలదేవి కమలకుమారిని సాగనంపుటకు, గడపకడకు వచ్చి యుండెను. ఆరసపుత్రుఁ డామెను జూచి గుఱితించి ఆశ్చర్యమగ్నమునింగెను. అంతలో నామెయు నతని గుఱుతుంచి 'ఊఁహు' యను నట్లు కనుసన్న యొనర్చెను. అతఁ డట్లే నిలువఁబడెను. ఇదంతయు నచటికావలి వా రెవ్వరు చూడ లేదు. బయలుదేఱు సందడిలో నుండుటచే నెవ్వరిదృష్టియు వీరిపై నుండ లేదు అదియు నదృష్టమే యనవచ్చును! ఉదయభానుఁడు సంగ్రామసింహునిఁ గమలకుమారిని గొని వెడలి పోయెను. అంత దేవలదేవి మేడమీఁది కరిగి, మార్గమున నిలిచి యున్నరసపుత్రునిపైఁ బడునట్లు సూటిగ జాబు మడిచి పడవైచెను. దానిని గ్రిందఁబడకుండ యతఁ డట్లుపట్టి దూరముగ వెడలిపోయి యచట జదివికొనెను. అందిట్లుండెను. మధ్యాహ్నము రెండుగంటలవేళ భిక్షుకునివేషముతో నిక్క రావలయును. అందు జా బుండును అజాబువలన యావద్వృత్తాంతము తెలియఁ గలదు.

దేవలదేవి రెండవజాబు వ్రాయసాగెను. జరిగిన దంతయు నీమూలముగా లిఖించెను. అంతకన్న నధికవిషయము లింకను సాయంకాలము జరుగ నుండెను. అవియన్నియు నామె లిఖింపవలసి యుండెను. కావున నాతఁడు మరల రావలసి వచ్చెను. ఆమె స్వయముగా రొట్టెనుగాల్చి యందుఁ గమ్మ యుంచెను. ఆమఱునాఁడు నియమితకాలమునకు బిచ్చగాడు యింటిముంగిట వచ్చి నిలిచెను. దేవలదేవి తాఁ బ్రతిదశమియు రొట్టెఁ గాల్చి యుదయ మొకటియు సాయంతన మొకటియుఁ బేదలకు దాన మిచ్చుట వ్రతమని చెప్పి యామిషతో బయిటికరు దెంచి యచట నిలిచి యున్నభిక్షుకున కిచ్చి మఱల

సాయంకాలము రమ్మని యాహ్వాన మొసగెను. అతఁడు నట్లే వచ్చెను. అప్పుడు ఱొట్టె వేయుటకు దేవలదేవి బయటకు రాగా నామె పాదముల కడ నొక జాబు పడెను. దాని నందికొని యామె లోనికి వెడలి పోయెను. భిక్షుకుఁడు తనత్రోవను వెడలిపోయెను.

రేయి గడచి చంద్రోదయమైనసమయమున నుదయభానుఁడు కమలకుమారీ దేవలదేవీ సహితుఁడై దక్షిణాపథమునకు వెడలి పోయెను.

కనుమలక్రింద నున్న ఉమరాఠాయూరది యెంత? అందలి జనసంఖ్య యెంత? అయినను మాఘశుద్ధనవమి నాఁడు వెనుకప్రకరణమున వర్ణింపఁబడిన విషయములు గడచిన రెండున్నరమాసములకు, ఆయూరు జనసమ్మర్దమై యుండెను. ఎందుకు జనకోలాహలము! కొంకణప్రాంతమున జనసంఖ్య స్వల్పము. ఆయూరునకు దూరదూరమందలి జనులు నీనాఁడక్కడకు వచ్చి యుండిరి. ఉమరాఠా, శివాజీమహారాజునకుఁ బ్రాణమిత్త్రుఁడై ఆబాల్యమిత్త్రుఁడై దక్షిణహస్తమై కంఠహారమణియై ప్రసిద్ధిఁ జెందిన తానాజీ మాలసురె జన్మస్థానము. తానాజీ శివాజీమహారాజునకు సామంతసరదారులలో నొకఁడు. ఉమరాఠాకు సుబేదారుఁడు. అట్టి సుప్రసిద్ధుఁడైన సరదారుఁడు స్వగ్రామమున కేదో కార్యార్థియై వచ్చి యుండెను. తమగ్రామనివాసి మహాశూరుఁడై, ప్రభువునకు అంతరంగికమిత్త్రుఁడై యుండి, సంగ్రామరంగములలోఁ బరాక్రమము నెఱపియుండి, స్వజన్మస్థానమున కరుదెంచియుండ నే నాగరకుఁడు సంతసింపకుండును. తానాజీసుబేదారుఁడు తమగ్రామమునకు వచ్చి యుండెను. ఆతని యంగరక్షకులు నితరపరివారము కొంతయు వచ్చి యుండెను. అప్పుడాయూరుఁ జూడ నేదో దండువిడిసిన ట్లుండెను. ఆయూరివారును, చుట్టుప్రక్కలయూరులలో నుండి యనేకులును దమతానాజీశౌర్యముఁ గనియు వినియు, నతని యౌన్నత్యమునకును నత్యభిమానము వహించి యుండిరి. అందఱు నిప్పు డాతని దర్శింపఁ గుతూహలులై యుండిరి. యువకులు కొందఱు అతనికడ నంగరక్షకోద్యోగము లభించినను ధన్యుల మగుదు మని తలఁచు చుండిరి. వృద్ధస్త్రీపురుషు లా

తని యౌన్నత్యమున కానందించుచుండిరి. బాలకులు తమకు యుక్త మగురీతి మొగలుపాదుషా యని యొకఁడు, బిజాపురపుసుల్తా నని యింకొకఁడు అని యనిపించుకొనుచు, దుర్గముల ముట్టడించుట, రాజ్యస్థాపన మొనర్చుట మొదలగు క్రీడలతోఁ గాలము పుచ్చుచుండిరి.

మాఘశుద్ధనవమినాఁడు సుబేదారు తానాజీ యుత్తమవస్త్రాలంకృతుఁడై వస్త్రాదులను యథాస్థితి ధరించి, మహోన్నతాశ్వము నధిష్ఠించి తనగృహసమీపమున నిలిచి తనవలెనే వస్త్రాద్యలంకారభూషణుఁడగు వృద్ధవీరునిశో నేమిర్యామా ప్రసంగమున నుండెను. వారిని నలువంకలఁ బరివేష్ఠించి నాగరకులు కుతూహలదృష్టుల వారిపైఁ బఱచుచు నిలిచి యుండిరి. తానాజీప్రక్క నచ్చముగఁ దనవలెనె వ [illegible] రించి యష్టవర్షప్రా [illegible] మూర నాసీనుఁడై [illegible] ఖ లచ్చునగుద్దిన [illegible] రుఁడు అచ్చముగఁ దండ్రిచేసినట్లెల్లఁ జేయుచుండును! [illegible] తానాజీ యెవ్విధ ము దుస్తుల ధరించునో తాను నట్టివే ధరించును. తండ్రి సైన్యసమేతుడై యుద్ధములకుఁ బోవఁ దాను బోవుదు నని పోరు వెట్టును. ఇప్పుడా బాలకుఁ డచ్చముగఁ దానాజీ వస్త్రములఁ బోలినవస్త్రములను ధరించి యుండెను. మహారాష్ట్రయోధులవలెఁ దలపాగ ధరించి దేహమున లోపలఁ జిన్నిచొక్కాయియు నటుపై లంబకంచుకము నద్దానిపై బాహుమూలములవఱకుందు చొక్కాయి ధరించెను. చేతబల్లెము ధ్వజము నుండెను. మూపున డా లుండెను; నడుమునఁ జిన్నకత్తియొఱ వ్రేలాఁడు చుండెను. ఇన్ని తెఱఁగుల శృంగారించుకొని రాయాజీ తనగుఱ్ఱమును దండ్రిగుఱ్ఱమునకు ముందువైపునఁ బోనిచ్చుటకుఁ బ్రయత్నించు చుండెను. నగరస్త్రీ లందఱు నీబాలశూ

దుసిన కిసలయకోమలములకోఁ జూచునుఁ సముద్భిన్న పాపలను హృదయ మున కొత్తికొనుచు నానందాశ్రువులు వెలార్చు చుండెను. కొందఱు వృద్ధస్త్రీలా బాలకునిఁ జూచియు దృష్టిదోషము కలుగునేమో యని తలఁచి దూరమున నుండియే వానిముఖమువిూఁదుగా జేతులు దృష్టితీసినట్లుచేసి తమకణతలఁ జేర్చి నెటికెలు విఱచిరి. ఈయందఱకు నగ్రభాగమునఁ దానజీమాత నిలిచి యుండెను. ఆమె ముందున కేతెంచి యాబాలకుని ముద్దుమొగమును నిమురుచు "ఇఁకఁ జాలును. ఇప్పటికిని నీముచ్చట తీర లేదా? ఇంకఁ గ్రిందకు దిగుము. ఇట్లే నీవు మహారాజుగారియెదుటకుఁ బోయిన నిన్నేదైన ముట్టడికంపి వేయుదురు సుమా!" అని యామె యాబాలకునిఁ గ్రిందకుఁ దింప వచ్చెను.

ఈభాషణము విని యాచెంతనున్న వారందఱు నవ్విరి. కాని యాబాలుఁడు దిగ నిచ్చగింపకయే "నేను యుద్ధము చేయ లేనను కొంటివా? మహారాజుగారు అఫజుల్‌ఖానుని జంపినట్లే నేను నే ఖానునో చంపివేసెదను." అని యనుచుండ నాతనిహస్తము నడుమున వ్రేలాడు చున్నకత్తిపైపునకుఁ బోయెను. అతని యప్పటియాటోపము చూడఁదగి యుండెను. అచటవా రందఱు నవ్విరి. వృద్ధుల నేత్రములఁ బ్రేమానందాశ్రువులు రాలెను.

బాలకునిఁ గ్రిందకు దింపుకొనుప్రయత్నము విఫలమౌటఁ గని యాపితామహి మఱియు నిట్లనియెను. "నీవివాహమునకు మహారాజును బిలువ నీవే పోయెదవా? ఇదెక్కడిబింకి? మహారాజుగారు నిన్నేమందురు? పిచ్చివాఁడనరా? నిజముగాఁ బిచ్చివాఁడందురు. పిచ్చివానికిఁ బెండ్లి వల దందురు. అంతేగాక నిన్నక్కడనే విడిచి పొమ్మందురు." అని పలికెను.

"నన్నక్కడనే యుండు మన్న నేనుండలేనా? అక్కడనే యుండి 'మహారాజా నన్ను యుద్ధమునకుఁ గొనిపోరా!' యని యడుగుదును. మహారాజుగారిని నడుము నుంచి బాబా యొకప్రక్కను నేనొకప్రక్కను నుండి యుద్ధములకుఁ బోదుము. 'అటుపోవునప్పుడు నాకత్తి నిట్లు పట్టికొని పోవుదును." అని బాలుఁడు సగర్వముగా ననెను.

అని తటాలునఁ గత్తి నెత్తి భుజమునకానించి పట్టెను. బాలుని యప్పటి హావభావములను నటనయుఁ గాంచి యట నున్నజనులు మహానందభరితు లైరి. ఇంతలో నచటవృద్ధాశ్వికుఁ డావృద్ధస్త్రీని నిర్దేశించి నింతుకౌతుకముతో నిట్లు లనెను. జానకీ, అక్కా, వీడు నీమా [illegible] మా వెంట ప్రియా [illegible] బ నిఁక నెప్పుడు [illegible] ండుండు గులాము [illegible] ని తెలియ కలదు. తానా యింకనాలస్య మేటికి? గుఱ్ఱములను [illegible] తము."

ఈవృద్ధగృహస్థున కెనుఁబదేండ్లకుఁ మించి యుండెను. కాని, శరీరము దృఢముగను బలిష్ఠముగను నుండెను. శిరోజములు తెల్లగ నుండు టయొక్కటియె వృద్ధాప్యలక్షణ మాతనియందుఁ గనఁబడెను. దంతపటుత్వము తగ్గలేదు. దృష్టి గ్రద్దలకువలెఁ దీక్ష్ణ మై యుండెను. ఇతఁడు తానాజీమాతులుఁడు. ఊర నాఁటను నీవయోవృద్ధుని గౌరవార్థ మై 'మామా' యనుచుందురు. అట్లె వినోదముగా సీతనియనుజుఁడుఁ దానాజీమాత యగు జానకియు 'శేలార్ మామా' యనియె పిలుచు చుందురు.

మామ తనగుఱ్ఱమును ముందునకుఁ బోనిచ్చుట కుద్యుక్తుఁడయ్యెను. అది గని తానాజీతల్లికి నమస్కరించి, తక్కుంగలవారికి "రాం

రాం" చేసి "ఆఁ సపుత్రుఁడు రాయాజీ బహద్దర్" అని పుత్రకునితో ననెను. అందఱును బయలుదేఱి సాగిరి. అప్పుడు ఆడుదలిజను లెల్ల నేకకంఠ్యముగా నిట్లనిరి "తానాజీ యేమి చేయుదువో! మహారాజు ముఖ్యముగా వచ్చునట్లు చేయుము. ఎట్లు ప్రార్థించెదవో! మే మందఱము మీకొఱకె యెదురుచూచు చుండెదము. ఎట్లయినను మనమహారాజుగా రీయూరు రావలయును. మాతనుకదా మహారాజుగారి యొక్క నీ కెంత చనవుకలదో! మహారాజుగారికి నీయం దెంత విశ్వాసము కలదో మాతము కదా! ఆఁ 'మామా మామా' యనుచు బోవుచున్నావు. ఎట్లు సాధించెదవో! రిత్తచేతులఁ వచ్చి యేమైన వంక చెప్పెదు వేమో! మే మందఱము మీరాక కెదురు చూచు చుండెదము. 'మహారాజు తప్పక వచ్చు' నని చెప్పుటకే మీరు రావలయును. లేకున్న నేదో కారణము చెప్పి—" యనుచుండ నొకవృద్ధుఁడు శేలార్ మామను నిర్దేశించి యిట్లనెను. "మామా, మహారాజుతో నిట్లని విన్నవింపుము. మహారాజా, మాయూరివారును, మా చుట్టుప్రక్కలయూరులవారును నించుమించుగ వేయిమంది నీసైన్యమున నున్నారు. ఇదియైనఁ దలఁచి వారొనర్చుచున్న సేవను దలఁచియైన నీవొక్కపతి మాయూరు రావలయును. కాదనకుము.

దాదా, ఆవిషయమై నీవు విచారింప వలదు. మహారాజుమాతల్లియు కాదననీ! అప్పుడేమిచేయుదునో! నే నూరకుందునా? మహారాజా, నీవు మాయూరు రాక తప్పదు. ఎనుబదేండ్లవాడను. నీకు దండ్రియంతవాఁడను. నామువ్వురు కొడుకులును నీసేవలో నున్నారు. నా మేనల్లుఁడు తానాజియే నా తలఁ జేతిలోఁ బెట్టికొని నీయెదుట నిలిచి యున్నాఁడు. అట్టివానికొఱకు పెండ్లికి రానందువా! మేము మాయూరున సిగ్గువెఱ్ఱిమొగములతో మునిఁగి పోవలయుఁగా? అక్కడివారు మమ్మే మందురు?" అని యింక ననేకవిధ

ముల నందును. అప్పుడాతఁడు రా ననుఁ గలఁడా! ఇకను "రాత్రిం దివములు మేము మాపరిభవముకొఱకుఁ బ్రాణముల నఱచేతఁ బెట్టుకొని రాజకార్యనిర్వహణమునకు సిద్ధముగ నుండ వలయును. రాజుగారుమాత్రము మాయిష్టము నంగీకరింపఁ గూడదు. ఇదెక్కడ న్యాయము? అట్లయిన మేముమాత్రము నీకొఱకేలఁ బ్రాణములను విడువవలయును?" అని యంకును. ఇంత నేనన లేనా! నా కేమి భయము. నే నతని యబ్బకును భయపడను. మీరుమాత్ర మిక్కడఁ జేయవలసినప్రయత్నములయెడమాత్ర మేమఱవలదు. అతడు తప్పక మా రాయబాజీ పెండ్లికి రాఁగలఁడు. నిశ్చయముగ రాఁగలఁడు. ఈమామయెన్నఁడును రిక్తచేతులతో రాఁడు. పను లేమైన నున్నచో [illegible]డే రానిండు [illegible] అందుకొఱకే పది [illegible]చు చున్నాను. [illegible] నుండక తప్ప' [illegible]చెను.

[illegible]గో, మామా, యిక్కడ నిన్ని పెద్దపెద్దమాటలు పలుకు చున్నావు; గాని యక్కడకుఁ బోయి యేమి చేసికొని వత్తువో! మహారాజున కొక్కపనియా, యొక్కవిచారమా, యొక్కచోటా! ఏదోగొప్పపని యున్నదని చెప్పిన నేమి చేయుదువో. అటుఁగాక నీయీ పెద్దపెద్దపలుకులు విని నీపై నొక శూలముఁ గప్పును. దానితోనె నీవు పొంగి—"

„ఆఁ పో పో; అంతకే పొంగి పోవువాఁడు కాఁ డీ శేలార్ మామ! శివాజీమహారా జట్లనఁ- వెంటనే మహారాజా, మాయీ యొక్కమనవి- ఒక్కచనవు- మన్నింపకున్న మేముమాత్ర మేల నికొఱకుఁ బ్రాణములను విడువ వలయును? ఇన్ని శ్రమ లంద వలయును? అని యతనినోరు కట్టనా? ఇప్పు డెందుకు? మీరు నిరాశ

పడవద్దు ఇక్కడి వ్యవస్థ లన్నిటిని జాగ్రత్తతోఁ జేయుచుందును. మహారాజును దెచ్చుభారము నాది."

ఇప్పు డందఱకు మనస్సమాధాన మయ్యెను. మహారాజునకుఁ దప్పక దానాజీయుఁట, రాయాజీపెంగ్లేకి రాఁగలఁ డని యందఱకు విశ్వాస మొదవెను. అంత నందఱు మహానందసంభరితు లైరి. ఈవార్త క్రమక్రమముగా నతికాలమునందే యుమరాఠారాజ్యము ముప్పది నలువదికోసులవఱకు వ్యాపించెను. ఆకాలమున శివాజీమహారాజు మహాదేవశివాంశసంభూతుఁ డనియే నమ్మియుండిరి. భారతవర్షమునఁ ముగలురెక్కలును ప్రజలను గోవులను నానావిధముల హింసించుచుండఁ జూచి యోర్వలేక దుష్టమ్లేచ్ఛనిర్మూలనమునకును, శిష్టపరిపాలనకొఱకును శ్రీసాంబుఁడే శివాజీయవతారమునఁ గొని భూమి నవతరించె నని [illegible] విశ్వసించి యుండిరి. ఆ శ్రీమహాపురుషుఁ డడుగుఁ బెట్టిన తమనివాసస్థానము పవిత్రమగునని యు, శ్రీమహానీయుని సందర్శించినమాత్రమున [illegible] దర్శనవిశేషములు ధన్యము లగునని యుఁ జే [illegible] ఉమరా మొదలైన యనేకగ్రామములనుండి వేనవేలుప్రజ లాసమయమున సమరాఠాలో నుండ నిశ్చయించిరి. ఇంక నాయూర్లి [illegible] మహారాజు తమగ్రామమునకే తెంచుసమయమునఁ దమయిండ్లగృహము లేరీతి నలంకరింపఁ దగునో, యేయేవీధులఁ దోరణములు మొదలగునవి కట్ట నగునో, యేయే తెఱంగుల నామహాదేవాంశసంభూతుఁ డగుమహాత్ముని సత్కరింపఁ దగునో పరిపరివిధముల నాలోచించుచుండిరి. వారిహృదయములు మహారాజాగమనదర్శనమునకై యాతురతను వహించి యుండినవి.

ఇప్పట్టున నీమహారాజును నానందముతో సకలసన్నాహములు సేయు

నిండే విశేచి, కొంతకప్పున జను మున్న వివాహాహ్వానసభ్యులవెంట సంటుదము.

శేలార్ మామా తానాజీరాయలు రాయగడకుఁ బోవు చుండిరి. ఆత్రిమూర్తులను గాంచిన మానవునికి త్రియావస్థలు జ్ఞప్తికిఁ దెచ్చు చుండెను. బాల్యయౌవనవృద్ధావస్థలు మూఁడును మానవాకారములు దాల్చి యుండెనన్నట్లుండెను. రాయబాజీ యొకయేదేం డ్లబాలుఁడు— తానాజీ కించుమించుగ నలువదేఁడు లుండవచ్చును. వృద్ధశేలార్ మామ నూనుఁబదేండ్లముదుసలి. ఈమువ్వురిహృదయములు నొక్కటియై యుండునట్లు ఒక్కటేవిచార మిప్పుడు వ్యాప్తమై యుండెను.

ఈమూర్తిత్రయము ... దమతమన ... ల ననుసరించి

... గ్నులై యు

... డాహ్వానింపను

...! అట్లేఁ జేయు

... దియుమాయింకో

...ప్పుదును. ...మను నాహ్వానింతును. తప్పక రావలెనుమీ, యని ... లి ప్రార్థించెదను. అని మామ నానావిధముల దనలో యోజించుకొ... చుండెను. సుబేదారుఁడు తానాజీ తనలోని ట్లనుకొను చుండెను. మహారా జెప్పుడేమి చేయు చుండునో? ఎక్కడ నుండనో! నేను మరాఠాకు వెడలి పోయినప్పటినుండి యే మేమి వార్తలు విన వచ్చు చున్నవో? ఢిల్లీనుండి యేమి వార్త వచ్చినదో! మొగలు లేమిపన్నగముల, బన్ను చున్నారో! బిజాపురము విశేషము లేమియో! ఇఁక బాలక రాయబాజీ ఇట్లనుఁడు బాలుఁడే! సకలవిధముల జనకు ననుకరించు చుండెను. తండ్రి గుఱ్ఱములగామును సడలించిన దానసడలించును. బిగఁబట్టిన దా బిగఁబట్టును. తండ్రి బట్టెము నెట్టుపట్టియుం

డెనో తాను నట్లే పట్ట యత్నించు చుండెను. "మహారాజుగా నే నుందురో? నన్నుజూచిన నే మందురో! నన్నేమని ప్రశ్నింతురో! ఆప్రశ్నల కేప్రత్యుత్తర మీయవచ్చునో! అని యాబాలకుండు తలంచు చుండెను. ఎట్లయిన నేమి ఉవ్యక్తులిరువురు నేకవ్యక్తి విచారముచే యుండిరి. ఆ ప్రదేశములలో దానాజీ కధికగౌరవము. ఆమార్గమునం గలయూళుల జను లందఱు సతసినర్శింప వచ్చు చుండిరి. వా రందఱు నాతని "మహారాజుతప్పక రావలయును. మీరాదర మ్మనవలెను" అని వేడు చుండిరి. రాయాజీ చిన్నవాం డగుట చేనొక్కసారిగా రాయగడమువఱకు, బ్రయాణముం జేయ లేండని యితనికొఱకె మూండుమకాములు చేయవలసి వచ్చెను.

పర్వతము నెక్క నారంభించినప్పటినుండియు రెండుక్రోసులు నడచునవఱకు నీపూర్వుర నేమియుమాటలాడ లేదు. అనంతరము తానాజీ "మామా", పరమేశ్వరుండు దీర్ఘాయువు మాకు నిచ్చె వలెం గాని చూడ కు. ఈమొగలుల నిర్మూలము చేసిన మనరాజ్యము శ్రీరామరాజ్యమువంటిది కాం గలదు. నేను నాతండు నాబాల్య మిత్రులము. కాని, యప్పటినుండియే యతం డేమిచెప్పినను నేను చేయుచుండువాండను. అప్పటినుండియే యితని క దేమోగాని మా జ్ఞాపించునధికార మున్నట్లుభావించి, యాతని యాజ్ఞల వహించి యెప్పటికప్పుడే భావిం చు వారము. అప్పటినుండియే రాజుగా భావించితిమి. అతనియుక్తిప్రయుక్తుల వినినప్పుడు మే మెంతటిధన్యులమూ, యనుకొనువారము. ఇంక సత్కారపేరిమాదుల విషయముననో ప్రత్యేకమహాగురులయందైనను నట్లుండు మో లే మో యనుమానముకలుగు చుండును. ఒక్కవిషయ మిప్పుడు జ్ఞప్తికి వచ్చు చున్నది. మాకు కేవలము పదునెనిమిది పందొమ్మిది సంవత్సరము లుండెను, ఆవయసునందే సుల్తానుగడము నాక్రమించుకొనుటకుం

గొన్ని దినములకుముందు పురందరగడమున నీళసాయీలు శ్రీధరస్వా
మిని నిర్బంధమునం బడవైచి యుండిరి. అప్పుడెట్టియుక్తిం బన్ని పురం
దరస్వామికి బంధముక్తి నొసంగితివో యాయుక్తులం దలప నిప్పటికి
నాశ్చర్యము కలుగుచున్నది! అదేల?— మొన మొన్న నఫ్జుల్ ఖాను
కంటకమును గూడం బెఱికి వేసితి గదా. అదెంతటి యుక్తి యనుకొంటివి!
వాం డెంతటి సమార్థుం డనుకొంటివి! మహారాజు ప్రాణములం గొనుట
కాంక్షించియే వచ్చి యుండెను! ఎంత మోస మొనర్చెను! ఎన్ని
తీంపిమాటలాడెను! మహారాజు నేమరించిపట్టి వధింపవలెం నని
నిశ్చయించినాండు. కాని, మన మహారాజు పరాక్రమము సామాన్యండా?
ఆశండసుమ నుంగదా? ఈకూరుని నమ్మవలదు. వీనికి న్యాయాన్యా
[illegible] మేయుచు నేను
[illegible] ల్లవేళల జాగరూ
[illegible] ప్రసంగ మొనరిన
[illegible] అట్లుండిన వారి
[illegible] ఫజుల్ ఖాను డైన, నెంత
మత్తుండు! మహారాజును తృణప్రాయముగం దలంచువాండు. అనంతర
మున మహారాజు నాలింగన మొనర్చుకొనుమిష కత్తుక నొక్క సాగెను.
మహారాజ దునకు సంసిద్ధుండయియే వచ్చి యుండెను! ఆతరుణ
మునకుం దగినట్టుగా నే యావిశ్వాసఘాతకుని ఘాత చేసివైచెను!
నేనప్పు డక్కడనే యుంటిని. ఎట్టివిషమసమయమునం గాని యామహా
రాజునకు భయ మనునది లేదు గదా. ఎట్టిపనిలోం గాని మహారాజు
వెనుకంజ వేయండు గదా! సెబాసు! సేవింప వలసిన సట్టిమహారాజునే
సేవింపవలయును. మామా, మన మహారాజొక వేళ నన్ను 'ఈకొండ పై
నుండి క్రిందకు దూంకు' మని యాజ్ఞాపించినను, ముందు వెనుక నాలో
చింపక తక్షణమే దుముకుదును. ఆహా! శివాజీమహారాజు సేవలోనే,

ఆమహారాజు పరిపాలన సేయు సింహాసనమునే ప్రభుకార్యనిర్వాహణ
ముందే, నాకు మరణము సంభవించిన, నే నెంతధన్యుఁడ నగుదును!
నాజీవితము నాజన్మము సార్థక మగును గాదా! నా కెంతటి యానంద
మగును! మఱియొకమాట- అన్నిటికిని మహారాజు తానే స్వయము
దురకరుదేరు చుందురు. ఇఁకముందటు నీమునీయుడు. మహారాజా,
కూర్చుండి మా కాజ్ఞాపించినఁ జాలును. సకలము మే మొనర్చెద
మని నొక్కి చెప్పుదును. నీవే యాలోచించుము మామా, మావం
టివారి కొకవేళ ప్రాణాపాయము కలిగినను నష్ట మేమున్నది! నా
యట్టివారు వేనవేలు ముందుకు దెంచి మహారాజున కండగా
నిలువఁ గలరు. అటుగాక, మహారాజే సకలమునకు- స్వల్పవిషయ
మునను ముందుగా వచ్చుచుండ నేకాల మెట్లుండునో! ప్రాణా
పాయ మొదవిన పాపము శమించునా! ఆమహారాజున కంబా
భవాని యాఖండారోగ్య మొసఁగుఁగాక! నొకవేళఁ బ్రాణాపా
య మొదవిన, వీరసంతతికి నాయకుఁ డెవ్వఁడు? ఈగొప్పస్థానమున నెవ్వఁ
డుఁ గలఁడు? ఈకార్య మసంపూర్తియై పోవునని యెవ్వరు పూర్తిసేయు
వారెవరు? అట్టివారు లేరు. కావున, మహారాజు సుఖముగఁ గూర్చుండఁ
బెట్టి మేమే సకలము వారియాజ్ఞానుసారముగా నిర్వహించుచుం
దుము; ఏమి, మామా, నే ననునది సమంజసముగా నున్నదికదా!"

మామ "నిజము నిజము. ఆశక్తి శివాజీ గేల నాజ్ఞాపించు
చుండ వలసినదే. నేను నవిని తన్నుతోనూహా యిచ్చెదను. మఱియేమి
తానా మహారాజు కిప్పుడు మన రాయుల వివాహమునకు వచ్చునా?
జిజాబాయిమాతాజీ నారు ప్రాణ మిప్పుడు జానకియక్క వచ్చి
యుండిన బాగుండెడిది. ఆహా, యెంతటిధన్య యామె! చాలకాల
మాయె నామె నేఁ జూచి ఇప్పుడు పోవుచున్నాము గదా? ఆమెయే
"మాయీ, మాతల్లులలో నెల్లనీవే ధన్యురాలవు! నిగర్భమున మహా

నేవు సు సాంబసదాశివుఁడే ఈశివాజీరూపమున జన్మించెను. స్త్రీల లో నెల్ల నీవే శ్రేష్ఠురాలవు!" అని యందును. ఏమిరా, రాయాజీ, అప్పుడే డస్సితి వటరా? నే వక్కన్న వింటివా? కుసిచి యుండఁగూ ర్చుండ లేక నీకీవృధాయాస మేటికి? ఇంటిలో 'నే నింతఁ జేసెద నంతఁ జేసెద' నను చుంటివే! ఇంతేనా? ఇంతలోనె డస్సి పోయితి వా, గులామా!"

రాయాజీ, "నేనా డస్సితిని! లేదు లేదు. నా కేమికష్టమునులేదు. ఇకఁ బదునేనుగోసు లైనను విడేకిత్రి రాఁగలను. బాబా, నే నలసినానా? అలసినట్లు కనఁబడు చున్నానా? లేదు కాదు?

మార్గమున నందందు విశ్రాంతికొఱకు విడియుచు నతికాలము ననే వీరు నాయకులు వచ్చి [illegible] పర్వతారోహణము [illegible] నియు, జిజా [illegible] చియున్న దని [illegible] మహానంద [illegible] డు నెక్కఁజా లఁడనియు, నొకవేళ నెక్కఁ గలిగినను నింతదూరము గుఱ్ఱముపై వచ్చి యుండుటచే, నింక గడముపై నెక్కించుట బాగుండ దనియుఁ దలఁచి తానాజీ వాని నొకసేవకునిభుజముపై నెక్కించి, తాను మామయుఁ బర్వతారోహణమునకుఁ గడఁగిరి. అటు పోవుచు వారు మహా రాజునుగూర్చియే విచారించు చుండిరి. తానాజీ, "మహారాజిప్పు డేమి చేయుచుందురో! ఇప్పుడు నన్నుఁ జూచి యే మందురో?" అని తలఁచు చుండెను. మామ "మహారాజుతో నీవిధముగఁ బలుకు దును. అతనిప్రశ్నలకిఁ దెలుఁగున బదులు చెప్పుదు" నని తనలో నాలోచించు చుండెను. బాలుఁడు సేవకునిభుజారోహణ మొనర్చి యుండెను! లేకున్న, నీయంతటఱకంటె ముందుగఁ బర్వతారోహణ

మొనర్చి వీరు రాకమున్నే మహారాజునను తమునకుఁ బోయి పిలువ వలె నని యువ్విళులూరుచుండెను. కాని సేవకుఁడు క్రింద డింపఁ డయ్యెను.

దుర్గద్వారముకడ కరుదెంచిరి. కంచుకి యొకఁడు లోనకు వెడలి పోయి "తానాజీమాలసురేసుబేదారుఁడు దర్శనమునకు వేచియున్నాఁ" డని మహారాజునకు విన్నవించెను. మహారాజానందాశ్చర్యములతో 'తక్షణము లోనికిఁ బంపుము' మని యాజ్ఞాపింప నందఱు నాతని యెదుటికి కరిగిరి. శేలార్ మామ, కడువినయముతో వంగి మహారాజునకు నమస్కరింప నుద్యుక్తుఁ డయ్యెను. అంత నాతఁడు మందహాసవదనుఁడై లేచి యా వృద్ధుని సమీపించి చేయి బట్టి, గౌరవపురస్సరముగా "మామాజీ, నేను ప్రభు నైనను మీకుఁ బ్రభువనునను డీ! నా సంగడీండ్రకుఁ బ్రజలకు రాజునే కాని, మీకుఁ బుత్రితుల్యుఁడను. మీయట్టివారి యాశీర్వచనముల మూలముననే నే నింతవార నైతిని! రండు ఇటు వచ్చి నా ప్రక్క నాసీనులు గండు!" అని వచించి యా మహారా జావృద్ధుని దన సింహాసనమునఁ గూర్చుండఁ బెట్టుకొనెను.

ఈవిధముగ మహారాజు తన్నాదరించు నని మామ కలనైనఁ దలంచి యుండ లేదు. మామ మహానందపరిపూర్ణమానసుఁ డయ్యెను. ఆనందప్రేమాశ్రువు లాతనికన్నులు నిండివచ్చెను. ఆ యానందాతిరేకమున నా వృద్ధుఁడు శివాజీగుణగణములను మెచ్చునటుల నాతని మూఁపుం దట్టెను. "శివాజీమహారాజా, మా యట్టి నిరుపేదలవృద్ధాప్యము పైఁ గౌరవ ముంచి మమ్మిట్టుల నాదరించుచున్న నీ కేవిధయమునను లోపము కలుగదు. లోకమందలి వృద్ధుల యాశీర్వచనములకుఁ బాత్రుఁ డైనవాని కెట్టిదుష్టకార్యమందును నపయశము రాఁజాలదు! నేను నిన్నిప్పుడు పేరంటమునకు పిలువ వచ్చియున్నాను.

రాయబా, రమ్మిటు రమ్ము. మహారాజునకు సాష్టాంగప్రణామము సేయుము. ఈబాలకుఁడు సీతానాజీసుతుఁడు. జానకియక్క వీరి వివాహమునకు సుముహూర్తము నిశ్చయించియున్నది. మాఘకృష్ణనవమినాఁడు సుముహూర్తము. కావున, నీవక్కడికిఁ దప్పక రావలయును. నాలుగు దినము లక్కడ బెండ్లిపందిరి నలంకరింపవలయును. సేవలయింటి పెండ్లికదా, యెసంగు వేమో! అదికాదు సేవలయింటిలోఁ బెండ్లి నిజమే కాని, నీవు తప్పక రావలయును."

మామ యీాఘనమునఁ బంగారునుండె తానాజీ ముందున కేతెంచి మహారాజునకు సాష్టాంగదండప్రణామము నాచరించెను. అప్పుడా బాలకుని మృదుగంభీరసహాకాంతియు, సుకుమారితయుఁ గని, [illegible] నాబాలకుని దన [illegible] చిన్నసుబేదారు [illegible] కామంత్రిణా మొ [illegible] ంతలవారి మాం [illegible] సంగను: అంత నాబాలుడేమనుకొనెనో, తటాలున 'మహారాజు' నిజ ముగఁ దరవారి నాకొకటి దయచేయరా ! నేను బాబాతోఁ గూడిపోయి మొగలులను జంపివచ్చెదను నాకును ంచి ఖడ్గము దయచేయుఁడు! అని విన్నవించెను

శివా:—ఆఁ! ఆఁ! భేష్! మఱి మేము మిమ్ములఁ జిన్నసుబేదారనుటలో పమ్మేమియు లేదు! ఊరికే యుంటిమా యేమి! తానాజీ, ఈతఁడు నీకన్నను నధికశూరుఁడు కాఁగలఁడు సుమా! ఈతనికే కాదు పెండ్లి అఁ నిన్ననే మాతాజీయు నిన్నుఁ దలఁచి యుండెను.

తానాజి:—"ప్రభూ, మాయీసాహెబాగారి యాజ్ఞలకు మీయాజ్ఞలకు బద్ధుఁడను. మాతాజీ నిన్నటిదినమే నన్నుఁ దలఁచి

యుండిరి. ఇప్పుడు మీ సన్నిధి నున్నాను. ఏ మాజ్ఞ; ఈనిముసమున నేనే మైనఁ జేయవలసి యున్న నాజ్ఞాపింపవలయును.

శివా:—"ఆఁ—ఇప్పటి యాజ్ఞ విదుము—ఇప్పటి కిప్పుడు స్నాన భోజనాదికాల్యకృత్యములఁ దీర్చుకొనుడు—పిదప నాలోచింతము"

అని పరివారజనులవంకఁ జని లోపల మాతాజీ కేమైన వార్త పంపితిరా? అని యడిగెను.

ఇంతలో "వార్తాహరుఁ డొకఁ డేదో విన్నవించుటకై మహారాజ దర్శనము నపేక్షించు చున్నాఁ" డని మహారాజునకుఁ దెలిపెను.

వెంటనే యావార్తాహరుని బంపుమని యాజ్ఞాపించి, శివాజీ యాలోచనమందిరమునకు వెడలిపోయెను.



"నాదినములనుండి నగరుటచేసనే కాంబోలు బాదుషాకింతటి సద్బుద్ధి పొడమినది. కాకున్న నాతని నోటికి కడ్డమూ? చేతులకడ్డమూ? కఠిన కారాగృహవాసము నిర్బంధించియుండిన నేమి చేసియుందును? అంతకును మీరితే, మరణశిక్షయె విధించియున్న మాత్ర మెవ రేమిచేసి యుందురు? ఇంతకును నేనదృష్టవంతుఁడ" నని యనుకొని, యుదయభానుఁ డౌరంగజేబు పాదుషా యాజ్ఞ గైకొని ఢిల్లీవిడి దక్కను ప్రాంతములకుఁ బోవ బయల్వెడలెను. కమలకుమారియు నాతని వశమున నే యుండెను.

...నలతోడను, వివిధ

...చరణ ప్రవృ

...శకు భంగము కలిగించెను. లేకున్న నిప్పటికి నే నెట్టిస్థితిలో నుండియుందును! ఆహా! నే నెంత వెఱ్ఱి నైతిని! ఏదో కారణముఁ జెప్పి, కమలకుమారినిఁ బాదుషాకడకుఁ గొంపోవకున్న బాగుండెడిది. ఢిల్లీవిడిపోయినవాఁడ నట్లేపోక వెనుకకు మఱలి వచ్చితి నేటికి? ఆహా! గొప్పరసపుత్రి వీరునిఁ బ్రాణములతోఁ బట్టి తెచ్చితి ననియు, నకార్యమున కై నా ప్రాణములను సైతము లెక్కింప నైతిననియు ననేకవిధముల నా పరాక్రమమును బాదుషాకు విన్నవింపవలయుననియు, నేను గొండంత యాసతోఁ బోయితిని. రణమునఁ బరాక్రమముఁ బ్రకటించి, పట్టి తెచ్చి యీలక్ష్మిని కమలకుమారిని- పాదుషాయిష్టానుసారముగ నే పాణిగ్రహణ మొనర్చుసుఖంతు, ననుకొనివచ్చితిని- నాకంతయును గాకే.

త్రాడు నేనే తెచ్చుకొంటిని! వెనుదిరిగి, ఢిల్లీనగరమునకు రాక, యట్లేపోయి యున్న నిప్పటికి నాకోరిక నెఱవేఱి యుండెనని. కాని, యిప్పుడు మాత్రము మించిన దేమున్నది? పాదుషా యాజ్ఞాపించిన మాత్ర మేమి! ఈరుమారి నే నెట్టులైన వశము గావించుకొందును." ననుకొనెను. వెంటనే "ఇంత యొనర్చిన పాదుషానా యీ సైన్యము నని యొకని గూఢచారిగా నియమించి నాచర్యలు పైఁ గనుచుంచి యుండు మని రహస్యముగా నేర్పఱచి యుండునేమో? ఇప్పుడీ యాలోచన మానవలయు" నని తలఁచెను. ఈవిధముగఁ దద్వి తర్కములతో హృదయము నిండిపోయెను. ఎట్టులైనఁ గోండాణగడ ము నతిత్వరితముగఁ జేరిన మంచి దని యతని కనిపించెను. మార్గ మున విశ్రాంతికి మాత్రము మావశ్యకమైన నిల్వ చోట్లను విడిచియును నతిత్వరితగతిఁ బోవుచుండెను. పిమ్మట, నీపరివారమున నేకములకు మా రీపతూ పాదుషా యొకఁ డుండునేమో! తన్నుఁ జంపి యీ మొగలు స్వేచ్ఛా దాన మొసఁగునేమో! తదేకధ్యానముతో వారు తన్ననుసరించుచు ననుసరించియే యుండునేమో! అని భయపడు చుండును. మఱల నిక సీప్రదేశములో నాలస్య మొనర్చిన నాగయాపురము నుండి యెవ్వరైన సైన్యసమేతులై వచ్చి, తమ్ము బలీభవించి కట్టులకు మారిని గొడ్డుఁ జని పోవుదు రేమో! యనుకొని భీతిల్లును. ఎ ట్లయిన నతివేగముగాఁ బోయి కోండాణముఁ జేరవలయు ననుచాత్రి మాత్రముఁ బోవుచుండెను. నిజముఁ బరికింప నీతని కింతటిభీతికిఁ గారణ ముండలేదు. నాలుగు వేలకు మించిన పరివార ముండఁ దనకు భయ మేటికి! కాని, దుష్క్రియాప్రవృత్తుని హృదయ మది! తనయాజ్ఞ లేని దెవ్వరినిఁ దనయెదుట నైనఁ దరుగనీయవలదని సేవకుల కాజ్ఞా పించెను. ఆసైనికులలో నతిక్రూరులును, భీకరాకారులును, గొంత కింకరులను బోలినవారిఁ దన శరీరరక్షకులనుగా నియమించెను.

అదేతీఱునఁ గనుంగొనువారి కెవ్వరుఁ జూడఁగనంబడనట్లుగఁ దగిన వ్యవస్థలొనర్చి మేటిశూరుల నొక్కకొందఱ నామెకు సంరక్షకులుగా నుండ నియమించెను. సుక్షేమముగా నామె నెట్టులైన దుర్గముఁ జేర్చినఁ జాలును. అనంతరము తనకుఁ దానే ప్రభుఁడై ఇంతలోనే యౌరంగజేబుని నియమితకార్యము గడపఁగలదు.

ఒకటి రెండుమాఱు లతఁడు మిగుల భ్రమించెను. తనపరివారమున నెవ్వఁడో విశ్వాసఘాతుకుఁ డున్నాఁ డనియు, వాఁడు రాత్రి తాఁ బరుండు కుటీరమున బ్రవేశించి, తనుఁ జంప నుద్యుక్తుఁ డైనట్లును భ్రమసెను. అంత నుదయభానుఁడు నలువంకలఁ జక్కఁగఁ బరీక్షించి చూచెను. ఎవ్వఁడు నగపడలేదు. ఏసైనికుని పై నతనికి శంకపొడమెనో వాఁ డొకఁడుం దేనాఁడు నతనికిఁ గనఁబడఁ డయ్యె.

[illegible] సక్మనాణదీక్ష [illegible] ఉదయభానుఁడు [illegible] బు కావలియుం [illegible] సహించి యుండెను. ఇప్పు డాతని కామె జ్ఞప్తికి వచ్చెను. అంత నాతఁ డామె నిటకుఁ బిలువనంపి సామవాక్యములతో నామెమనసును దనవైపున కాకర్షింపఁ జేసికొనఁ దలఁచెను. వెంటనె యది కాదు. తానే యామె కుటీరమున కరిగి యామెతో సంభాషింపఁ నిశ్చయించెను. అది మాఘమాసనిశాసమయము. తారాపతి పూర్ణప్రకాశమున వెలుఁగుచుండెను. నిర్జనారణ్యము—అందుఁ గలజనులు తనపరివారజనులే! తాఁ వలచిన కాంతామణి వానిసమీపముననే యున్నది! ఉదయభానుఁడు కామాంధకారపరిమత్తుఁడు. అపరిమితత నిదియెల్లఁ దోఁడయ్యెను. ఇఁకఁ జెప్పవలసిన దేమున్నది! ఉదయభానుఁ డామె

కుటీరమునకుఁ బోవ నిశ్చయించెను. ఆనిశ్చయము ననుసరించి లేచి బయల్వెడలెను.

ఆ మోహటీరము సంరక్షించుచున్న భటుల నెఱుఁగకుండని చేసన్న చేసి లోనికి యతఁడు తెఱపరిక్క నిలిచెను. కమలకుమారీసమక్షమున కరుగుదెంచి యాయువనిక నొకప్రక్కకుఁ దొలగింపఁ దలఁచెను. ఇంతలోఁ గమలకుమారియాక్రందన ధ్వనియు దేవలదేవి స్వాంతనవచనములు నాతనివీనులకు వినవచ్చెను. అంత నాతఁ డట్లే నిలిచెను.

అమ్మా, కమలా, ఇంతహతాశవు కానేల! నామాట వినుము. మనపాలిటి భగవానేకలింగజీయే కలఁడు. ముష్కరుఁ డగు నౌరంగజేబుని దుష్టాంతఃకరణమునఁ బ్రవేశించి మూఁడుమాసముల గడువిప్పించి, యంతవఱకు నైన నీ కెట్టియాపదయు రాకుండ రక్షించిన యామహామహుఁడే యిప్పుడును నిన్ను రక్షింపఁగలఁడని నమ్ముము ఇంక దురాలోచనలకు నీమనసునఁ దావొసఁగవలదు. నిక్కముగ నీకు విముక్తి కలుగఁగలదని నామనోదేవత తెలుపుచున్నది. నాకేమి కట్లు తోఁచుచున్నదో, యదియు నీకుఁ దెలిపియే యున్నాను. నీయ మనోనిశ్చయము గని యాయేకలింగజీస్వామియే యుదయభానుని హృదయమునఁ జొచ్చి సద్బుద్ధి యొసఁగునేమో! కష్టము సంప్రాప్తమైనది నిజమే—కాని, యెట్టులైనఁ దప్పించుకొనవలయునుకదా! నీకొక్క రహస్యవార్త చెప్పఁదలఁచి యున్నాను. కాని, యిప్పుడిక్కడ నెవ్వరైనఁ బొంచి యుండి విందురేమో కావున, నిప్పుడు చెప్పను. సావకాశముగ మఱొకప్పుడు చెప్పెదను. కాని, యిప్పటికీయుపవాసవ్రతము మానుము. ఇట్లుపవాసము లొనర్చి, యాత్మహత్యఁ గావించుటలో నేమిపుణ్యమున్నది? ఉపవాసవ్రతఫలము పుణ్యము. ఈపుణ్య మాత్మహత్యలో మునుఁగును; నరకమే కలుగును.

బాగుగా నాలోచింపుము. నేఁజెప్పినట్లు వినుము. వినిచేయుము. నా దేహమునఁబ్రాణ ముండునంతదనుక నీకణుమాత్రమైన నొరులవలన నపాయము నవమానము గలుగ నీయను. నిన్నెవ్వఁడైనఁ బరిభవింపఁ దలఁచి నచ్చో నా తొలుత నన్నుజంపి నాశవమునుదాఁటియే లోనినీకడకడుగిడ వలయుఁ గాని యంతకు బూర్వము కాదు. ముమ్మాటికి నిశ్చయము. నామాట నమ్ముము. ఇంక నూఱడిలుము" అని దేవలదేవి చెప్పుచుండెను.

కమలకుమారి మాఱుపలుకలేదు. రోదించుచునే యుండెను. ఉదయభానుఁడు దుష్టాంతఃకరణుఁడైనను, నిప్పటి కమలకుమారీయాక్రందన ధ్వనియు దేవలదేవి యుపదేశవాక్యములును విన వాని మనసు కఱఁగెను. ఇప్పుడు లోన కరిగి యామెను బల్కరించుటకుఁ గరిన ... లుక రింత మనియు ... దేవి పలుకుల లో ... యను గల్లోల పఱ ... దలఁచితి నని వ ... యన్నా యుండును! తన్నుజంపు ప్రయత్నము కాదు కదా! తనగుడారములను గాయురక్షక భటులను దమలోఁ జేర్చుకొని విశ్వాస ఘాతుకత్వము నెఱపు వ్యూహరచనమా? లేక పారిపోవు యత్నమా! అను నానావిధాలోచన లాతనిహృదయగోళమున నుద్భవించి శతసహస్రవృశ్చికదంశనము భీతి బాధించు చుండెను. కావునఁ నాతఁడు రక్షకభటులను మార్ప నెంచెను. ప్రతిదివసమును వేర్వేఱు భటులఁ దన గుడారమును రక్షించు చుండునట్టు లేర్పాటొనర్చెను. అసంఖ్యాకు లగుసైనికు లున్నారు. ఇఁకఁ గావలసిన దేమున్నది? ఇంత యొనర్చినను బ్రయోజన మేమున్నది? ఆ రహస్య వృత్తాంతమేదియో యెఱుఁగవలయు నను దలంపు తలంపుఁ

గనే యుండిపోయెను. ఎఱుఁగుటకుమార్గము పొడ కట్ట దయ్యెను. స్వయముగ దేవలదేవి నడిగి తెలిసికొన వలయు నని యతఁ డొకటి రెండు పర్యాయము లామె దర్శనము నపేక్షించి, యామెకుఁ గబు రంపెను. కాని, యామె యేమియు నుత్తరము పంపలేదు. తరువాత నొకనాఁ డతఁ డామెను దనదర్శనమునకు రమ్మని యాజ్ఞాపించెను. ఇకఁ బ్రత్యుత్తరమంపకుండు టుచితము కాదని తలఁచి యామె "మేము నీయధీన మందున్నాము. నీవు రమ్మనుచోటునకు రావల సిన విధి మా కున్నను బ్రస్తుతస్థితిలోఁ గమలకుమారి నేకాకిగా విడిచి వచ్చుట నాకు ధర్మముఁ గాదు. నే నామె నొక్కక్షణ మైనఁ బాసియుండు దానఁ గాను. కాని, నన్నుఁ దుత్తునియలు చేసి యామెచెంతనుండి విడఁ దీసిన మాత్రము తప్పదు. అప్పుడు దూర మగుదును. అంతదనుకఁ గాను. కావున, క్షమాశీ నీవే మైనఁ బలుకఁ దలఁచు నెడ నే నున్నచోటునకు వచ్చి మాటలాడి పొమ్ము." అని నిష్కర్షగఁ బ్రత్యుత్తర మంపెను.

ఈవాక్యము లుదయభానునకు, కర్ణకఠోరము లై తోఁచెను. అతఁడత్యంతాగ్రహావేశపరవశుఁ డయ్యెను. కాని యాగ్రహించి యేమి చేయఁ దగును! బలిమిని నామెను దూర ముంచుట కతఁడు సాహసింప డయ్యెను. కావున నీయాగ్రహ మంతయు లోలోన మ్రింగి వైచెను. కాని, తానే యొక్క మారచటికిఁ బోయి సామోపాచారవాక్యములచే నేవిధి నైన నారహస్యము నెఱుంగ నిశ్చయించి యొక్క నాఁడు కమలయున్న గుడారమునకు బయలుదేరిపోయెను. వాని గని వారిరువురును భీతితో వడక సాగిరి.

కమలకుమారీరూపమును బ్రస్తుతస్థితియుఁ గనియతని పాషాణ హృదయము సైతము ద్రవించెను. తనవిషయమునను భయవిచారములచేతనే యామె కట్టి దుర్దశసంభవించి యుండునా యనుకొని

యించుక తడవు నిస్తబ్ధుఁడై నిలిచి యుండెను. ఆమెయస్థిపంజరావశిష్టమై యుండెను. దేహకాంతి మో, జగమున నింతకన్నఁ దేజోవిహీనవస్తు విఁక వేఱ లేదని సాక్ష్య మొసగు చుండెను ఇట్టి విపరీత స్వరూపమున నామె యతనికి గనఁబడ నాతని కఠోరహృదయము కరిగించుట యందాశ్చర్య మేమికలదు! అంతనాతఁడు తనలో నిట్లనుకొనెను! "ఇఁకఁ గొంతకాలము వఱకు నే నీమెయెడ, గాఠిన్యమువహింపఁ జనదు. ఎట్టి భీతియు జూపఁ దగదు. నాకీమెయెడ నెవ్విధమగు బాపాపేక్షయు లేని య్యట్లే నటింపవలయును. అట్లుగాక పోయిన నామె యిత్తఱినచే శుష్కించి ప్రాణము విడఁ గలదు. ఈమె దేహమున నించుక-క్రమముగ-శక్తి కలుగునట్లొనర్పవల యును. అని, యనంతరము కేనాఁగేనితో

... వచ్చుచుండెను.

... ఱకు- అనఁగా-

... కనుల కైన

... త్తఱి యామెఁ

గాంచి "ఇప్పటి కైన నన్ను వివాహమాడ నంగీకరింతువా? ఇప్పటి కైన నన్ను నీవానిగఁ జేసికొందువా? యని యడుగుచుండును. లేదని యామె జబాబొసఁగిన,నంతట నూరకుండు. ఏల!యనినమైనఁ బ్రశ్నింపను. నాయదృష్టమును దూఱుకొందును. ఆవెంటనే మిమ్ము మీ గృహముల కంపివేయుదును. కావున నీ వీమెను బహుజాగ్రత్తతో బహుశ్రద్ధతో కాపాడు చుండుము. నే నీరూపముఁ జూడఁ జాలకున్నాను. కొంచెముకొంచెముగా శుష్కించి ప్రాణములు వీడునేమో! అటుఁ గాకుండఁ జూచుచుండుము. మిమ్మిప్పుడ మీయిండ్ల కంపుదును- గాని యింకను నాయాశ వీడకున్నది." అని వచించి యుదయభానుఁడు వెడలిపోయెను.

ఇట్టిభాషణముల నామె కాశిఁ గొల్పుటయం దాతని యుద్దేశ మేదియో? సుబుద్ధి ప్రేరితమో, కుబుద్ధి ప్రేరితమో చెప్పుటఁ గఠినము. దుష్టునిహృదయమున సైత మొక్కొక్కప్పుడు సద్బుద్ధి కలిగి యతనికి దుష్కర్మ పరాఙ్ముఖతఁ గలుగుటయుఁ గలదు. కడచిన దుష్క్రియలకై పశ్చాత్తాప పడుటయుఁ గలదు. అట్టిసమయములలో మాత్రమైన నేమి యిఁక నట్టి దుష్క్రియ లొనర్ప నని నిశ్చయించుకొనును. అనంతర మానిశ్చయ మెటు లైనను సరే! ఉదయభానుని—వర్తన మీవిధముగ నుండునేమో! ఉదయ భానుని ప్రస్తుతపశ్చాత్తాపము మనఃపూర్వక మై యుండఁ బోలును. ఏలనఁ గమలకుమారీదీనావస్థ కనులయెదుటఁ గనఁబడు చుండెను. ఎంతటి పాషాణహృదయున కైనను దుఃఖముఁ గలిగించున ట్లుండెను. అందునను, దనమూలముననే తనయ విచారకృత్యములవలననే, తనయందలి భీతికలననే యింతటనీచావస్థ సంభవించి యుండ, నాహృదయము నీరగుచుండు టేమాత్రము నాశ్చర్యము లేదు. కాని, యుదయభానుని పశ్చాత్తాపబుద్ధి యెంతవఱకు నిలుకడగ నుండునో, యిఁక మాత్రము చూడ వలసి యున్నది. ఈమెకుఁ జక్కఁగ శక్తికలుగు నంతవఱకు ఈమె శోకమును విడుచువఱకు నిట్టు లుండి, యనంతరము మఱల నామె యందలి యపేక్ష. మొలకెత్తించి, విషయాపేక్షఁ బ్రకటించుటకు ముందువెనుక లాలోచించువాఁడేమో? కాని, యతఁడే యుద్దేశముతో వచ్చిన నేమి— కమలకుమారి యెదుట నైవిధమునఁ బలికెను!

కమలకుమారి యింతకాలము వఱకు నెట్లు జీవించి యున్నదో యదియె యాశ్చర్యము. అహోరాత్రము లెడతెగక రోదనతోడనే కాలముఁ గడుపుచుండెను. అతి భక్తితోఁ దనయొద్ద గుప్తముగ నుంచుకొనియున్న భర్తృపాదుకాద్వయమును మాటి మాటికిని వక్ష

స్థలమున గొత్తికొనుచు నేకదృష్టుల వానిఁ భర్తృధ్యానముఁ గావించుచు వాని నతిభక్తిపూర్వకముగాఁ బూజించుచు, నశ్రుజలంబుతో వానికభిషేకము సేయుచు, నుండును. నిద్రాహారములు బొత్తిగా మాని వైచెను. దేవలదేవి ప్రార్థనల నొక్కొక్కప్పుడు మన్నించి భోజనవస్తువులలోని పాలను మాత్రమించుకఁ ద్రావును. అంతకును మీఱిన బహుకష్టముతో విషము మ్రింగుపగిది నొకటి రెండు మెతుకులు నోటవేసుకొని మ్రింగును. మఱేమియు వందుకొనదు ఔషధోపచారము లొసర్పఁ బోవ నిరాకరించుచు ఇటులెంతకాలము చేయఁగలదు? ప్రాణఘాతుక కృత్యము కాదా? దేహము శుష్కమై నిస్తేజమై బలహీనమయ్యెను. అటుగాఁ గూడదని దేవలదేవి ... వివశయ్యెను ఇదేతీరున

... వలదేవి యేది

... వచ్చెను. అంత

...పటఁ దమకుటీరమును బరిత్యజించు ... భయఁ డామెకుఁ గనఁబడెను. అంత నామె యాశ్చర్యచకిత యై నిమేషకాల మాతని దృష్టి నిలిపెను. అప్పు డామె కాశ్చర్యము మాత్రమే గాక, యానంద మైన దనియు నామెముఖభావములవలనఁ దెలియవచ్చుచుండెను. ఆమెనేత్రముల యందును గపోలముల పైనను నొక్కవిధ మగువిలక్షణతేజ ముప్పతిల్లెను. అట్టి యాసైనికుని గాంచుచు నింకఁ గొంత తడ వామె యచ్చట నిలిచెను. అతనితోఁ బలుకుదునా వలదా? యని యాలోచించు చుండఁ బోలును! వెంటనే యామె మనోనిగ్రహము గావించుకొనెను. అతనితో నిప్పుడు మాటాడు టనుచిత మనుకొనెను! ఎవ రైనఁ జూచిన నపాయ మొదవఁ

గలదు. ఇష్టకార్యసిద్ధికి భంగ మొకవఁ గలదు. అని తలపోసి ద్వారముకడకుఁ బోసాగెను అంతలోనే యాభటుఁ డామెను సమీపించి ద్వారమున కడ్డముగ నిలిచెను. "నే నిక్కడ నుండుట గాంచియే యితఁ డిటకు వచ్చెనా?" అని యామె యనుకొనుచుండ నాతఁడు తనపాదరక్షలను సవరించుకొనుభంగి వంగి పాదరక్షలోనుండి యొక చిన్నకాగితపుమడత నాద్వారమునుండి లోపల నిడి మరలిపోయి యటు నిటుఁ బచారు సేయుచుఁ గావలి కాయుచుండెను.

దేవలదేవి యీవిధ మంతయు జూచుచుండెను. తత్క్షణము యామె యాకాగితపుమడత విప్పి చదువుకొనెను. ఆమె ముఖము పరిఫుల్లతవహించెను. ఆమె మహానందసంభరితస్వాంత యయ్యెను. ఆయానందభరముతోనే యామె యొక్కపటుగున గమలకుమారి కడకుఁ బోయెను. "అమ్మా, కమలా, మన కిఁక విముక్తి తప్పక గలుగును. నీవిఁక నిట్టివిచారము నందఁ బని లేదు. బుద్ధిమంతురాలవై నామాట వినుము. ఇంతవఱకు నీతోఁ జెప్ప లేదు గాని, యిప్పుడు చెప్పెదను వినుము. కాని యందురుగదా గోడలకుఁ జెవు లుండు నని- అట్లగు నేమో! నేనునీతోఁ జెప్పుమాట లెవ రైన విని యుదయభానునకు దెలిపిన మనకెట్టిపాటుఁ గలుగునో! అని యాలోచించియే నీ కింతవఱకుఁ దెలుప నైతి. ఇంక నీయాపట్టు వీడుము. లేకున్న, నీయశక్తతమూలమున మాయీవ్యూహ మంతయు చెడిరిపోవును. నడచుటకైన నీకుశక్తి లేకున్న నెట్లు? అట్లు కొంతదూరమైన నడచుటకు నీపాదములయందు దార్ఢ్యము ముండవలయును. కావున, నామాట వినుము. నేజెప్పినరీతిసేయుము. ఇఁక జెప్పెదను. వినినపిమ్మటనైన, నీయుపవాసదీక్ష మాని, మొదల బలము తెచ్చికొనుము" అని వచించి, యామె కమలకుమారి చెవిలో నేమో రహస్యముగాఁ జెప్పెను.

ఆరహస్యము వినుచుండి కమలకుమారియాననమున వివిధములగు భావచిహ్నము లుద్భవించు చుండెను. ప్రథమమున శంకాచిహ్నము అనంతర మని యత్కృశ్య మై యానందచిహ్నము—అటుపిమ్మట హర్షము—ఇట్టిసమయమున దేవల దేవి యొకటిరెండుకాగితములు లామెముందిడెను. వాని జదివినప్పుడుమాత్రమామెయు హర్షాతిరేక మయ్యెను. తద్భరమున నామె ప్రఫుల్లవదనయై, తన్ను నుతిచి "ఆహా దేవలా, యిట్లే యనేడల నూపితాజీవర్యనమైన—నీవు—నీ—" అను చుండ నింతలో దేవల యామె ముఖమునకు జేయడ్డమిడి వృమువుగ నిట్లనియె!" కమలా, కమలా, ఇందుకొఱకే కదా నీతోనీవృత్తాంత మంతయు నింతవఱకుం జెప్ప కుంటిని. పోనిమ్మని, యిప్పుడు నానోట జారిపారకయున్న యింతగట్టిగ బలుక సాగితివి.

ఇయు మాటల

ఇంకమీదనైన

పుము. మనసున

ఒగెదు కోసుల

దూర మొకవేళ నడువవలసి వచ్చి నను శ్రమ కాగ వలయుంగదా? అటుగాక నడువజాలక మార్గమధ్యముం గూలబడితి వేని మన ప్రయత్నములు వ్యర్థ మగును. అటుగానీయకుము. ధైర్య మవలంబింపుము. ఇంతకన్న నీకింకేమి చెప్పవలయును?

కమలకుమారి దీర్ఘాలోచన మొనర్చి ధైర్యము దెచ్చికొని "దేవలా, నాకొఱకు మీరింత కష్టపడుచుండ, నే కృతఘ్నురాలనేల? మిమ్ముం గాదననేల! మీమనసుల నొప్పింప నేల? నీయాజ్ఞలకుబద్ధనై సర్వము నొనర్చు చున్న దానికదా! అని మందహాసవదనముతో ననెను. అనాఁడు మొదలామె దినచర్యాక్రమమున మార్పు కలిగెను.

మార్గమధ్యమున నిట్టి యనేకవిషయములు ఘటిల్లి యెట్టకేల కుద యభానుఁ డెట్టులో గొండాణామార్గము జేరెను. వెంటనే యతఁడు జస్వాంతసింహునకై తెచ్చిన సైన్యము, నౌరంగజేబు బాదుషా యొసంగిన యాజ్ఞాపత్రము గలసంచియు జస్వంతసింగున కంపివేసి తా గొండాణగడమున నిలిచెను. అనతికాలమునకు చారుల బంపి జస్వంతశివాజీల కెట్టిసంబంధమున్నదో తెలిసికొన యత్నించుచుండెను. వారి కెట్టిసంబంధ మైన నుండిన నేమి యుండకున్న నేమి? తా నొనర్పఁ గృతనిశ్చయుఁడై యున్నట్టుమాత్ర మొనర్చెను. వారము దినములలో నాతఁడు పాదుషాకు జాబు వ్రాసెను.

“జస్వంతసింహుఁడును చక్రవర్తికుమారుఁడు మువజ్జముకు శివాజీకిఁ గడుంగడు భయపడుచున్నారు. కుమారున కన్యమార్గము లేదు. కావున జస్వంతసింహుని కార్యము లన్నిఁటి నాతఁ డనుమోదించుచుండును. జస్వంతసింహుఁడు మాత్రము సంపూర్ణముగా నాకొకరు శివాజీకి లోఁబడి యున్నాఁడు. చక్రవర్తియెడలఁ గృతఘ్నుఁడై రాజద్రోహము నొనర్చుచున్నాఁడు. చక్రవర్తి నీచేఁ బంపిన యాజ్ఞాపత్రముసైతము మాత్రఁడు శివాజీకడ కంపి యున్నాఁడని నాకు దెలియవచ్చుచున్నది. బిజాపురరాజ్యమును గోళకొండారాజ్యమును హస్తగత మొనర్చుకొను నుద్దేశముతోను, శివాజీపై దృష్టి యుంచుటకొఱకు, నాతఁ డీప్రాంతములఁ గంపబడి యుండుట నిజమే. దానివలన లాభము కలుగక పోదు. మనసైనికులు ఘోరముగ సంగ్రామరంగమునఁ బోరుదురు. ఆ రాజ్యములను జయింతురు. ఇదియు నిజమే. కాని మనసైనికులచే జయింపఁబడిన యీరెండురాజ్యములును శివాజీకి హస్తగత మగును. ఇది వారిరహస్యాలోచన. నేనిపుడు వ్రాయుచున్నయందలి యొక్కయక్షర మైన బొంకు పడదు. ఈదక్షిణాపథ మంతయు మనసైనికులచే జయింపఁబడి శివాజీకిఁ

10

చేరఁ గలదు. ఇవియే గాక మఱికొన్ని యితరరాజ్యములు నాతనికి
చేరఁ గలవు. ఇటు లన్యోన్యేని వాఁడు ప్రబలుఁ డగును. అప్పుడు
ఢిల్లీయందలి మన సేనాసాగర మంతయుఁ గలసి యాతనిఁ దాఁక నెంచి
నను మనకు విజయ మొకవునాస కెడ ముండ దని నా యనుమా
నము. వీని కన్నిఁటికిఁ గారణము శివాజీజస్వంతసింహులయైక్యము.
శివాజీకి జస్వంతసింహుని సహాయ మధికముగ నున్నది. కావున,
నీవ్యూహభంగమునకు బ్రయత్నింపఁ దలఁచిన నొక్కటే మార్గము
కలదు. అది జస్వంతసింహు నిచ్చటనుండి మరలించుకొనుటయే.
జస్వంతసింహుఁ డీ ప్రాంతములలో నున్నయంతవఱకు శివాజీనిఁ
బరాభూతునిఁ జేయుట గాని, మీయాజ్ఞానుసారముగా నాతని నిర్బం
ధితునిఁ జేయుటఁ గాని, లేక, వాని పన్నఁగడం

ాతఁడు శివాజీ

ల నన్నిఁటిని

మొనర్పననవర

సహాన్య లను

బట్టుదు ... యమహారాష్ట్రసరదారు లందఱును శివాజీ
కంకితులై యున్నారు. కావున, వీని నన్నిఁటి నేవిధముగఁ జక్కప
ఱుపఁగలనో కీ ముగ యోచించి సవరించుకొన వలయును. జస్వంత
సింహుఁ డింక నిందే యుండెనా, మనప్రయత్నము లన్నియు విఫల
మగును. అతఁ డం దెవ్వరియుక్తులను సాగనీయఁడు. మఱియు,
నట్టివారి మహోపాయములకు శివాజీయే కాక, స్వయముగ నష్ట
పడఁ గలఁడు. ఈకారణముచేతనే తొలుదొల్త జస్వంతసింహు
నిచట నిలువనీయఁదగదు. ఇచట జరుగుచున్న దంతయు యథాశక్తి
జక్రవర్తిపాదసన్నిధిని విన్నవించి యున్నాఁడను. తగుపరి యాజ్ఞకై
వేచి యున్నాను. తమయాజ్ఞ మేఱకే సింహగడమునకు వచ్చి

చేఁజిక్కెను. ఈదుర్గమువిషయమై యిక మీరా క్షేమాలోచనయు నేమియు నవసరము లేదు. శివాజీ యొక్క నీకోండాణగడముఁ గైవసము నర్చుకొనుటఁ గలలోవార్త. అతఁ డట్టియూశ పెట్టుకొనుటయుఁ గల్ల. నేనిక్కడకుఁ జేరినప్పటినుండియు సర్వము సుస్థితి నుంచి యున్నాను. అందఱు శ్రద్ధాభక్తులతో దుర్గము రక్షించుచున్నారు.

కాని, యీగాయొక్కమన్నియు నెంతజాగ్రతతో రక్షించుకొనినమాత్ర మేమిప్రయోజనము? ఈచక్కనిప్రాంతమం దన్నియెడలను నాకార్యకరుని వాడేపన్నుగడలు సాగుచున్నవి. జస్వంతసింహుఁ డన్నిఁటికిసహాయము మొనర్చుచు చేయున్నాఁడు. ఇట్టిస్థితిలో నీయొక్కగడము సురక్షితమైనంతమాత్రమున నుపయోగ మేమియుఁ గానఁబడదు. పాదుషాయాజ్ఞ ప్రకారము దక్షిణదేశమునకుఁ బోఁగ సేయుగయభానుఁడు ఒక్క నెలలో అంతకుఁ బైబడ [illegible] దక్షిణాపథ యగు శివా జీనియధికారము మంటఁగలి[illegible] సంతోషములకిచెఁ బడన్నైపోఁ గలఁడు! ఇప్పటికి [illegible] నిదియశక్య కార్యమని నాకుఁ దోచుట లేదు. కాని, మొలుదొల్త జస్వంతసింహుని కుచ్చాటన మొనరఁగ వలయును. అనంతరము కుమారముఆజీమును నావైపునకుఁ ద్రిప్పుకొని బోధించి మీయం దత్యంత ప్రేమ భావము వహింపఁ జేయఁ గలను. ప్రస్తుతసందర్భమున నాతఁడు పాదుషాకు విరుద్ధముగా నుండుటయం దాతనిదోష మేమియుఁ గానఁబడదు. ఇతఁడు మరాఠీలకు లొంగిపోవుటకుఁ గారకుఁడీజస్వంత సింహుఁడే! ఆజ్ఞాబద్ధుఁడను; పునరాజ్ఞకై యనఁగుఁడను."

ఈరీతిగఁ గమ్మ లిఖించి యుదయభానుఁ డద్దాని నొకసంచిలో నిడి విశ్వాసపాత్రుఁడును ధూర్తుఁడును నగు నొక మాళ్వీతునఁ గొసంగి పాదుషా కందింపుమని యాజ్ఞాపించి పంపెను. అనంతర మీ

యుత్తర మెంతపని చేయఁ గలదో దానిఁ దనమనోవీథిఁ గల్పించు కొని యానందించుచు నీయానందమునకుఁ దోఁడుగ నపారసుఖప్రద దివస మగుమాఘబహుళనవమి యెప్పుడు వచ్చునా యని దినములు లెక్కించుచుఁ గాలముఁ గడుపు చుండెను.

తానాజీ శేలార్ మామామసులు స్నానభోజనాది కాలకృత్యము లొనర్చి యొకింత సేపైనను మహారాజేకాంతగృహము వీడి రాకుండుటచే నచట నెల్లరహృదయములను గ్రంత సహించెను. ఆరాజేంద్రుని దొక్క మహత్తరసద్గుణ ముండెను. సకాలభోజనపానాదివిషయములయం దతిశ్రద్ధ వహించును. యుద్ధసమయములలో నైనను, ప్రయాణసమయములలో నందాదు విడిసి నప్పుడును, తనపరిజనులందఱు అత్యున్నతోద్యోగి మొదలత్యంతాల్పసేవకునివఱకు తృప్తిగ భోజన మొనర్చిరే మో కనుఁగొని తృప్తిఁ జెంది యనంతరమే తా భోజనము సేయుచుండును. ఇట్టి మహారాజు డగుటచేతనే యతని యాజ్ఞలకుఁ బరిజను [illegible] నేవిఁ జేయుచుందురు. అప్పు రానందఱ సందల్లును దత్కార్యభారనిర్వాహకులగుటకుఁ గుతూహపడుచుందురు. మహారాజుగారియందు అయిదలను నొక్కసేవిధ మున్రిను. పక్షపాత మను నదా వంతయు నాతనియెడఁ గానుపింపదు. కావున, వీరు వారన నేల! సకలజనులును నాతనికిఁ దమ తనుమానధనము లర్పించుటకుఁ దత్పరులై యుందురు. అతని యాజ్ఞల నిర్వహించుటలో వా రత్యంతానందనిమగ్నులగు చుందురు. తమప్రాణ మొదవినంత నారాజేంద్రునకై తమప్రాణములను కూడఁ దిలప్రాయముగఁ జూడ వెఱువరు. అన్నిటియందును సహజముగా వారికి జయమే లభించు చుండును. అప్పుడ వ్యక్తులకందఱకు స్వర్గప్రాప్తి యైనట్లు భావింతురు. రాజేంద్రుని స్మరణశక్తియు నతితీక్ష్ణముగ నుండెను. ఎట్టివారినైన నొకపరి చూచి, యొక్కమాటాడెనా, వారి పేరులు నూరులు నెఱిఁగినా సాధారణముగా నెంతకాలమున కైన

ను నాంతనికి విస్మరణ కలుగదు. ఎప్పుడైన, నెక్కడనైన మతిలి నాం
స్వస్థులగపడిన, వారికి దప్పులకుండనే మొ గుఱుతించి, పిలిచి, క్షేమో
దంతము లడుగక విడఁడు. అట్టివారో నావ్యక్తులు మహారాజునకుఁ
వమయెడ విశేషాదరము కల దని మహానందసంభరితు లగు
చుందురు!

ఇట్టిస్వల్పవిషయములయందును నెంతో శ్రద్ధ వహించుచుండెడిన, మహారాజునాఁడు తనగృహమునకు వివాహమునకుఁ దనకాను త్రిణముపఁగ నేతెంచి యున్నవారికి తానాఁడే కేలార్ మామలను ఆహరింపుటకు మహారాజికను రాకుండ నేటికి మాతృదేవికి మిగు ల నచ్చెరువు జనించెను. భటు నొకనిఁ బిలిచి యామె మహారాజేమి చేయు చున్నాఁడో చూచి ర మ్మని పంపెను వాఁడు నెంటనే పోయి వచ్చి «మహారాజు [illegible] యున్నారు. అక్కడ [illegible] ంతే దని తెలిసినది. [illegible] గాలోచించుచుండ [illegible] కింక నాలస్య ము నని తలఁచి రాజబాయిసాహెబా యీయతిథులను ముందుగ భోజన మునర్చ బలవంతము చేయ వీరట్లు చేసిరి. మాతాదేవి యుండ వారి కాదరణమునకు లోటేమియగును? మహారాజొకవిధమున నాద రించిన మహారాజమాత పదవిధముల నతిథుల సత్కరించుస్వభావము కలది. ఇట్టిక్షేమమును వీరికి, గలుగజాలదు. కాని మహారాజింత యాలస్య మొనర్చుటకుఁ గారణము తానాయూహింపఁ జాలక పో యెను. కానియింతకేదియో మహద్విచారనిమగ్నుడై యుండఁబోలు నని తలచెను. అంతనావిచార మెట్టిదో యెఱుఁగ నతనిహృదయమున నాతురత జనించెను. ఆమహారాజువిచారము తొలఁగఁ జేయ నాతఁడు కడుంగడు నధీరుఁడై పోయెను. ఇవ్విధహృదయాందోళనము తో నాతఁ

డెట్లో భోజనవిధి నెఱవేర్చెను. కాని, తా నేమియాహారగించినదియు నత నికిఁ దెలియదు. రాజమాత ముసలిమామతో ముచ్చటించుచుం డెను. బాలరాజాజీని సైతమప్పుడప్పు డేదియో ప్రశ్నించి, వానినోట వెలువడినప్రత్యుత్తరములకతికుతుకము నొందుచుండెను. ఆదేవి యా బాలకుని ముద్దుపలుకులు విని వానిని బుజ్జగించుచుండెను. సహమ నడమఁ దానాజీని గూడ నామె పలుకరించును. తానాజీ ప్రత్యుత్తర మొసఁగుచుండెను. కాని, తానేమి ప్రత్యుత్తర మొసఁగునోయత నికిఁ దెలియదు! స్వప్నలోకమున నుండెనా! పరాధీనమనస్కుఁడై యుండెనా యని మాతాదేవి కనుమాన మాదయించెను! స్వాలోచనానాంతర మామె యతనిమనోభావము నెఱిఁగెను! ఈతని పరాయత్తచిత్తమునకు గారణము తమకుమారుఁడే యని యెఱిఁగెను. పుత్రుఁ డింతయాలస్యము చేయుటకుఁ గారణమేదో దురంతవిచార మని తెలిసి యీతఁ డాతనివిచారమెట్టిదై యుండునోయని యూహాసాగరమునఁ బడి పరితపించుచున్నాఁడని యామె తెలిసికొనెను ఈతానాజీకి మహారాజునెడ నెంతటి భక్తిప్రేమలు కలవో యామెకు దృగ్గోచరమయ్యెను. అంత నామెహృదయము కృతజ్ఞతతో మహానందముతోఁ బూర్ణమై పోయెను. మహారాజునందలి యీతని శ్రద్ధాభక్తులామెకు గోచరమగుట ప్రథమపర్యాయము కాదు. ఎన్నిమారులో యవి యామె కనుభవమునకు వచ్చి యుండెను. అయినను నొక్కొక్కమారును ఇతనిశ్రద్ధాభక్తులామెయనుభవ మునకు వచ్చినప్పుడెల్ల ఆమెహృదయ మిట్టులనే కృతజ్ఞతానందము లఁ బొందుచుండును. ప్రతిపర్యాయము నది నూతనముగనె యా మెకుఁ దోఁచుచుండును. ఆహా! మాతృప్రేమపరిభావము!

ఎట్లయిన నేమి- తానాజీ యన్యచిత్తుఁడై యున్నాఁడని యె ఱిఁగి మాతాజీ యతనివ్యథార్తహృదయమున కించుక శాంతి

కలిగించు నుద్దేశముతో వినోదపూర్వకముగా నిట్లనెను! "బిడ్డా, తానా మే మింతవఱకు నీతోఁ బలుకు చున్నను నీకు మామాటల కడ లక్ష్యము లేదు కదా! ఏదియోదీర్ఘాలోచనానిమగ్నుఁడ వై యున్నావు. మీమహారాజు చెంత లేనంతమాత్రమున నీకు మామా టలయెడ లక్ష్యము లేకపోవలయునా? అతఁడు నిన్నాదరించ లేద నియు, సత్కరించ లే దనియు సంకోచింప వలయుఁగా మే మాద రించితిమి కాదా. ఉపయోగము లేకపోయెఁగా! మామా, మీరు మాత్రమటు లేరుసుఁడీ! ఔను; మనము వృద్ధులము వృద్ధులను వృద్ధు లాదరించినఁ జాలుఁగదా!"

తానాజీకి స్మృతి కలిగెను. "మాతాజీ, మీరట్లనుకొనవలదు. మీకన్నను మహారాజు నకేమెను [illegible] ంతురు? మహారాజిం [illegible] ద్దియో దీర్ఘాలోచనా [illegible] మహారాజున కేవి [illegible] బోలు నని నాకుఁ [illegible] తాజ, మీరు సాక్షాత్భవానీమాత: అట్టిమీరే మ న్నాదరించి సత్కరించు చుండ నింక నెవరు కావల యును? మాతాజీ, మహారాజసేవ కనవరతము సంసిద్ధముగా నుండి మహారాజున కేవిముసమున నేమి కావలసి యున్నను నప్పుడు సమ కూర్ప నే నొంటికాలున నిలిచి యున్నాను. మహారాజున కెట్టివిచా రము గలుగఁగూడ దని నాయాస. ఏమి మామా, నీయభిప్రాయ మేమి? మేమిందఱు మింతటివార ముండియు, మహారాజును [illegible]ంతా మారులఁ జేయకున్న మే మెట్టిసేవకులము!"

ఇంతలోఁ బ్రతీహారి యేతెంచి "మహారాజే కాంతమందిరము నుండి యిచటకు వచ్చు చున్నా" రని తెలిపి వెనుకకు మఱలెను. మహారాజు వెనువెంటనే యిక్కడకు వచ్చి చేరెను. శేలార్మామా

తానాజీలు భోజనము ముగించి యుండిరి. అటుగాంచ మహారాజున కచ్చెరు వయ్యెను. "ఏమి? నాకొక్కింత యాలస్య మైనదని మీరు కనుపునింకగన్నైన భోజనము సేయ గూడదా! మాదే తప్పు కాని, మామా, పెద్దలు మీరు మీబిడ్డల నాదరింప వలయునా? లేక, మీబిడ్డలు మి మ్మాదరింప లేదని కోపించి యర్థభోజనము జేసి లేవ వలయునా? ఈగృహ మెవ్వరిది? మీదేకదా! మీ యింట మి మ్మెవరు నాదరింప వలయునా! మాతాజీ యున్నారుకదా! అదియుంగాక మామా, తానాజీ యీనాఁ డిక్కడకు వచ్చియున్న మాటేమి? మేమి? అతఁడు నావాఁడు, మీవాఁడు కాఁడు! అతఁడు మి మ్మాదరించి, మీకు వలయునది సమకూర్చ వలసి యుండెను. మాతాజీ, వీని కడుపార నారగించిరా? ఏమండీ, చిట్టి నరదారులుగారు, మీవృత్తాంత మేమిటి? మాకు మాతో నిప్పుడు సమరమునకుఁ బ్రయాణ మగుదురా! [illegible] రా లేక యుద్ధము సేయ వత్తురా!"

రాయాజీ అట్టహాసముతోఁ సనకరవ [illegible] జేయుచు నైటి [illegible] హారాజా, తొలుత యుద్ధమునకే వత్తును. కాని, యీచిన్నకరవాలతో మొగలులఁ జంపు టెట్లు! లేకున్న సన్న మొగలుల పిల్లలతో యుద్ధము సేయుదును. వారికి చిన్నకత్తి చాలు. ఒక్కతరి వారి నిమ్మని బాబా నెంతకాలమునుండియో యడుగు చున్నాను గాని, యీయఁడు లేదు. అని పలికెను.

"ఆఁ అట్లనా! బాబా యీయకున్న! మే మిచ్చెదము నరేకదా!"

"ఆ. మీరు దయచేసిన—కాని—బాగాకుఁగూడ మీరే యిచ్చితిరా!"

ఇంతలో శేలార్ మామ యిట్లనెను. మహారాజా, వీనిమాటలింతలో మఱియావు నోటుగిడలించిన జాలు. ఊరక వాగుచునే యుం

డును. కాని నా మాటఁ జెప్పుడు మీరు మాయూరికి వత్తురుకదా? మాగృహమును మీపాదధూళిచేఁ బవిత్రి మొనర్తురుకదా! మా యూరిప్రజలు మీపాదసేవకొఱకుఁ గనులు వత్తి నిడికొని వేచి యున్నారు!”

“ఆఁ. ఆఁ మామాజీ, అంతగఁ జెప్పవలెనా? మీరే స్వయముగా వచ్చి మమ్మాహ్వానించు చుండఁ గాదన సాహసింపఁ గలమా? అటు లొకవేళ సాహసించినను మా కది శోభించునా? కాని ప్రస్తుతకాల మెట్టిదో మీకు, దెలిసియే యున్నది. ఏవేళ కేకార్య ముపస్థిత మగునో చెప్ప నలవి కాకున్నది. క్షణకాలమైన నేమఱచి యుండ వలనుపడదు. ఔరంగజేబు నొక్కత్రుటికాల మైన నమ్మఁదగదు. ఇప్పు డొకమాట యనును. మఱునటి క్షణమే తద్వ్యతిరిక్తముగాఁ బ్రవర్తించును. [illegible] మారరత్నమును జన్వాంత [illegible] ంచు చున్నను, వారిమ [illegible] న కెట్టియుపద్రవము వా [illegible] నీతి పరాయణులు! ఎట్టి మోసముచేయుదురో? మామా, భయంకరవిషసర్పము నైన నొకవేళ విశ్వసింప వచ్చును, కాని యీ మొగలులను విశ్వసించుట యనుచితము—ఇవి యన్నియు మీ రెఱిఁగిన విషయములే సరి, కానిండు; మీ రొకింతతడవు మార్గాయాసముఁ దీర్చుకొనఁ బరుండుఁడు. పిదప నీవిషయము ముచ్చటింతము. తానాజీ, నీవు నొకగడియ విశ్రమింపుము.”

ఈ భాషణ మంతయుఁ దానాజీ స్వస్థచిత్తముతో వినుచుండెను. అతనికర్ణము లామహారాజువాక్యములను నాకర్ణించు చుండెనే గాని యతనినేత్రద్వయ మామహారాజుముఖముపై నిశ్చలముగా నెలకొని యుండె. మహారాజునంతఃకరణమున నేదియో ఘనవిచారము

వస్థితమై యున్న దనియు నాతఁడావిచారము మఱుగుపఱుప బ్రయత్నించు చుండెననియు నతఁడెఱిఁగెను. "ఒకగడియ విశ్రమింపు" మనువాక్యము మహారాజునుడివినంత నాతఁడు కరములు ముకుళించి యిట్టు లనెను. "మహారాజా, నాపలుకులు క్షమింప వలయును. ఆసందేశహరుఁ డేతెంచి దీర్ఘకాల మేకాంతమునఁ బ్రభువుతో ముచ్చటించు చుండెను. విచారకరవార్తలఁ గొని వచ్చి యుండ వచ్చునని తోఁచు చున్నది. మహారా జెట్టిదోదీర్ఘవిచారమున నుండ వినిచి, నే నొకగడియ కాదుకదా, యొక్క నిమేషకాలమైన స్వస్థచిత్తుఁడ నెట్టు లగుదును?"

శివాజీ చిఱునగవుతో "తానాజీ, నీకిప్పు డేమియుఁ జెప్పఁగూడ దనుకొని యుంటిని. నీ విక్కడనుండి నీయూరునకు బయలుదేఱి పోవునంతకు నెవ్వరితో నైనను జెప్పఁగూడ దని యోచించుకొని యుంటిని. నీ విప్పు డెట్లో నాముఖచర్యలనుబట్టి గ్రహించితివి. కావున నీ కిఁకఁ జెప్పకఁ దప్ప దయ్యెను. మాతాజీ, మీరు నొకమాఱు నా యేకాంతవాసమునకు వచ్చిన సకలము నివేదించెదను. మామా, మీరును రండు." అనెను.

మహారాజు ముందునడువ నతనివెనువెంటఁ దానాజీశేలార్మామలును వారివెనుక జీజామాతయు వరుసగ వెడలి పోయిరి. ఎవరు దర్శనము కోరినను నిప్పుడు సమయము కాదనుఁ డని ద్వారపాలురకాజ్ఞాపించి, తమయాంతరంగికకార్యదర్శి యగుబాళాజి ఆవజీని బిలువ నాజ్ఞాపించెను. అతఁడు వెంటనే వచ్చెను. ఈపంచకము నేకాంతాలోచననిమగ్నచిత్తు లైరి.

కార్యదర్శి వచ్చినవెంటనే మహారాజు కాకితమ్మ యతని కొసంగి చదువు మనెను.

ఈజాబునం దేమి లిఖింపబడి యుండెనో చెప్పుటకు మున్న యీజా బెక్కడనుండి వచ్చెనో యెవరిచే లిఖింపబడి యుండెనో తెలుపుట యావశ్యకము.

జయసింహుని పలుకులకు విశ్వసించి చక్రవర్తి కుమారుని వాక్యముల కలరి, శివాజీ ఢిల్లీపురమున కరిగి యుండెను. అట నౌరంగజేబు శివాజీ నవమానపఱచి కారాగృహమున బంధించెను. శివాజీ కారాగృహవాస మనుభవించు చుండు కాలమున ఢిల్లీశ్వరున కంకితులై యుండిన రసపుత్రవీరు లనేకు లొండొరులు, మహమ్మదీయోద్యోగు లొకరిద్దఱును, నతని గాంభీర్యాదార్యగుణసంపదలకు మెచ్చి యితనికి వశు లైరి. వారిలో గొందఱ తనితో గాఢమైత్రియు నొదవెను. వీ రందఱును నౌరంగజేబుని మాయలకు లొంగినవారలే! ఇప్పుడు పశ్చాత్తాపతప్తు లై యుండిరి. ఈమిత్రులలో నొక్కడనుదినమును చక్రవర్తికడ జరిగిన సంగతులు శివాజీకి దెలుపుచుండెను. అనంతర మల్పకాలమునకు శివాజీ ఢిల్లీలోనుండి బంధముక్తుడై వెడలి పోయెను. ఈసందేశహరుం డగుమిత్రుం డప్పటికి నొకరహస్యచారునిమూలమున శివాజీ కప్పటికప్పు డచటివృత్తాంతములు తెలుపు చుండెను. ఇప్పుడు వచ్చినజాబు నామిత్రుండు లిఖించిన చారునిమూలమునం బంపిన దే.

చక్రవర్తి యుదయభానుని ప్రాంతముల కంపినసమగ్రవృత్తాంత మీజాబునందు లిఖింపబడి యుండెను. ఉదయభానుడు కొండాణగడముం జేరినకాలముననే యీచారుం డిక్కడకు వచ్చి యుండవలసి యుండెను. కాని, మార్గమధ్యమున నితండు రోగపీడితుం డగుటచే నింతయాలస్య మయ్యెను.

ఉదయభానుం డనుమహమ్మదీయసరదారుం డొకండు సంఖ్యాతీతమగుసైన్యముతో కొండాణగడమునకు వచ్చి యున్నా డనియు నై

మున్నేల సైనికులు జస్వంతసింహునికడఁ బంపఁబడి యుండిరనియుఁ జాసూసులవలన మహారాజునకుఁ గొంతకాలమునకుఁ బూర్వమే తెలిసి యుండెను. కాని యిట్టిపట్టు యందు దొరకఁగజేయు నుద్దేశమే సై యుండుటయు మహారాజునకు దెలియ లేదు. కావున నది తెలిసికొ నుటకు మహారాజు చారులఁ బంపి యుండెను. వారివలనను కొన్నివి షయములు మహారాజెఱింగియే యుండెను. ఇప్పటిజాబు నావిషయ ము లన్నియు దృఢపఱచెను.

బాళాజీ ఆవజీ యాజాబుఁ జదివెను. పిమ్మట యించుకసేపెవ రును పలుకలేదు. అందఱు నాలోచనానిమగ్నులై యుండిరి. కొంతసేపటికి మాతాజీ పలుకసాగెను:—

“ఈకోండాణము మనకుఁ గావలసి యున్నది—దీని వారిచేయఁ గూడదని నాకుఁ దోఁచుచునే యుండెను. పాదుషా మోసగాఁడు! కావుననే దాని నతఁడు హస్తగతము నొనర్చుకొనెను. అపమానస్థితిము చేత నన్నుఁ బరిసరప్రాంతము లన్నిపోయినను నుండల సాధింపు వచ్చునని యే యతఁడు తలంచి యుండవలయును. ఎప్పుడుకా నన్ను నప్పుడే తక్కిన పన్నియుఁ దనకు లొంగునని యోచిం చినాఁడు. మొన్న నొకనాఁడు మేడ్లే నిలిచియుండ నాకన్నుల కాకోండాణ దుర్గము కనఁబడెను. అప్పుడే యిది మనచేతిలో నుండిన బాగుండు నని యనుకొంటిని. అప్పుడే దానిఁ గైవసము చేసికొని మనసైన్యము నందుంచు మని నీతోఁ జెప్ప నెంచి యుంటిని!”

మాతాజీ, మీవాక్యములు సత్యములే. కాని, నేఁటివఱకును మనమపభంగమున కెట్టికారణము లభింప లేదు. ఇప్పుడేయుదయభా నుడు సైన్యసహితుఁడై వచ్చియుండుటఁ జూడఁ బాదుషా యుద్దేశ ము మంచిది కాదని తోఁచుచున్నది. కావున, మనమిప్పుడు జాగ్రత వహింప వలయును. జస్వంతసింహుని పరిస్థితులపైఁ గను లుంచ

నౌరంగజేబు ఉదయభానుని చెంతకుం బంపి యున్నాండను విషయము జస్వంతసింహునకుం దెలిసిన, నాతండు వీరిసహాయమునకు రాండు. ఇప్పుడీజాబును, దీనితో నీపైం జక్రవర్తి కెంతటి విశ్వాసము కలదో చూడుమని యొకకాగితము వ్రాసి జస్వంతసింహునకంపెదను. వీరిం గలంకించి వారిరువురును నాలుగు దినములు తమలోం దామాలోచించుకొనుచు నూరకుండినచో, నాకార్యము సిద్ధించంగలదు. ఈయవకాశమున నాదుర్గమునందు వశమయ్యెనా పిదప వీరండఱు నేకమై తిరుగంబడినను నేను లెక్క సేయను. వారట్టివారు కాక పోవుదురేమో యనినను, మన మెత్తుగడ్రతగనున్న నంత మేలు కదా! ఇప్పుడు మన మీకొండాణగడమును హస్తగత మొనర్చుకొన వలెను. కాని, యదెట్టులగునా యని మాత్రమే యిప్పు డాలోచింప వలసి యున్నది. ఉదయభానుండు నూతన

...లో నుంచి యుం

...క్కుటకు మున్నె వీని

...వ్యవస్థల కవకాశ

...వున స్వయముగ నిప్పుడు ముం

దున కరుగ వలయును. అన్యోపాయముగానరాదు-”

తానాజీ “మహారాజా, బహుకాలమునుండియు మీ కొక్కటి విన్నవింప నవకాశము నిరీక్షించుచున్నాను. ఇప్పుడే తరుణ మొదవినది. విన్నవించెదను ఇప్పటినుండియు నే యుద్ధమునకైనను ముందుగ మీరు వెడలుట మానివేయ వలయును. సకలవిషయములకును మీరు ముఖ్యులు. బంటులు దేరిన నింక సేవకులము మేమిందుండియు నేమిప్రయోజనము? పూర్వపుసంగతులు—ప్రారంభదశలోనిసంగతులు వేరు. ఇప్పుడు స్వరాజ్యస్థాపనమున మనకుం జాల వఱకు యశముకల్గినట్లే. ఇప్పుడును మీరండఱికన్న ముందుగ వెడ

లిన నొకవేళ నేదైన నాపద సంభవించిన—పాపము శమించుఁగాక! ఒక్కవేళ నేదైన నాపదసంభవించినఁ దక్కుఁగల కార్యము లెట్లు సమకూరఁగలవు? కావున, మునుముందు, యెట్టికార్యమునకును మీరు బయలువెడలుట యనుచితమని విన్నవించుచున్నాఁడను. ఇక్కడనే గడము మీఁదనేయుండి యాజ్ఞాపించుచుండినఁ జాలు—మేము మీయాజ్ఞల నొందల వహించి సకలము నెఱవేర్చెదము."

శివా: "తానాజీ, మీయట్టివారి ప్రాణములకు మా ప్రాణమునకు భేదమేమున్నది!"

తానాజీ "మహారాజా, మీమా ప్రాణములలో నేమి భేదమున్న దనెదరా? ఉన్నది. ఉన్నది. ఎంతో భేదమున్నది! ప్రభూ, మీప్రాణముల కేదైన నపాయ మొదవిన, నీరాజ్యస్థాపన కార్యమునకు గొప్ప విఘ్నము. మన మెన్నియో కష్టప్రయాసలకోర్చి, యింతవఱకు సాధించిన దంతయు వ్యర్థమగును. ఈస్వరాజ్యస్థానము పాలగును. ఎంతరాగా యవకాశముండదు. ఈస్వరాజ్య భవనమునకు మీభుజములే స్తంభములు. స్తంభమే లేక పోయిన భవన మెట్లు నిలువఁగలదు? పైయంతస్తు నెట్లు కట్టనగును? భవనమే నేల గూలదా? ఇఁక మాయట్టివారి ప్రాణము లెన్నిపోయినను మాత్రమేమి? దేనికి లోటగును? మహారాజా, మీ రొక్కరున్న నాయట్టి వీరులు వేనకు వేలు మీయండ కేతేరఁగలరు. కావున, ప్రభూ, ఈ కొండాణగడమును ముట్టడించి హస్తగత మొనర్చుకొనుట నాకనుజ్ఞ నిండు. నేఁ బోయి సాధించి వత్తును."

తానాజీ నీవీదుర్గమును స్వాధీనపఱచుకొను విషయమున నాకణు మాత్రమును సంశయము లేదు. నిక్కముగా నీవందు యశము నొందుదువని నేనెఱుఁగుదును. కాని, నీకిప్పుడు వివాహసమారంభమున నున్నావు. అందునకు విఘ్న మొదవించుట నాకిష్టము

లేదు. నీ గృహమున వివాహసంరంభము పూర్తి యగు వఱకు నిన్ను కార్యమునకు నియోగింపకూడ దని యెంచితిని. అట్లని దుర్గము ముట్టడించుటకును విలంబము కూడదు. ఇప్పుడే స్వాధీన పఱచుకొన వలెను. కావున, నిందులకు నేన ముందుగా నడుగ నాలోచించితిని.''

“రాజేంద్రా, మీయట్టిప్రభువుసేవ మాకొదవుట మాపూర్వపుణ్యఫలము. అట్టియెడ స్వామికార్యనిర్వహణముముందఱ నా పుత్రునివివాహ మెంతటిది! మహారాజా, తొలుదొల్తఁగొండాణదుర్గమునకుఁ బెండ్లిచేసి, వచ్చి యనంతరము మనరాయబావివాహమునకు మిమ్ముఁ దోడ్కొని పోవుదుగ! మామా, నీవిప్పుడు బయలుదేరి యునరాతాకుఁ బోయినకలసైన్యమునుగొని వెంటనే బయల్వెడలు మని [illegible] గొలుతేఁ గోటను [illegible] కాని, తమిం [illegible] నేత్రములతో [illegible] నెను.

“మహారాజా, నుతేమియు లేదు. ఇంతే. నేనుగోటను హస్తగత మొనర్చుకొను నంతవఱకును నీరాజగడము విడచి మీ రెక్కడకు నరుగవలదు. నే నేయే యుక్తిప్రయుక్తుల నాలోచింతునో, యెట్టి సంధానములను సంధింతునో, సర్వమును మీకుఁ దెలుపుచుండెదను- మీయాజ్ఞ లేని దేమియు జేయను కావున మీ రిచ్చోటన యుండ వలయును. మ తెక్కడకును బోవ జనదు. ఈ కార్యభారము నాయొక్కని పై మోపి, మీరు నిశ్చింత చిత్తముతో సుఖముగ- సాధించియే వత్తును. ఇంతమాత్రపుస్వామిసేవ నావలన స్వీకరింపుఁడు. ఇదిగో, మీపాదములఁ బట్టి ప్రతిజ్ఞ చేయుచున్నాను. ఈకొండాణ

ముచు, నేటికి యింకి పదిదినములలోఁ గ్రొత్తవనమునఁగొని, మీచరణసన్నిధి కేతెంచెదను. నా యుట్టివానిప్రాణమువిలువ యెంత! మీరనురక్షితముగ నన్ను హాయుట్టివారు లతులకొలంది మీకు లభింతురు.

పరాక్రమోద్దీప్తమై అపూర్వశౌర్యదేశాపూర్ణమైనయీవాక్యములనాకర్ణించి మహారాజు స్తబ్ధుఁడై పోయెను. పిమ్మటఁ గొంతసేపటికతఁ డిట్లనెను. "శూరుఁడా, నామాట వినుము. నీయింట వివాహమునుహూర్తము నిర్ణయింపఁబడియున్నది. నీవు మాకాహ్వానమొసఁగ వచ్చితివి. ఇప్పు డావివాహమునకు భంగము గల్పించి యిక్కడ నుండియే నిన్ను సంగరభూమికి నే బంపివేసినఁ బ్రజ లేమనుకొందురు? అంత దూర మేల? ఈమాటఁ దెలిసిన నీవారేమనుకొందురు? అనుగుము—నీ కేల—"

అని యను నా వేడిగ ప్రతిజ్ఞను చేసి మహారాజవాక్యమును పూర్తిచేయనీయక యిట్లనెను.

నా! అందును—నేను ప ... యిప్పు ... దును. ఆహా! బిడ్డా, తానా, ననన శము పేరు నిలపితివి! మహారాజా, స్వరాజ్యస్థాపనము ముందా, పిల్లనిపెండ్లి ముందా? కోటఁ గొనుటకుఁ దానాజీతో నేనును బోయెదను. ప్రభూ, కోట మనచేతులలోనికి వచ్చెననియే నిశ్చయించుకొనుఁడు. గడముఁ గొన్న తరువాత వివాహము కాఁ గూడదా? తొలుత గడమునకుఁ బెండ్లి చేసెదనని తానాజీ నుడివిన మాటలు యథార్థములే. తొలుతఁ గొండాణము నకుఁ బెండ్లి! రాజా, యిఁక స్వస్థచిత్తముతో నుండుఁడు. ఇదిగో—ననుజూడుఁడు—ఎనుఁబదేండ్లవాఁడను. ఇఁకను రెండుమూఁడేం డ్లధికమే కాని, తక్కువకాదు. చూడుఁడు. కోట నెట్లు వశముచేసికొందునో! ఆ—తానాజీ చెప్పినట్లు చేయుటయును జూడీ. మీరి

12

చోట్లు వాయుఁడగదు—ఇక్కడనే యిప్పుడనే యుండవలెను. దుర్గము మనచేతఁ జిక్కఁగలదు పడిన వెంటనే యచ్చటమంటలు మీకు గానుపించును. ఆయగ్నిజ్వాలలు మీకగఁపడుటయే దుర్గము మేము గొన్నందుకు నిదర్శనము. అనంతరము మీరుఁదోఁచి నట్లు సేయుఁడు ఏమిరా, తానా, యిట్లేలకాదు? ఇంకేనా? మహారాజా, నేఁ డీ తానాను గన నాకెంతో కౌతుకమగుచున్నది. నేఁడు వీఁడు తనకుల ముపేరు నిలిపినాఁడు—నాయనా, సూర్యాజీ నిరప్పించుట కింకనెవరి నైనఁ దక్షణ మాపుము. నేను నీతోవచ్చెదను. ఈజరఠుని బాహువులలో నెంతబలమున్నదో ఎంతపౌరుషమున్నదో తెలియఁగలదు. అవును, ఆ మొగలుల తోత్తుకలు నొక్కి నలిపివేయుటకు నాయట్టి యనుభవశాలి వృద్ధుఁడే కావలయును.”

[illegible] విస్మయచకితుఁ [illegible] లేదు. ఇంట [illegible] యుంచి యుండ [illegible] తానాజీకి [illegible] పదరే మొనస్సే [illegible] సినయే మహారాజు తలఁచి యుండెను. [illegible], యిదేమి? ఆయూహ యాధారరహితమై పోయెను. ఈవృద్ధుఁడు పూర్వవీరావేశపరవశుఁడై పోయెను. పలికినపలుకులలో నొక్కొక్కయక్షరమునను వీరశ్రీ యొలుకుచుండెను. హావభావములత్యంత విలక్షణములై యుండెను. ఇఁక మూతాజీ. ఆమె యానందమునకు మేరయే లేకపోయెను. వృద్ధుని యీపటాటోపము- నాగాడంబరము పౌరుషశ్రీవిలసితనేత్రద్వయము- శౌర్యవిరాజితముఖమండలముఁగని యామెయు విస్మయానందపూర్ణహృదయయై పోయెను. ఆమె నేత్రములానందకృతజ్ఞతాశ్రుధారలతో నిండిపోయెను. తనయునిఁ గని “బాబా, యిట్టివారి శౌర్యసాహసములు మూలముననె

ఇట్టివారి యాశీర్వచనబలముననె సీరాజ్య మీవిధముగా సాగుచున్నది సుమీ! ఈ స్తంభము లెంతప్రాతవైనను విలువ గొప్పదే!” అనెను. వెంటనే శేలార్మామ “తల్లీ, ఇదంతయు నీయాశీర్వచన భాగ్యమే! నీగర్భము ధన్యతమమైనది. అట్టిరత్నము నుదయించుటచేతనే మాయట్టివారి విలువయు హెచ్చినది. కానిండు- అదుగో రాయబాయిచట బరువు నిదురించుచున్నాడు. ఇప్పుడు వీని నీ యొడిలోఁ బడవేయుచున్నాను. మఱియు స్వాధీనపఱచికొని వచ్చి, వానిఁ దోడ్కొని పోదుము.” అనెను.

తానాజి లేచి నిలిచెను. మహారాజునకు నమస్కరించ, నాతఁడు తాంబూల మొసగెను. అనంతరము మాతాకు దండప్రణామము నాచరించెను. ఆకరుణారసమూర్తియు నేకవిధముల నాశీర్వదించెను. అతఁడు మామాతోఁ గొండాణాదుర్గమునకుఁ బోవ వెడలెను.

మహారాజు నంతానందపూర్ణహృదయుఁడై [illegible] లోనఁగెను.

ఇప్పుడు కొండాణదుర్గమును గురించియు దాని నిర్మాణమును గూర్చియు నొంత విపులముగ వర్ణించుట యవసరము.

ఈ దుర్గము పునహానగరమున కేడు క్రోసుల దూరమున నైరృతి దిశ నున్నది. సింహగడము, భులేశ్వరమునను పర్వతపఙ్క్తుల యందలి యొక మహోన్నత శిఖరము పై నీదుర్గము నిర్మింపఁ బడియున్నది. దక్షిణోత్తర పార్శ్వములలో నీదుర్గ మగోచరము. ఈభాగములలో నుండి, పైవారికి సంగ్రామము మొనర్చుట దుర్ఘటము. ఈదుర్గ మెప్పుడు నిర్మింపఁబడినదియు, నెవ్వరు నిర్మించినదియు నిర్ణయించుట [illegible] కాని, మహమ్మదీ [illegible] కాలమున వారీభారత [illegible] దుర్గములగును నగ [illegible] యుండిన యాకా [illegible] యుండెవలయునని కాని నామములమూలమునను, నాప్రాంత వాసులలో ప్రచారమునునుండిన గాథలవలనను నూహింపవలసియున్నది. గడము పేరు కొండాణము. తత్సమీపమున నున్న గ్రామము కొండాణపురము. దానిని గూర్చిన గాథ యిది. కోండణపుర మన్నఁ గౌండిన్యపుర మనియుఁ, కొండాణ మనఁ గౌండిన్యఋష్యాశ్రమ మనియుఁ జెప్పుదురు. ఇప్పటికి నీదుర్గప్రాకారమం దున్న దాశకులజుల నడిగిన, వారీ గాథయే చెప్పుదురు. ఈదుర్గమునఁ బూర్వము కౌండిన్యఋషియో, శృంగఋషియో తపమొనర్చుచుండెననియు, నాకారణమున నీస్థలమునకుఁ గౌండిన్యపుర మని పేరు కలిగినదని చెప్పుదురు. ఏది యెట్లయినను నీ

కొండాణాపురము సంబంధి వృత్తాంతము శ్రీను సలన సీనామము మహా
మ్మదీయ భాషా జన్యము కాదని తేలు చున్నది. కావున నీదుర్గము
మహమ్మదీయుల కాలమున నిర్మింపబడిన దని యూహించుటకైనను ఆ
ధారముగ కన్పించుట లేదు. కాని, యంతకు బూర్వమైన యాదవు
లవలననో, శిలాహారుల వలననో, లేక యంతకును బూర్వపు రాజుల వలన
నో నిర్మింపబడి యుండ వలయును. ఈదుర్గమునకు అనేకము
న మహమ్మద్ తుఘ్లక్ రాజ్యపాలనా కాలమున చరిత్రకారులు
వెల్లడించి యున్నారు. నాగనాయకుడను దాశరాజు కోలీ ప్రాంత
ములనేలు చుండ, నీదుర్గ మాతనిపాలనమునకులోబడి యుండెను.
ఆకాలమున మహమ్మద్ తుఘ్లక్ ప్రాంతముల పై దండెత్తి వచ్చి
నాగనాయకుని బహువిధముల బాధించు చుండ దాశరాజీబా
ధల కోర్వజాలక ప్రజాసహితుడై యీకోటలో ప్రవేశించి దాగె
ను. మహమ్మ [illegible] దుర్గము చుట్టు ముట్టెను ... నెటిగి,
యతడాదుర్గ [illegible] ముట్టడి [illegible]
యుండెను. [illegible] ప్రజలు కాయ [illegible] సాదా
లు దుర్లభ [illegible] లు విడిచెను.

తరువాత, అహమదునగర రాజ్యస్థాపకుడైన మాలిక్ అహమ్మదీ
దుర్గము నాక్రమించుకొనినట్లు చరిత్రములు చెప్పు చున్నవి. అహమ్మ
దునగర రాజ్యాధీనమున ముర్తిజాశహా రాజు నబాల్యమున నుండెను.
త్రి. శకమువేరారు జీజాబాయిని నిర్బంధమున నుండి విముక్తి
యొనర్చినప్పుడామెతో శహాజీరాజు కొండాణమున నే నివసించు
చుండెను. విజాపురప్రభువు లీశహాజీ వెంట బడిరి. శహాజీయు వారి
యొద్ద నుద్యోగము స్వీకరించెను. అప్పుడు సహజముగనే విజాపుర
రాజ్యములో కలిసెను. పునహాప్రాంత సంరక్షకుల కిది యుత్తమ
స్థలము. కావున, నెల్లరదృష్టులు బహుసారీగడము మీదనె యుం

డెను. శివాజీ మహారాజు రాజ్యస్థాపనమునకుఁ బ్రారంభించెను. తో రణగడమును స్వాధీనపరచుకొని యందు విజయతోరణముఁ గట్టిన స్వల్ప కాలముననే యీకొండాణదుర్గము నాక్రమించెను. అందుండి యే యుత్తరదుర్గముల నాక్రమింపఁ బ్రారంభించెను. అట్లనేకవత్సర ము లీదుర్గము శివాజీమహారాజునకు ముఖ్యస్థానముగా నుండెను. షాహిస్తేఖానుఁడు ఘనహావసరమున కేతెంచి, కల్లోలముల సా గించు మహారాజీదుర్గము నాశ్రయించెను అందు నివసించుచుండి కార్యక్రమముల నారంభించెను. అతని మనోరథములను బూర్ణము గు మనేకము లైనను. అందు నాం ప్రయత్న మెట్లు విఫలమయ్యెనో యిప్పుడు తెలుపుట సమంజసము కాజాలదు. మహారాజు నమయ మున నిచట దేవుని సాంపల్లీసెనికుని, దాదాజీవర్మాలసూరే తమే సాఁడకంకుని, వర్మా[illegible]ప్పుడు పంక్తి [illegible] రదీపికాకాం [illegible] నై యుండె [illegible] క్రమక్రి [illegible] స్తేఖానుని భవనమును సమీపించెను. ఆభవనమునఁ బూర్వము శివాజీగురువగు దాదాజీకొండదేవు నొద్ద విద్యాభ్యాస మొనర్చుచుండెను. కావున, నాభవనమందలి స ర్వభాగములు నాతనికి తెలిసియుండెను. అతండాభవనము సమీపించి, యొకగవాక్షమునెక్కి యామార్గమున లోనికిఁ బ్రవేశించెను. ఖానుఁడు విలాసమున నోలలాడుచుండెను. అట్టిసమయమున నాతఁ డకస్మాత్తుగ భీతిచేనున్నవాఁడై శివాజీ యసిధారాఘాతములఁ దప్పించి కొని పారిపోయెను. అటుపోవుచుండ గిటికీచెంత నాతని కొకవ్రేటు దగిలి వ్రేళులూడి నాతఁడు నేలకొరిగెను. అంత నిరుపురు దాసిక లేతెంచి, వాని నట్లే యీడ్చికొనుచుఁ బోయి సురక్షితమగు

చోట నుంచిరి. ఇట నాథుని సమున నొక్కతే కల్లోలము. కొంత సేపటికి సీమ నాకేలు తను విశ్రాంతస్థానము జేరిరి. అనంతరము కొంతకాలమున సీదుర్గము నాక్రమించుటకును, ముస్లిములను శిక్షించుటకును, మొగలులు ప్రచండసైన్యముతో వచ్చికోటను సమీపించిరి. ఆకస్మికముగా బైనుండి శతఘ్నుల నినాదము లుద్భవించెను. ఈయాకస్మికపరిణామముఁ గని మొగలుసైనికులు బెదరి, మరలి పునహానగరోన్ముఖు లైరి. మార్గమధ్యమున నొక్కచో మరాఠీసైన్యము వేచి యుండి వీరినెదు ర్కొనెను. మొగలులు పరాభూతు లైరి. అప్పటినుండి చాలకాలమువఱకు నెవ్వరు నాకోటపైకె త్త నెత్తరైరి. క్రీ॥ శ॥ ౧౬౬౪ వ సంవత్సరమున సూరతును దోచి వచ్చిన పిమ్మట, శహాజీ రాజకుమారుడు [illegible] ప్రభువుఁ డైనశివాజీ యీకోటలోనే యుండి [illegible] ర్వదే హీనక్రియ నొనర్చెను.

అటుపిమ్మట, [illegible] మిత్రదుర్గముల సహితముగ, [illegible] చేసెను. అనంతర మహారాజు [illegible] బిరుద మొసంగి, [illegible] గైకొనిన దుర్గముల నన్నిటిని కొండాణముఁ బురందరముఁ దప్ప మరల నతని కిచ్చివేసి స్వయముగఁ గొంతప్రాంతమున కతని నధికారి నిచ్చెను. కొండాణమును బురందరమును ప్రాంతములలో ముఖ్యాంగములు. కావున, వాని నతని కొసఁగఁ డయ్యెను. ఈదుర్గద్వయము, దనకు లభింప కునికి మహారాజునకు మిక్కిలి విచారము కలిగెను. ఎట్టులైనను మరల వీని నార్జింప వలయు నని లోలోన నిశ్చయించెను. కాని, యౌరంగజేబుతోఁ దా నొనర్చిన సమయముల నుల్లంఘించు టెట్లు? అటు లుల్లంఘించుట కేదైన బలవత్కారణ ముండవలయుఁ గదా! అట్టి కారణమున కతఁడు నిరీక్షించుచుండెను. కాని, యిప్పు డద

యభానుఁ డపారసేనాసమేతుఁడై కొండాణాదుర్గమును ముట్టడించె
నొకకాలమున మొఘలాయీలు. ఇట్లు డీగడమును వశపఱచుకొన్న, మొగ
లులకు నాశీకాన్చేసిన మైనట్లొకనని తలఁచి యూకస్మికముగానితకా
లమునకుఁ దుర్గము మొదపుటకు సంతసించి, యాగడము నాక్రమింప
తానాజీ కాజ్ఞ యొసఁగెను. మహారాజు స్వయముగనే పోయి యా
దుర్గమును హస్తగతము చేసికొన నిశ్చయించెను. కాని, తానాజీ
యందు కియుకొనఁడయ్యెను. "మీరిక్కడనుండి కదలవలదు. పది
దినములలోఁ గోటను గొందు" నని తానాజీ ప్రతిజ్ఞ గైకొనెను.
మహారాజత్యంతసంతుష్టుఁడై పోయెను. తానాజీ ప్రతిజ్ఞచేసి జను
వఁ బోయిన యేకార్యము నిష్ఫలము కాని మహారాజునకు విశ్వా
సము. తానాజీ కార్యగౌరవమునందతనికి దృఢవిశ్వాసము కలదు.
ంల అనుగుల
త్తునను. కొన్ని
కే వైపునను
ములవ లేదనసేల?
త్రవయే లేదనినను నతిశయోక్తి కాదు. ఇప్పటికి నీదుర్గమునకు
రెండుదరవాజాలున్నవి. కాని, పూర్వము మూఁడుద్వారములుండె
నని చెప్పుదురు. మొదటిది పుణహాద్వారము. ఈద్వారమునుండి
యే పుణహానగరమునకు పోవుదురు. రెండవది కల్యాణద్వారము.
ఇది కల్యాణము వైపున నున్నది. అచటవఱకు ఈద్వారమునుండియే
పోవుచుందురు. ఈరెండుద్వారములును, గొంచె మించుమించుగఁ
బరస్పర పశ్చాద్భాగమున నే యున్నవి. కాని పూర్వము ఝుంఝార
బురుజున కిలావాటికేబురుజులకు నడుమ, నొకద్వారముండెడి దందురు.
కాని, యిప్పు డాచోటైనను గానరాదు.

కోటప్రాకారములోనున్న దాసకుటుంబము నివసించుచుం డెను. వీరితో రాయజీనాయకుఁడు దీర్ఘకాలమునుండి ప్రాకారరక్షక భటాగ్రణుఁడై యుండెను. ఉదయభానుఁడీకోటకు వచ్చునపుఁ బూర్వమీదుర్గరక్షణమున నెవ్వరు నంతగ దక్షతవహించి యుండ లేదు. ఏలన, నిదిదుర్గమ్య మనియందఱు నెఱుఁగుదురు. కాని, యుదయభానుఁ డెంతనగుఁ బెట్టిన గాని దీని నతిజాగ్రత్తతో నతి శ్రద్ధతో రక్షించుచుండుటకు వలయు నేర్పాటులు గావించెను. ఏమో- యెవరల మెట్లుండునో- అందె దైన బొంచియుండి, కమలకుమారి నపహరించునేమో! తన ప్రయాసయంతయు వ్యర్థమై పోవునేమో! ఇదియే యాతని భీతి! కాఁబట్టి తత్పరిరక్షణార్థ మతఁడు మిక్కిలి దీక్ష వహించెను. దాసనాయకుఁడును, ప్రాకారరక్షకాధికారియు నైన రాయాజీని, డోలాజీ కల్యాణ కొండణపురము, మొదల గ్రామములనుండియుఁ దత్ప్రాంతాధికారులను నాశప్రముఖులను, బల చనుకులజులను బిలిపించి యిట్లాజ్ఞాపించెను. “ఈకొండాణాదుర్గమున కన్యులెవ్వరును రాఁ జనదు. ఈప్రాకారాంతర్భాగమున నివసించుచున్న వారిబంధువు లెవరైన వచ్చునెడల, దొలుత లిఖితపూర్వకమైన నాయనుజ్ఞ నొందవలయును. అటువచ్చువారు పురుషులైనను, స్త్రీలైనను బాలురైనను సరే. నాయనుజ్ఞ గైకొని యనంతరము రావలయును. ఆయనుజ్ఞాపత్రమున నెంత కాలము నిర్ణయింతునో యంతకాలమే యుండవలయును. పురసీమను దాఁటినవెంటనే మరల నాకుఁ దెలుపవలయును. ఇచటనున్న యంతకాలమును, ననుదిన ముదయసాయంకాలము లందును, నట్టి వారి నడవడికలోనివిశేషములు నాకుఁ దెలియుచుండవలయును. ఈనియమములను నుల్లంఘించినచో నావచ్చినవారును దెచ్చినవా

గాను గణింపబడుచుం బాలురును. నేరము ననుసరించి, మరణ దండనముగూడ విధింపబడును."

ఇవ్విధముగఁ గఠినాజ్ఞ లై యుండుటచే నెల్లరు భీతులై యుండిరి. ఈకోటయందే ఇంకఁ గొన్ని యేర్పాటులై యుండెను. పండ్రెండు 'పహారా చౌకి' లుండెను. ఒక్కొక్క చౌకికడను దాసులు కొందఱు పహారా చేయుచుందురు. రాత్రులయందా చౌకులకడ నుండి యచటి రక్షకులు బయలుదేఱి యా ప్రక్క నున్న రక్షకులను గలిసికొన వలెను. వారందఱుఁ దమ కార్యభారముఁ జక్కఁగ నిర్వహింతురో లేదో చూచుట కొక యుద్యోగి. కావున, నీరక్షకు లందఱు దాసజనులు బహుజాగరూకులై యుండవలసి వచ్చెను. ఇట్లుండియు రక్షకభార మంతయు వీరిపైన మాత్రమే యుండ లేదు. కోటకు స్థలువు [illegible] స్థల ముండెను.
[illegible] జోద్యోగము! వీరి [illegible] హరా పాత్రములును [illegible]

[illegible] కలము నితఁడునఁ గట్టుదిట్టము లేర్పఱచి, యుదయభానుఁడొక్కపటి యా ప్రదేశ మంతయును జుట్టి తిరిగి చూచివచ్చెను.

దుర్గబాహ్యప్రదేశ మేవిధముగ సురక్షితముగ నొనర్చెనో, యాతఁడంతఃప్రదేశమున సైత మట్టి దక్షతతో సురక్షిత మొనర్చెను.

౮

రాయాజీ ఘోరేసరనాయకుని (ప్రాకారరక్షకభటాధిపతి) యింట నాతనిపుత్రి కాని వివాహము జరుపుటకు నిశ్చయింపఁబడి యుండెను. ఈమహోత్సవసమయమున కెంక తెంపగో రావలసియుండెను. ఆ ప్రాంతమున బల్లైనాంద్రే యనునాఖ్యాకులు, రాయాజీనాయకుని స్వజాతీయులు. ప్రాకారరక్షకాధిపత్యము మహోన్నతపదవి. అతఁ డచటిప్రజలచే నధికగౌరవము నార్జించెను. స్వజాతీయులచే నందఱు నాతని రాజుగా భావించి యుండిరి. అట్టిసేనానాయకునియింట వివాహ మన్న నాప్రాంత మందలి యనేకగ్రామవాస్తవ్యులగు పల్లెవాండ్రందఱుఁ దండోపతండములుగా నేతెంచు నాచారము కలదు. ఇచటఁ జూపింపఁ బ్రభుయుద్ధక్షతి ఉనయునానని స్ఫీతరాజ్ఞ! ఈ యాజ్ఞ బాలించినఁ గులమువారిలో నీగౌరవముఁ బ్రాప్తమగు నన్న నా రిణ్రవండసము! నాయకుఁడు బహుమా … నిసబిరాపించి, ఖిన్నుడయి చుకొనెను. … నే దేనిమిడదినములవఱకు నీకరినాజ్ఞలో … డెను. కాని, యతఁడందుల కంగీకరింపలేదు. నాయకుని కత్తిశయ సంతాప మొదవయించెను. కాని, యేమిచేయఁగలఁడు? సంతాపభరమున నేమిమాటాడిన నేమియగునో! కోపమున కిది సమయము కాదు. కార్యసాధనోపాయము నమ్రత కోపముచే నేకార్యమును సాధింపఁబడదు. నమ్రతయుఁ బట్టుదలయు ముఖ్యము. అని యోచించి యతఁ డాగ్రహమును లోలోన మ్రింగి యిట్లనెను. "ప్రభువా, అనుమతించుటయు నిరాకరించుటయు మీయిష్టానిష్టముల ననుసరించి యున్నవే కాని, ఇంటవివాహశుభమహోత్సవము. సంబాధము పునహానగ

హా స్తవ్యాలతో. మాబంధుగులను, విద్యాంశాలబంధుగులను, స్వజాతీ యులనె రానీయఁగూడదన్న సద్ధమేమి? ఆప్తబంధువర్గము రానివి వాహ మేటివివాహము? కులమువారు నవ్వి పోరా? నగుఁబాటు కా దా? పోనిండు. మీ కిష్టములేకున్ననూనె. మేము పదునాలుగు దినములు దుర్గము దిగిపోయెదము. వివాహము పూర్తియై చుట్టము లందఱు వెడలిపోయిన పిమ్మటనె పైకెక్కి వత్తుము అంతవఱకు నిచ టి రక్షకత్వము మీరే యోజించి జరుపుకొనుఁడు ఇఁక గత్యంతర మేమున్నది"

ఈపలుకులు రాయాజీకోపముతోఁ బలుక లేదు, బహుశాంతము తోనె పలికెను. కాని, యిందు మనోనిశ్చయమును, హృదయక్షోభము స్పష్టముగ గోచరమాగు [illegible] యభానునకుఁ దె [illegible] తనతప్పుఁ గా [illegible] నే యిట్లనెను. [illegible] యాటంకము మ [illegible], [illegible] వత్తురో, యిందఱువత్తురో యెట్లు తెలి యఁగలదు?"

"ప్రభూ! అన్నకమేల బలుకవలయును—నిజమే. ఇందఱువత్తు రని లెక్కపెట్టుట గిరినవే—కా దనను. కాని, మాకులమువా రెంద ఱు? అందఱు లెక్కపెట్టి నట్లే యున్నారు. అందులో నెందఱువ త్తురో, యెందఱురారో తెలియుట యెట్లు? ఆవచ్చినవారిలో నెంద ఱెంద ఱెప్పు డెప్పుడువత్తురో పోదురో తెలియుటకు వీ లుండదు. కాని, వచ్చువారిలో నితరు లెవరునుండరు. ఎవఁడైనదుర్మార్గము దలఁచిన—ఆభారమంతయు నాది? కాని, యెవ్వరిని రానీయవల దన్న నెట్లు? మాయింటవివాహ మని యందఱకుఁ దెలియును. ఇప్పు డేమిచేయవలయును? ఇదివరలోనె యందఱకు నామ త్రిగా మిచ్చి

యున్నాను. ఇప్పుడు మఱల వారల కంకణము నెప్పగును రావల
దని బహిష్కారపత్రికలను బంపవలసినదే గా! అట్లెన్నటికిని జరు
గదు. కావున, నీనాలుగుదినములు మాకు సెలవొసగుడు. మే
మాదళముం గోటకు రాదకుం బోయి, శుభలగ్నము గడచిన పిమ్మట
వత్తుము. ఇంతఁ బెండ్లియేమి — చుట్టములను రానీయం గూడదు పో
నీయం గూడదని యాజ్ఞయేమిటి? ఇదెంతవిచిత్రము! ఎంత యన్యా
యము!"

రాయాజీనాయకుఁడు నిశ్చయముగాఁ బలికెను. భయ మేటికి?
తము కార్యభార మల్పముకాదు. ఆహారరాశులను బారికారసం
రక్షణమునఁ గడుపవలయును. ప్రతివిషయము నందు రసపుత్రవీరభ
టులు వీరిపై మోపి, తాము ముక్తులై యుందురు. వారికి వీరెంత
వసరము మెండు. వీరు లేకున్న నట నెట్టిపనియుం గాదు. అల్పకాల
ములోనె సువ్యవస్థముగా [illegible] యు మఱల [illegible] వచ్చును.
అదంతయు రాయాజీ నాయ[illegible]
కావునవె యితఁ డింతనిర్భీతిఁ బలుకుసాహసిత [illegible] ఇంతనిర్భీ
తితో — నింతధైర్యముతోఁ బలికి మనోనిశ్చితమును వెలిఁ బుచ్చినను
నుదయభానున కాగ్రహము జనింపలేదు. ఒకవేళ జనించి యుండినను
నాతఁ డద్దాని యాగ్రహము వెడలఁ గ్రక్కఁడయ్యె. కారణ మేమి?
పై నుడివిన కారణములే. వీరు లేకున్న వీరిసహాయము లేకున్నఁ దన
పను లేవియు సాగవు. దుర్గరక్షణకార్యమునం దశ్రద్ధయగును. ఉద
యభాను డాగ్రహింపకుండుటకిదియే కారణము. అదియే కాదు.
"పెండ్లి యనినట్లు, నిజముగా నందఱు నెడలిపోయినట్లున్నను? వీరిపైఁ
బోనిచ్చుటఁ దగదు. వివాహకాలమున స్వజాతులను రానుండఁ జేయు
టనుచితము. ఇది యన్యాయమే! వీరి నిప్పుడు బోనిచ్చిన గౌరవభం
గము కాదా? వీరికి నిష్టమునే కాంక్షించిన నన్నెంతగ గౌరవింతురు?

"అనిపలుఁదెఱఁగుల నాలోచింప సాగెను. వీరి కిప్పుడు సెలవిచ్చి పంపినఁ దనయాజ్ఞ నింతలోనె మార్చినయపయశ మొదవఁగలదు. అనుమతింప కున్న వీరందఱు నసంతుష్టులై దుర్గము విడిచిపోవుదురు. తనయందు గౌరవముండదు. "అటుఁగాదు. నాయాజ్ఞకు భంగమును వాటిల్లవలదు. వీరల కసంతుష్టియుఁ గలుగవలదు అట్లే చేయవలయు"నని నిశ్చయించి యిట్లనెను. "నాయకుఁడా, నీయింట వివాహముజరుగఁ గూడదనియు, నావివాహమునకు, మీరాకలజు లెవ్వరును రాఁగూడదనియు నెవ్వరందురు? మీరందఱును వంశ పారంపర్యముగా, బాదుశహాను సేవించు చున్నారు మిమ్మెవరైన నట్లందురా? మీయందవిశ్వాస మెవరికిజనింపఁ గలదు? కాని, నేను [illegible] నాజాపించుటకుఁ గారణ మూలోచింప వలదా!

[illegible] ...తి కాల

[illegible] ...గ్రికలో

[illegible] ...కన్నుల

[illegible] ...ంతకు ముందు జాగ్రత్తగా నున్నా

[illegible] వచ్చిన యెడ బదులో చెప్పవలవి కాదు.

[illegible] ...నికిఁ దెలియఁ గూడదు. మనము

న [illegible] ...నియుండ వలయును. కావున, రాయాజీ, మాయట్లవిశ్వాసియు సేవకులు మ ఱెవ్వరిని జేర్చుకొనుట కావలసిన జాగ్రత వహించినఁ జాలును. మఱేమికావలయును? ఈ విషయమున నీవుకడుంగడు మెలఁకువఁ గలిగియుండ వలయు నని సూచించుటకే నేనింతస్పష్టముగ, కఠినముగఁ బలుకవలసివచ్చెను. అంతేగాని, మఱొక్క కారణమునఁ గాదు. ఇఁక వివాహ మతివైభవముతోఁ జరుపుము. నీయింటిలోని వివాహము నాయింటిలోనిదే కాదా! నీవు బహుశ్రద్ధతో నలువంకలఁ గన్నిడి పరివర్తించిన బా

గుందురు. రాయాజీ, నినుబోలినవారికిఁ గొంచెముకోపము వచ్చు నట్లు చేయుటయు మీకే కాదా! అందునను వంశానువంశముగా బాదుషాను సేవించువారు అట్టివారియింటఁ బెండ్లి. ఆపెద్దికి బంధు జనులు రా గూడ దని యెవ రందురు! నీకిష్ట మైన యందఱు ని కిష్ట మైన యప్పుడు తెచ్చుకొనుము. పోనిమ్ము అందునకు నే నడ్డ చెప్పుట లేదు. కాని, యీవచ్చువారిలో మనశత్రువులు రహస్యచా రు లెవ రైన నుందురు సుమా! జాగ్రత! అట్టివారి నందఱ నైనఁ జేర్చ వలదు. ఈవిషయమును మాత్రము నీవు మిక్కిలి మెలఁకువఁ గలిగి యుండవలయును సుమీ! ఇంక నీకు నేఁ జెప్పవలసిన దేమున్నది:"

రాయాజీ నాయకుఁడు సామాన్యుఁడు కాఁడు. ఉదయభానుఁ డీవి ధముగనే పలుకు నని దెలిసికొనుండియే యతఁ డట్లు బెదరించెను రాయాజీ తలచినట్లు జరిగెను. స్వామీ, మేము శతశతముగా నిచ్చడి యుఁ గొలుచుచున్నామని తలచి మమ్ము నమ్మించి యీ యెత్తు నింకను నమ్మకయుండిన నెంతో బాగుండును. అందువలన మిక్కిలి ప్రయోజనముండును. మాకుఁడు- పూర్వపుఁ గిల్లాదారు లందఱును మాయందలి పూర్ణవిశ్వాసముచే నిచటి రక్షణ భారమం తయు మా పైఁ బడవేసి, తాముహాయిగ లోన నిద్రించుచుందు వారు. అప్పుడిక్కడ లెవరైన నిచటికి వచ్చియుందురా! నమ్ముట కెన్నిగుండెలుండును! అంతగ నెవఁడైన నొక వేళ సాహసించిన, లోని వారి కెఱుక లేకయే, యక్కడనే మట్టు పెట్టువారము. ఇప్పుడుమా త్ర మేమి! మా కెంతో కాల మవసరములేదు. శివరాత్రి వఱకె సెలవు. ఆమఱునాడె, వచ్చినవారి నందఱ బంపివేసి యథాప్రకా రముగా మాపనులకు వచ్చిచేరుదుము. కాని, ప్రభువా, యిప్పట్టున మా కింతటి యవకాశ మైన నీయ నిరాకరించిన నిఁక మాపరు వెం త? మాస్వజాతీయులకు మాయం దెంతగౌరవ ముండును! మేము

మీకు నమ్మినబంటులవలె పనిచాటుచుండ- అందువలన దగురీతి మెలఁగుచుండ- సమయము వచ్చినప్పుడు మాచుట్టములను మావియ్యంపువారిని గూడ- మా యింటికిఁ గొనిరాఁ గూడ నన్న నేమి న్యాయము? కాఁబట్టి నామనసు నొచ్చుటచే నే నొకింత కఠినముగఁ బలుకవలసి వచ్చినది. మనసున నున్న దేమో బయటికిఁ జెప్పివేయుట మంచిది కాదా! లోలోనఁ గుల్లుటవలన నేమి లాభము? పోనిండు ఇప్పుడు మన్నించితిరి. మా యెడల నిత్తగౌరవ మునుంచితిరి. ఇదియే నాకుఁ బరమసంతోషము. నా దేహమునఁ బిడికెడు కండ వచ్చి నట్లైనది."

ఈ సూపచారిక భాషణముల కుదయభానుఁ డతిశయామోదభరితుఁ డయ్యెను ఆతఁడామె నూజ్ఞాపత్రికలను, రాయాజీ నాయకుని కొరకు [illegible] ందఱకుఁ బంప [illegible] ను రాయా [illegible] ంటకము నుం [illegible] తీగి, యీపత్రికలను, మూడకి వాసలా, కోణజే, కల్యాణము, కొండణాపురము, మొదలగు పరిసర గ్రామాధికారుల కంపివేసెను.

పెండ్లిపిలుపులు గాసాగిరి. చుట్టములందఱు జేరసాగిరి. దుర్గప్రాకారరక్షకాధిపతి గృహమునందలి వివాహము! అంతటి యున్నతపదవికిఁ దగురీతి వివాహమహోత్సవము మహోన్నత వైభవయుక్తమై యుండవలయును గదా! మఱి చెప్ప నేటికి? అనేకవాద్యఘోష- భోజన పంక్తులు ఆనందకోలాహలధ్వనులు- ఇవి- యవి యన నేల! సకలముఁ బ్రారంభమయ్యెను.

ఆకాలమున నీ దేశప్రజలలోఁ గులాచారము అనేకవిధములుగా నుండెను, వెన్వేరు దేవతాప్రీత్యర్థ మనేకవిధసమారంభములు జరు

గుచుండెను అందునను రాయాజీనాయకుం డుదారహృదయుఁ డౌట దనపుత్రికావివాహమున కిట్టికొఱంతయు లేకుండఁ జేయ నెంచి యుండెను. ఎంతవ్యయమునకైన వెనుకాడ లేదు.

రాయాజీనాయకుని వియ్యంకుఁడు దౌలతరావు పునహానగరవాస్తవ్యుఁడు. ఇతఁడు తనసంబంధీకుఁ డగు రాయాజీతో నీసమారంభముల విషయమున నొకనాఁ డిట్లనెను. ఇంతవఱకు జరిగిన దంతయు దృప్తికరముగనే జరిగినది. ఇప్పుడు మనము మన దేవతలకొలువునకు మేము నిర్ణయించిన శాహీరును (చారణుని) బిలిపింపవలయును. అతఁడు పాడు నట్టిపాటలు, శ్లోకములు, వీరచరిత్రములు, పురాణగాథలు, మహాద్భుతములు. ఒక్కసారి వాని విన్న మీ రెప్పుడును వాని వదలరు. అతఁ డెల్లప్పుడును మీచెంతన యుండఁ గోరుచుందురు. అత డేరావలయును" అని యుండెను. కాని రాయాజీ యింటికిఁ బలుమాఱు వచ్చుచుండు చారణుని పై నీతని కభిమానము. ఈవిషయమున బ్రిబలనాదాను వాగ్వాదములు జరిగె, పిమ్మట నీచారణుల నిద్దఱను బిలిపించుట కంగీకరించిరి. అప్పుడు రాయాజీకి చిన్న వ్యపితృవ్యుం డగు బాబాజీ యిట్లనెను! రాయాగోంధళ పూజావిధానమునందినఁ దుళశీదాసు వంటి శాహరే యుండ వలయును. తక్కిన వా రేమి లెక్క; నీకు జ్ఞప్తి యుండవచ్చును: పూర్వ మొకప్పుడు మనము కోండాణపురమున జరిగిన యుత్సవమునకుఁ బోయి యుంటిమి. అక్కడ నావైపున వృక్షముక్రింద వెనుకభాగమున ఘటస్థాపన మొనర్చి గోంధళము (అనేకవిధపూజావిధములలో నొకటి) వేయుచుండెను. ఆహా! ఏ మాకంఠస్వరము! కిన్నరులను మించి యుండెను. అజాతరకు లక్షలకొలఁది జనులు వచ్చి యుండిరి. వచ్చిన వా రందఱు నీతని చుట్టుముట్టినవారే గాని, దేవాలయము పొంతనఁ బోయిన వారే లేరు. అందఱు నిక్కడనే! గోంధళము

చేసిన నట్టివాఁడే చేయ నలఁచునా గాని, లేకున్న వేసితి మన్న వేసితి మనుటకా?

వెంటనే శాలతరా సంగు కొనెను. "ఆఁ. అవునౌను. బాబాజీ నిజము చెప్పెను. మాయిరాగోంధళీ తుళసీదాసునకు జన్మించెనఁట. ఒక్క పేకసుమునఁ బుట్టినవారఁట. వీఁడెప్పుడు నన్ను వెంటనే యుండు నఁట. తుళసీదాసుఁడు గతించి నాలుగునెలలైనది. అయినను, వానితమ్ముఁడీ తోతారాముఁడు వానినిఁ గూడ మించియున్నాఁడు. తుళశీ జీవించి యుండిన వీనినే తెచ్చియుందును. కాని, వాఁడు లేఁడు! అంతమాత్రమున నేమి! లోకము పాడుపడెనా? ఆఱితేరిన 'గోంధలీ, లెందఱు లేరు! ఈతోతారాముఁడైన, నన్ను వద్దనేఁ తరిబీ' త్తైనాఁడు. వీనికే తాంబూల మిప్పించుఁడు ముందువెనుకలు చూడ [illegible] డవలసి యుం [illegible] కారకూటిని." [illegible] నాలుగుదినము [illegible] సంతోషించు మందుము. వచ్చినచుట్టములకును బొబ్బిడుపోవుచుండెడిది!"

శాల "పోనిండు. ఇప్పుడుమాత్రము పోయిన దేమున్నది? బాగున్న నింక నాలుగుదినము లిక్కడనే యుంపు కొందము. సరేనా! వాఁడు మామాటను మీఱిపోవువాఁడు కాఁడు."

ఈవిధముగ నాలోచించినతరువాత తోతారామదాసునకే తాంబూల మొసఁగ నిశ్చయింపఁ బడెను.

ఆకాలమునఁ దుళసీదాసు అజ్ఞానదాసు నను 'గోంధళీశాహీరు' లిరువురు చారణవిద్యాప్రవీణు లై, నానావిధాపూర్వకథాకథకు లై విఖ్యాతు లై యుండిరి. ఆ దేశవాసు లందఱు—'గోంధళము' వేయు నాచార మున్నగృహస్థు లందఱు సాధారణముగా నీయిరువు

రిలో నొక్కప్పుడు పేరుఁ బడసియుండ్ర శుభకార్యముల కాహ్వానించుచుందురు. ఈయుపవృత్తి నాశ్రయపాత్ర లనేకు లుండిరి. తులసీదాసు 'లావణీలు' పాడుట యందును, వీరుల చరిత్రములు పాడుట యందును నతుల ప్రావీణ్యము నార్జించి యుండెను. ప్రఖ్యాతుఁ డగు 'శాహీరు' లోకాంతరవాసుఁ డగుటచే ననేకులకు దుఃఖ మొదవెను. కాని శీఘ్రకాలముననే యితని యనుజుఁ డను నుండునను రాఁ బ్రారంభించెను. తోతారాముఁ డగ్రజు నాశ్రయ దాతల సంపాదించి నా శ్రయించెను. అగ్రజునకుఁ దా మొసఁగుచుండిన విధముననే తమ్మునా దరించుచుండ వలయు నని యెల్లర నాశ్రయించెను. ఇట్లుండ దౌలతరావు నింటఁ బెండ్లి యనియు, పెండ్లివా రందఱుఁ గొండాణమునకుఁ దరలి పోవుచున్నా రనియు విని, తోతారాముఁడు దౌలతరావు నాశ్రయించెను. కాని, వీరియింటి 'గోంధళీని' వలదనుట చేతఁ దమ మనసు గొల్పదయ్యె. తోతారాముని ప్రార్థనను నిరాకరించుటకు నాతనికి మనస్కరింప దయ్యె. కావున, మే మచటకుఁ బోయి యట్టిచో నిను రప్పించుకొందు" మని తోతారామున కభివచన మిచ్చి యుండెను.

రాయాజీనాయకుఁ డిందున కంగీకరించిన వెంటనే దౌలతరావు తోతారాముని బిలిచిరా నొకనిఁ బంపెను. వెంటనే తోతారాముఁడును దనమేళము వారితో బయలుదేరి వచ్చెను. అప్పటికి వివాహవిధు లన్నియు నెఱవేర్పఁబడి యుండెను. కాని, దేవత కొలువు మాత్రము జరుగవలసి యుండెను. రాయాజీనాయకుఁడు సుప్రసిద్ధ శాహీరులను బిలిపించి యున్నాఁ డని చుట్టుపక్కలఁ జాలవఱ లవఱకు వ్యాపించెను. శ్రోతజనులు తండోపతండములుగా గోంధళమునకు రా సాగిరి. శాహీరు తోతారాముఁడు స్నానమాడి అతఁడు ముందున కేతెంచెను. శ్రోతవాండ్రు వెనకనె నిలిచిరి. ఘ

టసామగ్రి నందుకొని ప్రతిష్ఠ యొనర్చెను. చెఱుఁగడలు ముక్కో-ణముగా నిలిపి, వానితుద లొండొంటిఁ గలిపి కలశముపైని కొబ్బరకాయజుట్టునకుఁ గట్టెను. "తుణతుణ" (తంత్రీవాద్యవిశేషము) కర్ణమధురముగ నినాద మొనర్పసాగెను. "సంబళీలు" (చర్మవాద్య విశేషము) మేఘగర్జన సేయసాగెను. గోంధళీ తొలుత దేవతాస్తోత్రములు పాడఁ దొడఁగెను. వాని కంఠస్వరము వృషభ రాజారవముఁ బోలియుండెను. ప్రారంభమున సాధారణముగా నంత మధురముగా నుండదు. అనంతరము సకలదేవతలను నీపూజకు రావలయు నని యావాహనముఁ బ్రారంభించెను.

దేవతల సందఱ నిమంత్రించిన పిదపగణనాయకుల నావాహనమయ్యెను.

[illegible] ప్రారంభప్రస్తావన [illegible] యనిగోం [illegible] నిరి. కొందఱు [illegible] కరుణారసము. మఱికొందఱు భీభత్సము. ఇట్లు లెంద తేది యడిగినను నాతఁడు వారివారి సంతుష్టుల జేసెను. అందందు—నడుమ—హాస్యరసముఁ బ్రవేశ మొనర్చి, యందఱఁగడుపుబ్బ నవ్వించు చుండెను. అనంతర మొకపట్టున యుద్ధవర్ణన కారంభించెను. అప్పుడతనిహావభావములు-రౌద్రరసావేశత-మీసములుత్రిప్పుట- భుజములఁ జఱచుట- తొడలఁ జఱచుట- వేయేల! సకలవిధములను సభికుల నానందసాగరమున ముంచివేసెను. అప్పుడాతని కంఠస్వరము పై కెగసి మిన్ను ముట్టుచుండెను. ప్రతిపదము నతిస్పష్టముగ నుచ్చరించు చుండెను. సమయోచితానుకూలముగ నభినయించు చుండెను.

సభికు లందఱు స్తంభితు లై పోయిరి! అతఁడు వారిహృదయము లను బూర్తిగ నాకర్షించుకొనెను. అటుపిమ్మట నొకవీరచరిత్రకథ నమున కుపక్రమించెను. వాని కథాకథనప్రావీణ్య మంతయు సిందొలుకఁ జేసెను. ఆగగనచుంబితకంఠస్వరము. ఆసమయానుకూల హావభావాభినయసంపద ఆరసపోషణపటుత్వము. ఆవీరగాంభీర్యపరిపోషణము ఆవిస్పష్టపదోచ్చారణము విని కని, యాసభికు లందఱుఁ జిత్తరుబొమ్మ లై పోయిరి.

సకలప్రేక్షకజనహృదయములును, దృష్టులును దనవైపునఁ గుతూహలపూర్ణము లై దవిలియుంట గుర్తించి తోతారాముఁడు తననైజమధురకంఠస్వరమునఁ బాడఁ బ్రారంభించెను.

౧

భగవతి జయజయ భవానిమాతా!
భక్తులకొఱ కై పరు విడీ రమ్మా!
[illegible]

౨

దితిసుతు లిల బాధించి నప్పుడు
అతఁడు వారి సంహారము చేసె
మఱవం డాతఁడు మమ్ముల నెప్పుడు
వరదహస్తమే వైళమ వచ్చును.
భస్మాసురుని భస్మము చేసెను
త్రిపురాసురుల వధించి వేసెను
జటాసురాదుల సంహరించెను!

కరుణావారిధి ఖండపరశువును
జయ మనుఁ డోహో సజ్జనులారా!
భగవతి జయజయ భవానిమాతా!

౨

ఈయుగమున మొగలాయిరక్కసులు
దీనజనుల బాధింపసాగిరి.
బ్రాహ్మణోత్తముల బాధలు పెట్టిరి
చరచర గోవులఁ జంపుచు నుండిరి
గుటగుట నెత్తురు క్రోలుచు నుండిరి
మానవతుల నవమానము చేసిరి!
ఇవి మృడాని సహియించు టెట్టులు?
ఉగ్రదేవుఁ డివి యోర్చు టెట్టులు? ॥భగవతి॥

౩

అంబిక యిట్లనె నాత్మేశునితో
"ధరణిమీఁద నపచారము హెచ్చెను.
మనుజుల బాధలు మాన్పుఁడు వేగమె
ఏమి చేసెదరో యిటఁ గూర్చుండి?
ధర్మమంతయును దగ్ధంబైనది!
సాధుజనులు హింసల పాలయిరి!
మానిను లెల్లను మడియుచు నుండిరి
కరుణచూపుఁ డిఁకఁ గన్నులు తెఱచి!" ॥భగవతి॥

అంబిక పల్కుల నాకర్ణించి
మేలుకొనియె నామృత్యుంజయుఁడు
"దుష్టుల నెల్లరఁ ద్రుంచెద శీఘ్రమె
ఎచ్చట బుట్టుదు నిప్పుడె చెప్పుము"
అని శివుఁ డడుగగ నంబిక యిట్లనె

"భోసల కులమునఁ బుట్టిన కన్నియ
పుడమిని శివనేర్ గడము నందున
జీజా యనియెడి చిన్నది యున్నది
భక్తురాలు సుడి బాల యెంతయును!
ఆయమ కడుపున నవతరింపుదు
దుష్టుల నెల్లరఁ ద్రుంచి వేయుదు॥ భగవతి.

శివుడు త్రిశూలము చేతఁ బట్టెను
పాశము బట్టెను పాణితలంబున
అంకుశమును గొనె హస్తముతోడ
డమడమ గొట్టెను డమరుకమ్మును
ప్రమథగణము [illegible]
[illegible]
[illegible]
[illegible] మయు
శీఘ్రముగా నే శివాజి నయ్యెద
కండు మావళేల్ గ్రక్కున మీరలు"
భగవతి జయజయ భవాని మాతా!

౪

శివనేర్ దుర్గపు చిరసౌభాగ్యము
చెప్ప నలవి కాదు
శివుడే వెలసెను చిన్ని బిడ్డడై
జీజాబాయికిని

మానవతు లొకటి సుహితపుణ్యా మి
   మ్మహిని జేసి నారో
ప్రమథగణంబులె వారికి సుతులై
   ప్రభవం బందిరిగా
ప్రమథజననమున పరగె కొంకణము
   భాగ్యవంత మగుచు
పదేనువందల నలువది తొమ్మిది
   ప్రథిత శకము నందు
ప్రభవవత్సరపు వైశాఖంబున
   పంచమి శుద్ధమున
తూరుపుమల నిర్ఘాతతిమిరుండై
   ద్యుమణి తోచు వేళన్
ప్రసవవేదనము పడ్డనా జీజా
   బాయి పుణ్యమాత
భూమిం దొరలెను మూర్ఛితయై మా
   పుణ్య జీజమాత
కరమున నంతట ఖడ్గము దాలిచి
   కవిపి పలికె జీజా
దైత్యారణ్యము దైన్యమ్మొందగ
   ధ్వంస మ్మొనరింతున్!
దుష్టకంఠములు తునుమాడెద నే
   తుమురు తుమురు గాగన్!"
అంతట సూర్యుం డాకాశార్థం
   బధివసింపగాను

అవతరించి నాడంబికరమణుం
డట్టి పుణ్యవేళ
గడ మంతయు నతికాంతిమంత మై
కడుగడు విలసిల్లెన్
జయజయశివజీ, జయజయశివబా,
జయజయశివజీ, జయశివబా!
జీజాసతి మతి చెలగ బెరిగెనా
చిన్నిబాలు డంత
ఇట్టిరత్న ముదయించుట చూడా
కెల్లప్రజకు ముదము
మూ డబ్దమ్ముల యీడు రాగ నా

[illegible]

గండతెనమ్మున కదనం బొనరుతు
ఖడ్గం బిమ్మనును
అయిదువత్సరము లంతట నిండగ
నాశివబాలకుడు
తోడిబాలురను గూడి యూహావ
క్రీడలు సాగించెన్
"రా జగుదును నే రాష్ట్రింబునకును
ప్రజలు కంపు మీరు
పురము విజాను ముట్టడించెదము
పట్టుకొంద మనును

మొగలుల నెల్లర మూలచ్ఛేదము
ముట్టి యొనర్చెదము
దుష్టుల నెల్లర తోడి తెచ్చి శ
త్రుకలం గోయుదము
సంరక్షింతము సద్బ్రాహ్మణులను
సకలగోచయంబుల్"

ఈవిధి నాటల నెంతయు శక్తికి
నిష్టం బొనగూర్చున్
బాలుని కంతట వత్సరములు పది
వచ్చె నపుడు తండ్రి
పురము విజాపు పుత్రుని గాంచుం
బోయి పల్కె శహాజ్
బాదుశహా దర్బారుకు పోదము
పద యన బల్కెను శివజీ
వచ్చెద నే దర్బారుకు నైనను
వాక్య మొకటి వినుము
మొక్కుదు దైవము మొక్కుదు గురువును
మొక్కుదు తలిదండ్రుల్
మొక్కెద పెద్దల ముందుగ నైనను
మొక్కను మొగలునకు
బాదుశహా దర్బారుకు వచ్చెద
పరవను కర్నిసా"
విని మాబాలుని వింతవాక్యముల
విధమున కింతయు నపుడు

మండిపడుచు నెమ్మదిలో శహాజీ
మాట లాడ కతని
బాదుశహా దర్బారున నిల్పెను
బలిమి గొంచు బోయి
బాదుశహా దర్బారున నిల్చిన
బాలవీరుడే శివజీ
ముంజే యింతయు ముడువక పోయెను
మోడ్ప డాయె కరముల్
తీవ్రవీక్షణముల తీర్చె బాదుషా
తెల్లబోవ సభికుల్
అంత బాదుషా [illegible]
[illegible]
అనడ బాదుషా నాదరింపకయె
యని పదేండ్ల శివజీ
"వందన మొనరుప వలె భగవంతుని
వందన మొనరింతున్
మీ మ్మెందుల కిటు నమ్మి మొక్కవలె
మీరే పలకండీ!"
బాదుశహా కిటు ప్రత్యుత్తర మిడి
వల్కె తండ్రికిటు శివజీ
"తండ్రీ చనియెద దర్బారును విడి
తరలి రండు వెనుక

తల్లిని జూడగ తత్క్షణ మేగెద
తడయ జాల నిచట"
మాటలాడుచునె మాటలు శివబా
మరలి పోయె వడిగా
దర్బారును విడి తరలుచు శివజీ
దారి నేమి గాంచె?
బ్రాహ్మణు డొక్కడు పట్టెను దానము
వత్సయుక్తమౌ గోవున్
వెంట వానిగొని వీధి వెంబడిని
వెళ్ళు చుండు వేళ
ఒక కసాయివా డుగ్రరూపుడై
ఓటమి లేకా యావున్
అడ్డగించి తన కప్పగింపు మని
యదలిచి పలికెను విప్రున్
విప్రుడు దీనత వేడిన నాతడు
వినక కత్తితే నెగెన్
వాడు కత్తిగొని వచ్చు లోపలనె
పారిపోయె నాయావు
దూడ మాత్రమె దొరికె కసాయికి
తిరిగి వచ్చు నరికి
బ్రాహ్మణు డపుడు కరంబులు మోడిచి
ప్రార్థించెనుగా కటికిన్
"బిడ్డను తల్లిని విడదీయుట యఘ
మొల్లదు లేగను జంపన్"

బాపని నుడులకు ప్రక్కలు పగులగ
పక్కున నవ్వె కసాయి
ఇట్టి బ్రాహ్మణుల నెందరినో నే
నెరిగి యుందు నోయి
పరపర దూడను అరనిముసములో
నరకుదు నీ యెదట
నెత్తురు చేతుల నీ నో రిప్పుడె
నిలిపివేతు మూసి
పల్కు పల్కుచునె పడవేసెనుగా
పట్టి యతడు దూడన్
నరకగ [illegible]
[illegible]
[illegible]
[illegible] డడ లగ
వ్రేసె కృపాణమున
చూచిన జను లది చోద్యముతో నిలు
చుండిరి నివ్వెర గంది
బాలుడు మొహిరీ బాపని కిచ్చియు
పరమనె దూడగొని
అంతట బాలుం డందల మెక్కియు
అరిగె జనులు పొగడ
నిముసం బైనను నిలువ 'విజా' నని
నిశ్చయించె నతడు

ఆనాడే పునహాకు పంపు మని
    యడిగెను తండ్రిని జేరి
విని యాబాలుని వింత నిశ్చయము
    సంతాపించెను శహాజీ
ఐనను బాలుం డన్నపానముల
    నన్నియు వదలుట చూచి
పునహా కంపెను పుత్రుని శహాజీ
    పొక్కుచు మిక్కిలి మదిలోన్
అప్పటి నుండియు నాబాలుని కొక
    యాలోచనయే పట్టెన్
సద్బ్రాహ్మణులను సాధుగోచయము
    సంరక్షించుట యెట్లు?
బాల్యమిత్రులతో వారిని మావళ
    వీరుల బిలిపింతున్
సంరక్షించెద సద్బ్రాహ్మణులను
    సాధుగోగణంబున్
దేశనాశనము చేసిన మొగలుల
    కోసివేతు మించి
ఈవిధి నాలోచించుచు శివజీ
    ఈసత్కాలమున
కొంకణ పౌరుల కూరిచి వారికి
    నేరిపె నాయుధవిద్యల్
మావళవీరుల మంచి చేసి కొని
    మారణలీలలు నేర్పెన్

వీరశివాజీ వారిని యుద్ధవి
శారదులసుగా జేసెన్
జయజయ శివజీ, జయజయ శివబా!
జయజయ శివజీ జయశివబా !
ఇట్టి సైన్యముల నిడుకొని వెంటను
ఏమి చేసె శివజీ ?
తోడ్తో తోరణ దుర్గము పై జని
దూరి వశము చేసెన్
నిలిపె మహారాష్ట్రుల చిహ్నం బట
నిశ్చేష్టులుగా శత్రుల్
స్థాపించెన్నుగా స్వరాజ్య కేతనము
[illegible]
అలను వీరు డెవడు!
నరసాలాధీశ రంగోజీ కను
మానధనుడు ఘనుడు
రాయబారమే రాయులు శివజీ
ప్రథమం బతనికిపంపెన్
శివజీ పంపిన శ్రీవాక్యంబుల
చిత్తశుద్ధి గనుడు!

"సాధుగోచయము సంరక్షింపను
సద్బ్రాహ్మణపక్షుంబు బూనగను

స్వరాజ్యమును మరి స్థాపించెను
మన జనవారలు నా సోదరులు
పెరవారెల్లరు పరమశాత్రవులు
ఎప్పుడు మొగలాయీలను గొలుతురో
ఛీ, ఛీ, వారల జీవితమే ఛీ!
ఓయి ఫిరంగోజీ, యభిమానివి
శూరోత్తముఁడవు వీరవర్యుఁడవు!
నీయభిమానము పోయె నెక్కడికి?
ఎవరికి దాస్యం బీవు సల్పెదో
చిత్తములోపల చింతసేయవో!
అయ్యయ్యో మన దావు జననిగా!
గోవుల మొగలులు కోతురు పరపర
చేసెద వీవా చెనటుల దాస్యము
పరగిడెనే నీపౌరుష మంతయు?
మంటగలసెనే మానము లజ్జయు?
ఛీ, ఛీ, ఛీ, నీ జీవితమే ఛీ!
తల్లితోడులన్ దయగాపాడెనో!
ఆలుబిడ్డల నైన గాచెదో!
వారిని మొగలుల బారి కిచ్చెదరో!
అడుగంటెనె లజ్జాభిమానములు!
ఛీ, ఛీ, ఛీ, మీజీవితములు ఛీ!
ముందుగ మనయిల్ ముంచిన దెవ్వరో,
ఎక్కించిరి పై కెవరు మొగలులను
చిత్తమునను చింతయె లేదో!
ఛీ, ఛీ, ఛీ, మీజీవితములె, ఛీ”

రాజు శివాజీ రాయబారము ఫి
  రంగోజీ విని కని
నవస్మితముఁబలె సహించ హృదయము
  నవ్య జ్ఞాన మ్మందెన్
"రాజా, నే ఫిరంగోజీ మొగలు శి
  వాజీ దాసుడను"
అని ప్రత్యుత్తర మంపుచు దుర్గం
  బప్పగించె నతడు
పరమమిత్రుఁడై పరగె ఫిరంగో
  జీ నిరతము శివాజీకి

* * * * * * * *

[illegible] శాంత నప్పు డొకడలి భావ [illegible] ఆయభినయచాతు [illegible] లికి బాహువులు స్థ [illegible] హృదయమునకు గాట [illegible] డినో యాపాదముల నుచ్ఛైస్స్వనమునఁ బాడుచు, నందఱి వైపులఁ దిరిగి చూచుచు విశేషావేశముతో నభినయించు చుండెను. కడకు "ఛీ,ఛీ,ఛీ, మీజీవితములె ఛీ!" అనుపాదమును బల్లవిగఁ దీసికొని, చరణముల పైఁ జరణములు పాడి, తత్తత్సమయసందర్భానుసారముగ రాగములను మార్చుచు, నావేశపరవశుఁడై చివరకు "ఛీ,ఛీ,ఛీ, మీజీవితములె ఛీ!" అను పాదముతో ముగించు చుండెను. ఈపాదములు వినిన కొలఁది నానమయానుకూలాభినయముల వీక్షించిన కొలఁది నచటి వారి కందఱకును శరీరమున వీరశ్రీ పొడసూప సాగెను. తొలుత స్థల సంకోచమువలన నెట్లెట్లో యర్ధాసీనులై యుండిన కొందఱు రావే

శయుక్తులై లేచి వీరాసనాసీనులైరి. ఈదాసజను లందఱును మొగలులను సేవించుచుండిరి నిజమే. కాని, వారందఱును మనఃపూర్తిగ—అంతఃకరణశుద్ధిగ మాత్ర మాదాస్యమున కంగీకరించి చేయుచుండ లేదు. శివుఁ డీభూమి నవతరించి యున్నాఁడు.—దుష్టమొగలాయిమూర్ఖుల మొనర్చుటకె యతని సర్వప్రయత్నములు. ఇంతవఱక వారఁ డొనర్చినప్రయత్నము లన్నియు నందుకొఱకే. గోబ్రాహ్మణులకును బీదసాదలకును సంభవించుచున్న బాధలను మాన్పించుటయే యామహాపురుషుని విచారము—వీరప్రయత్నము. ఇట్టిపుణ్యపురుషునకుఁ దోడుపడుట మాని, వాని వైరికి దోడుపడువారు కృతఘ్నులు. అట్టివారి “జీవితములతె ఛీఛీఛీ” యని యుక్తమిచ్చుఁ జరణము లుచ్చరించు నప్పుడు శ్రోతాజనముని హావభావాభినయములు, విచిత్రములుగ నుండెను. నలువైపుల నొకపరి గిరుక్కున జుట్టి తిరిగి చేతులు పైకెత్తెను. అప్పుడాతఁడు నవ శ్రోతృమండలి నిర్దేశించుచుయే, ‘ఛీఛీఛీ, మీజీవితములతె ఛీ!’ యన్నట్లుండెను. శివప్రభువు ఛీ గోజీకి రాయబార ముంపుట మాత్రమే కాదు. ఇప్పుడాపూటలతె మిమ్ముల నడుగుచున్నాను. ఇప్పుడైన మీకు లజ్జాభిమానములు జనించునా లేదా? “ఛీఛీఛీ మీజీవితములతె ఛీ.” అనుచున్నాను. అనునట్లు లుండెను. అప్పటిన నందఱ శరీరములు పులకరించెను. కవిత్వమె ముగిసినను, బాబుదు సద్గానిగవిభావమును గుర్తెఱిఁగి, యంతఃకరణపూర్తిగఁ బాడుచుఁ, స్తోత్రప్రోదిత రాగములఁ బాడికొనుచుఁ, దనకీర్తి నభినయించిన శ్రోతృముఁ దలిపి పశ్చాత్తాపము గొనుట కెంతయో కాలము పట్టునని యందురు. ఆవాక్య మీసూక్తికలకే సరిపోయెను. తొలుఁ బాలుత నచటి శాంతము నెలకొని యుండెను. ప్రతి పంక్తి కుండును గొంతెత్తి పాడుచు, నభినయముఁ దెలికి వచ్చుచుండెను.

స్వల్పావకాశమునందె యందఱును బరస్పరరహస్యసంభాషణల కారం భించిరి. రాయాజీనాయకుఁ డున్మత్తుఁడై పోయెను. దౌలతరావు నించుమించుగ నాస్థితి యందే యుండెను. అతఁడు తోతారామున కేమియో సన్న సేయఁ, దోతారాముఁ "ఇక నే బాధ లే" దని వ చించి నేలఁగూర్చుండెను. అనంతరము సర్వపూజావిధానముఁ విధ్యు క్తముగ నెఱవేర్పఁబడెను. ప్రేక్షకజనులు నిజగృహాభిముఖులై చన సాగిరి. కాని తోతారాముఁడు చివరకుఁ బాడిన యాపాదములు మాత్రము వారిహృదయములను దగ్ధ మొనర్చి వేయు చుండెను. "నిజముగానె మేము తురకలను సేవించు చున్నాము. కేవల మన్యా యము! శోచనీయము! లజ్జాస్పదము! మాజీవితములను ఛీఛీఛీ ... కే యట్లనిపిం ... కొను చుండిరి. ... చు కొను చుండి ... తో సయ్యెను. అం తియుగాక, యాగొంధళితోతారామునాడిన సంశయము నింత మీ తని కుదయించెను. అతఁడు నిజముగ గోంధళీ కాఁడు. శివాజీయే మన్మందఱ పరీక్షించుకొనఁ నెంచి యీవేసముఁ దాల్చి యిటకు వచ్చియుండవలయు కాదా, యతని యనుచరులగు వీరోత్తముల లో నొక్కఁ డైనఁ గావలయును." అని యు నీతని కనుమాన ము దయించెను. కాని, పూర్వవిచారణ మొనర్చి నిజము నెఱుఁగ నితఁ డు నిశ్చయించెను. జనులందఱుఁ దమ నివాసముల కరిగినపిమ్మ టఁ దోతారాముని నొక్కెడఁ గనుసన్న బిలిచి, ధైర్యసాహసము లతో దటాలున, "తోతారామదాసా, నీవు గోంధళీకులజునివలె గనఁబడు చుండ లేదు. తోతారామగోంధళీ వేషధారివి. నాకడ

యథార్థము దాఁచవలదు. నిజవృత్తాంతముఁ దెల్పు" మని యుడిగెను.

"తోతారామునకుఁ గావలసినదియు నిదియే." రాయాజీనాయకుఁ డెట్టులైన నన్నేకాంతమునఁ బిలిపించి యడిగిన, సర్వము విశదపఱచి, మొగలుల దాస్యమునకుఁ జిక్కుచున్నందుల కతనిఁ దగు రీతి నిందింపవలయు. తరుణ మొదవిన వాని స్వామిద్రోహమునకుఁ బురికొల్పుదును." అని యతఁడు నెమ్మది నిశ్చయించి యుండె. ఇందుకొఱకే యిన్ని వేసములు. ఇన్ని ప్రయత్నములు. తోతారాముఁ డనుకొనిన తీరుననె సకలము సంభవించెను. రాయాజీ యతని నేకాంతస్థలమునకుఁ గొనిచని నిజవృత్తాంతముఁ దెల్పు మని యడిగెను. తోతారా~~[illegible]~~ రాయాజీ ప్రశ్నను బూర్తిగా నీయకయె తటాలున "రాయాజీనాయకుఁడా, నీకడ రహస్యము దాఁచఁ దలఁచిన నిన్ని ప్రయత్నము లేలఁ జేసియుందును? ఒక్కటియుఁ దాఁచను. వినుము, స్పష్టముగఁ దెలుపుచున్నాను. ~~[illegible]~~ నుకొని యిచటికి వచ్చిన తోతారాముఁడు నిజముగఁ దోతారాముఁడు కాఁడు. నేను—శివాజీమహారాజునకు సేవకుఁడను. ఆహా! ఇట్లని నోరార నుగ్గడించుటకు నీకెంతయానందము—ఎంత యభిమానము—కలుగుచున్నది! తానాజీ యని నను బిలుతురు. నిను దర్శింప వచ్చియున్నాను. సరళమార్గమున నిను దర్శింప వచ్చుటకన్న, నిద్రావివశులై యున్న మిమ్ముల నందఱ వంచించి నీశక్తి కొలఁది మేల్కొల్పుట మేలని నాకుఁ దోఁచినది. ఇంతవఱకును కృతకృత్యుఁడ నైతిని. మత్కర్తవ్యమును నిర్వహించితిని. ఇఁక నీ కిచ్చవచ్చినరీతి జరుపవచ్చును." అని ప్రత్యుత్తర మిచ్చెను.

"తానాజీ!" ఈనామము నాకర్ణించినంత రాయాజీనాయకుని లోచనములు విస్తృత మందెను. అతఁ డిప్పుడు జాగ్రదవస్థ నుం

డెనా శోకస్వప్నముం గనుచుంటినా తెలియలేదు. ఇంచుమించుగ నైకునిముసము లీవిధముగనె యనిమిషుండై రాయాజీ తానాజీని వలకించి, స్మృతిస్వరమున నిట్టు లనెను.'' తానాజీ, యెంతకు సాహసించితివి! ఎంతకుం దెగించితివి! ఇట నేనుండ సరిపోయెం గాని, మొగలుల క్షమభక్ష్యుం డెవ్వండైన నుండిన నిన్నిశ్చయమె యుదయభానుని సమక్షమునకుం గొంపోయి చిత్రవధ చేసియుందురు కదా.''

''రాయాజీ,'' తానాజీ శాంతముగా, మందస్మితుండై యనెను ''ప్రభువు నాజ్ఞ నిర్వహించు నప్పుడు స్వప్రాణములకడ గమనించుటం దగునా?''

''నిశ్చయముగ! కొన్నిసమయములలో గమనింపవలసి యేయుండును.'' అని బదులు చెప్పి యింకం దానాజీ [illegible] చెప్పునో యని వినం గుతూహలుండై నిస్తబ్ధముతో రాయాజీ [illegible] దల [illegible]

[illegible] నిజమే. [illegible] ను, బ్రి [illegible] ముగలుల కంఠము [illegible] యాథగం దెలిసియుంటిని.

''అదెట్లు''

''మనుష్యస్వభావము గుర్తించు విద్య నాకుం జిన్ననాట నుండియు నలవడి యున్న దన్న నతిశయోక్తి కాదు.'' అని తానాజి నవ్వుచుం బలికెను. అనంతర మొక్క నిముసము స్తబ్ధుండై యుండి తానాజి యిట్లు పలికెను. ''సరే; మీ రడుగుటయే మంచిది. తగు రీతి బదులు చెప్పితిని. ఇంక మీరేమి చేయుదురో తెలుపుండు. ఎట్లో సాహసించి రానేవచ్చితిని. వచ్చినపని పూర్తిచేసికొని పోవక తప్పదు; కాదా, ప్రాణములనైన నిచట విడువవలయును. నానా

విధోపాయముల నాలోచించి, యింతవఱకు వచ్చుటకు సాహసించితిని. మీకు మీ మొగలుల దాస్యము నందే ప్రీతియుండు నెడల నేను మీకుఁ జెప్పఁ దగిన దేమియు లేదు. నన్నిప్పుడ గఢము పైకిఁ గొనిపొండు. అక్కడ నుండి కందకమునఁ ద్రోసి వేయుఁడు. మొగలుల దాస్యము మీకిష్టము లేదా, గఢము ముట్టడించి వశపఱచుకొనుటకు మీరుఁ దోడ్పడుఁడు. మాకు మీసాయము కావలసిన దంతయు స్వల్పమె. గఢము నారోహించుటకుఁ దగు ప్రవేశము వెదకుటకు మాకు వీలు కలుగ నిండు. మా వారిరువుసుమూవు రీప్రక్కవచ్చిన మీపై రెవ్వరు, నీవిషయము పైకందఁ జేయ కుండవలయు. ఇంతే. ఈమాత్రము సహాయ మొనర్చిన గఢము నాచేతఁ బడిన దనియె నమ్ముఁడు. సర్వము నే నొనర్చు కొనియెదను. రాయాజీ, [illegible] కాని [illegible] కానిమ్ము. మహారాజు [illegible] నర్చిన య[illegible] పైకిఁ గొం[illegible] బలుకవలసిన [illegible]

రాయాజీ స్తబ్ధుఁడై యుండెను. కొంతసేపటికి ట్లనెను.

"మంచిది. మీకు సహాయ మొనర్చెదను. తొలుత మహారాజీదుర్గమును మొగలుల కిచ్చి నప్పుడే మా కందఱ కెంతో దుఃఖమయ్యెను. కాని, యప్పట్టున నామహారాజు మాత్ర మేమి చేసి యుండెను! తప్ప దయ్యెను. ఆహాహా! తానాజీ, నీసాహసము మెచ్చఁ దగి యున్నది. అంతటి జనసముదాయ మధ్యమున లేచి నిలుచుండి, చొక్కా చేతులు పైకి సవరించికొని, మీసము మెలి వేయుచు మహారోషముతో మాయందఱ 'జీవితములు ఛీఛీఛీ!' యని మా మొగములపై నుమిసిన నీశౌర్యము నిం కేమిపరీక్షింప వచ్చును!

లెమ్ము. ఈప్రాకార సంగతి పౌరజనులందరును, బైనున్న పంచము లందఱును, ఇంక నీవాగే ఇప్పు డిక్కడనుండి తమతమ గృహములకరిగిన జనులందఱు నిప్పటి యాలోచనతోనే యుందురు. వారిఁ గలిసి యొక్కమా టడుగుటయే తడవు. నిశ్చయముగ నిను జేరుదురు. రెండువారముల క్రిందటఁ బంచముల నాయకునకు నేను గలిసినప్పుడు నిదే మాటలాడుకొంటిమి. కోండాణమును మహారా జిచ్చి వేసియుండఁ గూడదని పలుకుకొంటిమి. అతనిఁ గూడఁ బిలి పించెదను. ఏమేమి, యెట్లెట్లు జరుగ వలయునో యాలోచింతము. దాంతరావు గారి సహాయము వలన నీ విక్కడికి, రాగలిగితివి. అతనిఁగూడ మన యాలోచనలోఁ జేర్చుకొందము."

తానాజీ నవ్వెను. "అతఁ డీయాలోచనలో నుండనే యున్నాఁడు. నేను నిజముగా నెవఁడ నగుటయు నెఱింగియే యీవిధముగా నిక్కడికిఁ దెచ్చెను. అతఁడును నేను బాల్యస్నేహితులము."

౧౦

మాఘబహుళపంచమినాటి మధ్యరాత్రికాలమునఁ గొండాణమందలి సైన్యములోని రసపుత్రసైనికుఁ డొకఁడు ఝుంజారుబురుజుపై నిలిచి కావలిఁ గాయుచుండెను. ఈబురుజుపైఁ గావలికాయుటకు నిర్ణయింపఁబడిన భటులు. రసపుత్రులును మహమ్మదీయులుఁ గలిసి యుండిరి. వీరు తమలో నొకరిద్దఱు, వరుసగ, మేల్కొని యుండవలయుననియుఁ దక్కువారు నిద్రింపవచ్చుననియు నిర్ణయించుకొని యుండిరి. నిజముఁ బరికింప, నీయొకరిద్దఱు మేల్కొనియుండుటయు ననావశ్యకము. దుర్గప్రాకారరక్షణ మతిశ్రద్ధతో జరుగుచున్నది. అందు నను నీప్రదేశ మతిభయంకర పర్వతారణ్యమయము. అట్టిసమయముననే వైరి, తమ కెఱుకలేక రాసాహసింపఁ గలఁడు. కావున నీబురుజుపైఁ గావలియవసరమని వారు తలఁచియుండిరి. కాని, యుదయభానుఁ డట్టికఠిన మగు నాజ్ఞ లొసగియున్నందున, నేవేళ కా-తఁ డరుదెంచి, తాము నిద్రించుటఁ గని శిక్షించునో యని వెఱచి, యాతఁ డరుదెంచునడిఁ గన్నయంతనె తమ్మండఱు మేల్కొల్పుటకై తమలో వంతులు వేసికొని యొకరిద్దఱు మేల్కొని యుందురు. ఉదయభానుఁడును, బహిఃప్రదేశరక్షకు లగు ...ములకు బల్లెవాండ్రను గఠినసమయములకు గుఱిచేసినేగాని, లోనవారి నంతగ నిర్బంధింపఁ డయ్యెను. లోనివారందఱు నతని లోలోనఁ దిరస్కరించుచుండి రన్నను నసత్యము కాఁజాలదు. తొలుతనుండియు నాదుర్గమును రక్షించుట కందఱు రక్షకసైనికు లుండ నింకను వీ డేలఁ దేవలయు ననిపాతవారికి వీనియెడలను, నూతనాగత సైనికులయందును నొకవిధమగు వైషమ్యముదయించి యుండెను.

నూతనాగతసైనికులతో రసపుత్రులసంఖ్య-యధికము-వీరు మొగలులం
గొలుచుచున్నను స్వకులాభిమానమును త్యజింపకైరి. అది సదా జా
గ్రత్తయై యుండెను. 'స్వకులాచారానుసారముగ నొక మహాపతివ్రత
పతిచితారోహణ మొనర్చుచుండ నీశూద్రుఁడు మహాపవిత్రకార్య
మున కడ్డు వడి యాపతివ్రత మెడల పాపాపేక్షాప్రేరితుఁడై యామె
నిచటికిఁ దోడితెచ్చి యున్నాఁడు! తన కెంత నాయకుఁడైనను
నీచకులుఁడు స్వామి యైనంతనే యుత్తమ కులస్త్రీలఁ బరిభవించు
చుండఁ జూచి యెవ్వఁ డోర్చియుండును? కావున వీరందఱు నీతని
లోలోనను తిరస్కరించుచుందురు. ఇదంతయు నుదయభానుఁడునుఁ
దెలియక పోలేదు. కావుననే వీరి నంతగ నిర్బంధింపఁ డయ్యెను.
ఒక్కవిధముగ నాతఁడు వీరలకు భయపడుచుండెను. కాని, యాభీతి
వెలికిఁ దోఁపనీయక, తరుణ మొదవిన నందఱను సమముగనె
[illegible] సైనికు
[illegible] ంతము
[illegible] కోపఁ
[illegible] పుత్రభటుఁ డొక్కఁడేఁ
ఝుఁజార బురుజుపైఁ గావలికాచుచుండెను. ఇతనికి రాత్రులు
నిద్దుర వచ్చుట లేదు. కావున రాత్రులీబురుజును గావలి కాఁచు
భారము తా వేసికొనెను. పవలెక్కడను మొగము చూపఁడు. ఎందో
పడుండి నిద్రించుచుండును. ఎవ్వరితోడ ననవసరముగఁ బలుకఁడు.
ఎవ్వరేమని చెప్పినను విసిగికొనక తత్క్షణమె చేయును. రాత్రుల
యందు మాత్రము తను చూపును. ఈవిచిత్ర లక్షణములఁ గని
తక్కుంగల వారీతనిఁ బరిహసింతురు. ఆపరిహాసముల కీతఁడు లక్ష్య
పెట్టఁడు. కోపగింపఁడు ప్రతిపరిహాసము సేయఁడు! ఈకారణము

లచే నాతఁ డందులకుఁ గావలసిన వాఁడయ్యెను. ఎవ్వరు 'నీతఁడు నీనకు వల' దని యను చుండలేను. ఈతఁ డెవ్వరితోడను బలుకు చుండలేదు నిజమే కాని, విశాలదేవుఁడను దోడిసైనికునితో మాత్రి మొకింతఁ జనువుతోఁ బలుకు చుండును. హృద్గతముఁ దెలుపు చుండును.

విశాలదేవుఁడును బరుండి నిద్రించు చుండెను. కాని, మనయీ సైనికభటుఁడు-జగత్సింహుఁడు-ఒక్కఁడే ఝుంజారు బురుజు పై నుండి కేలావంతికి బురుజువఱకు బహారు సేయు చుండెను. అంతటి స్వల్పదూరముననే యైదుచౌక లుండెను. అచటి వారందఱు నీసం రక్షణ కార్య భార మంతయు నీజగత్సింహుని పై మోపి, సుఖ ముగనిద్రాదేవి నారాధించు చుండిరి. వారితో నతఁడు "మీరు నిశ్చింతతో నిద్రింపుఁడు. ఉదయభాను డరు దెంచిన మిమ్ము మే [illegible] విచారము వలదు" అని యభివచన మిచ్చి యుండెను అంతయే గాక, యిం[illegible] కైబాటునూరు లక్షే వెర్వే రు చౌకిలవారికిఁ దరుణమునకు మేల్కొల్పి వారిగౌరవములను గాపాడి యుండెను. ఇప్పు డాకలు నోడలు మఱచి హాయిగ నిద్రించు చుండిరి.

జగత్సింహుఁ డీరాత్రియు యటుఁ బహారు చేయుచుండ నడుమ నడుమ నాకస్మికముగా నిలువఁ బడుచు చెవు లొగ్గి వినుచు మరల ముందున కరుగును. ఇట్లరిగి యరిగి యతఁ డొక్కెడ నిలిచి తటము నుండి క్రిందకు వంగి చూచెను. ఏమియుఁ గానరా దయ్యెను. మెల్లగఁ జిటిక వేసెను-అట్లే ప్రత్యుత్తరము వచ్చెను. అంత నీతని ముఖమండల మానందప్రఫుల్లమయ్యెను. మరల వంగిక్రిందఁ జూచె ను. నిమ్నాట దాఁడాచితెచ్చిన సూటముఁ దీసి, లో వైపునసేలను గట్టిగ నాటి మరల నొకచిటుక వేసెను. అంత నొకత్రాటిమొనసతని

చేతుల కందెను. ఆమొన నాగూటకమునకు బిగించి కట్టెను. ఆత్రాడు నాధారముగాఁ బట్టికొని యతఁడు వెంటనే క్రిందకు దిగసాగెను. రెండుమూఁడు బారలు క్రిందకుఁ బోవ, గ్రిందనుండి యేదో సవ్వడి యతనికి విన వచ్చెను. అతఁడిని యాచప్పుడనే కొంతతడ వాగి, నలుగడలఁ దిలకించెను. ఏమియుఁ గానరాలేదు. ఆధ్వని యెద్దియో మరల వినరాలేదు. అతఁడు మరల దిగసాగెను. చాలదూరము దిగెను. తటము దాఁటెను. ఇఁకఁ ద్వరత్వరగ దిగ నుద్యమించెను. అప్పుడట, గ్రిందన—నగడిదలో—నెవరో యున్నట్లు భాసిల్లెను. వీ రెవ్వరై యుందురా యను నాలోచన యతనికి వచ్చియు రాకమున్నె, యాకస్మికముగా నొక బాణము సుర్రుమనుచు వచ్చి యితని పాదమునకుఁ దగిలెను. వెంటనె యితని చేతులు త్రాటినుండి జారెను. జగత్సింహుఁడు "హాహా—ఇప్పుడు వారి నెట్లు రక్షింపఁగల"నను కొనుచుఁ బడి పోయెను.

తెలియునగాక, యొకింత వంకరగా బడియుండిన నాతనికి నిశ్చయముగాఁ గపాలమోక్షమై తక్షణము విగతప్రాణుఁడై యుండవలసినదే. కాని, యిప్పు డట్లుజరుగలేదు. కట్టముగఁ బెరిగి శాఖోపశాఖలుగ వ్యాపించి యున్న యొక వృక్షము పై నొక శాఖామధ్యను వ్రాలి నడుము నాతఁడు వ్రేలాడఁ జొచ్చెను. ఆవృక్షచ్ఛాయనున్న యిరువురు నాతని స్థితిఁ జూచిరి. వారికి భయము పుట్టలేదు. పడిన దిది యేమని వారు వెనుక లేదు. వారిలో నొకని బాణాహతమున కతఁడు వాలె ననుట వారికిఁ దెలియును. కాని, యిప్పుడు, వీ రెవ్వరగుటయు నిట్టిసమయమున నిచట నుండిన కారణమును, ముందుగఁ దోసిన సీరసపుత్రిని వృత్తాంతముఁ దెలియఁగలదు.

రాయాజీనాయకుఁడు, దౌలతరావు, తానాజీ, శేలార్మాను లనువారి రహస్యసమావేశములో రాయాజీనాయకుఁడు తానాజీత్యాదులకు సహాయ మొనర్ప బద్ధప్రతిజ్ఞుఁడయ్యె నని వెనుకటిప్రకరణమున నుడువఁబడి యున్నది. ఈసమయమున రాయాజీ తానాజీలను దదాలోచనానిమిత్తమిచట విడిచి మాను తమమావళీజనులను దోడి తెచ్చుటకై వెడలిపోయి యుండెను. రాయాజీయుఁ బ్రాకారరక్షకన్యాయము ననుసరించి, మూపంౘాఁడుచౌకీలును దానాజీని ద్రిప్పి చూపి, తనచౌకికడకు వచ్చెను. అనంతరమిరువురును గలసి, పర్వతారోహణమున కనుకూల మగుమార్గ మేడయ్యెనఁ గల దేమోయని యాచుట్టుప్రక్కలఁ దిరిగి చూచిరి. అందొకప్రదేశము రజ్జుసహాయమునఁ బ్రాకిపోవుట కనుకూల మగునట్లు వారికిఁ దోఁప, నందే యొకమాఱినిక్రింద నిలిచి మాటలాడుచుండిరి. ఇంతలోఁ జిటుకలవేటు వినవచ్చెను. వీరెవ రైనఁ దమ్ము గుఱుతించి రేమోయని సంశయించి, యింక నేమి జరుగునో చూత మని యట్లే చూచుచుండిరి. పర్వతము పై నుండి యొకవ్యక్తి త్రాటియాధారమునఁ గ్రిందకు దిగుచుండెను. అది గని వారలకుఁ దమరహస్యము నెఱిఁగి యెవఁడో వచ్చుచున్నాఁ డని శంక వొడమెను. వెంటనే, తమసంఘమునఁ జేరినపంచములలో నెవ్వఁడైన విశ్వాసఘాతుకుఁడై, తమరహస్యము నుదయభానునికడ వెల్లడి పఱుపఁ బోవుచుండఁబోలు నని తోఁచెను. ఇట్టిక్షణమునఁ దాము పారిపోవుటకన్న నావచ్చువానిఁ బట్టి శిక్షించుట యుక్త మని రాయాజీనాయకునకు దోఁచెను. కాని, తానాజీ యందున కియ్యకొనలేదు. "అది పాడికాదు. ఆకస్మికముగా నొకఁడు కనఁబడక పోవునేని ఉదయసింహుల కనుమాన ముదయించి, యిచట నతికఠినముగఁ గావలి కాయ నియమించును. అందువలన మనప్రయత్నములు

పాడై పోవును. కావున, నిప్పుడు మన మిక్కడనుండి వెడలిపోవుటయే యుచిత మని తోఁచు చున్నది. అతఁడు క్రిందకు దిగి, యచట నేమియు విశేషములు లే వని తెలిసి వెడలిపోవును. మనము రేపు మరల నిచటికి రా వచ్చును. అప్పు డెవరికి నెట్టిశంకయు నొడమఁ జాలదు. మనకార్యము సిద్ధింపఁ గలదు."

నాయకుఁ డిందున కంగీకరింపఁ డయ్యెను! మీరు భీతిఁ జెందనక్కఱ లేదు. వీఁడు పైసిపాయియని నాకుఁ దోఁచుట లేదు. క్రిందిపంచములలో నొక్కఁ డెన్నఁడో యిచటి వార్తఁ దెలుపఁ బైకిఁ బోవుచున్నాఁ డని నానమ్మకము. వీని నిందే పడవేసిన గమనించువారు లేరు. తలఁపుఁడు—మనకు వశులైనపంచములలో నొక్కఁడై యుండి, వీఁడు పై కరిగి, మనయూరుఁ బేరు నేకరువుపెట్టి నుడివిన నటుపిమ్మట నేమి యగునో? ఎంతవిపత్తునఁజిక్కి కొందుమో!
"అని యనుచునే యారాయాజీనాయకుఁ డా త్రాఁటియాధారమునఁ గ్రిందకు దిగుచున్న యామనుజుని గుఱిపెట్టి యొక్కబాణమును విడిచెను. ఆబాణము సూటిగ వాని పాదములకుఁ దగిలి వాఁడు రజ్జ్వాధారము వీడి క్రిందఁ బడెను. అంతఁ దా మిరువురు నామనుజు నందే విడిచిపోవ రాయాజీ సూచించెను.

తానాజీ "అటుఁగాదు. వీనియొడల బాణము నాఁటి యున్నది. ఉదయ మెవ్వరైన వచ్చి చూచిన మనప్రయత్నములు వెల్లడి యగుఁగాదా! అదియుఁ గాక, వీనివలన మన కెట్టియుపయోగమైనఁ గావచ్చునే మో!"

అని యోజించి యాయిరువురు నామనుజుని నతిజాగ్రత్తతో వృక్షము పైనుండి క్రిందకు దింపి, తమచౌకిలోనికిఁ దీసికొని పోయిరి. జగత్సింహుని ప్రాణరజ్జువు బలీయమైనది!

జగత్సింహుఁడు మూర్ఛితుఁడై యుండఁగ. తానాజీ రాయాజీ లతని నెత్తికొని పోయిరి. బాణము నాఁటి యున్నచోట రక్తము స్రవించుచుండెను. రాయాజీ తానాజీలు శుశ్రూష యొనర్ప స్వల్పకాలమునకు రక్తము కట్టువడి, యొకింతస్మృతి వచ్చెను. పల్లెవాండ్రకు మావళీలకు సిద్ధియౌషధప్రయోగము చక్కఁగఁ దెలిసి యుండెను. అందునను దానాజీ యనేకసంగ్రామములలో గాయములు తగిలినవారి కుపచరించి యుండుటచే నాతఁడు వ్రణచికిత్సయం దతినిపుణుఁడై యుండెను. రాయాజీయు నట్టివాఁడె. ఇట్టి బాణాఘాతవ్రణచికిత్సల నెన్నిటినో వారు నిర్వహించి యుండిరి. అట్టియెడ నీయొక్క వ్రణమును మాన్పు టెంతపని! ఇఁక జగత్సింహుఁడో, తాను స్వయముగ నిట్టిబాణాఘాతముల కనేకములకుఁ జికిత్స యొనర్చుకొనశక్తిమంతుఁడు. శరపరంపరాఘాతము లాతని కొకలెక్కలోనివి కావు. కాని, యిప్పట్టున, నంతరాళమునఁ గేవలము రజ్జ్వాధారమున నుండ, నాకస్మికముగా బాణము తగులుటచేతను, నారజ్జువునకు భార మధికమై యూఁకముతోఁ దెగిపోవుటచే నాతఁ డంతటియెత్తున నుండి క్రిందఁ బడుటచేతను నాతనికి స్మృతి తప్పెను. ఈజగత్సింహుఁడె సమరాంగణమున శత్రువీరులతో ముఖాముఖిఁ బోరుచుండ బాణపాతములకు వెలువడి యవి నాఁటినను, పెఱికి వేసికొనుచుఁ బోరుచుండెడివాఁడు!

పైనుడివిన తెఱఁగున నీయిరువుర యుపచారములవలన జగత్సింహునకు గాయమునుండి రక్తము స్రవించుటఁ గట్టువడి, స్మృతి కలిగెను. అతఁడు కనులు తెఱచి చూచెను. తానప్పు డెచట నుండినదియు నతనికిఁ దెలియ లేదు. నలువైపులఁ బరికించెను. పరిచితము లొకటియుఁ గనఁబడ లేదు. స్వకుల బంధువు లెవ్వరును గనఁబడ లేదు. అక్కడచటి కెట్లు వచ్చెనో యెవ్వరు తెచ్చినారో— ఏదియుఁ దెలియ లేదు. ఆశ్చర్యవిమూఢుఁ డయ్యెను. అపరిచితు

లగునాయిరువురకై పున సృష్టి మరలించెను. హృదయమున బరివరి విధముల యనుమానము లుద్భవించెను. ఈభావము తానాజీ హించెను. ఇతనిచరిత్రము నెఱుఁగు నుద్దేశముతోఁ దానాజి యిత హి దూస్తానీభాషలోఁ బలుకరించెను. "మే మీకాలమున కే చోటునకు వత్తుమని మీ కెవరు తెలిపిరి! ఎవరో మీకుఁ దెలిపి యుండినందున మమ్ము బట్టుటకుఁ దగుతరుణమున మీ రచటికి వచ్చితిరి కాఁబోలును! కాని, మే మంతటియజ్ఞానులము కాముసుఁడీ! అంశము మది నిశ్చయించియె దుర్గారోహణ మొనర్చుట కా స్థానమె యన్నిటిఁగుఁ యుత్తమ మైన దని నిశ్చయించి, యిక దుర్గారోహణకృత్యమునకుఁ బ్రయత్నించు చుండ, మమ్ముఁ బట్టికొనుట కాకస్మికముగా నొకఁడు వచ్చు చుండఁ గని, వానిఁ జంపివైచుటకుఁ దలఁచితిమి. అప్పు డంతకన్న వే రుపాయమే ముండెను? స్వసంరక్షణము మాకుఁ గర్తవ్యము కాదు!—"

జగ—"(ఆనందస్వరమున) ఏమి! మీరు కోటను స్వాధీనపఱచుకొన వచ్చితిరా! ఆహా! మీకార్యమున నావలన సహాయమె యొకవిధముండెడిది.' దుర్గారోహణ మొనర్చుటకు, నవరోహణమునకుఁ దగిన స్థానమదియొక్కటియె. మీయుద్దేశము మొదటనె నాకుఁ దెలిసియుండిన నెంత బాగుండెడిది; నా కెంతలాభ మై యుండెడిది. అయ్యో! ఇట్టిసమయమున నన్ను మీరు ఘాతయొనర్చితిరి ఇదిమాత్రము కేవల మన్యాయము. ఒకరసపుత్రనారీమణిపాతివ్రత్యనాశనము కానున్నది. ఆమె నాపాపకనుండి సంరక్షింప నే నెన్ని విధములనో ప్రయత్నించు చుంటిని. ఆమె నందుండి విడిపించిన నేమార్గమున సురక్షితముగాఁ గొంపోవ నగునా యని పరీక్షింపనే నీత్రాటి నాధారముగాఁ గొని క్రిందకుదిగు చుంటిని. నాయదృష్టవశమున నాపై రక్షకుఁడు మల్హారీపంచముఁడు. నాకనుకూలుఁ డై

నాప్రియత్నములకుఁ జేదోడుగా నుండ నంగీకరించెను. అత్యంత కష్టప్రయాసములకు నైఁచి దుర్గమునందలిమోఁకొకటి సంపాదించి గ్రిఁతచేసి యుంటిని. కాని, దాని నాయొద్ద నెవ్వారైన జూచి ...కింతు రేమో యని నామూందిగ చెంత డాచితిని. తరుణమునకు వాఁడు దానిబై కెగఁఱవేసెను. నేను మహోల్లాసహృదయుఁడనై దుర్గావరోహణ మొనర్చు చుంటిని. అదే మిాశరము నాపాపమున నాఁటి నన్నుఁ గ్రిందఁ బడవైచినది. నాదినములు మంచి వగుటచే తను నాప్రాణతంతువులు బలాఢ్యము లగుటచేతను, నాయదృష్టరేఖ బాగుండుటచేతను నే నిప్పుడు జీవింపగలితిని. అటుగాకున్న నంతటియెత్తుననుండి క్రిందఁ బడిన నొక్కయెముకయైన మిగిలి యుండు నా? కాని, యిప్పు డటు కా లేదు. అయ్యో, యటు కా లేదనియు జీవించి యుంటిననియు సంతోషించినమాత్రమేమి ప్రయోజనము?"

తానాజీ యీకడపటివాక్యములు విని విస్మితుఁ డయ్యెను. "ఏమి? జీవించినందున సంతోషించి ప్రయోజనము లేక యే మైనది. అటు లంటి వేల? ప్రాణరక్షణ మేమి వృథయా?"

జగ—"వృథయా! వృథా కాక మిగిలిన దేమున్నది. అన్నియు వృథ యైనవి. ఏసతీమణిని నాయుదయభానుని చెఱనుండి తప్పింప సంకణముఁ గట్టుకొని నే నెన్నెన్ని ప్రయాసలు పడితినో యెన్ని పన్నాగములు బన్నితినో సకలమును నిప్పటున వ్యర్థము కా లేదా! ఇఁక నేమి? ఆచండాలుఁడు బహుళనవమినాటినడిరేయినాపతివ్రతామణిని బలిమిని "నికా" కట్టుకొనుట కాటంక మే మున్నది? ఔరంగాబాదునుండి.యిక్కార్యమునిమిత్తమై ఖాజీనిసైతముబిలిపించియున్నాఁడు. ఆహా! కాలమహిమ! మన-భారతీయుల భాగధేయపరిభావము? ఏకార్య మొనర్పఁ బ్రారంభించినను మోసమేకదా! అపయశమేకదా ! విజయములేదుకదా! భగవానుఁడా, యేకలింగేశ్వ

రప్రభూ, మీచిత్త మెట్లున్నదోకదా! ఇఁక ఈమాశిరములు పై
కెత్తనీయ నిచ్చ లేదా! మామాతలుఁ-బత్నులు సోదరీమణుల
ఈవిధముగానె పరిభవింపఁబడి, మాకన్నులయెదుటనే భ్రష్టు
గుట మేము చూచు చుండ వలసిన దేనా? ఉదయభానునిఁ బ
లినయధమాధములు, ధర్మభ్రష్టులు, దేశశత్రువులు, విజయు
లై యున్నతస్థానము లాక్రమించుటయా? ప్రభూ నీమనసున
నేమున్నదో- ఎవ రెఱుఁగుదురు?" అని వచించి దీర్ఘనిశ్వాసము
విడిచెను.

ఈభాషణ మంతయు నాకర్ణించిన తానాజీరాయాజీల కథకనం
తాప ముదయించెను "ఉదయభానుని దూషించు నీసైనికుఁ డెవఁ
డు? ఈతఁడు రక్షింప బద్ధకంకణుఁ డై యున్న యాకాంతామణి యె
వ్వతె? ఆమెను సంరక్షింప నతఁ డొనర్చు చుండినప్రయత్నము లె
ట్టివి? అనునవి వారికి గూఢముగ నుండెను. సకలము నెఱుఁగ వా
రు జిజ్ఞాసఁ బ్రదర్శించిరి. అప్పుడు జగత్సింహుఁ డావృత్తాంత మా
ద్యంతము నివేదింప సాగెను. కమలకుమారీవృత్తాంత మంతయుఁ
దెలిపి మఱియు నిట్లనెను. పాదుశహా చలచిత్తతవలన నామె యా
యనిష్టకార్యమునుండి యప్పట్టున సంరక్షింపఁబడెను. అటుఁ గా
కున్న నిప్పటి కెప్పుడో యామె యాదుష్టుని కామాగ్ని కింధన మై
యుండ వలసినది. కాదా, యాత్మహత్య మైనఁ గావించికొని యుం
డ వలసినది. కాని, మాఘబహుళనవమివఱకు నామెకు గడువు
లభించుటకుఁ బాదుశహా చపలచిత్తమె కారణ మయ్యెను. నా
భార్య యాకమలకుమారి కత్యంతప్రియమిత్రురాలు. కమలకుమారి
చితారోహణతత్పరత బయల్వెడలినపుడు నాభార్య యామె శరణ్య
మునకు వెంబడించి యుండెను. అప్పు డాదుష్టచండాలుఁ డామెచి
తారోహణపవిత్రకృత్యమున కడ్డుపడి యెత్తికొని పోయినప్పుడు, నా

భార్య నింటికిఁ, బోవ ననుజ్ఞ కొసఁగ, నామె సమయము లభింప నా
కు రక్షింప నుద్దేశించి యింటి కరుగ నిచ్ఛగింపక యామెకడనె
యుండ నిశ్చయించెను. నా కీవార్త తెలిసినంత నొక్కనిమిషమైనఁ
గాలయాపన మొనర్పక వెనువెంటనే వారి నన్వేషింప బయల్వెడలి
ఢిల్లీపురిఁ జేరితిని. ఉదయభానునివాసస్థాన మెఱింగి, కమలకుమారి
తోఁ గాక, నాభార్యతోఁ గూడ సంకేతములు నిర్ణయించుకొని, వి
ముక్తికిఁ బ్రయత్నింప నిశ్చయించుటకొఱకు నాకి క్కై నా రౌద్ర
స నాకుఁ గనఁబడుగలేమో యని, మా యింటియందు బొంబను
బిచ్చివానివలె, బటుమూను సిటునటు దిగుచు నుంటిని. ఆసమయ
మునసె, యుదయభానుఁడు కమలకుమారిని నా మొజవహునిఁ బల్లకి నె
క్కించుకొని చక్రవర్తికడకుఁ గొంపోవుటఁ దటస్థించెను. నాభార్య
తన నెచ్చెలిని ధీరవచనముల నూఱడించుటకుఁ గాఁబోలు, బల్లకి వెం
ట కేతెంచి యుండెను. అప్పుడె యామె నన్నుఁ గాంచెను. మాటల
లాడుటకు వేళ కాకుంటచేఁ గేసన్నల నను 'రాగు' మనెను. అని
టనె యామె యింటిలోని కరిగి మేడపై నుండి యొక కాగితము ను
సిచి నాకడఁ బడవేసెను. అందు, నన్ను మఱునాఁడు సమయము ను
అల రా వేడియుండెను. ఆమె సూచించినవిధమున నా మఱునాఁడు
బైరాగివేషము ధరించి యాయింటికడ కరిగితిని. అప్పు డామె నా
కొక్కునింక రొట్టె నొసఁగెను. ఆరొట్టె లోపలిభాగమున లేఖ
యుండెను. అందు యావద్వృత్తాంతము లిఖింపఁబడి యుండెను. ఆ
లేఖ యిట్లుండెను" పాదుశహా మాకు మూఁడుమాసముల యువ
కాశ మొసఁగి యున్నాఁడు. ఈ యవకాశమున మమ్ము విడిపింపఁ
బ్రయత్నింపవలయును! లేకున్న మే మిరువురము నయుక్తకార్యము
నకుఁ బాల్పడ వలసి వచ్చును—ఏవిధముననైన మనకులనామమును
ను గాపాడు కొందుము. ఈపర్వతశిఖరము పై నుండి క్రింద కుఱికి

ప్రాణత్యాగము జేసికొందుమో, లేక, యన్యోపాయముఁ గానక, విసికి, మఱేవిధముననైన మఱేమి గావించుకొందుమో చెప్పలను. కావున, మమ్ము రక్షింపఁ గంకణముఁ గట్టుకొనుఁడు. అతిమనే నధికకోపావేశవశుఁడనై "నేను బవిత్రక్షత్రియుఁడనైతిని నీగడువుకాలము మీరులోపల వీరిని బంధముక్తులం గావించెద" నని కృతప్రతిజ్ఞుఁడనైతిని. ఆక్షణమునుండియు నాప్రతిజ్ఞానుసారముగాఁ దద్రక్షణార్థము నేను వారసైనికులలో నొకనిగా—వారికెఱుక లేకయే—ఆసేనాసాగరమున—లీనుఁడనై—పోయితిని. నే నెవ్వఁడనగుటయు, నాచరిత్ర మెవ్వరికినిఁ దెలియనీయకయె యాయపారసేనాసాగమున విలీనుఁడనై పోయితిని. ఒక్కనాఁడు—నర్మదానదీతీరమున—విడసి యుండుతఱి, సైనికభటులలోఁ గొందఱు ప్రవాహమున నీఁదఁ బోయిరి. వారిలో నొక్కఁడగు విశాలదేవుఁ డనువాఁ డాప్రవాహమున మునిఁగిపోవుచుండ—పూర్ణముగా మునిఁగి పోవుచఱకును,—నాతనికి సహాయ మొనర్ప నందున్నవారికెవ్వరికిని ధైర్య మొదవ దయ్యె. అతఁడు యగాధజలమున మునిఁగిపోయెను. తక్కుంగలవారు చూచుచునే నిలిచినచోట నిలిచి యుండిరి. ఆసమయమునఁ గొంతదవ్వులనుండి నే నది చూచి, యొక్క పరుఁగునఁ బోయి, నీట మునికి, యీఁదిపోయి, యాతనిఁబట్టి తీరమునకుఁ దెచ్చి రక్షించితిని. అతఁడు జీవించెను. అప్పటినుండియు మాకిరువురకును దృఢమైత్రి యొదవెను. అతఁడు మెలమెల్లగ నన్ను సిపాయీ లున్నచోటునకుఁ దీసికొని పోవసాగెను. క్రమక్రమముగ వారిచౌకీలలోఁ గూడ నాకుఁ బ్రవేశ మొనవుపీలుఁ గలుగఁ జేసెను. అప్పటినుండియు నే నాకాంతాద్వయమున కింకను నధికధైర్యముఁ గొల్పుచుంటిని. వారును నాయందలిధైర్యముచేఁ బ్రాణములను బిగఁబట్టి యుండిరి. పైనున్న సైనికులలో నొక్కఁడును నుద

యభానుని జ్రేమించువాఁడు లేఁడు. అతనిపేరు వినినంతనె సకలు
గ్గున మంది చూదురు. ఆతనియాజ్ఞల సాధ్యమయినంతఁ గృణే
ంచుచునే యుందురు. కిల్లాలోనుండిన పాత్రసైనికు లీనాయ
కుఁడు నవీనుఁ డగుటచేతను నహంకారపూర్ణుఁ డగుటచేతను మిగుల
నీచకులోద్భవుఁ డైనయితఁ డున్నతపదవికి వచ్చినంత, నుత్తము
రజపుత్రులయెడ ద్వేషభావము వహించి యుండుటచేతను నధికార
గర్వభూయిష్ఠుఁ డగుటచేతను నాతనియెడ ద్వేషబుద్ధి వహించి
యుండిరి. అందుమీఁద పతివ్రతను పవిత్రకృత్యపరాఙ్ముఖజేసి బలి
మిలిఁ బట్టి తెచ్చిన యానాయకునియెడ స్వకులసంజాతుల కెంతటి
గౌరవ ముండఁ గలదు! ఈకారణములచే వా రాతని నలక్ష్యము
చేయు చుండిరి. కావున నే నొకవేళ నాకాంక్షలతోఁ బలాయితుఁడ
నైనను మమ్ము వెంబడించుటకు వా రీయకొని యుండరు. ఈయ
కొనినను నాలస్యమె యై యుండెడిది! అదియునుగాక నే నెవ్వఁడ
ననుటయు, నేయుద్దేశముతో నిచటికి వచ్చి యుంటయు నొక్క
విశాలదేవునకు మాత్రమే తెలియును. నా కాతనిసాయము పూర్తి
గాఁ గలదు. కాని—కాని—నే నిప్పు డిక్కడ నిట్లు పడి యున్నా
ను. ఇఁక నాచేఁ గాఁగల దే మున్నది? అశక్తుఁడ నైపోయితిని—
హా! దయామయా, ఏకలింగేశ్వరా నీయిష్ట మెట్లున్నదో కదా!"

జగత్సింహుఁ డీయుదంత మంతయు నుడువుచుండఁ దానాజీ
రాయాఁకీ లత్యంతశ్రద్ధతో నాకర్ణించు చుండిరి. అందుపై సతీకమ
లకుమారి చితారోహణ మొనర్పఁ పవిత్రకార్యమున కాటంక మొద
విం విధము నెఱిఁగినసమయమున ముఖ్యముగాఁ దానాజీబాహువులు
పొంగసాగెను. నేత్రములారక్తమయ్యెను. ముఖము క్రౌర్యరూప
ము ధరించెను. దంతములు పటపట గొఱికఁదొడఁగెను. సకు
మున వేల్పులు కున్నతరవారికడ కాతనిహస్తము సహజముగ నె

పోయెను. గోంధళీ వేషధారి పాడిన పాటలు ఆతనికి స్మృతికి రాగా లోలోననే వానిని గొణుగుకొను చుండెను.

చేసెద వీ నా చెనటూ దాస్యము
పరుగిడెనే నీపౌరుష మంతయు!
మంటగలసెనే మానము లజ్జయు!
ఛీ, ఛీ, ఛీ, నీ జీవితమే ఛీ!
తల్లిదండ్రులన్ దయగాపాడెదో!
ఆలుం బిడ్డల నైన గాచెదో!
వారిని మొగలుల బారికిచ్చెదరో!
అనుగంటెనె లజ్జాభిమానములు!
ఛీ, ఛీ, ఛీ, మీజీవితములు ఛీ!
ముంగుగ మనయిల్ ముంచిన దెవ్వరో,
ఎక్కించిరి పై కెవరు మొగలులను
చిత్తంబున నీ చింతయె లేదో!
ఛీ, ఛీ, ఛీ, మీజీవితములె, ఛీ"

రాయాజీనాయకునియవస్థయు సీతనిననుకరించి యుండెను. భృకుటి వక్రమయ్యెను. దృష్టి కాఠిన్యము వహించెను. పిడికిలి బిగువు దాల్చెను. అధరము సహజముగానే దంతములబిగినొక్కులకుం బాలయ్యెను. ఇంతలోఁ దానాజీ ముఖమున వెడలిన ఘనగర్జారావవృష్టి వీనుల సోఁకినంత నాతఁడు లేచి నిలిచెను. తానాజీయా—యొక్కపరుంగున—నొక్కమారుగఁ బైకెగసి దుర్గము పై వాలి యుదయభాను నుక్కడంచి మానతీమణిని విడిపించి కొనిరాఁ బోవు చున్నవాని లెః గన్పట్టెను. తానాజీపాట ముగియుటతోడనే యతఁడు జగత్సింహునికరముఁ బట్టి "జగత్సింహా, నిజముగనె మేము నీయెడ మహాపరాధ మొనర్చితిమి భయంకరఘా

తుకల మైతిమి. అయినను విచారము లేదు. మా సైన్యమందలియొక మెల్లుండి—అష్టమినాటినడిరేయి మనము ప్రథమముఁ గలిసిన చోటునకే—నిన్న బాణాహతుని జేసినస్థలమునకె—వచ్చి చేరఁగలదు. రెండవభాగము ఉచటినాటియుదయము రాఁగలదు. అదియు వచ్చి చేరిన మీఁదలే—రాకున్నను జింత లేదు. ప్రథమభాగమున నెందఱు వచ్చినను సరే—ఏవురు—ఇరువదేవురు—ఏఁబదిమంది—ఎందఱువచ్చినను సరే—వారిఁ గొని నే నాకోటను ముట్టడింతును. నవమీమధ్యరాత్రిమీరకమున్నె—ఆయుధముఁ డా సాధ్వీమణితో వివాహమాడుటకుఁ బూర్వమె—మహారాజు నాకు దయచేసిన యీతరవారితో వానిఁ బెండ్లి చేసెదను. ఇఁక నే నధికముగ మాట్లాడను. ఆసతీపుణ్యవశమున—ఆసాధ్వియాశీర్వచనము వలన నా యీస్వల్పసైన్యమునకె జయ మొదవఁ గలదు.'' అని యాశ్వాస మొసఁగెను.

తానాజీ యల్పకాలము స్తబ్ధుఁడై నిలిచెను. అతనిహృదయమున నేదియో విలక్షణవిచారము కల్లోల మాను చుండఁ బోలును. దీర్ఘకాలము గడచెను. నోట నొక్క-మాటయు వెలువడ లేదు—ఆతని యప్పటియాకారముఁ గన్న నితనితో నిప్పుడు పలుకుటకు భయ మగుచుండెను. అప్పు డేమియుఁ బలుకఁ గూడ దనియే తోఁచుచుండెను.

౧౧

మాఘబహుళనవమి సమీపించినకొలఁది నుదయభానునిహృదయ మధికాధికవ్యగ్రిభావము వహింప సాగెను. అందుపై నిప్పుడు విశేషోద్యోగము లేదు. జస్వంతసింహము ఆజీముకుమారులఁగూర్చి తెలుపఁదగినయంశము లింతకుఁ బూర్వమె పత్రికామూలమునఁ జక్రవర్తికిఁ దెలియఁజేసి యుండెను. దుర్గముపై నేయేవిధముల జాగ్రిత వహింప వచ్చు నని యతనికిఁ దోఁచెనో యన్నివిధములను జాగ్రత చేసెను. ఇఁకఁ గావలసిన దంతయు నొక్కటే—పాదుశహాకుఁ దా లిఖించినలేఖకుఁ బ్రత్యుత్తరమున కెదురు చూచు చుండెను. అది వచ్చెనా, తత్క్షణమె తాను జస్వంతసింహుని స్థానము—అధికారము—ఆక్రమింపవచ్చును. వెంటనె దక్కణీప్రాంతముల సుబేదారియుఁ దనకు లభించి నట్లె! అప్పుడు తన కేమిటఁ గొఱఁతఁ గలుగును! అనతికాలముననె శివాజీని-విప్లవకారుఁడగు శివాజీని-నిర్బంధించి పాదుశహా కొప్పగింపనగును. ఇక్కడ సకలము సువ్యవస్థితియందుండుట నాచక్రవర్తికిఁ దెలిసిన నతఁడు మహదానంద పరిఫుల్లహృదయుఁ డగును. అతఁడు తుష్టహృదయుఁడై యుంటఁ గని యుదయపురముపై గాఢి వెడల ననుజ్ఞ శీఘ్రకాలముననె తన కొదవును. త న్ననేక విధముల పరిభవించి ధిక్కరించిన-మూజనులయెడఁ బ్రతీకార మొనర్ప వచ్చును. అని యనేకవిధముల నాతఁడు నాలోచించు కొనుచు దత్కాలము నుద్వేగముతో నిరీక్షించు చుండెను. మాఘబహుళనవమి సమీపించెను. ఆనాఁటిమధ్యరాత్రిమునఁ గమలకుమారి నుద్వాహముఁ గావించికొని యూపె జనకునకు, మహారాణా జయసింహునకు, దన్నవమానించిన యితరరసపుత్రులకందఱకును గమ్మలు లిఖించి

తన యశోన్నత్య మెంతటి యుచ్చశిఖరము నందెనో ప్రకర్షింప ము నని నిశ్చయించెను. ఆ సుదివసము సమీపించినకొలంది నీతఁ డు పరాక్రమింపఁ బోవుచుంట యధికాధికము గా సాగెను. ములఁగి నప్పుడెల్ల నిఁక నిన్నిదినములే వేచియుండవలయు-ఇక, నిన్నిదినములె మిగిలి యున్నవి-అని హెచ్చరించుచుండెను. దేవల దేవియో యనవరతము నీకములను పూజించుచు నాయత్త మై యుం డెను. « ఓ నేన, మన మొక్క త్రాడు నాధారముగాఁ బట్టికొని దుర్గము పైనుండి క్రిందకు దిగి పారిపో వలసి వచ్చును. నీ వీరీతిఁ గృశించుచున్న నెట్లు? దేహము నారోగ్యముండవలదా? అట్లయిన మనకార్యమెట్లు సిద్ధింపఁ గలదు' " అని పదింబదిగ హెచ్చరించు చుండెను. ప్రతిదినము « నా భర్త—జగత్సింహాజీ—ఇట్టులనె—వట్టి లనె" నని ప్రోత్సాహక వాక్యములు పలుకుచుండెను. ఈపంచముఖు నేఁడు మనకు సహాయ మొనర్ప నంగీకరించినాఁడు- ఈ దాసుఁడు నంగీకరించినాఁడు-" అని యా తెలుఁగువఁ బరిపరివిధముల నుత్తేజన మిచ్చుచుండెను. ఇందున నామెకు యశము లభించుచునె యుం డెను. « మాఘబహుళ పంచమీ మధ్యరాత్రమున నేను స్వయ ముగ నొక్కమారు తటము పై నుండి త్రాటి యాధారమునఁ గ్రిందకు దిగి పరీక్షించి చూచెద" నని జగత్సింహుడా రాత్రియె యొకపత్రిక లిఖించి యామెకుఁ దెలిపి యుండెను. మహలునందలి కావలి వారందఱుఁ దన్నక్కడకు స్వేచ్ఛగా రానిచ్చుచున్నారు కావున, జాబులమూలమున నిఁక వ్యవహారములు జరుపుట కెట్టి యాటంకములును లేవు. మధ్యరాత్రము మాత్రమె జాబులు పడ వేయ వలయును. అకాలమునఁ బడ వేసిన ననర్థమగును," అని యిం కను నేమేమియో వ్రాసి దేవలదేవికిఁ దెలిపియుండెను. ఇవియన్నియు నాకాంతాద్వయమునకధికహర్షదాయకములాశాపూరితములగునను

వార్థులై యుండెను. జగత్సింహుఁడు సామాన్యపురుషుఁడు కాఁడు. ఏకార్యమైన నాతఁ డొనర్ప నుద్దేశించెనా, వెంటనె యాచరణ నికిఁ దే వెడలియెడు. అపయశము రాఁజాలదు. ప్రస్నా ముదపను. వీరి కాంతిసమనోనిశ్చితము లెడలను, ధైర్యసాహసము పట్టుదు, దృఢవిశ్వాసము కలదు. కావున, వీరు విముక్తి వడసినట్లే భావించుచుండిరి. కమలకుమారికి హర్షమతిరేకముగ నేమో యనతోఁచుచుండెను. హర్షవాయువు ననుభవించు నట్లుండెను. ఆనాఁడు- పంచమీదివసము- ఉదయభానుఁ డామెమహలున కరిగినప్పు డామె ప్రఫుల్లమానసయై ప్రసన్నవదనయైగని మిక్కిలి యచ్చెరువందెను. చిరకాలమునుండియు నామె నిట్టిస్థితిలో నాతఁ డెన్నఁడును జూచి యెఱుఁగఁడు. ఈమార్పునకుఁ గారణ మాతఁడు తన కిచ్చవచ్చినట్లు కల్పించుకొనెను. ఇఁక రెండుమూఁడుదినములయిన కాలమే- ఈస్వల్పావకాశమున నీమెతన్ను విడిపింప నెవఁడునువచ్చు ననునాస లేకపోవుట, నిఁకఁ దప్పదని యీమె తనక్షేమము మరచి యుండవలయును. ఔను- ఇంతకాలమునుండియు నెంతయేడ్చిన నెంతదుఃఖించిన నెంతప్రయత్నించిన నేమిలాభమొదవెను! ఇఁక నీయల్పకాలమున నేమిలాభ మొదవఁగలదు! కావుననె యామె యానందభావము వహించి యుండవలయును. అని యుదయభానుఁడు హృదయసాంత్వనముఁ గావించికొని కల్పనారాజ్యము నేలుచుండెను. కాని "నీ వింతప్రసన్నవై యుండఁగని నేను మహత్తరానందభరితుఁడ నైతి" నని గాని, మఱేయానంద సూచకవాక్యము గాని యతఁ డామెకడఁ బలుక లేదు. ఏటికి! అంతస్సూత్రమునకె మరల నప్రసన్న యగునేమో? వెనుకటిపట్టుఁదల తలసూపునేమో! ఆశాభంగ మగునేమో? ఇదియే యతనికి భీతి. ఆదవస

మాత్రము నాకు నధికతరానందముతో నుపకల్పిత రాజప్రాసా
దకత్యున్నతశిఖరముల ప్రతిష్ఠించుచుండెను.

ఆమఱునాఁడు — పంచమి మఱునాఁడు — తన కేదైన వార్త
వచ్చునేమో యని దేవలదేవి సంకేతస్థలమునకు వచ్చి చూచె
ను. అచట జాబేమియు నుండలేదు. ప్రయత్నఫల మానాఁ డా
మెకు దెలియవలసి యుండెను. కాని యేమివిచిత్రము! చీటి లేదు.
ఆమెహృదయము నావేశపూరిత మయ్యెను. అవ్యవస్థయుఁ గా లేదు
కాఁబోలు! “నేఁ డేమియు గా లేదు లేపనను” అనిన్నైన జాబు
న నుండవలయుఁగదా! అదియు లేదే! ఇది దుశ్శకునము కాదు
కదా!” అని యామెహృదయము శంకాస్పదమును, విచారగ్రస్తము
నయ్యెను. ఆమె తనకు సహజ మగుమానసధైర్యము నుపయోగించి
బహుమార్గముఁ బరికించెను. ఎందు నేమియుఁ బొడకట్టలేదు. ఘా
తుక మేమియు జరుగలేదు కదా! త్రాఁడు తెగి క్రిందఁబడు సమ
యమున చేజారి,—ను రేయుపరివను సంభవించి యుండదుకదా?
ప్రియతమరహస్యములు బయల్పడి మాకష్టదండాలకు ఉదయభా
నుఁడు సకలము నెఱింగి కారాగృహమున నిర్బంధించి యుండునా?
ఇట్లు—ఒకటి కాదు. రెండుఁ గాదు—వేనవేలువిచారములు లోనికి చొచ్చుచు
నొకటివెనుకనొకటిగ నుద్భవించి యామెను బాధింప సాగెను. ఆమె
కర్తవ్యజ్ఞానశూన్య యై పోయెను! ఇఁకఁ గుముల కేమి చెప్పవలయు
ఎట్లు లూహింపఁ దగును! చెప్పుకుందు నెట్లు? చెప్పుట కేమున్నది!
ఇప్పు డేమియునే చెప్పఁ జాలను. అని యామె నిశ్చయించెను. కాని
హృదయము గుప్తమునఁ గలిగెనే కాని, తత్ప్రతిచ్ఛాయ ముఖభాగము నేమి
చేయఁగలదు? గుట్టు వెలిఁబెట్టుచున్నది. ముఖభాగము! ఉన్నయది స
కలము గుఱుతించెను. ఆమెముఖముతీరుఁ జూచినంతనే గనులకు మా
లిహృదయము నగ్గము కా సాగెను. విచారపర వగలు కల్లోలములు నుం

ద సాగెను. తరంగముపైఁ దరంగము అత్యాతురముతో అతిదైన్యముతో గద్గద స్వరముతో "నేమి జరిగినది." అని యడుగ యత్నించెను. అప్పుడామె ఇంకను నేమియుఁ దెలియలేదనిమాత్ర తెలిపెను. కాని యేదేనొకవార్త తెలియవలసి యున్నతరుణము నేమియుఁ దెలియకపోవుట యన దుఃఖవార్త తెలిసినంతకంటె దుఃఖకర మగుట. ఏలన దుఃఖవార్త తెలిసినమనుజుఁడు నిరాశుఁడై పోవును అట్టియెడ నేదియుఁ దెలియకున్న నాశానిరాశాసముద్రముల మధ్య మునుఁగుచుఁ దేలుచు నుండును. ఖేదము చింతయు నధికము మాత్ర మగును. ఈనాయికోపనాయిక స్థితి యట్లే యుండెను.

ఆనాఁ డంతయు వీరిహృదయస్థితి క్షణక్షణమునకు నేయేదశ నందు చుండెనో యేయేమార్పుల నందు చుండెనో వర్ణించుట యశక్యము. దేవలదేవిహృదయమున నాలోచనాతరంగము లొకదానిపై నొకటి యుద్భవించుచు నణఁగుచు నుండెను. "నాసౌభాగ్యరవి యస్తమించి యుండఁడుకదా? ప్రాతారోహణకాలమునఁ ద్రాడు నడుమఁ దెగి యతఁడు పుడమిపైఁ బడి ప్రాణవిసర్జనము చేసి యుండఁడు కదా! ఆహా! ఈదుర్గతట మత్యున్నతము! సామాన్యము కాదు. అతిభయంకరము. ఒకవేళఁ బైనుండి క్రిందికిఁ బడుటయే తటస్థించెనా శరీర మంతయుఁ దుత్తునియలై పోవును. అటులై యుండదుకదా!" ఈభయంకరవిచారమా మెమనసునకు రా నామెడెందము శతధా విదీర్ణమై పోవును—దేహము పులకరించును! ఏయాశాపాశమున దా నింతపర్యంతము గుణకుమారి నూఱడించు చుండెనో యాయాశాపాశము నేఁడు తెగిపోయెను. తా నిప్పుడు కమలకుమారి నూఱడించుట యటుండఁ గమలకుమారియె యామె నూఱడింపవలసి వచ్చెను. స్త్రీలకు సౌభాగ్యము జీవితసర్వస్వము భర్త! అట్టిసర్వస్వమునే గోలుపోవలసి వచ్చునను తలంపు—తలంపు

రాత్రిమే—ఎంతభయానకము! ఎంతదుఃఖకరము! ఎద్దానియాధా
మున మానినీమణు లీజగత్తున నలికష్టములను సుఖములుగ భావింతు
రో; ఎట్టిసంకటములనైన ననుభవింప వెనుకంజ వేయరో దానినే కోలు
పోయిన నింక నున్న దేమి! ఎవ్వాని నష్టమయ్యె ననుకశంకమాత్రముకొఱ
కుఁగూడ కనివారు ప్రాణపరిత్యాగమునకైన వెనుదీయరో, యట్టియో
నష్ట మగు నను విచారము కలిగినంతమాత్రమున వారిహృదయము
తుత్తునియలు కాక మానునా? దేవలదేవి యవస్థ యిట్లుండెను.
ఆమెహృదయము నీరై పోయెను. కాని, యామె ధైర్యహృదయ.
ఇప్పుడు తా నేడ్చుచుఁ గూర్చున్నఁ గమలకుమారిగతి యేమి కావ
లయును? ఆమెప్రాణములు భరింపఁగలదా? ఆమె రక్షింప వల
యు. అని యామె దూరాలోచన మొనర్చెను. దుఃఖమును దిగ
మ్రింగెను. ఇది క్షణికము ఆక్షణకాలాంతరము వేరొక యాలోచన
తోఁచును.

“ఇప్పుడు మే మిరువురము నాత్మహత్య జేసికొనుట కాలం
క మేమున్నది! నాపతి కనిష్ట మొకటి యు ఘనెడ మాకిఁక విము
క్తి కాధార మే మున్నది? ఆయాశయు వ్యర్థము కదా! ఇప్పటిన
మాకీ నిర్బంధవిముక్తతయున్నఁ బ్రాణపరిత్యాగమె యన్యమార్గము
లేదు. ఈశరీరములనుండి ప్రాణములు వెలువడి పోయిన పిమ్మటఁ నీ
శరీరముల కేమి గలిగినను చింతలేదు.” అని యాలోచించి, తత్కా-
ర్యమునకు వలయు నాధారములను నేర్పఱచుకొనెను. మరల “ఇదే
ట్లు' ఇక మిశ్ర మని తెలియవచ్చు ఛాప్రపడుట మేలా? మేమిట్లు ని
రాశాపూర్ణహృదయలమై, యాత్మరక్షణకై మహాప్రయత్నములఁ జరిప్య
జించిన, నీ రేయి నాభర్త యే దేశభవార్తఁ గొని వచ్చి చూచిన
నాతని కెంతటియాశాభంగ మగునో! నేటికి మూఁడునాలుసుల
నుండియు నానాపరికాలములఁ గష్టములకుఁ లోఁబడి యాతఁడు ర

చించు చుండినవ్యూహములు, నీరెండుమూడుదినములలో నోపికఁ బట్టక ఆతురపడిన—వ్యర్థము లగుఁగాదా! ఇట్లొనర్చుట, కేవలము క్షకృత్యము. అంతకన్నను, మాప్రాణఘాతకుఁ గావలసినసామగ్రులను సిద్ధపఱచి యుంచి నవమీసాయంకాలపర్యంతము వేఁచియుండి యప్పటికి నేదియు దెలియకున్నఁ దుదికార్యమునకుఁ బూనుట శ్రేయము కాదా!" అని యోఁచెను. అటుల నామెకదియె మే లని తోఁచెను. తోఁచిన తెఱంగున మనోనిశ్చితము గావించెను. ప్రస్తుత కాలమున నామెచిత్తమస్థిరమై, చంచలమై, మహాసాగరమధ్యమునఁజిక్కికొని పటీరసమీరసంఘాతములచే స్వైరసంచారమొనర్చుచున్నచిన్నినావను బోలి యుండెను. ఆశ కాధారము లభింప, నాక్షణమే చిత్తము నానందమయమగుచు—నిరాశాతిరేకమైన మనస్థైర్యమంతయు నశించి హతాశయగును. ఇట్టిస్థితిలోఁ దానేమి చేయవలయునో యామెకుఁ దోఁచలేదు. ఆలోచన మెటులును బారుట లేదు. కాని, తుదకు విచారములను జయించి యాలోచన మాస్థాన మాక్రమించెను. అప్పుడామె నవమీసాయంకాలము వఱకు నాతురపడఁగూడ దని నిశ్చయించెను. అప్పటివఱకును బ్రాణములు నఱచేతఁ బట్టికొని యుండి యటుపిమ్మటఁ దమ్ముఁ బరిభవింప వచ్చుచున్నయభాసునకుఁ దమశవములుమాత్రమే కనఁబడవలయు నని నిశ్చయించెను,

దినము లిట్లుగడచుచుండ మాఘబహుళనవమియు వచ్చెను. పంచమినాఁటిరాత్రియె దుర్గముపైని భటుఁడొకఁడు కానరాఁడయ్యె ననువార్త యుదయభానున కాపఱునాఁడె తెలియ వచ్చెను. అప్పుడాతఁడు "అంతసజాగ్రతతో నుండ నేల? ఒకవేళ భంగు' ద్రాగి మత్తుఁడై యుండ నాతటమునఁ బోవుచుండెనేమో!

పోయి చూచి రండు! ఎందైన బడియుండు నేమో." అని తుచ్ఛముగా నని యావార్తను లెక్కింప లేదు. కాని, యావార్తయే యాతనికి మస్తిష్కమునఁ గాక, నాలుగైదు దినములకు మున్నుగాఁ దెలిసి యుండిన నిమిషములకైనఁగాఁ బోనిచ్చి యుండఁడు.

కాని, నిక్షేపకుఁడొకఁ డాకస్మికముగ మాయమై పోయిన వాని శోధింపఁ బ్రయత్నము సేయుటకు, వాని విషయమై విచారణ సేయుటకు నాతని హృదయమున స్థానము లేక పోయెను. అంతియెగాక, యావిషయ మత్యల్పముగ భావించెను. వాని మనసంతయుఁ గమలకుమారియందు సంలగ్నమై యుండెను. చక్రవర్తి పంపిన ఖాజీని దన సన్నిధికిఁ బిలిపించి, కమలకుమారీ వివాహ విషయిక మగు ముచ్చటలతోనె, వివాహానంతరగ మామెను దానే విధముగఁ బాలింపఁదగు ననునాలోచనతోడను నాతఁడు కాలమొకతీరునఁ గడుపుచుండెను. ఉదయభానుఁడు పత్నీరహితుఁడు కాఁడు. అతఁడు మహమ్మదీయ ధర్మాచారములను స్వీకరించి యుండినందునఁ దదాచారము ననుసరించి యతనికి 'జనానా' యున్నది. కాని, కమలకుమారిని వివాహమాడుటకు బట్టుదలకొనుటకే. రాజసింహుడును దదనుచరులును గర్వితులై యున్నారు. తా నుత్తమక్షత్రియుఁడు కాఁడని వారందఱు నన్ను బరిభవించిరి. ఉత్తమరాజపుత్రకన్య తన కొదవ నిచ్చుట లేదు. చులకనఁగఁ జూచుచున్నారు. కావున నేవిధమున నైన వారి కొప్పుఁ డను నేయుత్తమకుల సంజాతుఁడైన- అభిమానగర్విష్ఠుఁడైన రజపుత్రుని కన్నియ నైన వివాహ మాడ వలయు నని పట్టుబట్టి యతఁడు కమలకుమారినిఁ బట్టి తెచ్చెను, ఇందుకొఱకే యతఁ డామెయం దభిలాష వహించెను. కాని యాఘటనము ఘటించెను. పాదుశహా కాల నిర్ణయ మొనర్చెను. కావునఁ గాలయాపన మయ్యెను. తన యభిలాషాపూర్తి

కప్పటికి విఘ్నము ఘటించెను. ఏవస్తువు లభింప వలయు నని యనేక ప్రయత్నము లొనర్చు చుండ దత్ప్రాప్తికి విఘ్నపరంపర లొదవునో దాని నెట్టులైనం బొందుట యధికోత్సాహమును సల్పుట మానవస్వభావము. ఉదయభానుం డిట్టివాండె. కేవల ప్రతిజ్ఞాపూర్తికొరకే కా కున్నను నిప్పు డాతండు ప్రేమకొఱకును నామెయం దభిలాష వహించెను.

మాఘబహుళనవమి తెల్లవారెను. అతని యానందమునకుం బారమే లేక పోయెను. ఇంక నైదాఱుప్రహరముల యవకాశమే— ఎద్దానిప్రాప్తికొఱకుం దా నత్యంతకుతూహలపడు చుండె—దవ్వుల బోవు చున్నయద్దియె తనకంకగతము కాం గలదు. అతని ముఖవిలాసము కడు గనుం బ్రఫుల్లతం దాల్చి యుండెను. "ఇంతదనుక నిక్కడినుండి విముక్తతం బడయ నాశించు చుంటి దూరదూరమునం బొలంగు చున్నను, నిప్పు డాయాశ నిరాశ యై పోవ, ద న్నద్వాహమైనపిమ్మటం దనవిధి యట్లున్నది కాంబోలు నని తలంచి, నన్నుం బ్రేమింపం దొడంగును. అల్పకాలముననె మనోవాక్కర్మల నీకర్పణ మొనర్చును." అని యతం డూహించెను. ఆయూహాజనితానందసాగరమున నీతండు మునింగి యుండెను. అంతలో వార్తాహరుం డొక్కండు ఢిల్లీ నుండి యుత్తరమునంచిం దెచ్చిం వేచి యున్నాం డని తెలిసెను. తా నిక్కడకు వచ్చిన నవెంటనే పాదుశహా కొకలేఖం బంపి యుండెం గదా—దాని కిది ప్రత్యుత్తరమా; కాదు. కాదు—నిజముగానె కాదు. ఏలనం దన లేఖం గొంపోయినసందేశహరుం డెంతశీఘ్రముగాం బోయి యున్నను నింతత్వరలో మఱలి వచ్చుటకుం గాలము చాలదు. పాదుశహా మఱొండాజ్ఞ నేదైనం బంపి యుండు నేమో చూతము. అని యుదయభానుండు మనసులో ననుకొని యాసంచిం దే నాజ్ఞాపించెను.

“ఈనాఁడె—గూఘుబహులీనవమీదినమునె—యీజాబు నా కం దవలయు ననునుద్దేశముతోనె చక్రవర్తి యీజా బంపి యుండునా? ఏమో—పాదుశహా మనసున నేమున్నదో! ఈరూపవతిఁ జూచి నది మొదలు లీమెయం దనురక్తుఁడై యుండి, ఈసమయమున—నీమెను దనసన్నిధి కంపివేయు మని యిం దాజ్ఞాపించి యుండఁడు కదా!” ఈసంది విప్పి జాబును జదువుదునా వలదా యని యాలోచించెను. ఇప్పుడు వలదు—రాత్రివఱకు వేచి యుండి వివాహానంతరము చదువుదమను కొనెను.

ఇప్పుఁడే చదివినఁ దన కనుమాన ముకయుండినఁ దీఱిన తనకు భీతి కలిగిన మాదిరిగనే యంకుంఠిన ఆజాబు నెట్టు లవజ్ఞపఱుప నగును; అవజ్ఞయొనర్పక పోయినఁ గమలకుమారిని దా నింతకాల పర్యంతము నతికష్టములకు లోనై హృదయావేగము నణఁచి వేచి యుండి, తన కీనాఁ డాసుందరిని బాదుశహా కొప్పఁజెప్ప వలయుఁగా? ఏది చేయవలయును? పాదుశహా ఆజ్ఞాపాలనమా? లేక, ప్రేమ విసర్జనమా? ఏదియుఁ గాదు. ఈకమ్మ నిపుడు చదువ వలదు. వివాహకార్యానంతరము చదువ వచ్చును. అప్పు డందేమున్నను చింత లేదు. అని యాలోచించి, చోపుదారుఁడు తెచ్చి యిచ్చినయాసంచినిఁ దిరస్కారముతో దూరముగా విసరివైచెను. మరల నేమనుకొనెనో, గాని, యాసంచిని మరలఁ దీసికొని, పైని వస్త్రమును దొలఁగించి లోపలిసంచికడఁ గాంచి, దానికుచ్చును జేతఁబట్టి యిటునటు నాడించుచు నాలోచింప సాగెను; “నే నింతగ బాదుశహాకు భీతిల నేటికి? ఎయ్యది నాభాగ మని నిర్ణయమైనదో దాని నాతఁ డభిలషించి యుండ నేను మాత్ర మేటి కాతని లక్ష్యపెట్ట వలయును? ఒకవేళ- తరుణ మొదవిన- మీజా బానాఁడు నాకుఁ జేర లేదని స్పష్టముగా నుడివినఁ దప్పేమి?

అప్పుడీ వార్తాహరుఁడు తాఁ జెప్పితి నని సాక్ష్య మొసఁగఁడా? ఆఁ-
అంతవఱకు వీఁడు జీవించి యుండినఁగదా! ఇప్పుడే వీనినఱికి వేతు
ను. కాని, నాచేఁ జిక్కినదాని- నాభాగమునకు వచ్చినదాని- బాదు
శహా కొప్పగింప వాఁడను గాను" అనుకొని యాసంచి విప్పి యం
దులోనిజాబును దీసికొనెను. అది పాదుశహాచే వ్రాయఁబడినది.
అది యించుమించుగ రెండుమూఁడు వేళ్ళవెడల్పున మడువఁబడినది.
దానిపై నౌరంగజేబు ముద్రిక యుండెను. ఆకాగితముచుట్టును బం
గారమునీటిచే రంజితమైన యక్షరములు ముత్తియములతోఁ బొదు
గఁబడినట్లుండెను. ఔరంగజేబుచక్రవర్తికి స్వయముగ జాబులు
వ్రాయుఁగుతూహలము మెండు. ఆపత్త్ర మాద్యంతము నాతనిస్వహ
స్తలిఖితమె. ఆతని యక్షరములు ముత్తెములవలె నుండును. మొదటి
నాలుగుబంతులు చదివినంత నుదయభానునిముఖమండలము వికసి
తకమలముభంగియయ్యెను. అం దివ్విధముగ వ్రాయఁబడియుండెను"

"నేటివఱకు నీవు నాయాజ్ఞలమేరకుఁ బ్రవర్తించియున్న నేఁడు
నేను మహానందముతోఁ గమలకుమారి నీకర్పించుచున్నాను.
నీవియ్యూరువిడిచి పోయినయనంతరము పదేనిరువది దినములైనను
నామెపితృ జీవించియుండ లేదు. కాఫరులకంటెఁజనవలెనె నన్ను దూ
షించుచును, దనపుత్త్రికానామజపము సేయుచును నతఁడు ప్రాణము
విడిచి 'సైతాను' లోకమునకు వెడలిపోయెను. ఆకారణమున నాత
నికుమారిని నీకర్పణము సేయునాతనిస్థానమున నేనుండ వలసి వచ్చు
చున్నది. కావున, నామెను నీకు నేను నిర్ణయించిన యీవనమున నే
యప్పగించుచున్నాను. ఆమెతో నీకరణముగాఁ గొన్నిప్రాంతములు
నొసఁగియున్నాను. నిన్నుబోలినవిశ్వసనీయసేవకు లరుదు. ఇంతఁ ద
నుక నేరీతినిఁ బ్రవర్తించుచుంటివో, యట్లే యిఁకముందును వర్తించు
చుండి యాకాఫర్ శివాజీని (సైతానుఁడు వానినిస్సంతానునిఁ జేయు

గాక!) పట్టి తెచ్చి నాయధీనము గావింపుము. అటులైన నిప్పటికన్న నధికవైభవముతో నిన్నాదరింతును. నీకు సుఖమొదవుఁగాక! కాని, యీను భోగభోగమునఁ జిక్కినవై మఱపుతో వర్తింప వలదు. ఆకాఫరునకు వానిమిత్రులకు నీ కుత్తుకఁ గత్తిరించు సంధిమాత్ర మొసఁగకుము, వారిప్పటివఱకు పరదాసు లనేకులకంఠములఁ గోసి యుండుటచే న నీవిషయముగ నీకు వ్రాయవలసి వచ్చుచున్నది. అటుఁగాకున్న నీవు సుఖసాగరమున నీదుచుండ, నా శాత్రవులె వారు దెంచి నీకంఠము గోసివేయుదురు. 'అల్లా' నిన్ను సర్వదా రక్షించు చుండుఁగాక! ప్రభుకార్యనిర్వహణమున నీకనవరతము సమృద్ధి యొదవుఁగాక!"

ఈజాబును జదువుచుండ నుదయభానునకు స్వర్గలోకము హస్తగతమైనట్లు లానందము కలుగుచుండెను. ఆయానందభరమున దానెచట నుండుటయు నేమి చేయుచుండుటయు మఱచి పోయి బిగ్గఱగా నవ్వెను. ఎంతయున్యమతధర్మావలంబి యైనను క్షత్రియకులసంజాతుఁడగుటచే నాహర్షాతిరేకమున నాతనిముఖమున నైసర్గికరీతిని "భగవానుఁడా, ఏకలింగేశ్వరప్రభూ, నీమహిమలగాధములు!" అని వెలువడెను. తాను మహమ్మదీయమతధర్మావలంబి యనునది విస్మృతి కలిగెఁగాఁ బోలును. అతఁడు తనకు నొదవనున్న సౌఖ్యములఁ గుఱించి యాలోచనలు చేయసాగెను. ఒక్కమారు కమలకుమారీభవనమున కరిగి యీయానందవార్తయామెకుఁ దెలుపవలయు ననుద్దేశముతో నాతఁడాక్షణమె లేచి బయలుదేఱెను.

ఉదయభానుఁ డిట్టిమహానందవారాశిలోఁ దేలి యాడుచుండు సమయముననే కమలకుమారి యపారదుఃఖసముద్రమున మునిఁగి యుండెను. అనపరాధికి వధశిక్ష యొసఁగఁబడి యుండి వానిని వధ్యస్తంభముకడ నిలిపి యుండ వానిమనస్థితి యెట్లుండునో కమలకుమారీమనస్థితియు నట్లే యుండెను. ప్రతిక్షణమును మృత్యువు తన్ను

సమీపించుచున్నట్టు లామెకుఁ దోఁచు చుండెను. జగత్సింహునివ
లన నేమైనఁ గాఁ గల దనునాశయు నష్ట మయ్యెను. మూఁడుదిన
ములవఱకును నేసమాచారముఁ దెలియ లేదు. జగత్సింహుఁడు నిహ
తుఁడై యుండఁబోలు నని నిశ్చయపఱచుకొనెను. దేవలదేవియు
కమలకుమారియు మాటలాడుట లేదు. దిగ్భ్రమఁ జెందిరి. పరస్ప
రావలోకనముననే పరస్పరహృదయసాంత్వనముఁ గావించుకొను చుం
డిరి. వారి కిప్పుడు నోటిమాట వెడలుసామర్థ్యము నష్ట మయ్యెను.

ఇట్టియకాలమున నుదయభానుఁడు వచ్చుచున్నాఁ డని వార్త
వచ్చెను. ఇప్పు డేమిచేయవలయునో వారికిఁ దోఁచ లేదు. బహిర్జ్ఞా
నశూన్యలై పోయిరి. కమలకుమారియో భీతిచే నిశ్చేష్టయై పో
యెను. ఆమెయొడల రక్తమంతయు గట్టిపడి చల్లనై పోయినట్లు
వెలవెలఁబాఱెను. సర్వాంగములు గంపింపఁ దొడఁగెను. దేవలదేవి
యామె యవస్థ నెఱిఁగెను. కొందఱు వ్యక్తులాపత్సమయమున నధిక
ధైర్యసాహసములు ప్రకటింతురు. ఇంతదనుక దనసౌభాగ్యమునకు
భంగమొదవిన దని దుఃఖించు చుండినయాయబల, కిప్పు డాదుష్టుఁ
డిక్కడకు వచ్చు చున్నాఁడని వినినంత శోకమునకు సంతాపము
తోడయ్యెను. కమలాదేహమందలిరక్తముకూడ నీమెయందు గలిసి
యధికశక్తిని బ్రసాదించి యుండ బోలును! ఆమెశోకతాపాతిరేక
ముచే నెఱ్ఱబడియెను. ఆమెవిశాలనేత్రద్వయము నిప్పులు గురిపించు
చున్నట్లుండెను.

ఉదయభానుఁడు యవనిక నొకవైపున దొలఁగించి యొక్కయడు
గు లోపలనుంచెను. దేవలదేవి దండతాడితభుజంగికరణి మండిపడి
లేచి యతని నచ్చటనే యడ్డగించి, నిశ్చయాత్మకస్వరమున నిట్టులు
గద్దించెను «ఉదయభానుఁడా, హరిణకిశోరమును జంపుటకు బూర్వ

ము కూ్రదృష్టిపాతములచే భీతి గొల్పి యనంతరము వధింప బోవు మహావ్యాఘ్రమువలె, మాటిమాటికిని నన్ను బెనకెంచెదవా? నీవు క్షత్రియుడవుకావా? నీచే నగునదంతయు నొనర్పుము కాని, యీవేట, ప్రాణములతో నీచే జిక్కుట లేదు. చిక్కిన చైత్రము చిక్కునేమో! అప్పుడు దాని నేమి చేయ దలచితివో చేయుదువుగాక! మాటిమాటికి నిటువచ్చి—"

ఈవిలక్షణహావభావము గని యుదయభానుడు తత్కాలము శాంతించెను. ఆతనినోట నొక్కపలుకు వెలువడ లేదు. కాని, యామె వాక్యములమూలమున నాతని కొకసంశయ ముదయించెను. ఈమె యిప్పుడు నుడివినతెఱంగున నీసాయంత్ర మగునంతలో గమలకుమారికి బ్రాణత్యాగమునకు బ్రోత్సహించునేమో! అట్లయిన నిక నెట్లు? అవును. ఇప్పుడే కొంచుకగాంభీర్యము వహించి యీయిరువుర నొండొరులకడనుండి విడదీయ వలయు నని యోజించెను. కాని, యదెట్లు జేయ నగును? అయినను సన్యోపాయము గానరాదు. ఇప్పుడు మఱేమియు బలుకక దేవలదేవిని నన్యస్థానమున కంపి వేయుటకు నిశ్చయించి, అభిస్సినీదాసీల నలువుర బిలిచి బలిమి నీమె నీడ్చికొనిపోయి మఱొక్కచోట దాచ నాజ్ఞాపించెను. కమలకుమారిని స్వస్థాన మగు 'బాలేకిల్లా'లో దనకు సమీపమున నుంచి యామెకు రక్షకులుగా నభిస్సినీదాసీలనిరువుర నందు గాపుంచెను. దుష్టునకు దనదుష్కృత్యములకు భంగము లొదవు ననుశంక వొడమినంత నుపాయములు తోచుచుండెను. ఆయుపాయముల నాచరణలో నిడు టకాలస్యము జరుగదు.

౧౨

ఆనాఁ డుదయభానుఁడు పైన వచించిన తెఱఁగున నుండెఁ గ్రిందఁ రామూజీనాయకుని ముంట దాదాజీ విషణ్ణుఁడై కూర్చుండి యుండెను. అతఁ డెవ్వరి రాకనో నిరీక్షించు మదవసరము నని శోధించుచుండెను. పలుమారు సూర్యునికడఁ జూచును. ఇంకను వార్తలేదే మని జగత్సింహుని బ్రశ్నించును. జగత్సింహుఁడును జింతాకులుఁడై యుండెను. "నేఁగాన రాక పోవుటచేతను ఎట్టివార్తయుఁ దెలుపకుండుటచేతను నాభార్య యెంతలెంత గుందుచుండెనో! తనకింక విముక్తిమార్గము లేదని భావించి యిరువురు నాత్మహత్యఁ గావించుకొని యుండరుకదా? నేఁటిరాత్రి పంద్రెండుగంటలవఱకైన వారు జీవించి యుందురా!" సూర్యుఁడు క్రమక్రమముగ నాకాశమధ్యము నధిష్ఠించి, క్రమక్రమముగా నస్తాచలగమనోన్ముఖుఁ డగుచున్నాఁడు ఈస్వల్పకాలమున సైన్యము రాఁగలదా? ఈస్వల్పావకాశమున దుర్గమును ముట్టడించి స్వాధీనము గావించుకొనఁ గలదా!" అని యనుమానించుచుండెను. కాని నిరాశావాక్యములు నోట వెలువడ వయ్యెను. కమలకుమారిని ముక్తఁ గావించువిషయమునఁ దాదాజీకిఁ దనకన్న నధికశ్రద్ధయు నుత్కంఠయు నున్నదని యతఁ డెఱుఁగును." నాసైన్య మొకవేళ రాక తడసినను నీవు రామూజీ, నేను—మూపురముమాత్రమే పైకెక్కి పోయి యాసాధ్విని విడిపింతము. అప్పుడు దాక్రూరుఁడు మనవెంట వచ్చిన నచటిరసపుత్రులను బ్రోత్సహించి వారి పై కురుకఁ జేయుదము. అంతియే కాని యాసాధ్వికి బరాభవముమాత్రము కలుగఁజేయ నీయను. అదియు నశక్య మయ్యెనా—ఇట్టితరు

ణామె యొకవిక—క్షత్రియకాంతల కుచితరీతి నాయకువురకు నీవు మృత్యువాతఁబడుము." అని తానాజీ జగత్సింహునితో ననుచుండెను. జగత్సింహుఁడు నిశ్చయింపలేక మౌనము ధరించియుండెను.

తానాజీ యతని ధైర్యవాక్యములు విచారించి చూచెను. అతఁడు చెప్పిన చొప్పున జరుపక మానఁడని జగత్సింహునకుఁ దెలియును. కాని, తాననినచొప్పున జరిపిన—దుర్గారోహణ మొనర్చి పోయి మహాసాధ్వులకు విముక్తి నొసంగఁ బ్రయత్నించుట యను మృత్యుముఖమునఁ బడుటయే యని తానాజీ యెఱుఁగును. అంతకుఁ బూర్వదినమే యతని సైన్యమందలి యొకభాగము వచ్చి చేరవలసి యుండెను గాని యిప్పటివఱకు వారిజాడయే లేదు. వారు వచ్చుచున్నారేమో చూచిరమ్మని రాయాజీని బంపెను. రాయాజీయుఁ దడవు మసలుచున్నాఁడు. కారణమేమి! తానాజీ విశేషవిచారమునఁ గలఁతనొందెను. నానావిధవిచారములు తానని డెందమున నుదయించుచుండెను. కాని, యొక్కదానివల్లనైన మనస్సమాధాన మగుచుండలేదు. ఏమి చేయఁగలఁడు? రాయాజీ బయటికిఁ బోవుటకుఁ బూర్వము నే వచ్చువఱకు మీరిచ్చోటు వాసి యొక్కటికినిఁ బోవరాదని తానాజీ జగత్సింహునకు గట్టిగ నొక్కి చెప్పి పోయియుండెను. అట్లుండ నిప్పుడు తాను బయటికిఁ బోయిన నేమి సంభవించునో తెలియకునికి సంశయతిమిరములోఁ గ్రోవ గానక యల్లాడుచుండెను. దుర్గమును గిరిగిర మొనర్చుకొను కార్యమొక్కటియే యైన, నేఁడు గాకున్న రేపైన నక్కార్యమునకుఁ దొడఁగవచ్చును. దుర్గము గైకొందునని ప్రతిజ్ఞ నేసి వచ్చియున్నాను. తప్పక స్వాధీనపఱచుకొనక మానను. నిశ్చయమే! కాని, యీనాఁడె దాని నాక్రమించుకొనుటకు ముఖ్యమగు కారణముఁ గలదు నాతనికి దుఃఖము రా

పోయెను. ఈప్రతీయుక్తి జగత్సింహుఁడు ఆకాంతాద్వయసంరక్షణమునకు బద్ధకంకణుఁడై తత్ప్రయత్నమున నుండ దినమూలమున నాకృత్యమున కాటంక మొదవెను. తనవలన మహాపరాధము మహాపకారము సంభవించెను. ఇట్టియెడ గాలము గడచుచుండెను. మూడు ప్రహరములు మీఱెను. రాయాజీజాడ లేదు సైనికులును రాలేదు. తానాజీ నిరాశావిహ్వలుఁడయ్యెను. "కానిమ్మా ఎవరు రాకున్నను నే నొక్కఁడనైన నీనడిరేయి దుర్గారోహణమొనర్చి, యామెను దప్పించి, యుదటిక్షత్రియయోధులకు వశపఱచి "ఇదిగో మీసోదరి ఈమెపాతివ్రత్యమునకు భంగ మొదవకుండ రక్షింపఁబడిన దని చెప్పి యామె నొప్పగింతును." అని నిర్ధారణ, గావించుకొనెను. ఈనిర్ధారణయు దుర్గముపైఁబోయి ప్రాణత్యాగము చేయుటవంటిదే! కాని యాడిన మాటలకు భంగ మొదవరాదు. కాని, యప్పటియాతనిమనోవ్యథ యతనికే తెలియవలయును. శూరుఁడైన సత్యప్రియుఁడైన పౌరుషవంతుఁడైన పురుషుఁడాడిన మాటను దప్పుటకంటె యాత్మహత్య గావించుకొని మడియుటయే శ్రేయము. అది యట్టిపురుషులకు నైజము. ఈయాలోచన యతనికిఁ దోఁచినంత నాతఁడు జగత్సింహునితో నిట్లనెను.

"జగత్సింహా, నీవు నీపత్నిని నాసాధ్విని రక్షింపవలయు నని యేనాఁడు కంకణముఁ గట్టుకొంటివో యానాఁడే నీతల నఱచేతఁ బట్టుకొంటివి. నే నేనాఁడు మాఘబహుళనవమికి బూర్వమే వారల సంరక్షింతు నని నీకు వచన మిచ్చితినో యానాఁటినుండియు నాతల నఱచేతఁ బట్టుకొని యున్నాను. అట్టియెడ నేమైనను సరియే. నడిరేయి దుర్గము నెక్కిపోయి మార్గమున నడ్డముగ వచ్చురక్షకభటుల దునుమాడి కమలకుమారి నుంచినమహలును గావలి కాచుచున్నవారి నుక్కడించి పోయి యామెను మనమిద్దఱమే విడిపింత

ము. ఎట్టులును చావునకు సంసిద్ధమై యున్నాము కదా! కానున్నది కాక మానదు. ప్రతిజ్ఞా భంగమునకన్న మృత్యువు చాలమేలు. ఇద్దఱమే- మనమిద్దఱమే- పోవుదము."

"ఏటికి! మీరిద్దఱె యేటికి! మూడవవాడను నేను లేనా" అని యనుచు బయటినుండి యొక గృహస్థు డాసమయముననే లోనకు వచ్చిచేరెను. తానాజీయావాక్యము వినినంత దలపై కెత్తి చూచెను. ఇంతలో "నాల్గవవాడ వృద్ధుడ నే నున్నాను" నేను నేమైన జేయ గలను. అందఱికన్న మున్నుగ దుర్గమెక్కి పోవుదును. ఎనుబదియేండ్లూరకే వ్యర్థము గాలేదు. అనుచు నొకవృద్ధుడును లోనకు వచ్చెను.

ఈయిరువు రాగంతుకులవాక్యముల నాకర్ణించియు వారు దృష్టి బడినంత దానాజీదేహమున చైతన్య ముత్పన్న మయ్యెను. ముఖము తేజఃపుంజ మయి ఆనందప్రఫుల్లరాగము ధరించెను. అతడొక్క పెట్టున మామా, మీరప్పుడే వచ్చితిరే! రాయాజీ, నీకింత యాలస్య మయ్యె నేటికి! ఉదయమునుండియు నాధైర్య మంతయు భగ్నమై యుండెను. మామా సూర్యాజీ రా లేదా? అతఁ డొక్కఁడు వచ్చినఁ జాలు—మఱెవ్వరు లేకున్నను జింత లేదు. మామా, నీకు మిక్కిలిప్రయాస యయ్యెను గాదా!" అనెను.

మామ- అరే—ప్రయాస యేమున్నది! ఏసాజీ యేఁబదిమందిని దీసికొనివచ్చియున్నాఁడు. అతఁడు నన్ను ముందుఁ బోనీయఁడు. సూర్యాజీ యింక ననేకుల వెంట నిడికొని వచ్చుచున్నాఁడు. ముందుగఁ బోయివారి నాయాస పెట్ట వలదు. అందఱముఁ గలిసియే పోవుద'మని నన్ను నిలిపినాఁడు. సూర్యాజీ రాత్రి పదిగంటలకు వచ్చి చేరఁ గలఁడు. వానివిషయమున విచార మక్కఱ లేదు.' అని యేసాజీ చెప్పెను. ఇఁక జరుగవలసినపనుల కాయత్తుల మగుదము.

అని ధ్యానసులువుగ నాలోచన సేయఁ దొడఁగిరి. తానాజీ రాయాజీలో దుర్గపరిసరప్రాంత మంతయుఁ జుట్టి తిరిగి వచ్చుటయు, నటఁ బశ్చిమపార్శ్వమున ద్రోణాగిరి, యనుచోటుమాత్రమే దుర్గారోహణావరోహణములకుఁ దగినస్థాన మని యెఱుఁగుటయు, నచ్చటనుండియే జగత్సింహుఁడు దిగుచుండఁ దా మాతని ననుమానించి ప్రాణహతునిఁ జేయుటయు, ననంతరము నిజ మెఱుగుటయు మామకుఁ దెలిపి యీజగత్సింహునిచరిత్రము నాతనికిఁ దెలిపెను. శేలార్మామ యధికరోషాయత్తుఁడై యుదయభానుని దూషింప సాగెను. పరమపవిత్రతాతిలకముల భంగ మొనర్ప సాహసించునీయుదయభానునకు వినాశకాలము సమీపించినది. అనంతరము వారందఱు దీర్ఘముగ నాలోచించి, జగత్సింహుఁ డేచోటనుండి క్రిందకు దిగెనో యచ్చోటనుండియె తాము పైకెక్కి పోవుటకు నిశ్చయించిరి. పిదప నెవ రెక్కవలెను, తొలుతఁ బైకెక్కి పోవువా రెవరు! మొదలగు విషయములను గుఱించి యాలోచించిరి. అంత శేలార్మామ ముంగున కేతెంచి "నేను నే నందఱకు ముందు గడ మెక్కి పోయి నడుమ నున్న "ఝుంఝార" ద్వారము దెఱచెదను. రానిండెందఱురనపుత్రులు నాపైకి వత్తురో! వృద్ధునిశౌర్య మెంత యున్నదో వారుమాత్ర మెన్నఁడో చూడవలయును! చూడనిండాయర్భకులను." అని యనుచుండ నావృద్ధునియప్పటిరూపముఁ జూడ సొంగసుగా నుండెను. అనంతర మిట్టు లనెను; "బిడ్డా, తానా, నవ్వెద వేటికి? ముదుసలిమాటలు నీకు నవ్వు పుట్టించుచున్నవా? వాగాడంబరమే యని భావించితివా? వట్టిప్రగల్భము లని భ్రమసితివా? కానీ నగుము. ఇప్పుడు కాదు ఉడుమును వదలించి దానిత్రాడుఁ బట్టి యెక్కి పోవునప్పుడు నీకీజరఠునివాక్యములందలియాథార్థ్యము తేటపడఁ గలదు. ఈముదుకఁ డెట్టి వాఁడో నీకప్పుడు స్పష్టము

కాఁ గలదు. ఆహా, నా బాహు లిప్పు డెంతగ నుత్సాహంగు చున్నవో యిప్పుడే నీకుఁ గనఁబడుట లేదా?" అని యుత్తర నాగక రాయూజీనాయకునిఁ గని "తె మ్మా మేటిదెను! మన "యశ్వవంతి"నిఁ జూపుము. ఆమెను గుల్లాబీకుంకుమను పూయుము. ఆమె ముక్తాసర మామెకంఠమున నలంకరింతము! అరేతానా ఇంకను యూసు చుంటివే? తాను తొలుతనాడె యంటివి గాదా?" అనెను.

తానాజీ మృదువుగ మాటలాడు మని మాయుశోబలుమా రనెను. కాని, రోషావేశపరవశుఁ డైనమాయు కామాటలు కర్ణముల దూరుట లేదు. అప్పుడు తానాజీ, మామా యనంతర కార్యక్రమమును గూర్చి యనంతరమె యాలోచింతము. తాకి దక్కి పోవువేళ వచ్చినఁదొలుత మీరు మీవెనువెంట నేను అని యశవి నూరుకోనఁ జేసెను. వృద్ధునకు స్మరణ మతి రేక మై యుండెను. ఏసాజీ కీతివార్త నంప నంగీకరించిరి. "నిపుడు నీతోటి సలుచ దెవిమిదమంది సైనికులును నీసాయంతసమె కోణాగిరికడకు రా వలయును తక్కిన యిరువుగను సూర్యాజీ యెటు వచ్చుచున్నాఁడో నెనఁ, వచ్చినవెంటనే మార్గమునసే మాయుతోఁ గను గిమ్మద్వారముకడకుఁ బోయి వేచియుండ వలయును.

తానాజీరాయాజీశేలార్మాములు ఏమనలువదెనమంద్రుసైనికుల తోడనే దుర్గారోహణ మొనర్చి కల్యాణద్వారముఁ దెఱచుట యశక్యమని తలంప లేదు. ఆ ద్వారముమాత్రము తెఱువఁ బడెనా ఇఁకఁ గార్యము సిద్ధించినట్లే. సూర్యాజీ ససైన్యుఁడై క్రింద వేచియేయుండును. అవెంటనె యతఁ డామార్గమున లోనకుఁ బ్రవేశించి శత్రువుల యల్లకల్లోల పఱచును అని యుండఱు నేకగ్రీవముగా నంగీకరించినపిమ్మట నత్యంతవిశ్వాసపాత్రుఁ డగువొకని ఏసాజీ కీవార్తఁ దెలువఁ బంపిరి. ఇది యంతయు సాయంసమయమున జరిగినవృత్తాంతము.

తానాజీ యానాఁడంతయు నన్నపానీయముల నంటకుండెను. అప్పు డాతని కాఁకలిదప్పు లనున వెవ్వియో తెలియకుండున ట్లుండెను. అతఁడేమైనఁ దినియెనో లేదో తెలిసికొనువా రెవరు? విచారణ సేయువా రెవరు? కాని, మామ కొంకింతయనుమాన మొకవిషయమై తానాజీనిఁ బ్రశ్నించెను. అందున కాతఁడు "దుర్గమును హస్తగత మొనర్చుకొనునంతవఱకును నే నన్నపానీయముల నంటుట లేదని నిశ్చయించితిని" అని ప్రత్యుత్తర మొసఁగెను. జగత్సింహుఁడు నామాటనె ప్రతిధ్వని యొనర్చెను. అంతియేకాక, యిది భోజనాదికృత్యములతోఁ గాలయాపన మొనర్చువేళ కాదు. సంధ్యాకాల మయ్యెను. సూర్యుఁ డస్తమించెను. పృథ్వియంతయుఁ దిమిరాచ్ఛాదిత మయ్యెను. అంత శేలార్మామ తనతోఁ దెచ్చినపేటికలలోనుండి ఉడుమును బయటికిఁ దీసెను. ఈయుడుము సహాయముననే శివాజీమహారా జనేకదుర్గములను దానాజీమాలసరే, యేసాజీకంకు మొదలగువారితో స్వాధీనపఱచుకొని యుండెను. ఆయుడుమున కామహారాజు "యశ్వవతి" యనుశుభచిహ్ననామ మొసఁగి యుండెను. దానిని బయటకు దీసి, తలపై సిందూర మద్దిరి. దాని కొఱకేర్పరుపఁబడియున్న ముత్యములవలను దానిపైఁ గట్టి కోటగోడపై కిడసిద్ధపఱచిరి. రాత్రి మైదుగడియలై యుండెను. అప్పటికే సాజీ తనసైనికులతో వచ్చి చేరెను. ఈసేనకి మార్గదర్శి రాయాజీభటుడొకండు పోయి యుండెను. అంధకారాచ్ఛాదితనిశి- భయంకరవనభూమి- నానావిధసమున్నతవృక్షరాజపంక్తి- వనమృగసంచారప్రదేశము. కాని, మావళివరాజుమావళీలు- ఇట్టి భీకరప్రదేశములకు భయపడుదురా? నిర్భయముగా మార్గక్రియ నొనర్చుచు, నొకటిరెండు చోట్లు మిట్టపల్లములుఁ దెలియక జారి పడినను వెంటనె వీరశ్రీ వారిని లేపుచుండెను. ఈవిధముగ

నాయేసుగడియలరాత్రి వారందఱు ద్రోణాగిరి చెంగటకు వచ్చి చేరిరి. మనయచటివీరులును నక్కడనె చేరి యుండిరి. అందఱు నొక్కెడగూడినంతమహోల్లాస భరితులై, యాభటులు తమ్ము మఱచి యేకకంఠమున మిన్ను ముట్టినట్లు "హరహరమహాదేవ!" అని ధ్వనిచేసిరి. అంత దానాజీరాయాజీలు వారిని బతిమాలి స్తబ్ధుల జేసిరి. అయినను దుర్గముపైని రక్షకభటుల కిరణధ్వని భయంకరముగాఁ జెవులఁ బడెను. వారు భీతచేతస్కులై క్రిందివంచముల "నదేమి ధ్వని? యని యడిగిరి. వారు "మఱేమియును లేదు. రాయాజీ నాయకుని యింటఁ బెండ్లిసమయము కాదా. బందుగులు భోజనము చేసి గోలగనఱచు చున్నారు. మే మిక్కడ జాగ్రతగ నున్నాము కాదా!" అనిరి. నిజముకాఁబోలు నని యాపైని వీరభటు లూరకుండిరి ఇట్టికోలాహల మిప్పటికిఁ గొన్ని దినములనుండియు వారువినుచునె యుండిరి. కావున నీ ప్రత్యుత్తరమున వారికవిశ్వాసము కలుగ లేదు. కాకున్నను వారి కంతదూరాలోచనము పోలేదు.

ఇటఁ దానాజీ యాసైనికుల కిట్టియవిచారకృత్యము నికమీఁదఁ జేయకుఁడని యాజ్ఞాపించి, "యశ్వవతి"నిఁ బైకి దీసి నమస్కరించి "జయజయ అంబాభవానీ! మమ్ముఁ గృపనేలు" మని ప్రార్థించి దానిని మామచేతికిచ్చి "మామా, మీరు పెద్దలు- వృద్ధులు. మీచేతులమీఁదుగనె "యశ్వవతి"ని విడువుఁడు. నమస్కరించి యాభాగమున విడువుఁడు అనెను.

మామ యాయుడుమును జేతఁబట్టి వందనము జేసి, దాని తలపై నుంచిన సింధూరము నొకింతఁ దీసి యచటి యందఱినుదుళ్లను దిలకము పెట్టి "జయభవానీ" యని స్తుతించి తానాజీ చూపిన యచ్చోట గోడపై దానిని విడిచెను. కాని, యాసరీసృపము కొండపై కెక్కి పోవుటకు మారుగ వెంటనె వెనుకకు మఱలి క్రిందకు

దిగసాగెను. అది గని మామహృదయముభయవిహ్వలమై పోయెను. ధైర్యము సన్న మయ్యెను. పై కెక్కిపోవఁ బంపబడిన యుడుము వెనుకకు మఱలుట యశుభసూచకము. ఇప్పటివఱకు నీయుడుము మెన్నియోగడములు నిశ్చయముగా బ్రాకి పోయి యుండెను, కాని యిప్పుడు మరలుటకు, గారణ మేమి? ఇదేదోయశుభ మొదవును. అని వృద్ధునకుఁ దోఁచి తానాజీతో నిట్లనెను.

"తానా, నేఁడు శుభశకునము కాలేదు. నేఁ డీవ్యవహారమునఁ జిక్కుకొనకుము. దుశ్శకునమైనది. యశ్వవంతి యిట్లు లెప్పుడును వెనుకకు మరల లేదు. ఇప్పుడు మఱలినది. శుభసూచకము కాదు. నేఁడీయుద్యమము మానుము."

కాని, తానాజీయో "నేఁటి రాత్రి పండ్రెండు గంటలు కొట్టుటకు ముందే యీకోటను స్వాధీనపఱచుకొని కమలకుమారిని రక్షింతు" నని దృఢప్రతిజ్ఞఁ గావించి యుండెను. ఈవృద్ధుని యుపదేశములు చెవుల కెట్లు లెక్కును? అతఁడు రౌద్రమూర్తియై యుడుము సంకిళ్లను బట్టి దాని నటు నిటు గదలించి, భీషణస్వరమున నిట్లనెను! "యశ్వవంతి నేఁటివఱకు నిరువదేఁడుకోటలు నీమూలమున స్వాధీనపఱచుకొంటిమి. ఇప్పుడు తగునదను—నీ విట్లు మోసగించుట యన నేమి? నీయాట లిప్పుడు సాగనీయను. ఇప్పుడు క్రమముగా దుర్గము నెక్కి పోయి మృదుస్థలమునఁ గూర్చుండి, దుర్గ మెక్కుటకు మాకు సాయ మొనర్పక పోతివా, యిదే యీ కరవాలమున నిన్ను బదునెనిమిది ముక్కలు చేసి వీరికందఱకు బొట్టతోఁ దిననిత్తును. జాగ్రత! పొమ్ము, గోడఁ బ్రాకి పొమ్ము" అని బెదరించెను. పాప మాసరీసృప మీబెదరింపులకు జంకియో కాఁబోలు, వెనుక మరలి చూడక గోడఁ బ్రాకి పైకిఁ బోయి మృదువగు నొకస్థలమున గోళ్లు నేల దూర్చి బిగించుకొని కూర్చుండెను.

తానాజీ యాడిన యాపౌరుష వాక్యములచే నచటి వారికందఱకు మఱల ధైర్యము కలిగెను. ఉడుము గట్టిగ గోడ నాటించెనో లేదో పరీక్షించుట కెవ రైన బరీక్షింప వత్తురా లేక నేను పరీక్షింతునా: అని తానాజీ యడుగ, మోహిత, చవాను, మాహాడిక్, కంకు, శిణకరి, జాధవ, శేలారి ప్రభృతులు ముందర కరుదెంచి, యది బట్టుకొనఁబోయిరి. కాని తానాజీ వారినందఱిఁ బరీక్షించుకొఱకే ప్రశ్న యడిగెనే గాని, నిజముగఁ దానే చేత యాత్రాడును ముందుగఁ బట్టికొనెను. వీరందఱు నధైర్యవంతులై యుండిరి. వీరికి ధైర్యము గొల్పుటకుఁ దానె ముందంజ వేయవలసిన దని యతఁ డెఱిఁగి యుండెను. అతఁడు త్రాడును బట్టికొని వారినందఱ వారించి మామతో "మామాజీ నేను ముందుగఁ బై కెక్కి పోయి యట నొనర్పఁదగిన దొనర్తును. కాని, మీయందఱలో, నొక్క రొక్కరుగ నెక్కి రావలయును. ఒక్కఁడొక్కఁడు పూర్తిగఁ బైన జేరు వఱకు మఱొక్కఁడు త్రాడు నంటవలదు. ఈ కార్యము మీరు జాగ్రతతో నిర్వహింపవలయును. అనెను. అంత మామ యతని వారించి "నేను ముందుగ బోయెదను. నీవు వలదు" అని యను చుండ నింతలోఁ దానాజీ తన బాణతూణీరములను డాలును జాగ్రతగ సవరించుకొని సరసర పై కెక్కి పోయెను. వెంటనే జగ త్సింహుడు శిఖరునిఁ బోనీయకఁ దానె త్రాడు బట్టి "ఇఁక నేనెక్కి పోయి మీకు సైగ చేయుదును. అక్కడి దంత యునెఱిఁగినవాఁడ నేను ఏమేమి జరుగుచున్నవో సకలము నెఱిఁగెదను. తానాజీకి నాసహా య మత్యవసరము" అని యనుచు బైకిఁ బ్రాకిపోయెను. అతని హృదయమునకుఁ దగిలియున్న బాణవ్రణ మింకను బూర్తిగ మాని యుండలేదు. కాని, వాఁడు శూరుఁడు నిక్కముగ రసపుత్రుఁడు! ఇంతమాత్రమునకు లక్ష్యపెట్టువాఁడు కాఁడు! పై, యొకలింగ

జీమహారాజ్, అని నోటఁ బట్టా పఠిలించి, యల్పకాలముననే పైకి బ్రాకెను. పైనఁ జేరిన వెంటనే మఱియొక్కనికి సైగ సేసెను, అటు లొకని వెంటఁ నొకఁడుగ నందఱుఁ బైకెగఁ బ్రాకిపోయిచేరిరి.

పర్వతముపైఁ జేరిన తానాజీమాత్రి మచ్చటనే యుండ జగత్సింహుఁడు దుర్గమున నేమేమి జరుగుచున్నదో చూచి వచ్చుటకై వెడలిపోయెను. అచట రక్షకభటులు గాని మఱెవ్వరుఁ గాని పలుకరించిననిజగత్సింహుఁడు మాతృభాష యగురసపుత్రభాషలోనే ప్రత్యుత్తర మిచ్చెను. అందువలన నెవరికి నెట్టియనుమానముఁ గలుగదయ్యెను తానాజీ నిలిచియున్నచోటనే యుండి పైకెక్కి వచ్చువారినందఱ భూమిపై నేలకు సమముగాఁ బరుండఁ జేయుచుండెను. ఇత్తీరునఁ బదియార్గురు మావళీ లెక్కి వచ్చిరి. అంత రెండుగూటముల నచట నాఁటి వానికిఁ ద్రాఁడులుఁ గట్టిరి. వానియాధారమున గొందఱును నడుముకుఁ గట్టినత్రాఁటియాధారమునఁ గొందఱును బైకెగఁ బ్రాఁకివచ్చి చేరిరి. ఇంతలో ఝుంఝూరబురుజున కావైపున నొకక్షత్రియభటుఁడు వచ్చి యుండ ద్రోణాగిరికడ నేదియోసవ్వడి వినవచ్చెను. అదేమని యతఁడు బిగ్గఱగా నఱచి క్రిందివంచముల నుదాశులను బిలిచి యాధ్వను లేమని యడిగెను. వారును బూర్వమువలెనె ప్రత్యుత్తర మిచ్చిరి. కాని, దానిచే నాతనికి సమాధానము కాదయ్యెను. అంత నతఁడాధ్వని వచ్చినవైపునకుఁ బోవ నెంచి తానాజీమొదలగువారు పైకెక్కి వచ్చినయావైపునకు వచ్చుచుండెను. అది యంధకారపూర్ణనిశి యగుట నీభటుఁ డరుదెంచుచుండుటఁ దానాజీకిఁ గానరాదయ్యెను. కాని యడుగుల చప్పుడులుమాత్రము వినవచ్చుచుండెను. తానాజీ శబ్దవేధశరసంధానక్రియాదక్షుఁడు. అతఁడు మనుజుని జూచి సూటిగ గఱిపెట్టి బాణప్రయోగము సేయవలసినంత యవసరము లేదు. ధ్వనిబట్టి

యామనుజుని వక్షస్థలము నూహించి శరప్రయోగ మొనర్చెను. ఆశరము సూటిగ నాభటుని వక్షమునఁ గ్రుచ్చుకొనన వాఁడట్లె నేల బడెను. మరల లేవ లేదు. కావున, మఱికొంతసేపటివఱకు నేయాటంకము గలుగకుండ సంపఁజును బై కెగఁబ్రాకి వచ్చి చేరిరి.

దుర్గారోహణ మొనర్చినపిమ్మటఁ దానాజి ఝుంఝూరబురుజును దొలుత హస్తగత మొనర్చుకొనవలయు నని సలహా యొసఁగెను. ఏలన నాబురుజుపై శతఘ్ని యుండెను. తద్రక్షణార్థ మై రసపుత్ర యోధభటు లుండుదురు. కావున శతఘ్నిని వారు ప్రయోగించినఁ గీడౌను నని యెంచి తొలుత దాని వశపఱచుకొనన నెంచెను. అనంతరము కల్యాణద్వారముఁ దెఱచుట. ఇట్లు నిశ్చయపఱచికొని యతఁడు తనసైనికులనందఱ నడుగులచప్పుడుఁ గానీక బురుజునకుఁ గొంపోయెను. తానాజీ యెక్కి వచ్చిన చోటునకును ఝుంఝూరబురుజునకును నడుమ నొకద్వార ముండెను ఆద్వారముకడఁ బొంచియుండి యె బురుజును స్వాధీనపఱచుకొనఁ బ్రయత్నింప వలయును. తానాజీసైనికు లాద్వారముఁ జేరి యటనున్నరక్షకభటుల దునుమాడిరి. "హరహరమహాదే"వని "జై అంబాభవానీ" యని యనక నిశ్శబ్దముగాఁ బోయి వీరు వారిని జుట్టిముట్టి. నఱుమాఁడ సాగిరి. ఇచ్చట వార్తలు వేరొకవైపునఁ దెలియఁగూడ దని తానాజీ యనుకొనెను. అట్టహాస మొనర్చి, గోలచేసినఁ గోటలోనివారందఱు మేల్కాంచురు. కల్యాణద్వారముఁ దెఱచుపర్యంతము సకలము మౌనముతో జరుప నాజ్ఞాపించెను. ఒకరొకరితో మాటాడుటయైన లేదు. నిశ్శబ్దము. సకలవిషయములయందును నాఱితేఱిన మావళీలన్నియు యథారీతి జరిపిరి. శ్వాసోచ్ఛ్వాసము నైన విడుచుట వీరికి కఠిన మయ్యెను. ఎవరైన విందురే మో అని వీరు శ్వాస

ములుఁ గూడ బిగఁబట్టి యాఝుంఝూరద్వారముఁ జేరిరి. అచటి వారుదలపడిరి. వారి నంకలు నురుమాడ సాగిరి. ఇచ్చట నేమిచేసినను దూరమువారి కేమియుఁ దెలియ లేదు. ద్వారముకడ నున్న పఠానురక్షకు లాశ్చర్యనిమగ్నులై పోయిరి నేలఁబ్రీలి యందుండి సైతానులింం పొకటి వచ్చి తమ్ము జంపుచున్న దని వారు భావించిరి. చెంతనున్న శస్త్రములఁ బట్టుటకైన వారికి స్మృతి కలుగ లేదు. మాన్పడి యుండిరి.

వీరి నండఱను క్రిందడంచి, యిట్టికృత్యములలో నిపుణులైన, యిందఱుఁ జంపుటచే నధికావేశపరవశులై క్రూరరూపము దాల్చి యున్న యీవీరులు నిశ్శబ్దముగా ఝుంఝూరుబురుజుకడ కరిగిరి. అచ్చటరక్షకులుయథారీతి "గంజా, భంగు" ను సేవించి మహానందమున నోలలాడుచుండిరి. వారిపై నీయేఁబదిమందసైనికు లొక్కుమ్మడి దూకి వారిని హత మొనర్చిరి. వారును నచేతనులై చెంతనున్న శస్త్రములఁ జేఁబట్టరైరి. అందలివారిలో నొకనికైనఁ బ్రాణములతో వీడరైరి. అంతలో నీమహారాష్ట్రమావళీలలో నొకఁడు ఫిరంగిని సమీపించి దానిముఖమున నొక మేకు బిగించివేసెను. ఈ బురుజు నీవిధముగఁ గైవసముఁ గావించికొని యటనుండి వెడలి కల్యాణద్వారమునకుఁ బోయిరి. అచటివారల కిదివరలో జరుగుచున్న దేమియుఁ దెలియ లేదు. వారు నిశ్చింతతో నుండిరి. కాని యొంతయు కుతూహలము మాత్రమొకటి, యందలివా రది యేమని విచారింపఁ నేఁడు మాఘబహుళనవమి యగుటచే నుదయభానుని వివాహసమారంభ మని యూహించిరి. అంతశస్త్రములతోఁ బని యుండు నని తోఁచకపోవుటచేతఁ వా రక్షకులు దమ యస్త్రముల నందే పడవైచి బాలేకిల్లావైపున కరిగిరి. అచట నెవఁడో యొకఁడు

వారితో "గోట కావైపున నేదియో సమారంభమువలె నున్నది." అని తెలుపవారండఱు నవ్విరి. ఈసమయమునంనె తానాజీ యుఁ బరిజనులను ద్వారరక్షకులను హాత మొనర్చి కల్యాణదుర్గముతో స్వాధీనపఱచుకొని ద్వారముఁ దెఱచివేసిరి. ఇఁక దనతమ్ముఁడు సూర్యాజీ, ససైన్యుఁడై యెప్పుడు వచ్చునా యని యతఁడు నిరీక్షించుచుండెను. అతఁడు నాతనిసైన్యము వచ్చునంతవఱకు నింకిలివేయిరెండు వేలసైనికులఁ దలఁపడుట యుచితము కాదని యతనికిఁ దోఁచెను. ఏకచక్రిశతఘ్నిసహితముగ నాఱ్ఱుంఝురాబురుజు స్వాధీన ముగుయే యుండెను. ఇఁకఁ గోటలోపల కరిగి యుద్ధము సేయుటఁ గఠినము. అసంఖ్యసైన్యము. సూర్యాజీ రావలయును. ఇంతవఱకు మౌనముతోనె సకలము నిర్వహించెను. ఇఁక మౌనము పనికిరాదు. కావునఁ సూర్యాజీ వచ్చువఱకు నిందే పొందియుండు డని తానాజీ తనిసైన్యమున కాజ్ఞాపించెను. ఇంతవఱకు జరిగిన యీరెండు యుద్ధములలోను మానవులలో నొక్కఁడైన స్వర్గ మందియుండెను. ఇదియు నదృష్టమె.

ఇట జగత్సింహుఁడు మెల్లమెల్లగ బాలేకిల్లాకడ కరిగెను. అట నాతనిమిత్రుఁడు విశాలదేవుఁ డుండెను. అతఁ డతని నీమూఁడునాళ్లుదినము లెందుంటి? వని ప్రశ్నించెను. కాని, జగత్సింహు డాతనితో "నీప్రశ్న కుత్తర మిచ్చుట కిది వేళ గాదు. కోలుకొండ గమలకుమారీవృత్తాంతముఁ దెలుపు" మనియెను.

విశాల, ఆమె సుదయభానుఁడు దేవలదేవిచెంతనుండి పిల్లఁదీసి దేవలదేవి రాజమహలున నుంచి యున్నాఁడు. అచటఁ బ్రవేశింప నెవరికిని సాధ్యము కాదు. కమలకుమారిని బాలేకిల్లాలోఁ జనమహలునందే యుంచి యున్నాఁడు.

ఇది విని జగత్సింహున కతిశయదుఃఖ ముద్భవించెను. అతఁడు తటాలున వెనుకకుఁ దిరిగి వెడలి పోయెను. మధ్యరాత్రిమున కింక నొకింతనవకాశ ముండెను. కాని, యుదయభానుఁ డీకఁట రెండుగంట లూరకుండు నని తోఁచ దని తలఁచి యతఁడు తానాజీకొఱకుఁ కల్యాణద్వారముకడకుఁ బరుగులిడుచుఁ బోయెను. ఇంతలో నాసైనికులు కల్యాణద్వారమునకు వచ్చిచేరి యుందు రని యతఁ డూహించి యుండెను.

బాలేకిల్లాలో నొకమహాలునందు. కమలకుమారి దుర్భరదుఃఖావేగ
మున హతాశయై కూర్చుండి యుండెను. మధ్యరాత్రియు సమీపించు
చున్నది. వివాహముహూర్తము సమీపించుచున్నది. ఈయా
పదనుండి యుద్ధరించుట కెవ్వరు నుండలేరు. దేవలదేవియు దూర
మయ్యెను. అబిసినీదాసీలు తనచుట్టు మూఁగి యుండిరి. ప్రాణహరి
త్యాగమున కన్యమార్గము గోచరించుట లేదు. చీరచెఱఁగుతో నురి
పోసికొనుటకును శక్యము కాకున్నది. ఆయబిసినీదాసీలును, నబిసీ
ఖోజాలను ననవరతముఁ జూచుచుండుటచేతనే యామె కర్థప్రాణ
ము నష్టమైనట్టు లుండెను. ఏడ్చియేడ్చి నేత్రము లుబ్బి యుండె
ను. ఆమె కుండిన యాధారమంతయు నొక్క దేవలదేవి ఆమె
దూరమైన నిక నేమాధారమున్నది? పాప మాయబల యేడ్చు
టకన్న మఱేమి చేయఁగలదు? ఇటు లుండ, అర్ధరాత్రమునకు నా
ల్గుగడియలకుఁ బూర్వ ముదయభానుఁడును గాజిఖు నామె యున్న
మహాలునకు వచ్చిరి. వారి నీక్షించినంత నామె దేహము గగుర్పొడి
చి భీతిచే గడగడ వడఁకసాగెను. ప్రత్యక్షమృత్యువు ప్రత్యక్షమై
యుండినను నింతగ నామె భీతిల్లి యుండదు. తక్షణ మామె లేచి
నిలువ నుద్యుక్త యయ్యెను. కాని, నిలుచుటకు శక్తి లేదు. మఱల
గూలఁబడెను. నిశ్వాసములు వెడలుచుండ నిక నేమి జరుగఁగలదో
చూత మని యామె యట్లే కూలఁబడి యుండెను. ఉదయభానుఁడు
ధైర్యముతో నామెసమక్షమున నిలిచి కపటవాక్యముల నిట్లనెను.
‘‘కమలకుమారీ, మన మొండొరులు వివాహబద్ధుల మగుట కింక
మూఁడుగడియలయవకాశమే యున్నది. వివాహసమయమున నా

నందముతో నుండుట మాని పిచ్చివానివలె నిట్లుంటి వేల? ఇంత మూర్ఖ మేల? లే, లెమ్ము. ఈశోక మింకఁ జాలింపుము. ఇదిగో కాజీసాహేబు వచ్చి యున్నాఁడు మున్ముందు నీవీతనివలన మహమ్మదీయమతదీక్షఁ గైకొనవలెను. వెంటనె 'నికా' కట్టుకొన వచ్చును ఇంక నీయాస తీరలేదా? ఇంకను నిన్ను రక్షించుట కెవరైన వత్తురనియె యాశించుచున్నావా? మీయారసపుత్రుల 'ఏకలింగస్వామి' వచ్చినను నిన్నిప్పుడు నాకడనుండి తీసికొని పోఁ జాలఁడు. వ్యర్థముగ నాయాసపడ నేటికి? లే, లెమ్ము. ఇట రమ్ము. కాజీసాహేబు నీకొఱకు నిరీక్షించి యున్నాఁడు."

ఉదయభానుఁ డీపల్కు లతిమృదువుగ నతిమధురముగఁ బలుకుచు సౌమ్యరూపము ధరించి యుండెను. కంఠస్వరమున నొకించుకయుఁ గఠోరత కనిపించుచుండ లేదు. కాని, యాప్రతిశబ్దముఁ దప్తతైలమువలెఁ గమలకుమారీకర్ణములఁ బ్రవేశించుచు నీ హృదయమున హాలాహలము నిండినట్లయ్యెను. వీని నానాప్రకారముల దూషించి ఘోలనాడ వలయు నని యామెకు మదిఁ దట్టెను; గాని నోట నొక్కమాటయు వెడల దయ్యెను. ఎట్లు వెడలఁ గలదు?

తానింతమృదుమధురముగఁ బలుకుచున్నను నామె ప్రత్యుత్తర మీకుండుటచే నుదయభానుఁడు సంతాపించెను. ఆసంతాపభరమున వాఁ డామె నింకను సమీపించి, చేబట్టి లేపుట కుద్యమించెను. ఇంతలో నామె ధైర్యమును దెచ్చుకొని, తటాలున లేచి నిలిచి కఠోరస్వరమున "ఉదయభానూ, నీయందణుమాత్రమైన మానుషత్వమున్న నీహృదయమున లజ్జయున్న—నన్నసమయమున బాధింపకుము. ఇంతవఱకు నాధైర్యము గలితమై యుండెను—కాని మరల నాధైర్యము నాలోఁ జేరినది. ఇప్పు డేమిచేయుటకును వెనుదీయుదానఁ గాను. నీయాదుష్టకరములు నన్నంటుటకు ముందే నాప్రా

ణము లీమేనినుండి వెడలిపోవునని దృఢముగ నమ్మెను. నాదేహమునఁ బ్రాణ ముండ నీవు నన్నంటఁజాలవు—నీయాప్సితము నెఱవేఱఁ జాలదు." అని యధికావేశముతో నపరిమిత ద్వేషముతోఁ బలికెను. ఇది గని యుదయభానుఁ డొక్కంజ వెనుక కీడెను. అప్పుడా వృద్ధుఁడగు కాజీకిసైతముహృదయము ద్రవించెను. అతఁడు ముందఱ కరుదెంచి "బిడ్డా, కమలా, నీవీ నెత్తినిఁ బడెద వేల? ఆపాదుకలతో నగ్నిలోఁ బడి కాలుట కా నీయీసుందరకోమలశరీరము 'నల్లా' నిర్మించి యున్నాఁడు? 'అల్లా, అల్లా!' ఏమీ హిందువు పిచ్చి! చూడుము— ఈయుదయభానుఁ డెంతటి శూరుఁడో, యెంతటి రూపవంతుఁడో—మీరసపుత్రుఁడే! వీని వరించుటవలన నీ వెంతటియున్నతస్థితికిఁ జేరుదువో, ఎంతటియదృష్టవంతురాల వగుదువో యోజింపవుకదా? రా రమ్ము. బిడ్డా, పట్టువీడువుము. నన్ను నీజనకునిగ భావింపుము. నాకు నన్ని యెండ్లే యున్నవి—నామాట వినుము." అని బోధించెను.

కాజీ పలికిన యీ పలుకుల యందలిఁ జనక, శబ్దము చెవులఁ బడినంత నామెకుఁ దన జనకస్మృతి కలిగి, ముక్తకంఠమున "హా, పితాజీ" మూపుత్రిక కెట్టి సంకట మొదవినదో మీకుఁ దెలియదుగదా, మీరైన సుఖమున నంటిరా, లేక, దుష్టుఁ డగు నౌరంగజేబు మిమ్మేమి చేసెనోకదా! భగవానుఁడా, భగవానుఁడా! ఎంతటిదుస్థితి కలిగించితివి!" అని రోదింపఁ దొడఁగెను. ఇంతకుఁ బూర్వ ముదయభానుఁడు! తన్నంటఁ బోయినపుడు బలిమినిఁ దెచ్చుకొన్న ధైర్య మిప్పుడు పితాజీస్మృతివలన మాయ మైపోయెను. తటాలునఁ బుడమిఁ గూలెను. అంత నుదయభానుఁ డిట్టు లనెను. "కమలా, నీ కింక నీపితాజీ విషయుక మగువిచారముతోఁ బని లేదు. అతఁడు స్వర్గారోహణ మొనర్చి కొంతకాల మై పోయెను

ఇంక నీకున్న సర్వాధారము నేనే. అన్యాధారము లేదు. అటుండ, నేను సన్నని జెంతకు దీసికొన బ్రయత్నించుకొలది నీవు దవ్వు దవ్వుల కరుగుచున్నావు. నిన్నెమని వర్ణింతును! రా రమ్మా. నేను నీకు సకలాధారసర్వస్వము." అని యనుచు నాతడా మెను భూమి నుండి లేపుటకు జేయి సాచెను. అది యెక్కడినుండియో "తోబా, తోబా" యను ధ్వనులు వినవచ్చెను. అదేమని వెనుకకు మరలి చూడనంతలో ప్రియోధుడొకడు దండము బ్రణమిల్లి "ప్రభూ! లోకమున నున్న సైతానులందఱు నేకమై మమ్ము జుట్టుముట్టిరి. ఎటు వచ్చిరో ఎందఱో, యేమియు దెలియుట లేదు. ఈ మరాఠీలసంఖ్య మెండు కృత్యములు భయంకరములు కోటలో, జొచ్చి యందఱను దును మాడుచున్నారు. మనవారందఱు నెక్కడవారక్కడనె వధింపం బడిరి. కొందఱు పలాయనమంత్రము బఠించిరి. ఒక్కడును నిలుచుట లేదు. కొందఱు తటము పై నుండి క్రిందకు దూకి చచ్చిరి. ఇప్పుడు మీరు స్వాధీనముగ వచ్చిన నేమైన లాభ ముండును. లేకున్న సైన్య మంతయు జెల్లాచెదరై పోయినదిగాక, మిగిలిన వారైన మిగులుదురు. మీరిప్పుడు రాకున్న నందఱు నా సైతానులకు బలి యగువారము. కోటవారికి వశమగును అని యూర్ధ్వశ్వాసముతో బెగడొందినకరణి వచించెను. భీతచేతస్కుడగుటచే దా నేమివచించు చుండునదియు నతడెఱుంగడు.

ఉదయభానుడు నేటివఱకు నింత దీర్ఘ భాషణము నెవరినోటను విని యుండలేదు. అన్య సమయమై యుండినచో నాతడీ దీర్ఘభాషి నాలుకనె యొక్క వ్రేటున నఱకివేసి యుండును. కాని, యింత యాకస్మికముగా జరిగినయీయుదంత మంతయువిని మిక్కిలియచ్చెరు నందుటచే నాతని కేమి చేయుటకును దోచలేదు. కర్తవ్య జ్ఞాన శూన్యుడై పోయెను. ఇదంతయు నిజముగ జరుగుచున్నదా లేక,

తనయూనందోపభోగమున కాటంకము కల్పించుకొనుటకీమూర్ఖుఁడి ట్లనుచున్నాఁడా? ఏమైనను సరియే. కమలకుమారిని వివాహమాడు వఱకు నక్కడనుండి తానొక్కఁడుగైన బయటఁ బెట్ట రాదని నిశ్చయించి, యాభటు నుద్దేశించి "మూర్ఖుఁడా, ఎవరు? మరాఠీలా? కోటపై కెట్లు వచ్చిరి? అసంభవము. నిజమేనా, లేక, నాయానంద మున విఘ్నముఁబోయుట కీవార్త చెప్పుచుంటివా? లేదు. నేనొక్కఁడు గైన ముం దిడను. ఈమెను 'నికా' కట్టుకొనువఱకు బయటికి రాను. కాజీసాహెబా, ఆలసింపకుఁడు." అని యనుచుండ మఱల "అల్లా! అల్లా! తోబా! తోబా!" యనుధ్వను లాతనికర్ణరంధ్రముల భీకరముగఁ జొచ్చెను. అంత నాతఁడు సంతాపోన్మత్తుఁడై "ఈమోస మంతయు రాయాజీ యొనర్చినదియె. ఇప్పుడీకాఫరుల మద మణఁచి రేపు రామోజీకులము నిర్మూలము సేయక మానను" అని ప్రతిజ్ఞ సేసి నగ్నఖరవారి హస్తమును బట్టి తనచుట్టును గిఱ గిఱఁద్రిప్పికొనుచు నొక్కఁడుగున బయటఁ బడెను. ఎటు సూచినను భీకరసినాదములె భయంకరకోలాహలములె పరుగులే బాలేకిల్లాను మరాఠీ లాక్రమించి యుండిరి. గుంపులు గుంపులై యుండిరి. "హరహరమహాదేవ" 'అనురణగర్జనలప్రచండధ్వని' అంధకారమయ మగుట నెచట నేమియుఁ గానరా లేదు. బాలేకిల్లా రక్షకులు దివ్వటీల వెలిఁగింప నాజ్ఞాపింపఁ బడిరి. అంతయుఁ గనఁబడెను. తమకు వినాశము ప్రాప్తైన దని యెఱిఁగి యుదయభానుఁడు భీకరగర్జారావ మొనర్చి తనసైనికులకు ధైర్యముఁ బురికొల్పఁ బ్రయత్నించుచు, దనకత్తిఁ ద్రిప్పుచు నలువైపులను బరుగెత్తు చుండెను. అతఁడట్లు మహాలునుండి బయటి కరుదెంచినపిమ్మట క్షణకాలమారసప్రతాపభటుఁడు ఈయుద్ధవార్త నుదయభానునకుఁ దెలిపినభటుఁడు మహాలున నిలిచి "కమలకుమారీ, భయ మందకుము. నీవు

రక్షింపఁబడితివి! ఇఁక నీచెవికత్తును విడిపింపఁ బోయెదను." అని యాశ్వాస మిచ్చి మురాదుఖానుని వెనువెంటనే బయలుదేరెను.

కమల యావీరభటుని కంఠస్వనము నెఱిఁగి అతనిఁ గుర్తించెను. ఆమెకుఁ బట్టరాని సంతోష మొదవెను. హృదయము తటతట కొట్టు కొన సాగెను. క్షణకాల మీయవస్థలోఁ గడపి యామె యట్టకే తలయెత్తి చూచెను. అతఁ డెటు మాయమై పోయెనో! తన్ను బాధింప వచ్చియుండిన మూర్ఖుఁడు నచ్చట లేఁడు. ఇఁక గాజి సాహెబో భయభ్రాంతుఁడై యందే యొకమూల నొదిగియుండెను.

తానాజీ సూర్యాజీ రాఁకకై కల్యాణద్వారముకడ దీర్ఘకాల మెదురు చూచెను. కాని, శీఘ్రాగమనచిహ్నము గానరాదయ్యెను. అప్పుడు తనయీస్వల్పసైన్యముతోనె సకలదుర్గమునను యుద్ధము సేయసాహసకృత్యమునకుఁ దలపడెను. అతనికడక జగత్సింహాలుఁ డుండెను. వృక్షశాఖామృగమువలె నేఁటికాలిని చిత్రవిచిత్రముగఁ దనపరాక్రమముఁ బ్రకటించుచుండెను. ఇట్లు కొంత కాలము జరుగ రనపత్రవీరులు తెప్పరిలి తమతమయాయుధములఁ గైకొని పోరసన్నద్ధులైరి. ఇరుపక్షులవారికిని పౌరుషము తల కెక్కెను. ఆ వేళ మహావహించెను. శూరతానాజీ ముందున కేతెంచి శత్రుసైన్యమునందున సింహకిశోరముభంగిఁ జొచ్చి వారినందఱఁ గుండుగుండుఁ గడసేసెను. శత్రుసైన్యము భయపడి పోయెను. "ఉదయభానూ! హాఁజేఁడి! అతనికిఁ దెలుప వలయును. సర్వనాశన మైనది. అయ్యయ్యో, వీరు మరాఠీలు కారు. సైతానులు! కోట నంతయు ముట్టడించిరి. అల్లకల్లోలపఱచి వేసిరి. అందఱను జంపివేసిరి. తోబా, తోబా! అల్లా అల్లా!" యని యరచుచు నందఱును భీతిఁ గొల్పుచు, నెట్లో మార్గము నేసికొని జగత్సింహాలుఁడు బాలేకిల్లాలోఁ గమలకుఁ దూరి యుండిన మహలున కతిసాహసముతోఁ జొచ్చి, యటనున్న యువ

యుదయభాను నచ్చుండి వెడలఁగొట్టెను. కమల కాశ్వాసవాక్యముల ధి
తిఁ బ్రోత్సహించి, దేవలదేవికొఱకు బయలుదేఱి పోయెను.

అటుపిమ్మట నుదయభానుఁడు గుఱ్ఱమెక్కి యుద్ధసన్నాహమునఁ బోయి
సమీపమున నుగ్రసింహుఁడు దేవలదేవి యున్నమహలునకుఁ బోవ వె
డలెను. ఆమె నెవటనుంచినదియుఁ దెలియదు. దుర్గము గోచరము
గ నుండెను. ఆసమయమున పరాక్రమశిష్ట సైన్యసమేతుఁడై వచ్చిచేరి
యుండెను. రసపుత్రులు యుద్ధసన్నద్ధులై యుండిరి. బాలేకిల్లాదరి
సాహుబాగ్రేణి మంత్రియు రణవీరులతోఁ బింహపో యుండెను. ఈ
మహాసంగ్రామము. కత్తులయొక్క కిలకిలలు వినవచ్చు చుండెను. తొం
దఱ్మోగ్గములు సూసూఁ మని వినఁబడు చుండెను. కొందఱు
రసపుత్రుల వామకరమునఁ గరదీపికలు వెలుఁగు చుండెను. నక్షత్ర
హస్తముల సిరనాళములు మెఱయు చుండెను. వారి దేశమునయు
ద్ధము చూచుచుండిరి. అంధప్రకాశమున వారికష్టముఁ బోలేక పో
యిరి. చేతులు సొమ్మసిలెను. కాని యూవిధప్రకాశము నరాతుల
కుపయోగకర మయ్యెను. ఇట నిట్లుండ బాలేకిల్లా కల్యాణద్వార
మునకు సమ్ముఖమున్న భైరవస్వామ్యాలయము పొంతన నుదయభాను
దేవసింహులు సింహపరాక్రమముతోఁ బోరు సల్పు చుండిరి. ఇరు
వురును యుద్ధప్రవీణులు. ఇరువురును బాలాఢ్యులు. ఉగ్రసింహుఁ
డిట్టి యంతయు జూచు చుండెను. అతఁడత్యంతాశ్చర్యచకితుఁడై
పోయెను. ఈవిలయుకాయుద్ధము గని యతఁడచ్చోటను నాయకుల
కిచ్చువచ లేదు. కొంతతడవచటనే నిలిచెను. వీరి ఖడ్గయుద్ధము
వర్ణింప నశక్యము. మెఱుపుఁదీగె యేవిధముగ నొక్కచోట మెఱసి
మాయమై పోవునో యావిధముగనె వీరికత్తులు మెఱయు చుం
డెను. కష్టమునఁ బోరుట నెయిరువురును మిక్కిలి ఖ్యాతులు. వీరి
చుట్టు నున్న సైనికులు నిల్చి పోచుచుండిరి. భాగ్యమైన వాహను స

మలో నొండొరులఁ బ్రోత్సహించుచు, ధైర్యవచనము లాడుచు, తమనే జయలక్ష్మి వరింపవలయు ననునాసచే శత్రువులపై దూకు చుండిరి. తానాజీయుదయభానులపరస్పరవిజయాపేక్ష బహుతీవ్ర ముగ నుండెను. దంతము లోష్ఠభాగమునఁ దీవ్రముగఁ గ్రుచ్చుకొని యుండ, హస్తలాఘవము యుద్ధప్రావీణ్యము దేహమందలిశక్తి యంతయు వినియోగించి పరిశ్రమించు చుండిరి. ఇరువురకు నైదారు గాయములు తగిలియుండెను. ఆగాయములనుండి రక్తస్రావ మగుచుండెను. కాని యిరువురును లక్ష్యపెట్టరైరి. ఇంతలో నుదయ భానునియొక్క వ్రేటువలనఁ దానాజీడాలు విరిగి క్రిందఁ బడి పోయెను. వేరుడాలు లేదు. అప్పుడు కుడిచేత నాతనిదెబ్బలను దప్పించుకొనఁ గత్తి గిఱగిఱఁ ద్రిప్పుచు నడుమునకుఁ గట్టియున్న పటకాఁ దీసి చేతికిఁ జుట్టుకొని డాలునకు మారుగ నుపయోగించుకొనెను. కాని, యది యెంతసే పుండఁ గలదు? ఇదియె యదనయనియుదయభానుఁడు ద్విగుణీకృతోత్సాహమునఁ దనశత్రువుతోఁ బోరు చుండెను. కాని, యతని కందున లాభ మొకవ దయ్యెను. అట్లుండియుఁ దానాజీశరీరము ల రక్తస్రావ మధిక మైనకారణమున నలసి క్రిందఁ బడు నేమో యని యూహించి జగత్సింహుడు నుదయభానుఁడు నూతనముగ యుద్ధమునకు వచ్చియున్నందున నట్లే యలసి యుండలేదు. కాని, తానాజీ దుర్గము నెక్కి వచ్చినదిమొద లిప్పటివఱకుఁ బోరుచునే యుండెను. కావున నిప్పుడు తాఁ దానాజీకి భానటఁ గాఁ బోవకున్న నపాయ మొకవు నని తోఁచుటచే నాతఁడు తా నరుగుచున్నకార్యము నట్లే యుంచి యుద్ధసన్నద్ధుఁ డయ్యెను. ఇంతలో నుదయభానునివ్రేటొక్కటి తానాజీముంజేయికిఁ దగిలినందున నాతనిచేయి తెగి కరవాలము నేలబడియెను. ఆచేయితెగిపోవుటఁ జూచి యుదయభానుఁ డింకొకవ్రేటు కంఠమును గుఱిమాచి వేసెను. తానాజీ నేల

గొఱగెను. అంతట నూరుకొనక యుదయభానుఁడు కత్తినాతని పక్షమునఁ గుచ్చెను. అంతఁ దానాజీ "హా, మహారాజా, ఇదియే మీకు నేనేయుఁదుదిసేవ! మీసేవాఋణానుబంధము నేఁటితోఁ దెగిపోయినది! పరమేశ్వరాజ్ఞ!" యనుచుఁ బ్రాణములను విడిచెను. ప్రతిపక్షి నిరీక్షింజంపినను వసివినొందక యుదయభానుఁ డింతవరకు మానమువిడిచి ధారణమువహించి యుండినకోట నవరానిదుర్భాషల నాశవముకు దూలనాడి యాపవిత్రశవము పై నెక్కి త్రొక్క వలయుననికోరిక జనింప నాదుష్టుఁడు "బద్మాష్, కాఫర్, పో, నరకకుండమునఁ బడఁ బొమ్ము! సైతానురాజ్యమునఁ జేరం బొమ్ము! నిన్న కన్నడకుఁ బంపినవాఁడ నేనని నాపేరు చెప్పుము!" అని బిగ్గరగా నఱచుచుఁ, దనచరణము నెత్తి యాశవశిరమును ద్రొక్క నుద్యమింప, నింతలో నాదురాత్ముని చరణము పై నొకవ్రేటుఁబడి యది యంతటఁ దెగెను. దానితో నీశబ్దము వానికి వినవచ్చెను. "అరే దుష్టా, రజపుత్రకులమున నుదయించి, యెన్నితెఱంగుల నీచకృత్యము లొనర్చెదవురా! సమరాంగణమున బ్రత్యక్షముగ నిలిచి యింతవఱకు సముచితముగఁ బోరి, నీప్రతిస్పర్థి మరణింప నాశవమునకు నమస్కరించుట మాని కాలఁ దన్నుచుంటివా? మొగము నిటుఁ ద్రిప్పు మింక ఏదీ—చూతము నీశౌర్యము!" ఈ వాక్యములు వినినంత నదయభానుఁడు తల పైకెత్తి చూచెను. అపరిచితమనుష్యుఁ డెదుర నిలిచి యుండెను. అతఁడు పవిత్రక్షత్రియకులజుఁడు. భావమయోన్నచ్ఛ మిగుమేవాడుభాష! మరాఠీలపక్షమున నీరజపుత్రుఁడు యుద్ధ మొనర్చుచున్నాఁడు? వారియెడ నింతటి యభిమాన ముంచియున్నయీరజపుత్రుఁ డెవ్వఁడో? అతని కేదియుఁ దెలియ లేదు. జగత్సింహు నాతఁ డెన్నఁడును జూచి యుండ లేదు. తనసైనికులలో నొకఁడు వారిఁ జేరి తను కింతటివాకొన జూపాదింపఁ జేసెను

దే గాక, నిర్భయముగఁ దనయెదుర నిలిచి తన్నే నిందించుచున్నాఁడు." అని భావించి యుదయభానుఁ డావిధమునఁ దూలనాడెను. అని యన్నియు విని జగత్సింహుడు సరోషముగ సపరిహాసముగ నవ్వి యిట్లనెను. "ఉదయభానుఁడా, నీపరాక్రమము, కేవలముఁ దిట్టుట యందును బలిశో సహగమన మొనర్ప సిద్ధముగ నున్నపతివ్రతలఁ జెరఁబట్టుట వారిపాతివ్రత్యమునకు భంగము గలిగించుటయందే ప్రకటమగు నని మాకుఁ దోఁచి యుండలేదు. కాని, యిప్పుడు ప్రత్యక్షమైనది. ఇఁక నాతరవారి నూత్రిము జేత బట్టితి వేటికి? పారవేయ రాదా?" ఈభర్త్సనవాక్యము లుదయభానునకు రుచింపలేదు. "పారవేయు రాదా!" యనువాక్యము వీనులఁ బడినంత నాతనికిఁ గ్రోధ మధికమై యతనిపై నాతరవారిని విసరివైచెను. మరాటీలగలిసినందున నాతని తనయిష్టము వచ్చి నట్లుఁ దిట్టెను. జగత్సింహుఁడు డిందునకు సిద్ధముగనే యుండెను. అక త్రినేత్రుడు తప్పించుకొని, పోఁ దొడఁగెను. తానాజీ యుదయభానులసంగ్రామసమయమున జరిగినయట్లే యిప్పుడును మరలజరిగెను. కాని, యీమారుదయభానునితో రూరుకొనక తిట్టుచునే యుండెను.

తానాజీ వీరస్వర్గముఁ జేరినవార్త యల్పకాలముననే సకలదిశలు వ్యాపించెను. నిజమో కల్లయో కనుఁగొన వలయునని శేలార్మామ యాస్థానమునకు వచ్చెను. ఉదయభానుఁడును జగత్సింహుఁడును యుద్ధ మొనర్చుచుండిరి. మామ యచటికి వచ్చి చూడ నుదయభానుఁ డాడిన యీవాక్యము లాతనికి విన వచ్చెను. "నీమామ తానాజీకిఁ గంగాస్నానము జేయించి నరకలోకమున కంపివేసితిని. నిన్ను నక్కడకే పంపెదను" "తానాజీ—నరలోకము" అను నీశబ్దములు మాత్రమే వానివృద్ధునకు స్పష్టముగ వినవచ్చెను. అంత నాతనిశరీర మంతయు వడఁకసాగెను. దుఃఖావేశ మధికమయ్యెను. ద్వేషము, మతి

మీటెను. అంతలో జగత్సింహుఁడు "నీవు నన్నుఁ జంపెదవో నేను నిన్నుఁ జంపెదనో చూతము కాదా!" అనుటయు నతండు వినెను. ఆవృద్ధునకు నిజము తెలిసెను. క్రోధోద్వేగమున నాయుధమును హస్తమున ఖడ్గము ధరించి, కన్నుల నిప్పులు గ్రుక్కుచు రొప్పుచునున్న నా యువపురుషుని దాఁకి క్రోధోద్రేకస్వరమున "జగత్సింహా, నాకూరభాగినేయుని జంపినవానిఁ జంపునది నాయది. నీవు దూరము ముండుము. మహారాష్ట్రయోధుఁ డెదురుబడియున్నవాఁ డైనను వాని యందెంత పౌరుష మున్నదో, యీరాజపుత్రయువకుని తెలిసికొన నిమ్ము. "ఓరీ, షండుఁడా, నా రమ్ము మొగము నిటుఁ ద్రిప్పుము" అని యుదయభానుని నిర్దేశించుచు పలికెను. ఇప్పటి యీతని యాభయంకరాకారము పరాక్రమోజ్జ్వలాననము—మేఘభయంకరగర్జ విని జగత్సింహుఁడు క్షణకాలము విస్మయమునుఁ జెంది రెండడుగులు వెనుకకిడెను. ఉదయభానుఁడును జకితుఁడై క్షణకాలము స్తబ్ధుఁడై నిలిచెను. కాని, మానుచేతికత్తి వేటొకటి యతనికి నగులంగా నాతనికిఁ దెలివి కలిగెను. అప్పుడా ముప్పదిముప్పదేనువర్షముల ప్రాయముంపువాఁడును నెదురుబడియుండ్లజరఘుడును భయంకరముగాఁ బోరు సల్పసాగిరి.

తానాజీఘాతకత్వ మందిన వార్త ప్రాఁకినకొలఁది మహారాష్ట్రుల ధైర్యము క్షీణింప సాగెను. అది గని రసపుత్రులు మిగుల ధైర్యము వహించిరి. తానాజీ మొదలగువా రేప్రక్కనుండి త్రాళ్ళ నెక్కి దుర్గము నాక్రమించిరో యావైపునకు మహారాష్ట్రులు పాఱిపో సాగిరి. ఆత్రాళ్ళను బట్టి క్రిందకు దిగిపోయి ప్రాణసంరక్షణము గావించుకొన నెంచిరి కాఁబోలు! సూర్యాజీకల్యాణద్వారము కడ నున్నదైనఁ గడంక ప్పుఁబెట్టి యగ్రజుఁడు హతుఁడైనవార్త వినియుఁ జగింపక యుద్ధ మొనర్చు చుండెను. సోదరుఁడు పడుట విని తమసైనికు

లు గిరిదుర్గమ్యులై, నిరుత్సాహులై పారిపోవుటఁ గని, యతఁడ
తిశయముగా సంతాపించి వారికన్న ముందుగ నీపరిదేశమునకుఁ
తానొక్కఁడె యెక్కి వచ్చి యీపరిదేశమునకుఁ బోయి యచటి త్రాళ్ళ
ను త్రెంపివేసి వారలఁ గని "మావళులారా, పొండు, పొండింక!
త్రాళ్ళను ద్రెంపివేసితిని. ఈప్రాణములు భరించుటకన్న బర్వత
ముపై నుండి క్రిందకు దూఁకి ప్రాణములు విడువుఁడు. అదే మీతం
డ్రి చచ్చి పడియున్నాఁడు. అతనిశవమునకు దిక్కు లేకుండఁ జేసి
నూదికలచేత నీడ్పించి కుక్కల కెఱచేయుదురు! సిగ్గులేదా! పౌరుష
ము పట్టిపోయెనా! మీరులు కారా!" అని బహుభంగులఁ దూలనాఁ
డెను. అప్పు డాభటులు కొండపై నుండి దూకి చచ్చుటకన్న నీర
ణరంగమున నె శత్రువులతోఁ బోరుచుఁ జచ్చి వీరస్వర్గమందుట మే
లని నిశ్చయించి వెనుకఁ దిరిగి ద్విగుణోత్సాహముతోఁ బాణము
లపైఁ దీపి వీడి నరుక మొనర్పసాగిరి.

అచట శేలార్మాను సుదయభానునితో యుద్ధము సేయుచు
నే తమభటులఁ దిట్టుచుండెను. ఈవృద్ధునిపరాక్రమము వట్టువలయు
నీక్షింప వారి కందఱకు లజ్జ వొడమెను. తమయబలాకృత్యమునకుఁ
దమ్ముఁ గామె నిందించుకొన సాగిరి. వెనుకకు మరలిరి. తమ్ముఁ
దరుము చున్నరసపుత్రుల నాకస్మికముగ నెదురైరి. చేఁ జిక్కిన
వారి నిహతమొనర్ప సాగిరి అట శేలార్మానుచే వ్రేటువడి యుద
యభానుఁడు నిహతుఁ డయ్యెను. అయినది. ఉదయభానుఁడు
హతుఁ డయ్యె నని యందఱకు నల్పకాలముననే తెలియ వచ్చెను.
అంతియె గాక మరాఠీలవం డింకొకటిపర్వతాక్రోహణ మొనర్చు
చున్న దనియు వారికి వార్త వచ్చెను. ఇఁక నాయకత్వము వహిం
చుట కెవ్వఁడును ముందునకు రా లేదు. మరాఠీలసైన్యము లింకను
వచ్చిచేరుచున్నవి! కొన్నినిముసములకుఁ బూర్వము మహారాష్ట్రుల

కొదవియుండినస్థితియే యిప్పుడు రజపుత్రవీరుల కొదవెను. వార
లు నలుదిక్కులఁ బరవిడ సాగిరి. కాని, యెక్కడ జూచినను మ
రాఠీలదండు సిద్ధము! ఇఁక నెక్కడికిఁ బోవుదురు? ఏత్రోవఁ జూచి
నను మరాఠీలసైనికు లెదు రగు చుండిరి! కల్యాణద్వారముకడపఁ
బోయినవసాజీ ససైన్యుఁడై యుండెను. త్రోవ లేదు. అందే
మొండైన నొంగి యుండ వలయు నన్న శేలార్మాను యున్నకడలఁ
దిరుగు చుండెను. సూర్యాజీ వ్యాఘ్రముచలె క్రోధోన్మత్తుఁడై
యుండెను. ఇట్టిస్థితిలో రజపుత్రు లన్యోపాయము గానక కొందఱు
పర్వతతటమునుండి క్రిందకు దూఁకి మరణించిరి—కొందఱు హతవీ
ర్యులై శస్త్రములను విసర్జించి నేలఁ గూలఁబడి యుండిరి. శత్రువు
లిప్పుడు హతాశులై శస్త్రవిసర్జన మొనర్చుటఁ గాంచి సూర్యాజీ
“శస్త్రములను విసర్జించినవారితోఁ బోరు సల్పము. యుద్ధము సమా
ప్తము!” అని గర్జించెను. అది విని రజపుత్రు లందఱు నొక్కమా
రే శస్త్రములను నేలపై నిడి తమతమకరవస్త్రములచేఁ జేతులు
గట్టుకొని “రాం రాం” చేసిరి. సూర్యాజీ వారినందఱ మన్నింప
నభివచన మిచ్చి యొక్కచోఁ గూర్చుండఁ బెట్టెను. దుర్గము స్వాధీ
న మయ్యెను. మహారాజున కీశుభవార్త తెలుప వలయునని మాయ
యేసాజీనిఁ బిలిచి, యచటి గడ్డివాములలో నొక్కదాని కగ్ని ము
ట్టింప నాజ్ఞాపించెను. తానాజీ యకాలమృత్యుముఖమునఁ బడుటచే
నింతవఱకు సైనికుల కుచితరీతి నాత్మసంయమనమును గావించుకొని
యుండిన యాయిూవురును, నేకత్రమైనంతనే దుఃఖ మనివార్యమై
యశ్రుప్రవాహమున వెలువడ సాగెను. సూర్యాజీ తానాజీ కనుజుఁడు,
శేలార్మామ మాతులుఁడు, వారి కపరిమితశోక ముండుట సహజమే.
కాని జగత్సింహున కందఱకన్న నధిక దుఃఖము కలిగెను.

మహారాజాశీర్వచనముల నపసి మాయాసాహేబాదీవెలలఁ బొంది, తానాజీకొండాణగడమును జేరినదాదిఁ బ్రతిదినమును దానే మేమి చేయుచుండునదియు, నెచ్చటెచ్చట నుండునదియు యావద్వృత్తాంతమును మహారాజునకుఁ దెలుపుచునే యుండెను. కాని, కడపటి నాలుగైదుదినములలో జరిగినవిషయము లన్నియు నొకటివెనుక నొకటి తెలిపిలేక జరుగుటచే నీయుదంతములు మహారాజునకుఁ దెలుపుటకుఁ దానాజీ కవకాశము చిక్కినది కాదు. అతఁడు వచ్చునప్పుడు లేఖకుల నెవ్వరిని వెంటఁ గొని వచ్చి యుండ లేదు. అంతియే కాక, మహారాజుకడ కంపుటకుఁ దగినసేవకున కొక్కనికిఁ దీరిక చిక్కినది కాదు. గోంధళీ వేషమునఁ దాను దాశజనులలోఁ గలియుటయు, వారినిఁ దనకుఁ గైవసము నొనర్చుకొనుటయు, నింక స్వల్పావకాశముననే కోట నధీనపఱచుకొందు ననియుఁ దెలిపినయనంతర మే వార్తయు మహారాజునకుఁ దెలియ లేదు. ప్రతిరాత్రియు నీమహారాజు దుర్గమువైపు దిలకించుచుండును. దాశజనులస్థానమునఁ జేరిన పిమ్మట దెలుపఁదగువిషయము లెవ్వియు లేకున్కిఁ దెలుప లేదు గాఁబోలును! అటుఁ గాదేని, విషయములు త్వరత్వరగా సంభవించుటచేఁ దెలుపఁదీర లేదు కాఁబోలును! అని యనుకొని మహారాజు తనస్సమాధానముఁ గావించుకొనుచుండెను. ఈవిధముగ రెండుదినములు మనస్సమాధాన మయ్యెను. మూఁడవనాఁడాయనలో వెన నూఁఊట కలుగ దయ్యె. శివాజీమహారాజాజ్ఞ లెట్టివైనను సరే:— శిరసావహించి నెఱవేర్చునట్టి విశ్వాసనీయుఁడగుసేవకుఁడీ తానాజీ యొక్కఁడే! మహారాజాజ్ఞల నాతఁ డింతవఱకు నణుమాత్రమైన మీ

అలేదు. ఇంతటి కాలమున నింతపని జరుగ వలయు నని మహారాజున కింతవఱ కంతకాలమున నిర్వహించుచుండెను. ప్రతిదినవృత్తాంత ము లేఖామూలముననైనను, సందేశహారులమూలముననైనను ద ప్పక తెలుపు చుండ వలయు నన్న, నామాట దప్పువాఁడు కాఁడు. కాని, యీనాలుగుదినములనుండియు నుత్తరములు లేవు, వార్తలు లేవు. ఏమి కారణము? మోసము వాటిలియుండ లేదుకదా? దాశజను శ్రీవిక్రమశు లైనట్లు నటించి, యుదయ కోపమున తే నిత్తని మోసమున నాయుభానుని కప్పజెప్పి యుండరుకదా? ఉదయభానుఁడీతని నం పి యుండఁడుకదా? ఇటు గాకున్న, నుత్తేమైన నైయున్న, శివ్వప యున్నను లోఁగర్చి యైన వార్తల నంపకుండునా? కాఁడే! తా నాజీ మాయలవాఁడు! అతిచతురుఁడు! ఏ వేషమునైన ధరించుటలో నిపుణుఁడు. అతనికి కంఠస్వరమాధుర్యమూ కిన్నరస్వరమును ధిక్క- రించును! పలుకుల నమృతము మొలుకు చుండును! ఎట్టి కఠోరహృద యుఁడైన దనవైపున కాకర్షించుకొనుట కంతకాలమో పట్టదు. చిన్నతనమునుండియు నీతఁ డనేకవిధవేషముల ధరించి, వివిధరూ పములను గైకొని నానావిధకార్యములయందు కృతార్థుఁడై యుం డిన విషయము మహారాజునకుఁ దెలియును. ఒకప్పుడు గోసాయి భిక్షుకుఁడై మఱొక్కప్పుడు 'కిన్నెర' వాయించు పాటకుఁడై, ఇం కొకప్పుడు లక్ష్మీ పూజారియై వేరొకప్పుడు వృద్ధనారియై, అనే కాలహాస్యములు నెఱపి యుండెను. ఇవి యన్నియు మహారాజున కిప్పుడు జ్ఞప్తికి వచ్చెను. తానాజి 'గోంధళీ' చారణవేషము ధరించి, యల్లావారిగూడెమునఁ బ్రవేశించి, చారణగీతముఁ బాడి, శ్రోత్రబృం దములహృదయముల వీరశ్రీ నుష్కళింపఁజేసి, వారి నయముగ లోఁబడఁ జేసికొనినదియు, నాచారణగీతము వ్రాసి పంపి యుండ దానిఁ బ్ర భువు చదివినప్పు డాతనికి గలిగిన యానందమునకు మేరయే లేకపో

మెను. మహారాజుహృదయము కృతజ్ఞతతో నిండి పోయెను. నేత్రములానందాశ్రుపూర్ణము లయ్యెను. ఆగీతముం దనకార్యదర్శిచే జదివించి మాతాజీకి వినిపింపఁ జేసెను. అప్పుడు మాతాజీ యాశ్చర్యచకిత యయ్యెను. కన్నులనుండి యానందాశ్రువులు నేల రాలెను. పుత్రునిఁ గని యామె యానందగద్గదికతో "ఇట్టి వేషములు గొని యన్యాకుటీరములలో నెల్లఁ బ్రవేశించి క్రమముగ హారపెట్టెలలోఁ జొచ్చునుగదా! ఎవ్వరైనఁ దన్ను గుఱుతించి ప్రాణఘాతము చేయునేమో యని భీతి యావంతయు నీతనికిఁ గలుగదేమో! ఏమీ కవిత్వాధోరణి! రానిమ్ము వానినివచ్చినవెంటనే" "రా కమ్ము—గోంధళీమహారాజా" అని స్వాగత మొసఁగి వానివెంటఁ బడి యా గీతము మఱలఁ బాడించెను. శివజీ, నిశ్చయముగనే నీయెడ వాని కళంకమైన అతులమైన అపారమైన గాఢమైన ప్రేమ భక్తు లున్నవి సుమీ!" అని యుగ్గడించెను.

శివబా:-"మాయీసాహేబా, నేనదెఱుఁగరా! నేఁడు నాచుట్టు నింతపరివార మున్నది. కాని, వేళ యొదవిన, నన్నాపదలలో నుండి యుద్ధరించి తనప్రాణమునైన నాసింపక నాప్రాణములను సంరక్షించుటకు శ్యామఁడు నాఁడొక్కఁడే! తొలుతఁ దోరణగడముఁ గైకొన్ననాఁటినుండియుఁ జూచుచున్నాను. సంకట మొదవినంత నీతఁడు నన్ను "శివబా, నీవు వెనుదిరుగుము. నే నిదె ముం దయ్యెద" ననును. అప్పుడతఁడు నన్నేకవచనమున 'అరే శివబా, నీవు' అను పదములతోనే సంబోధించుచుండును. ఇప్పుడు నట్లే పిలువు మని యెంతచెప్పినను వినఁడు! శ్రీధరస్వామినిఁ బురందరముపై నుండి విడిపించుట కాతఁడే ముందఱ కరుదెంచెను. నేనందున కంగీకరింపనైతిని. అఫజుల్ ఖానుఁ డేతెంచినప్పు డాతఁడు నాతో "నిన్నాతఁడు ప్రత్యక్షమునఁ జూచి యెఱుఁగఁడు. నేను నీవు మాఱుగఁ బో

యెను. వారైన గడువిక వేసిన వెంటనే వాని వధించి వైచెదను.
నీవు వచ్చినది మేలు. ఢిల్లీనుండి బయలు దేరునప్పుడు నదే యవస్థ!
త్రోవలో నేమి సిద్ధేరి! సంకటసమయము మొదలైన జాలును. నన్ను
వెనుకకు నెట్టివేచి, స్వప్నమునకు గూర్చుండు నని, తాను దనక ర
మును ముందుకు సాగినను. అతని నాయందు సంపూర్ణమగు
నా నా కట్టిరిచారము నెట్టింకలును సులభము లేదు. కారణ మేమి!
ఒక్కప్పుడు నాకు తోకపని సేసెక నని యెంచెదా, తప్పు జేసియె
తీరును. అట్లుండి యు నెన్ను నెక యయోనోలా పని చేసితి. నాకు
శ్య మొదట్టి, నీసాహసమును గడంగి " నిత్యానాట్యము
వానినోట వెడలి యు నునా! ఎన్నటికిని లేదు. ఆపేరే లేదు! ఆ
వాక్యమే లేదు! ఇక కృత్యములుంట యేటికి:"

అని ప్రశంసించి సింహాజు స్వస్థుడయ్యెను. తను జాతీయుక్రీడలు, కృత్యములు, జ్ఞప్తికి వచ్చి యతి సంతోషకరణము దర్శించెను. అట్లే కొంతతడ వతడు నిస్తబ్ధుడై యుండెను. అవ లికము మరల బలుకసాగెను. "మహారాజా, నేను నా కేమియు నిప్పుడు నుండలేదు ఏమియు దోచుట లేదు. తృతీయ నాడు జరిగిన యుదంతములు పత్రికలమూలమున నాకు నాకు దెలిసి యున్నాను. నేడు నవమి! చతుర్థి, పంచమి, షష్ఠి, సప్తమి, అష్టమి—ఈయైదు దినములవార్త లేమియు దెలియ లేదు. వృత్తాంతములు తెలిసికొన నమ్మిన చారుని బంపి యున్నాను. కాని, నేను హృదయమునందేయు నామన మాందోళితమై యున్నది. స్థైర్యము కలుగుట లేదు. సందేహసాగరమున మునిగి యున్నాను. నేనంతయు జూచెదను. వార్తలేమైన దెలిసిన సరియే. లేకున్న రేపు ప్రయాణము బయలుదేరి కొండాణమునకు బోయెదను. ఏదే నాపద నాకేదు చిక్కి యున్న దప్పింప నేన స్వయముగ పోవలయును. కోట సధీనము గావించుకొ

సుయత్నమున నుండెనా, నేను యతనికి దోడ్పడ వలయును. కాని, యిచ్చట నే నూరక గుటకలు మ్రింగుచుఁ, దోసిన చూచుచుఁ గూర్చుండి యుండుటయం దర్థము లేదు. ఇది యుక్తివేళయుఁ గాదు. పోవనే వలయును. పోయినపిమ్మటనే యచటివృత్తాంతము తెలియఁగలదు. నే నింక నిచట నుండఁ జాలను."

ఈభాషణ మంతయు మాయీసాహేబా నుద్దేశించినను స్వగత భాషణ మనుటకుఁ దగి యుండెను. తనకుఁ బరమమిత్రుఁడు, పరమసేవకుఁడు- ఏదోయాపత్తునఁ జిక్కి యుండఁబోలును! అని యనుమానము మహారాజు డెందమున నుదయించినప్పటినుండియు నిచట నుండుట కిష్టము లేక పోయెను. అతని విడిపించుటకు నతనికి సాయ మగుటకుఁ దాఁ బోవలయు నని పునః పునః హృదయదేవత బోధించుచుండెను. తానాజీ స్వామికార్యతత్పరుఁడు. అట్లే మహారాజు తమ సేవకుల పరమభక్తుఁడు! ప్రేమించి ప్రేమ నొందఁగలుగును.

ఈభాషణ మంతయు మాతాజీ శ్రద్ధతో నాకర్ణించెను. నిజము జరిగిన సంగతిఁ జింతిల విచారపడుటకు నాతురపడెఁ గోట లోనికిఁ బోవుటకును గారణ మేమియు నామెకుఁ గానరా దయ్యెను. కాని, యుక్తాయుక్తనిశ్చయములలో నామాత ప్రవీణ నుండకుండ లేదు. పుత్రిప్రేమ కాటంక మొదవింపక పోలేదు. అయినను జననే వారును నానీతిస్వభావము తెలియకుండ లేదు. అద్దాని దప్పింపఁబూని నదని చూచె నెఱుఁగును. కావున మారుమాటాడ దయ్యెను. మహారాజుహృదయము శంకాన్వితమై యున్నది. తమపరమభక్తుఁడగు తానాజీ యెట్టిదో ఘోరాపదఁ జిక్కి యున్నాఁడు. లేకున్న వార్తలఁ దెలుపకుండునా? సంకటమున మునిఁగి యుండుటచే తనవార్తలు లేవు. ఇట్టిసమయమున దానాశనికి దోడుగ బోవకున్న నెట్లు? అను సమస్య మాతని దీర్ఘముగ బాధించుచుండెను. ఇం

జెప్ప నేటికి? వెంటనే స్వపరిజనములోనిసర్దారులలో నిద్దఱు అంగరక్షకులలోఁ బదునేవురఁ బిలిచి "ఈసాయంకాలము సింహగడముమండి కోండాణమునకుఁ బోవలయును. మీ రంద ఱాయత్తులుకం"డని యాజ్ఞాపించెను. స్వామికార్యనిర్వహణశక్తుఁడును, విశేషప్రజ్ఞావంతుఁడు నగునొకరహస్యచారునిఁ బిలిచి "నీవు ముందుగ నరిగి యచటివిశేషము లెవ్వియో రహస్యముగ నెఱిఁగి, రాత్రి నగము మార్గమున మాకెదురు రావలయును. మేము నీరాక కెదురుచూచుచు మార్గమధ్యమున నొక్కెడ వేచి యుందుము" అని యాజ్ఞాపించెను. జరుగవలసినసన్నాహము లన్నియు నెఱవేర నాజ్ఞాపించి, వియోగసమయమునకై నిరీక్షించుచుండెను. ఆసమయకాలమున నాప్రభునుమనమున నానావిధము లగుయోజన లుదయించుచుండెను. తానాజి యుద్ధసంకటమున మునిఁగి యుండునో, యేమై యుండునో మొదలగు విషయములు మనసునఁ గల్పించికొని తన్నివారణోపాయములు నిర్ణయించు చుండెను. ప్రతిక్షణము, "వార్త యిప్పుడు వచ్చును. ఇదిగో వచ్చు" నని యాతురతతో నెదురుచూచు చుండెను. కోండాణమునఁ దానాజీ కారాగృహబద్ధుఁడై యుండునా! అట్లయిన నేవిధముగ నతనిఁ దప్పింప నగు నని యాలోచింప సాగెను. ఈవిధముగఁ గాల మతికష్టముతోఁ గడుపుచుండెను.

సూర్యాస్తమయ మయ్యెను. అంధకారము వ్యాపింప సాగెను. ఆరాత్రి జాములవఱకు నాతని దృష్టులు కోండాణగడమువంకకే యేకలక్ష్యప్రాయము మైనఁ బాఱియుండెను. కాని సుదినమ్మైనను తెల్లవారాసరా వయ్యెను. ప్రకాశ మేదియుఁ గనరాదయ్యెను. ఇట్టులో కొంతతడవు గడువ, సంకేతకాలమునఁ దనకృష్ణాశ్వమును సిద్ధము నర్ప నాజ్ఞాపించెను. ఈనీలతురంగముపై మహారాజున కమితప్రేమ ముండెను. ఈఘోటకమే మహారాజును దనమూఁపున నిడికొని

యనేకసమరాంగణములయందు విజయ మొసఁగించి యుండెను కొన్నిసంకటములనుండి తప్పించి యుండెను. ఈయశ్వమున కామహారాజు ప్రియముతో “కృష్ణాశ్వ” మని పేరిడి యుండెను. యుద్ధమును సిద్ధము సేయ నాజ్ఞాపించి మహారాజు వస్త్రాలంకారములు ధరింపఁ బోయెను. దేహమున మిక్కిలి సన్నని యంగరఖాఁ దొడిగి పైనఁ గవచము ధరించి, దానిపై చేతులు లేని ‘జనోకాజ్’ యంగిఁ దొడిఁగి, నలుల బోలినవస్త్రముచేఁ గుట్టఁబడిన యూపాంగలంబకంచుకము ధరించెను. శిరమున నొకవిధ మగు “టోపీ” పెట్టి దానిపై మిక్కిలి చిన్న దగుపటకాఁ గట్టెను. అందుఁ దసతురాయి యుండెను. వ్రేళ్ళ పులిగోరులుఁ దగిలించెను. చేత ఖడ్గము ధరించెను. వీఁపున ‘డాలు’ వ్రేలవైచి, యిరువురు సరదారులును, బదియునేవురు పరిజనమును, బాళాజీ ఆవజీ (అంతరంగికకార్యదర్శి) చిట్నీసు వెంటరా నామహారాజు కోండాణమునకు బోవ వెడలెను. శివాజిసాధారణముగా నెప్పుడును సహాడంబరముతో బ్రయాణము సేయుట లేదు. మఱియు నిప్పుడో యుద్ధము సేయ బోవుచుండ లేదు. కోండాణగడమందలి విషయములఁ దెలిసికొన బోవుచుండెను. వీరు బయలుదేఱునపుడు — రాత్రి యైనను ప్రకాశముగ నుండెను. చంద్రోదయమగువేళ కోండాణదుర్గము రాజగడమునకించుమించుగఁ బండ్రెండు పదమూఁడుమైళ్ళదూరమున నుండెను. వీరు బయలుదేఱిన వేళను, సరాసరిగ- సాధారణ మనుజునకైనఁ బోయినను, నడిచియునే పున దుర్గప్రాకారాంతర్భాగమునఁ జేరవచ్చును. కాని యంతత్వర యేమియు లేదు. ఇ[illegible] యున్నారు. కాని, మహారాజెవ్వరితోడను నొక్కమాటయు మాటాడక నిమ్మళముగ నడచుచుండెను. ప్రక్కభాగమున నొకసరదారుండును నేవు రంగిరతుకులును నడచుచుండిరి. ప్రభు వేగిరింపఁ బోయిన నాతఁడ్రీనను బోవుటకు

వారు నిశ్చయించిరి. వారిలో నొకఁ డాకస్మికముగ బిగ్గఱ నఱచి "మహారాజా, కోండాణము పైఁ గుడిభాగమున నేదియో మంట నుండి మంటలు కనవచ్చు చున్నవి." అని తెలిపెను. మహారాజు వానిఁ గాంచెను. నిజమే—మంట లెగయు చున్నవి. అ దేభాగము? శెలార్మామ 'మంట లెగయు జేయుమను—హోళీ చేయుమను—కాల్చి వేసెదను" అని యనుచుండిన ప్రదేశమునకే కదా! అని యను కొని మరల నావైపునఁ దిలకించెను—అదోచ్చటన! "శాభాస్ తానాజీ! నిజముగ శూరకిశోరమవు నీవు!" అను ప్రశంసావాక్యము లాతని నోటినుండి వెడలెను. ఇంతవఱకు దందహ్యమానముగు చుండిన యాతని చిత్తమునకు శాంతి యొనవెను. ప్రాణములు కుదుటఁ బడెను. ఇఁక ముందఱ కరుగుదుమా లేక వెనుక మరలి రాజగడమునకుఁ బోవుదుమా! అని యాలోచించెను. ఇంతలో నెచ్చోటునకు వచ్చి తమ్మెదుర్కొన నాజ్ఞాపించి దూత నంపెనో యచ్చోటునకు వచ్చి చేరిరి. అప్పుడు సహజముగ నేయిచటఁ గొంత తడవుండి చారుఁడువచ్చి కలిసికొనవలయుననియు, ననంతరముముందరుగుటయో వెనుక మరలుటయో నిర్ణయింప నగునని భావించియట మసలిరి. భటులు నెంటనే యొక వృక్షచ్ఛాయ శుభ్రముచేసి, గొంగడి పఱచి దివిటీలను వెలిగించిరి. ఇంతవరకును నాలోచనలతో వాడియుండిన మహారాజవదన మిప్పుడు ప్రసన్నతఁ దాల్చెను కార్యదర్శి హిరోజీ ఫర్జందానును, గని మహారాజిట్లు సల్లాపించెను! "ఈదుర్గము మనకుఁ జేఁజిక్కుట గొప్పప్రయోజనమే. పాదుశహాతో సంధి కొడఁబడుటకన్న నన్యమార్గము లే దని యెంచియే దీనినిఁ బురందరగడమును వానియధీనమున నుంచుట కంగీకరించి యుంటిని. లేకున్న, పునహా, సాసవడ, సుపే, ప్రాంతములు నాకొసఁగె, యందలిదుర్గములనుమాత్రము తన వశమున నుంచుకొనుటలో నర్థ మేమి? పాపము; వానిమాయలు

కపటములు కుచ్చితములు నాకు దెలియవనుకొనియెం గాఁబోలు ను! కాని, యేమిచేయుఁ దగును! జన్వాంతజయసింహు లిద్దఱును, నీయొడంబడిక మీరికు మని బలాత్కరింప, బ్రస్తుత మట్లే కానిం డు- మును ముందెట్లగున నట్లగుఁ గాక, యని యందున కంగీక రించితిని. అయినను బాదుశహాప మాయం దంతనమ్మిక యేది? ఇచట నాతో సఖ్యమున కొడంబడి, వెంటనే మమ్ము బంధింపుట కాజ్ఞ యొసంగి భృత్యులఁ బంపి యున్నాఁడు! ఇఁక సఖ్యముతోఁ బని లేదు. సంధియొడంబడికలతోఁ బని లేదు! ఇంతవఱకు నాకొక్క విచార ముండెను. ఈగడముఁ గొనునప్పుడు మన కెంతటి యుపద్ధ లాదవుకో యెట్టియాపదలఁ జిక్కవలసి వచ్చునో, యని భయ మం దు చుంటిని కాని, నా తానాజీ నిజముగనే మహాపరాక్రమసింహ ము! ఆసింహము ముందంజ వేయుటచేతనే యీగడము మనకుఁ జిక్కినది. బాళాజీపంతము, నేఁటినుండియు నీగడమునకు- ఈకోండా ణాగడమునకు "సింహగడ" మని పేరిడుదము. ఈనామమునకు సర్వవిధముల నీగడమె యోగ్యమై యున్నది."

శివాజీమహారాజు సాధారణముగా నధికముగాఁ బలుకు చుండఁ డు. కార్యశూరులు సామాన్యముగా మాటలఁ గాలముఁ బుచ్చు చుండరు. ఈమహారాజుస్వభావము నట్టిదె. అట్టియెడ నితఁ డింతదీర్ఘ భాషణ మొనర్చుట విని యచటివార లందఱు విస్మితు లైరి. అ ప్పటిసమయమున నట్లు పలుకుటావే. ఇంతవఱకు నాతనిహృదయము విచారాక్రాంత మై యుండెను. కోట స్వాధీన మైనశుభవార్తయు ద్ధమార్గముననే తెలియఁ గల దని యతనికిఁ గాని, యతనియనుచ రులకుఁ గాని, తోఁచియుండ లేదు. గడ మింకను స్వాధీనపడలేదు తానాజి యేదియో భయకరవిపత్తున జిక్కియున్నాఁ డను వార్తలు వినవచ్చు నేమో యనిమాత్రము భయ మందు చుండిరి. అదియుం

తయుఁ బోవుకోట తమకుఁ జిక్కినట్లు చిన్నెలు కనఁబడినంత వారి మనసులందలి చింత దూర మయ్యెను. మానసమును బట్టి యున్న భారము దూర మై యొకవిధమగు ఆనందమును, తానాజీవిషయకమగు ప్రేమాదరభావము నొక్కసారిగ శబ్దరూపమున బయల్పడెను.

ఇట్టిస్థితిలో నాల్గు ఘడియలు గడచెను. ఉషఃకాల మయ్యెను. కుక్కుటములు కూయ సాగెను. పల్లెటూరిస్త్రీలు పిండివిసురువేళ యగుటచే తిరుగలియు దాసీలు లై పాటలు పాడుచుండిరి; చంద్రబింబము నిస్తేజ మయ్యెను. పూర్వదిశాకాశభాగమున నరుణచ్ఛటలు దృగ్గోచర మయ్యెను. మహారాజు శత్రుచిహ్నాదుల నాగమనమార్గమును బరీక్షించుచు గూర్చుండి యుండెను. కాని, వానిజాడ లేదు. మహారాజుచిత్తము సకలచింతావ్యాప్త మయ్యెను. "మనము చూచిన యగ్నిజ్వాల భ్రమ కాదుకదా! కావున్న సాంకేతికచిహ్నము కాదేమో!" యని తోఁచ సాగెను. మరల హృదయము శంకాన్విత మయ్యెను. ఏదైనను సరే, మెల్లమెల్లగ నడచిపోయి కోండాణమునకుఁ బోవుదము. ఇటుఁ గూర్చుండి యుండుటలో లాభము కానరాదు. అచ్చోఁ జేరినవార్త లేమైనఁ దెలియఁ గలవు. కొండాణముదూరపుదోవ యైనను, కల్యాణమువైపునకైనఁ బోవలయు" నని యామార్గమున వెడలి అల్పకాలమున నొకగ్రామముఁ జేరిరి. అచటిప్రజలు భీతచేతస్కులై యుంట వీరికి గనబడెను. పౌరు నొకని బిలిచి యీయూర నీగోల యేమి? "అని ప్రశ్నించిరి. వాఁడును కొంచెము దెలియునివాఁ డగుటచే నస్పష్టముగ నిట్లనెను.

"రాత్రి రెండుజాములవేళ గడము పై గడబిడ యైనది. మరాఠీలు గడము దీసికొని యుదయభానును జంపివేసిరని కొందఱను చున్నారు. కొందఱు యుదయభానుఁడు తానాజీ మాలుసరేను జంపి మరాఠీల దండును జెల్లా చెదరు చేసివేసె" నని యనుచున్నారు. నిజ

మేనియో తెలియదు. ఆగ్రామస్థు లందఱు భయపడు చున్నారు. ఇప్పటి కింక నెవరును గ్రిందకు రాలేదు. ఏమైనదో యేమి కాలేదో దేవున కెఱుక!"

ఈయసంపూర్ణవార్తవలన మహారాజు హృదయము విదీర్ణ మయ్యెను. అందునకుఁ దోడుగ వామాక్షి యదురుచున్నట్లు తోఁచెను. మహారాజున కిట్టిశుభశకునదుశ్శకునములయం దతివిశ్వాస ముండెను. ఈవామాక్షిస్పందనదుశ్చిహ్న మగుటచే నేదియో విపరీతము సంభవించి యుండు నని యాప్రభువునకు రూఢమయ్యెను. ఇఁక పై నేమి చేయవలయు నని యోజింప సాగెను. ఏవిచారము గాని యాతని హృదయమునఁ జిరకాల ముండదు. వెంటనే ప్రత్యుత్తరము నిర్ణీత మగును. ఊరకె యిటు సేయుద మటు సేయుద మని యాలోచనలతోనే కాలయాపన మొనర్చు స్వభావ మతనిది కాదు. కోట మునుగువఱకు కల్యాణద్వారపాదము వఱకు నడచి పోవలయు నని నిశ్చయించి శివాజీప్రభువు ముందునకు నడచెను. హిరోజీయు, బాళాజీయు మహారాజునకు ముందై "మహారాజా!" కోటయొక్క సత్యస్థితి తెలియువఱకు మీ రరుగుటకు సాహసింప వలదు. అస్పష్టస్థితి యైన దెలిసియే కావలసియే అనాయాసముగనే మొగలుల కరాళపాశమునఁ దగులుపడుట యగును. వారలకు మీరే ప్రత్యక్షముగ దొరికిన నింకఁ గావలసిన దేమున్నది! మహారాజు వెనుకకు మరలవలయును. కొంతదవ్వు వెనుక కేగిన మేము ముందుగ ముఁ బోయి సత్యవృత్తాంత మెఱిఁగి వచ్చి మహారాజును గలసికొందుము" అని ప్రార్థించిరి. కాని యామహారాజు మాటలు వినకయే యొక్కటే ప్రత్యుత్తర మొసఁగెను. ఏమి! ప్రత్యక్షముగ, ఢిల్లిలో, మొగలుల బారినుండి నన్నుఁ దప్పించిన యాభవానీమాతయే యిప్పుడును నన్నుఁ దప్పింపకుండునా! తానాజీని బోలిన భక్తశి

రోమణి సాకట నుండుచుండ విడిచి నేల నెరుగుచు మరుంటమున నేమి?
అని వచించి తనకృష్ణాశ్వమును హెచ్చరింప, కోటపాదముకడకు వచ్చి
చేరెను. అటం జూతురుకదా- మరాఠీయసహాయకు మహారాజును దిలకించి
నంతవారకు కథటులు వినయముచే ముకుళితకరులై జోహారొనర్చిరి. 'కోటస్వా
ధీన మైన దేవ్హ' దని ముసుగ (?) రెండుప్రహరములు' అని
ప్రత్యుత్తర మొసగెను. దుర్గము చేజిక్కినది జయము కలిగినది.
కాని విజయానందచ్ఛవి యెవ్వరి మొగములను గోచరమగు చుండ
లేదు. అచటి వారందఱు ఖిన్నవదనులై యుండిరి. మహారాజునకీ
గూఢార్థము తెలియ లేదు. ఏదొయొక రహస్యముకలదు. ఏదొ
ఘోరాఘోరానిష్టము సంభవించి యుండవలయునని సందేహించి
మహారాజిక నేమియు నడిగకుండ ప్రశ్నించకయే గడము పైకె
క్కి పోసాగెను. మార్గమున నంతటను కలుషురేవ్రుమరాఠీ లేక
ముగంగూర్చుండి యుండిరి. వీరందఱును మహారాజుం గని లేచి
నమస్కరించి యవనతవదనులగుచుండిరి. మహారాజునకు కంఠ
హారమణి యై వెలసిన తానాజీ నిహతుండయ్యెనని తెలుపుట కెవ్వ
రును సాహసింప రైరి. ఎవ్వరికి నట్టిధైర్యము కలుగ లేదు. మహా
రాజు పర్వతసోపానముల నధిరోహించి పోయెను. ఎందుం జూచినను
రక్తప్రవాహమే! ఎటుం గాంచినను ప్రేతరాశియే! ద్వారమున్ గడ
చి యతండు లోన కరిగెను. భూమి యెంతయు రుధిరాంచితమే! అం
దందుం గలజలమార్గము లన్నియు నెత్తురునిండియుండెను. ఏమిభయం
కరదృశ్యము! రజపుత్రవీరభటు లందఱు విగతశస్త్రులై యొకచెడువు
జుప్రక్క వరుసగం గూర్చుండి యుండిరి. మహారాజు వారిప్రక్క కరి
గెను. రజపుత్రభటులు, లంతఃశక్తిరి కులై లాంభో! మహామహావిభూతి
నెత్తిగి, జోహారొనర్చిరి. ఆజోహారుల నందుకొని మహారాజు ముందున
కరిగెను. అటం బడియున్న ప్రేతము లన్నియు రజపుత్రు లవే కాదు, తా

నాజీ, సూర్యాజీ, శేలార్మామ-వీరిలో నొక్కఁడు నం దెంకును గాన రాలేదు. ఇంకను బదియడుగులు ముందునకు నడచెను. అదే రాజప్రాసాదము వెలుపలి పార్శ్వమున నొకపక్క నొకశవముపై నన్నని తెల్లనియంగవస్త్రము కప్పఁబడి భూమిపై నుండెఁ జెంత సూర్యాజీ శేలార్మామలు కూర్చుండి యుండిరి. మహారాజు హృదయముగని బెగడుపడెను. అతిశీఘ్రగమనమున నింకఁ బదియడుగులు ముందునకు నడచెను, నింతలో మామ మహారాజును జూచి యొక్కపెట్టున సమీపించి దుఃఖ పమానస్వరమున "మహారాజా, మా తానాజీ మమ్ము వీడి పోయె మీ తానాజీ పోయెను. మహారాజా" యని యాక్రందన మొనర్పసాగెను. ఆవృద్ధునిహృదయభేదకస్వరము వీనులఁ బడినంత నాతనిసర్వాంగము గగుర్పొడిచెను కంపమానమై పోయెను! ఏమియుఁ దోఁచకపోయెను! మిన్ను విఱిగి నెత్తిపైఁ బడిన ట్లాయెను! హృదయము కలగుండుపడెను. ఆస్థితిలోనే యామహారాజా వృద్ధుని గాఢాలింగన మొనర్చుకొనెను. అట్లే నిలిచి పోయెను. ఎంతసే పాస్థితిలో నుండెనో! అనంతరము మామను విడిచి, శిరస్త్రాణము దీసి, నై యంగరఖా తొలగించి, పై వస్త్రముఁ దలకుఁ జుట్టుకొని పాదరక్షలను విడిచి, యామహారాజు తానాజీశవమును సమీపించి యాశవముపై వస్త్రమును స్వయముగఁ దొలఁగించి దీర్ఘకాల మూ శవముపంక నిగుడియున్న యాశవదృష్టులవంకఁ జూచుచు నిలిచెను. అతనినేత్రములనుండి యశ్రుధారలు ప్రవహించుచుండెను. అని మేషలోచనములతో నామహారాజు తనభక్తాగ్రేసరునివంకఁ దిలకించుచుండెను! తనతానాజీ నిద్రించుచుండెనా లేక ప్రాణపరిత్యాగముఁ జేసి యుండెనా, యని శంకితుఁడై తననేత్రములనే నమ్మక, హృదయమును దృఢపఱచుకొనుట కొఱకు నావిధముగఁ గాంచుచుండెఁ బోలును!

అనంతరము స్వల్పకాలమునకు సూర్యాజీని గాంచి యాప్రభువు తనశిరోవస్త్రాంచలమున గన్నులు దుడిచికొని, యత్యంతశోకగద్గదక స్వరమున నిట్లనెను: "సూర్యాజీ, గఢము చేజిక్కినది. కాని, సింహము పోయినది! కానిమ్ము! భవానీమాతాజ్ఞ! (మామును ద్దేశించి) మామా, మిమ్మికనేమాటలచే నూఱడింతును! మిమ్మేరీతి సమాధానపఱుతును! శివాజీయె మరణించెను. తానాజీ జీవించి యున్నాడు. అని మీరు భావింపుడు. సూర్యాజీ, నీవు నట్లే భావింప వలయును. జానకి అక్కతోను నామాటగా, నాప్రార్థన మిది యని తెలుపుడు. ఇంకను నామెకో "నాశంభూరాజారాములు నాకట్టివారో, రాయజీయు నాకట్టివాండే యంటినని యామెకు దెలుపుడు!"

శివాజీమహారాజు దుర్గారోహణము ముగిచ్చి తానాజీశవ ముండినస్థల మునకుఁ బోవునప్పు, జగిన్నీహలు కందు డ లేదు. ఆతఁడు లోన రాజమహలున తనపత్నినిర్జీవశరీరముకడ నిస్తబ్ధుఁడై శోకవి హ్వలితుఁ గూర్చుండి యుండెను. కమలకుమారియు నాచెంతన కూ ర్చుండి దుస్సహదుఃఖావేశమున గూర్చిప్రసిన్నట్లుండెను. తానాజీశ వమును శానాఘాత మొనర్చ నుద్యుక్తుఁడైన యుదయభానుని పాదముఁ ద్రెంచివైచి, వానికిఁదుదికంఠస్నానముఁ జేయింప శేలార్మా మకు వశపఱచి, వాఁడావృద్ధునిచేత నిహాలోకత్యాగ మొనర్చినపిమ్మ టఁ గోటలో స్థిరస్థావరమాట గని జగత్సింహుఁడు నిజపత్నిని వెదకుట కు వెడలి యుండంగ నెమకఁ బోయెను. ఎవ్వరి నడిగినను నామె జాడలు తెలియ లేదు. తుద కాతఁడు తగపురమును భేదించి లోప లఁ జొత్తు నని బెదరింప, నొకభయంకరాకారిణి దేవలదేవీశవము ను దెచ్చి యాతని ముందిడెను! "నీభర్త మరణించెను. ఉదయభా నుఁడు కమలకుమారిని వివాహ మాడెను" అని మేము నుడివినంత నీమె తనపయ్యెదచెఱఁగును దనకంఠమునకు బిగించి యాత్మహత్యఁ గావించుకొనె' ననియు నాయువిపిణి యతనికిఁ దెలిపెను. ఇందలి యాథార్థ్యమునెడ నాతని కనుమాన ముదయించెను. ఆమెయే స్వ హస్తములతోఁ గంఠమును బిగించికొని చచ్చెనో, లేక, యీభయం కరరూపిణు లగుసబిసీశీలే యామెను మడియించిరో నిజ మేది? అతఁడా దాసి ననేకవిధముల బెదరించెను. అదియు నొక్కసరి తా నే వధించితి నని యంగీకరించెను. మఱొక్కప్పుడు తా నేమియు నెఱుఁగ ననియు నీమె స్వహస్తములతో నురిఁ బోసికొనె ననును.

కాని, తానే ద్వేషించినను భార్య యతనికి లేక పోయెను. ఇట్టి గార ణము లఱయుటలో నేమి విశేష మున్నది? అని తలంచి జగత్సింహుఁ డు విశేషముగ విచారణ చేయలేదు.

తరువాతఁ గమలకుమారి విపరీతవార్త తెలియు నాఁడు శోకదేవ తాస్వరూపమున నటకు వచ్చి చేరెను. ఆమె దుఃఖమునకుఁ బార ము లేకపోయెను. మహారాష్ట్ర బాగమునవార్త యామెకుఁ దెలిసినంత నా సాధ్వీకరములు ముకుళించి జగత్సింహునితో దీనవదనయై యి ట్లు ప్రార్థించెను: "జగత్సింహాజీ! నామూలమున ఈ యభాగినిమూల మున నీ రాజ్యసర్వస్వము నష్టమైనది. మిమ్మొక్కటి ప్రార్థింప నెంచితిని. కాని, యిప్పుడే మొగముపెట్టికొని చేయుదును! కానిమ్ము- ఎట్లయినను బ్రార్థించెదను ఇదియే నాతుదికోరికయనుఁడీ! ఏవిధ మున నన్ను మీ దురాత్ముని బారిఁ బడక తప్పించితిరో, యావిధ ముగనే యీక్షణమే, సహగమనమునకు నాకనుజ్ఞ నొసఁగవలయును. శివాజీమహాప్రభువు హైందవధర్మాచారరక్షకుఁ డని విందును. ఆ మహారాజు నాప్రార్థనము మన్నించి, నాకీ భిక్ష పెట్టునని నమ్మె దను. కాదనఁడని విశ్వసించెదను. ఈమాత్రపుటనుజ్ఞ దయచే యింపుము"

ఈ దీనవాక్యములు వినినంత జగత్సింహునిహృదయము నీరయ్యెను. దుఃఖము పొట్ట పొంగి విరిసెను. ఆ దుఃఖభారము వహింపఁ జాలక, మారుమాటాడక, యతఁడు వెంటనే యచ్చోటు వాసిపోయెను. అ నంతర మాతఁడు మహారాజసందర్శనముఁ జేసి కమలకుమారీప్రార్థ నము విన్నవించెను. తానాజీ నిన్నటిరేయి యే కోట నధీనపఱచు కొనుట కాత్రపడినకారణము నివేదించెను. యావద్వృత్తాంతము సాకల్యముగ శాంతముతో నాలకించి యామహారాజు దీర్ఘాలోచనాధీ నుఁడై, "ఆమె మనసు మారినఁ జూతుము బలిమినిఁ బ్రాణము వి

డుచుట మహాఘోరము-కఠినము- కూరము." అని చెప్పి యాతఁడ నామొకడ కంపితిసెను. కాని, యామె కృతనిశ్చయ యై యుండెను అణుమాత్ర మైనను జలింప దయ్యె స్వనతీశ్వరుని కావలసి యైన, భరించిపాటువడుట కంగీకరింప లేదు. పరిగ్రహనానంకర మీనైభవ్య దుఃఖసాగరమున నీనదకలోకముఁబడి యుండు సాధ్వి యిచ్చగింపలేదు. మహారాజునకు మఱల విన్నపము సేసెను! "మహారాజా, నను బోలిన నిర్భాగ్యురాలికిఁ బ్రాణము నిలుటయందుఁ గష్టమేముం డును? నాపతి పోయెను. అనంతర మల్పావకాశమునన్, నాకై, నానావిధ బాధల ననుభవించి నాపితయుఁ బోయెను! సంకటసమయ ములలో నన్నొక్కరితను విడిచి యుండలేక, నాకంఠమునకుఁ దన కంఠమును బిగించి, యంతదూర మేతెంచిన దేవలదేవి- యీతెఱం గున మరణించెను! ఇంత యేల? మహారాజా, నన్ను విడిపించు ని మిత్తమై- నన్నియాపదలలో నుండి యుద్ధరించుటకై - కేవలము నేఁబదియుండిసైనికుల సహాయ్యముననే, యసంఖ్యాకు లగునీరసపు త్రివీరుల నెదుర్కొని, యసహాయశూరుఁడై మహాపరాక్రమ వి రాజితుఁడై వెలసి యీగృహమును హస్తగత మొనర్చుకొనిన మీ సరదారుఁడు విపత్పరంపరాతరంగములఁ జిక్కిఁ దరిగానక తపించు చుండిన యీయనాథనుద్ధరింప నడుకట్టిన యామహానాయకుఁడు- మహారాజునకుఁ గంఠ హార మందలి దేదీప్యమాన మగుమణి యైన ఆతానాజీమాలుసూరే మరణించెను. కావున, మహారాజా, యీదీన వలననింక నెందఱి కెట్టియాపద లొదవునో, యెన్నిసంకటము లుద యించునో- యింక నేవిపరీతము లుద్భవించునో-ఎవ్వ రెఱుఁగు? నాక నుజ్ఞనొసఁగి, నన్ను జితారోహణ మొనర్ప నిచ్చితిరా, మహారాజా, మిమ్మాశీర్వదింతును- మహాపుణ్యము మీకు ఘటింపఁ జేయుదును. నాకొఱకు దుఃఖించువా రీలోకమున నింక నెవ్వరును లేరు. ఇట్టుం

సేయు- చింత యైనను- నాకనుజ్ఞనీయ సంశయించితిరా-మహారాజా, నాయీప్రార్థనను-యీదేవలదేవి-నాకు మార్గదర్శిశిని?

ఇట్టి ప్రార్థనము విని మహారాజామె దృఢనిశ్చయము నెఱింగి జేయునది లేక, యామె యీప్సితము నీడేర్ప ననుజ్ఞ యొసంగెను. అనంతరము చితారోహణ పవిత్ర కృత్యమునకు వలయు సకల సన్నాహములు నాయత్తపఱుప బాళాజి కాజ్ఞ నొసంగెను. కల్యాణము సింహ పురోహితుని నొకని బిలపించెను. 'నాచెలి కగ్నిసంస్కార మొసంగిన యనంతరము నేను జితిం జొచ్చెద'నని కమలకుమారి యనెను. దేవలదేవి కగ్నిసంస్కార మొసంగుటకు బ్రయత్నములు జరిగెను. ఆప్రేతము నగ్నిలోనిడు నపుడు కమలకుమారి ముక్తకంఠముగా నాక్రందన మొనర్చెను. "దేవలా, నాకగ్నిప్రవేశమునకు నాయనుమతి నేతెంచితివే-నాకుముందుగనే నీ వగ్నిం జొచ్చుచుంటివా!" యని దుఃఖించెను.

ఈమె దుఃఖపూర్ణస్వరమును విని యచటి వారందఱు శోకమగ్నులై పోయిరి. దేవలదేవి కగ్ని యొసంగిన పిమ్మట కమలకుమారి సహగమనమునకు సిద్ధురాలైయుండెను. ధర్మశీలుడై నిలిచెను. ఇంతలో ఆమె యొక డనే యతిశ్రద్ధతో డాచియుంచిన పతిపాదుకలను హస్తమునం బట్టెను. బ్రాహ్మణులు మంత్రపఠనము గావించుచుండ నాక్రందించుచుండి, నాను చెప్పు నొప్పున నామె చేయుచుండెను. మహారాజు తోలుత నామె పాదములపై కనశిరము నిడెను. అంత నెల్లరును మహారాజు ననుకరించిరి. అందఱ నిరీక్షించి, మొకరెత్తి, యామె సూర్యునికి "భగవానుఁ డేకలింగేశ్వరుడు మీకందరకుఁ గల్యాణం మొసంగుఁగాక! మహారాజా, మీప్రతికార్యమునను యశ మొసవుఁగాక!" అని ఘనగంభీరస్వరమున నాశీర్వదించి చితాప్రవేశ మొనర్చెను! ఒక్కవేళ సిద్ధమైనవ లేదు. ఆయాస

సూచకధ్వని యొక్కటియు నాచిరిలో నుండి వెలువడలేదు. ఆచి
తిలో నామెపతియె యామె నెదుర్కొని గాఢాలింగనసౌఖ్యమొ
సంగి యమితానంద సాగరమున నోలలాడఁ జేసెఁ గాఁబోలును!

ఈసందర్భమున జగత్సింహుఁడెచటికో మాయమై పోయెను.
మహారాజాతని నెంతయో వెదకించెను. కాని, యెందును గానఁ
రాఁడు. మహారాజు ఉదయభానుని కాంతాజనమును రసపుత్రవీర
భటుల సహాయమున ఢిల్లీనగరమునకుఁ బంపివేసెను. కాజీసాహేబు
నౌరంగాబాదునకుఁ బంపివేసెను.

ఏకడనుండి తానాజి పర్వతారోహణ మొనర్చెనో, యాభాగము
మఱెవ్వరికి, నెప్పుడు నుపయోగింపరాకుండుటకై, తగిన బందో
బస్తు, చేయించెను. అప్పుడు బాళాజీఆవజీమహారాజును నిర్దేశించి
ముకుళితాంజలియై ‹‹మహారాజా,కోటమును బంధించుపని యథాయో
గ్యముగ జఱుగఁ గలదు. కాని, తానాజీ మాలుసురే పడినచోట నా
తని స్మృతిచిహ్నముగ సమాధిని నిర్మింప వలయు నని యందఱుఁ
గోరుచున్నారు. మహారాజందుల కాజ్ఞాపింప వేడెదము.” అని
విన్నవ మొనర్చెను.

‹‹ముఖ్యముగ-ముఖ్యముగ నట్లు జరుగవలసినదే, కాని, బాళాజీ
పంతూ మున్నమునను రాలచేతను నిర్మింపఁబడు నీసమాధి తానా
జికిఁ జాలునా? అట్టాన నాతని కేమి ప్రయోజనము? అతనికి నిజ
మగు సమాధి నాహృదయాంతరమున నున్నది! కాని, కానిండు.
మీరు నిర్మించు నాతని సమాధికిఁ దాపుగ నాయుదయభానునకు
నొకసమాధి నిర్మింపుఁడు” అని యాజ్ఞాపించెను.

తానాజీ స్మృతిచిహ్నమగు బృందావనము సతీస్మృతిచిహ్న
మగు విగ్రహము. ఉదయభానుని సమాధి- ఇవియన్నియు నేటికిని
సింగఢమున దృగ్గోచరమగు చున్నవి.

తానాజి మరణానంతరము పదుమూఁడు దినములు గడచిన శివాజీ మహారాజు స్వయముగ ఉమరాఠా గ్రామమునకు బయలుదేరి పోయెను. అటఁ బెద్దలచే నిశ్చితమై యుండిన యాశుభదినముననే యాశుభముహూర్తముననే రాయబా మాలుసురే వివాహము నిర్వర్తించెను. సూర్యాజిని సింహగఢమున కధిపతినిఁ జేసి యింకను గొన్ని గ్రామము లాతనికి బారితోషికముగ నొసఁగెను.

తులసీదాసు తానాజీనిగూర్చి వ్రాసినచరిత్రములోని యీక్రింది ప్రసిద్ధవాక్యములతో నీకథను ముగింతము.

గేయము

వినుఁడు పరాక్రమశాలి చరిత్రము
వీరులార, వినుఁడు!
వీనిచరిత్రము సావధానముగ
విన్నఁ బుణ్య మొదవు!
వీని చరిత్రము పాడెడివారలు
విశ్రుతి కెక్కెదరు.
సంఘటిల్లినది కలియుగమందున
సత్యయుగము చర్య!
ఇరువదియేనుకోటలు పట్టిన
యిట్టివీరుఁ డేగ!
యిట్టివీరుఁడు మన దేశమునం
దతి దుర్లభుఁడు!
శ్రీశివబా సామ్రాజ్యమునఁ
జక్కఁ డీ సామోన్త!
సాటి లేని యుమరావు పోయెను

స్వర్గపురముఁ జేర!
పోయెను బోయెను బోయెను "తానా"
పోయెఁ బోయెఁ బోయె!!
వినుఁడు పరాక్రమశాలిచరిత్రము
వీరులార, వినుఁడు!
వీనిచరిత్రము సావధానముగ
విన్నఁ బుణ్య మొదవు!

సమాప్తము

107



సరస్వతీపవర్ ప్రెస్

రాజమహేంద్రవరము

ఈముద్రాయంత్రము భాషాగ్రంథములు తెలుఁగు—సంస్కృతము అరవము—ఇంగ్లీషుభాషలతో ముద్రింపఁదలఁచువారికి మిక్కిలి యనువుగ నుండును. ఇందు పుస్తకములు చక్కఁగ సంస్కరించు పండితులు గలరు. మిక్కిలి చక్కఁగా ముద్రింపఁదలఁచువా రందఱు నీ ముద్రాయంత్రమునఁ దమగ్రంథములు ముద్రించుట మంచిది. మఱియు నితరము లగునచ్చుపను లన్నియు నిందుమిక్కిలి బాగుగ జేయఁబడును. అన్నిరకముల అచ్చుపనులు, ఎంగ్రేవింగుపనులు, బైండింగు పనులు మిక్కిలిసుందరముగాఁ జేయబడును.

విశేషాంశములకై క్రింది చిరునామాకు వ్రాయవలెను.—

శ్రీఅద్దేపల్లి లక్ష్మణస్వామి నాయఁడుగారు

సరస్వతీ పవర్ ప్రెస్, రాజమహేంద్రవరము

208

* * ఉత్తమగ్రంథమాల * *

* శ్రీ శివశంకరశాస్త్రి సంపాదితము *

*

సంస్కృతము, ప్రాకృతము, పాలీ, వంగ మొదలగు ప్రాచీనభాషల యందలి యుత్తమగ్రంథములు క్రిందిశీర్షికల ప్రకారముగా నాంధ్రీకరించి యిందుఁ జేర్పఁబడును. ప్రతిపుస్తకమునకు ఉపోద్ఘాతము, టిప్పణములు, అనుక్రమణికలు మొదలగునవి యుండును. ఆయా విషయములందుఁ బ్రవీణు లాంధ్రీకరించినవే ప్రకటింపఁబడును.

*

దర్శనములు, ధర్మగ్రంథములు, అలంకార కామ శిల్ప శాస్త్రములు, నాటక చంపూ పద్య గద్య కావ్యములు.

*

౧

ధర్మపదము

పాలీభాషనుండి ఆంధ్రీకృతము

ఇది శ్రీగౌతమ బుద్ధదేవముఖవినిర్గతము. ప్రపంచమునందలి మహోత్కృష్టధర్మగ్రంథసంజాతములోనిది. "త్రిపిట" కాంతర్గతము.

౨

కావ్యాలంకారసూత్రవృత్తి

శ్రీవామనాచార్యవిరచితము

సంస్కృతభాషనుండి తెనిఁగింపఁబడినది. నూతనపద్ధతులపై రచించిన వ్యాఖ్యకలదు. ఎల్లరకును సుబోధమగు సరళశైలి.

[ఈ రెండు గ్రంథములు నచ్చులోనున్నవి.]

సాహితీసమితి. తెనాలి

201 సరస్వతీ గ్రంథమండలి

రాజమహేంద్రవరము

నవలలు—నవరసభరితములగు—నవలలు

ముచ్చటైన బొమ్మలతో-ముద్దులొలుకు క్యాలికో బైండుతో

రెండుమాసముల కొక్కటిగా వెలువడు చుండును.

నిబంధనలు.

1. ఇందుఁ జందాదారులుగఁ జేరువారు ప్రవేశరుసుముక్రింద ముందుగా రు 0-4-0 లు చెల్లింపవలయును.

2. ఇందు రెండేసిమాసముల కొక్కటిగ వెలువడుచుండు క్యాలికో బైండుగల ప్రతిగ్రంథమును రు 1-0-0 వెలకుఁ జందాదారులకుఁ బంపుచుందుము.

3. గ్రంథములఁ బంపుట కగుపోస్టేజి మొదలగు కర్చులన్నియును జందాదారులే భరింపవలయును.

4. చందాదారు లగువారు వెనుకటిగ్రంథముల నన్నియును గొనవలయు ననునియమములేదు. కాని వారు కోరినచో వెనుకటి పుస్తకములు కూడ, జందాదారులవెలకే పంపుచుందుము. క్రొత్తగ వెలువడుచుండు గ్రంథములు మాత్రము చందాదారులు తప్పక పుచ్చుకొనుచుండవలెను.

5. ఇందుఁ బ్రకటింపఁబడు ననుబంధములు చందాదారులు తప్పక పుచ్చుకొనవలయు ననునియమములేదు. కోరినవారికే పంపుచుందుము.

6. సంవత్సరము చందా అనగా ముందు ప్రకటింపఁబడుఆఱు పుస్తకములకు రు 7-2-0లు ముందుగఁ బంపువారికి ఆఱుపుస్తకముల వఱకు ప్రతిపుస్తకమును అన్‌రిజిష్టర్డుపార్సిలుగా పంపుచుందుము. అట్లు పంపినవారికి ఆఱుపుస్తకములకు చెల్లింపవలసిన మని ఆర్డరు కమీషను 0-12-0 లును రిజిష్టరు కర్చు 0-12-0లును రు 1-8-0 తగ్గించుచున్నాము.

ఇంతవరకు ప్రకటింపఁబడిన గ్రంథములు:—చిత్రపటశోభితములు

210

ప్రేమసుందరి — నవరసభరితమగు సాంఘికనవల క్ర్యాలికో బయిండు 272 పుటలు వెల చందాదారులకు రు 1-0-0 ఇతరులకు రు 1-8-0

చోరశిఖామణి — లోమహర్షకమగు డిటెక్టివునవల క్ర్యాలికో బయిండు 197 పుటలు వెల చందాదారులకు రు 1-0-0 ఇతరులకు రు 1-8-0.

లక్ష్మీప్రసాదము — నవరసభరితమగు సాంఘికనవల. ఇందుమూఢాచారాంధ్రస్త్రీలవలన కుటుంబములందు సంభవించు కలహములును నాకలహములవలనఁ గలుగు కష్టపరంపరలు చక్కగా వర్ణింపఁబడినవి. క్ర్యాలికో బయిండు 346 పుటలు వెల చందాదారులకు రు 1-0-0 ఇతరులకు రు 1-8-0.

హత్యారహస్యము — జటిలమగు ఇతివృత్తముగల డిటెక్టివ్ నవల. తుదివరకు దోషు లెవరో కనుగొనుటకు వీలు లేకయుండునటులుండు దగుటలు పన్నినపన్నాగము లత్యంత భయంకరములు వెల చందాదారులకు రు 1-0-0 ఇతరులకు రు 1-8-0

ఘోస్టు — (ప్రథమభాగము) అధికారదుర్వినియోగము-అభేద్యములైన కోటలందుదురాచారుల దురంతములు-మహా[illegible]యాముదవాస్యమువలన గలిగిన తీవ్రమనోవేదనలు మున్నగు చిత్రవిచిత్రకల్పనా చమత్కృతులు ఈసంపుటమున ప్రతిపుటయందు క్షణక్షణము పాఠకుల హృదయములఁ జిత్తరువులఁ గావించుచుండును. వెల చందాదారులకు 1-0-0 ఇతరులకు రు 1-8-0.

ఘోస్టు — (ద్వితీయభాగము) ఈశ్వరకృపాతిశయము, భక్తసంరక్షణము, భాగవతవిజయము, విమలప్రేమాభిరామయగు సాధ్వీయువతీయువజనుల కల్యాణము మున్నగు నత్యద్భుత ఘట్టము. వెల చందాదారులకు రు 1-0-0 ఇతరులకు రు 1-8-0.

కుముద్వతి

...పతివిషాతుని దౌష్ట్యము సాయాసాహసము ఉమా మోహనాంగీచునిమాయలు— ఊనికాచరితుల్యనిదా నపోలలు— కుచంకిశాగనుని భయంకరకృత్యము లు ...విసింపలనిసపీగాని వ్రాయదరముగాదు. ఇంకని యపూర్వవిచారసములో నవగాహ మొన రింపడు. ఇట్టిచిసహులకౌను. నవరత్నరత్నాకరము, నవరసరత్నాకరము. వీరశృంగారకరుణారసంబుల యేకీభావముచేఁ త్రివేణీసంగమమును బోలి చదువ రుల హృదయములనుసరంజితములుగఁ బవిత్రములు గఁజేయును. వెలచందాదారులకు రు 1-0-0. ఇత రులకు రు 1-8-0.

శ్రీ యుతకాశీనాథరఘునాథమిత్రిగారిచే మహా రాష్ట్రభాషయందు 'భాకట్యాచూన్ బాయి', యని వ్రాయఁబడిన గ్రంథము నుండి తెలిగింపఁబడినది. నీకనైతి మృదుమధురము, భాష పాత్రోచితము, కథాచమత్కృతి నవీనము, పాత్రపోషణ మద్వితీ యము నై యలరారుచుండును. చిన్నకోడలు "లక్ష్మి" యొక్క శాంతౌదార్యాదిసుగుణములు ను, పతిభక్తియు, మిక్కిలిబీదస్థితియందున్న సం సారమును తనచాతుర్యముచే లక్ష్మీసంపన్నముగాఁ జేయుట మొదలగుసంగతులు ...మన మొదటిదన గ్రంథము మునియున్నను దలిపెట నీయదు.

వెల చందాదారులకు రు 1—0—0 ఇతరులకు రు 1—8—0.

రహస్యభేదనము

రహస్యపరిశోధకనవల. కథాకల్పన మత్యద్భుతము సంఘటనము లతిసాయాకరములు. నిగూఢ హత్యలెన్నియో ఖండింపబడినవి. ఇది స్వతంత్రగ్రంథము ఇతివృత్త మాంధ్రదేశమునకు సంబంధించినది ఇట్టిగ్రంథమిదివరకాంధ్రదేశములో వెలువడలేదు. వెల చందాదారులకు రు 1-0-0 ఇతరులకు రు 1-8-0

212

శ్రీ

—: అనుబంధ గ్రంథములు :—

మృత్యురంగిణి అనుబంధముగా ప్రకటింపఁబడిన డిటెక్టివునవల రమణీపిశాచీయగు యొకానొక సుందరియొక్క భయంకరకథ. నరహత్య-నారీహత్య-హత్యపైహత్యలు వెల చందాదారులకు 0-8-0 ఇతరులకు 0-12-

అభాగిని బాలవితంతువులు పడుకష్టములు-దుండగులు పన్ను కుట్రలు-సహజరీతినివర్ణింపఁబడిన నవరసభరితమగు సాంఘికనవల వెల చందాదారులకు రు 0-8-0 ఇతరులకు రు 0-12-0.

ఛద్మవేషి ఇదిచక్కని పరిశోధకనవల. వెల చందాదారులకు రు 0-8-0 ఇతరులకు రు 0-12-0.

విదురుని యుపదేశములు యొక్కవోసి పరాక్రమము—ఆత... స్వాతంత్ర్యము—సత్యవాక్యపరి... విద్యాబలము-నీతిబలము-... పదేశము—మిక్కిలిరమ్య... లకు రు 0-8-0 ఇతరులకు ...

కాంచనమాల అశోకుని కాలమునాటి బౌద్ధమ... దెలుపు నవల. కుణాల కాంచనమాల... త్రము మిక్కిలి రామణీయకము. వెల చందాదారులకు రు 0-8-0 ఇతరులకు రు 1-0-0.

—: నాటకానుబంధములు :—

మార్కండేయ 3 గంటలకాలములో ప్రదర్శించుటకనువుగ వ్రాయబడిన భక్తిపూరితమగు 6 అంకముల నాటకము. చక్కని పాటలు గలవు. వెల చందాదారులకు రు 0-8-0, ఇతరులకు రు 0-12-0

అహల్యా శాపవిమోచనము నీతిబోధకము—లలితపదసంభృతము—మృగమధురము—భావగాంభీర్యము—రసభరితము—నాతికఠినము—వినువారిపీనులకు విందై—చదువువారిమనముల కానందజనకమై—చదువ నింపగుపద్యములు పాటలు—వర్ణనలు—వెల చందాదారులకు 0-8-0 ఇతరులకు రు 0-12-0 లు.

ఇట్టివే చక్కని నవలలు పలువురు కవులచే రచింపఁజేసి రెండుమాసముల కొకటిగా ప్రకటింపఁ బడుచుండును.

సరస్వతీ గ్రంథ మండలి

రాజమహేంద్రవరము

	మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA 108 B131
పుస్తకం పేరు	సింహ గర్జనము
తారీఖు	25-10-24
ముందు అట్ట	no
వెనుక అట్ట	no
మొత్తం పేజీలు	215
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	NO
తయారు చేసినది	Sowmya
పేజీలు విడదీసినది	Sowmya
స్కాన్ చేసినది	Aswini
పరీక్ష చేసినది	prathyusha
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	NO
పరిస్థితి	good